ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-12-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 311, పేజీలు : 10+6 వెల : 8.00

ఒక్కొక్కరికి పదికోట్లు..
ఆప్ కౌన్సిలర్లకు బిజెపి ఎర!
5లో

హిమాచల్ సిఎంగా సుఖ్వీందర్ ఎంపిక

# ముంచేస్తున్న మాండూస్

నెల్లూరు, చిత్తూరు, కడప, తిరుపతి జిల్లాల్లో తుఫాను తీవ్ర ప్రభావం

పలు ప్రాంతాల్లో కుప్పకూలిన చెట్లు, తెగిన విద్యుత్ తీగలు

తమిళనాడులోని మహాబలిపురం సమీపంలో తీరం దాటిన తుఫాను

మరో రెండు రోజులు భారీ వర్షాలు


తిరుపతిలో పెనుగాలులకు వాహనాలపై కూలిన చెట్లు


నెల్లూరు జిల్లా తడలో భారీ వర్షాలకు నీటమునిగిన పంటచేలు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మండూస్ తుఫాను ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది.గత అర్ధరాత్రి దాటిన తరువాత తుఫాను పుదుచ్చేరి- శ్రీహరికోట మధ్య మహాబలిపురం సమీపంలోతీరం దాటింది. వాయుగుండం బలహీనపడినప్పటికి ఆ ప్రభావంతో నాలుగైదు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఈ సముద్రతీరంలో కొనసాగుతున్న అలజడితో మరో రెండు రోజులు ఉత్తర తమిళనాడు,దక్షిణ ఎపిలోని పలు జిల్లాల్లో అతిభారీ నుంచి భారీ వర్షాలు పడే అవకాశాలు కన్పిస్తున్నాయి.పలు చోట్ల చెట్లు కుప్పకూలి పోయాయి,కొమ్మలు విరిగి రోడ్లపై పడ్డాయి.పలు జిల్లాల్లో వాగులు వంకలు,ఉపనదులు పొంగి ప్రవాహిస్తున్నాయి.పెన్నా నది వరద నీరు భారీగా చేరుతుంది.పలు జిల్లాల్లో కరెంటు తీగలు తెగిపడటంతో ఆ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. వివిధ జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి.జనవాసాల్లో రోడ్లు నీట మునిగి,ఇండ్లలోకి ప్రవేశించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తోంది. పంటచేలు నీటమునిగాయి. వానలు సామాన్య జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపించింది.ప్రభుత్వం అప్రమత్తమై సహాయక చర్యలను ముమ్మరంగా చేసింది.పలు చోట్లు పునరావాసానికి తరలించింది. నెల్లూరు. తిరుపతి, చిత్తూరు జిల్లాలపై తుఫాను ప్రభావం తీవ్రంగానే ఉంది.నెల్లూరు జిల్లాలో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది.80కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి.తుఫాను ప్రభావం తగ్గే వరకు వేటకు వెళ్ళొద్దని మత్స్యకారులకు అధికారులు సూచిస్తున్నారు.

ప్రకాశం జిల్లాలోను వర్ష ప్రభావం కనిపిస్తోంది.మాండుస్ తుఫాను ప్రభావంతో అర్ధరాత్రి నుంచి తిరుపతి,చిత్తూరు జిల్లాల్లో ఈదురు గాలులుతో కూడిన భారీ వర్షం కురుస్తోంది.తిరుపతి నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. ఘాట్ రోడ్డులో వాహనదారులను టీటీడీ, పోలీసు సిబ్బంది అప్రమత్తం చేస్తోంది.తిరుపతికి భారీగా తరలివచ్చిన భక్తులు వర్షంలో తడిసి ముద్దవుతున్నారు. గదుల్లో ఆశ్రయం పొందిన భక్తులు బయటకు రావడం లేదు.నగరంలోని లక్ష్మీపురం, రామానుజ, అన్నమయ్య కూడళ్లు, పద్మావతిపురం, లీలామహాల్, వెస్ట్ చర్చి, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, కృష్ణనగర్‌లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కడప జిల్లాలో తుఫాను ప్రభావంతో పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి, కడప, రాయచోటి, రాజంపేట, పులివెందుల, రైల్వే కోడూరుల్లో భారీ వర్షం కురుస్తుంది. అన్నమయ్య జిల్లాలోను భారీ వానలు కురుస్తున్నాయి. ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగం కంట్రోలు రూమ్‌లు ఏర్పాటు చేసింది. తూర్పుగోదావరిజిల్లాల్లో సన్నటి తుప్పరతో పాటు మోస్తరు వానలు ≫2

## టీచర్ల బదలీలకు మార్గదర్శకాలు

### రేపటినుంచి ప్రక్రియ మొదలు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఉన్నత,ప్రాథమిక పాఠశాలల్లో పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయుల నియామకం కోసం బదలీల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్నది.3-10 తరగతులకు 7,928 పాఠ్యంశ ఉపాధ్యాయుల అదనంగా కావాల్సిన అవసరాన్ని ప్రభుత్వ విద్యాశాఖ గుర్తించింది.

ఇందుకోసం ప్రధానోపాధ్యాయుడు గ్రేడ్-2 సహా ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను విద్యాశాఖ చేపట్టింది.బదిలీ ప్రక్రియ కారణంగా 2022-23 విద్యాసంవత్సరం ఒడిదొడుకులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం విదా ్యశాఖను ఆదేశించింది.డిసెంబరు12 నుంచి జనవరి 12వ తేది వరకు కచ్చితంగా నెలరోజులపాటు బదలీల ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రభుత్వ మార్గదర్శ కాలను జారీ చేసింది.

జెడ్పీ. ఎంపీపీ పాఠశాలల్లోని గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల సర్వీసు కనీసం అయిదేళ్లు ఉండాలని ప్రభుత్వం తన ఉత్తర్వులో స్పష్టం చేసింది. ఉపాధ్యాయుల బదిలీలకు సర్వీసుతో సంబంధం లేదని ప్రభుత్వం ఉత్తర్వులో స్పష్టీకరించింది. బదిలీల ప్రక్రియకు సంబంధించి దరఖాస్తులను వెబ్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహిస్తామని వెల్లడించింది.

# తక్షణమే తుఫాను సాయం

### అధికార యంత్రాంగం అప్రమత్తం

### ప్రభావిత జిల్లాలపై దృష్టి

### మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దు: సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** మాండస్ తుఫాను ప్రభావిత జిల్లాలపై పూర్తి దృష్టి పెట్టి సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. మాండూస్ తుఫాను తీరం దాటినప్పటికి ఆ ప్రభావం రాష్ట్రంలోని పలు జిల్లాలపై పడింది. కీలకంగా ఆరు జిల్లాల్లో తుఫాను కారణంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నారు. నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలో ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది.దీంతో శనివారం సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు కీలకాదేశాలు జారీచేసారు. తుఫాను తీరం దాటినప్పటికి మరో రెండు రోజులు ఆ ప్రభావం రాష్ట్రంపై ఉంటుందని వాతావరణ శాఖతెలిపింది. ఈ నేపథ్యంలో సిఎం జగన్ అధికారులకు సహాయకచర్యలపై పలు ఆదేశాలు ఇచ్చారు,మత్స్యకారులు ఎవరు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా నిరోధించాలనే ఆదేశాల అమలు విషయంలో అత్యంత కీలకంగా వ్యవహరించాలని కోరారు.ఎక్కడా మత్స్యకారులు గల్లంతు వంటి సమాచారం వెలుగులోకి రాకూడదన్నారు. ఒక వేళ తుఫాను సమాచారం తెలియక మత్స్యకారులు వేటకు వెళ్ళితే, వెంటనే వారిని వెనక్కు తెప్పించే ప్రయత్నం చేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సిఎం జగన్ ఆదేశించారు.ప్రతి సహాయక శిబిరంలో వైద్యసేవలు, నాణ్యమైనఆహారం, మంచి నీరు ఉండాలన్నారు.ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరగాలన్నారు.విద్యుత్తు ఇబ్బంది ఏర్పడితే శిబిరాల్లో ప్రత్యామ్నయం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి బాధిత కుటుంబానికి రూ.2000తో పాటుగా వారు వెళ్లే సమయానికి అవసరమైన అన్ని సహాయక చర్యలు తీసుకోవాలన్నారు.సహాయక కార్యక్రమాల్లో ఎక్కడా రాజీలేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.ఆయా జిల్లాలకు అదనంగా నిధులను కేటాయించినట్లు అధికారులకు సిఎం జగన్ తెలిపారు. వర్షాల తరువాత కుడా వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

తిరుమల దర్శనానికి వచ్చిన భక్తులకు సహాయంగా నిలవాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. రైళ్లు,విమానా రద్దైయిన పరిస్థితుల్లో వారికి అన్ని రకాలుగా తోడుగా ఉండాలన్నారు.ప్రమాదకర పరిస్థితుల నేపథ్యంలో భక్తులు కిందకు రాకుండా పైనే ఉంచాలని ఆదేశాలు జారీ చేసారు.కనీసం ఒకటి,రెండు రోజుల పాటి వారికి తగిన వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, వంటనూనె ప్యాకెట్, ఉప్పు. పప్పు, కారం, ఉల్లిపాయలు అందించాలని సిఎం జగన్ సూచించారు.తుఫాను వలన కురిసే భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు ఉండాలన్నారు. అవసరమైన చోట్ల సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు, నీటివనరుల వద్ద ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనావేస్తూ తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వానలు తగ్గిన వెంటనే పంటచేలను పరిశీలించి నష్టం అంచనా వేయాలని తెలిపారు.

## పార్టీ ఎమ్మెల్యేలతో 14న సిఎం భేటీ

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంఎల్ఏపనితీరును మరో పర్యాయం సీఎం జగన్ సమీక్షనున్నారు.ఆయా నియోజకవర్గాలో పార్టీ అంతర్గత నిర్వహించిన సర్వే అంశాలు,వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి 18 నెలల ముందునుంచే పూర్తి స్ధాయిలో జనంతో మమైకం కావడం తదితరంశాలను సీఎం జగన్ ఈ నెల14న సమీక్షిస్తారు,ఆయా నియోజకవర్గాలల్లో గడప,గడపకు కార్యక్రమం, సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర కార్యక్రమాల్లో ఎంఎల్ఎలు ఎంత మేరకు సమర్ధవంతంగా వ్యవహరించారనే అంశంపై తన దగ్గర వున్న ఫీడ్ బ్యాక్ నివేదికల్లో అంశాలను వారికి వివరిస్తారు. పనితీరు సరిగ్గా లేని ఎంఎల్ఏలను ఈ సమావేశంలో ఆయన తీవ్ర స్ధాయిలోనే హెచ్చరికలు జారీ చేసే అవకాశం ఉందంటున్నారు.ఇప్పటికి ఎంఎల్ఏల పని తీరుపై సిఎం జగన్ గత సమావేశంలో మార్గదర్శకాలు జారీ చేసారు.ఎంఎల్ఎలు తమ పనితీరు మార్చుకోకుంటే వారి స్ధానే వేరొకరికి ఎంఎల్ఏ అభ్యర్ధిత్వాన్ని ఇస్తామని, వారిని పక్కపెడతామని హెచ్చరించారు.సాధ్యమైనంత వరకు 151 అసెంబ్లీ స్ధానాల్లో గతంలో గెలిచిన వారికే తిరిగి టిక్కెట్లు ఇవ్వాలనే లక్ష్యంతో పార్టీ ఉన్నందున వారు కుడా వారిపై ఉన్న నమ్మకాన్ని మరింత వృద్ధి చేసుకోవాలని స్పష్టం చేసారు. తాజాగా నిర్వహించే సమావేశంలో ఆయా ఎంఎల్ఏలకు వారిపై ఫీడ్ బ్యాక్‌ను అనుసరించి సిఎం జగన్ మార్గదర్శకాలు ఇస్తారు.


తిరుపతి జిల్లా సోమలలో వరదలకు కొట్టుకుపోయిన రోడ్డు

## తిరుమల-తిరుపతి అతలాకుతలం

### పెనుగాలులకు కూలిన చెట్లు

### పాపవినాశనం, శిలాతోరణం, శ్రీవారి మెట్టుదారి మూసివేత

**తిరుమల, డిసెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుఫాన్ తమిళనాడు పుదుచ్చేరి వద్ద తీరం దాటిన తరువాత తిరుపతి జిల్లాను అతలాకుతలం చేసింది. శనివారం వేకువజామున నుంచి జోరువాన కురవడంతో తిరుపతి నగరం, తిరుమల సప్తగిరులు జలమయమయ్యాయి. జోరువానకు తోడు బలమైన ఈదురుగాలులు వీయడంతో తిరుమలలోని ఏఎన్‌సి ప్రాంతంలో భారీ వృక్షం నేలకూలింది. తిరుపతి నగరంలో పలుకాలనీల్లో చెట్లు కూలిపోవడం, రోడ్లపై నీరుమోకాటిలోతు నిలచిపోయింది. తిరుపతి లక్ష్మీపురం కూడలి సమీపంలోని కెనడీనగర్‌లో విద్యుత్‌స్తంభం నేలకొరిగింది. భారీ వృక్షం విరిగి పడటంతో ఓ కారు పాక్షికంగా ధ్వంసమైంది. 25ఇళ్లు వరదనీటితో మునకకు గురయ్యాయి. శనివారం ఉదయానికి మాండూస్ బీభత్సం సృష్టించింది.

తిరుమలలో కూడా వేకువజామున నుంచి బలమైన వర్షం కురవడంతో వరదనీటితో జలమయమైంది. శ్రీవారి ఆలయం ముందు పరిసరాల్లో నీరునిలిచింది. ప్రధాన జలాశయాలు దాదాపు పూర్తిగా వరదనీటితో నిండి జలకళ సంతరించుకున్నాయి. పాపవినాశనం గేట్లను తెరవడంతో వరద నీరు ఔట్‌ఫ్లో సమీపంలోని అటవీ ≫2

## డిస్కంల నడుమ ఉద్యోగుల బదలీలు

### ఆమోదించిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార_్తప్రతినిధి:** రాష్ట్రంలోని విద్యుత్తు సంస్థల ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్తను తెలిపింది.దాదాపు 17 ఏళ్ళ తరువాత ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కోతో పాటు ఏపీ తూర్పు,మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(డిస్కంలలోని ఉద్యోగులు ఒక సంస్థ నుంచి మరో సంస్థకు బదిలీ అయ్యే అవకాశాన్ని కల్పించింది.ఈ విధమైన బదిలీలపై 2005లో బ్యాన్ అమలులోకి వచ్చింది.దాంతో ఏ సంస్థ పరిధిలోని ఉద్యోగులు అదే సంస్థ పరిధిలోనే బదిలీలవుతున్నారు. ఏపీఈపీడీసీఓఎల్ పరిధిలోని పని చేసే ఉద్యోఉలు ఆ సంస్థ పరిదిలోనే జిల్లాల్లోనే బదిలీ అవుతూ వచ్చారు.నూతనంగా ప్రభుత్వం వెసులుబాటులోకి తీసుకుని వచ్చిన విధానంతో ఏపీఈపీడీసీఓఎల్ పరిధిలోని ఉద్యోగులు ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని జిల్లాలకు బదిలీని కోరవచ్చు.ఈ బదిలీల ప్ర క్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ఏపీ ట్రాన్స్‌కో హెచ్‌ఆర్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్ ఓ కమిటిని ఏపీ ఇందనశాఖ ఏర్పాటు చేసింది.ఈ మేరకు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వి.విజయానంద్ ఉత్తర్వులను జారీ చేసారు.ఈ నెల12వ తేదిలోగా సిబ్బంది తమ బదిలీ అభ్యర్ధన దరఖాస్తులను హెచ్‌ఆర్ కమిటీకి అందించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం దరఖాస్తు ప్రతిపాదనలను పరిశీలించిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తోంది. ప్రభుత్వ ఇంధన శాఖ పరిశీలననంతరం ఉద్యోగుల బదిలీలు జరుగుతాయన్నారు.

## రాజంపేట నియోజకవర్గంలో విషాదం

### ఒంటిమిట్ట మండలంలో ముగ్గురు మృతి

తుఫాను తాకిడికి 110 ఎకరాల్లో నేలకూలిన అరటితోటలు 2లో




## విజయవాడ రైల్వే స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ విధానం

### ప్రయాణికులకు తప్పిన తిప్పలు

### యుటిఎస్ యాప్ అందుబాటులోకి

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ రైల్వే ప్రయాణీకులకు టికెట్‌ల కోసం కంగారుపడుతూ బండి రావడానికి అర్ధగంట ముందునుంచే క్యూలైన్లో నిలబడే కష్టాలు తప్పాయి. రైల్వే స్టేషన్‌లో ఎక్కువ సేపు వేచిఉండకుండా, కాళ్లు నొప్పి పుట్టేలా క్యూలో నిల్చోకుండా క్యూ ఆర్ కోడ్‌ను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఫలితంగా దానిని స్కాన్ చేసి కావాల్సిన టికెట్‌ను తీసుకొనే వెసులుబాటు ప్రయాణీకులకు లభించింది. ప్రయాణీకుల రద్దీని తగ్గించేందుకు యుాటిఎస్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి విస్తృతంగా ప్రచారం చేశారు. దీంతో చాలా మంది ప్రయాణీకులు దాని ద్వారానే టికెట్ తీసుకుంటున్నారు. మరీ ముఖ్యంగా ఉదయం వేళ విజయవాడ నుండి విశాఖ,చెన్నై,సికింద్రాబాద్ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రయాణీకులు జనరల్ టిక్కెట్ల కోసం పడరాని పాట్లు పడేవాడు. చాలాసేపు ముందుగానే స్టేషన్‌కు చేరుకుని టికెట్ కోసం క్యూలో నిల్చునేవారు. ఒక్కోసారి టికెట్ తీసుకోవడానికి ముందే రైలు కదిలి పోవడంతో కౌంటర్ల వద్ద పెరిగిపోతున్న రద్దీ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు యుాటీఎస్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి స్టేషన్‌లో ఎక్కడికక్కడ క్యూఆర్‌కోడ్‌లను ఏర్పాటు చేశారు.

ప్రయాణీకులు స్టేషన్‌కు చేరుకున్నాక యుాటీఎస్ యాప్‌ను ఓపెన్ చేసి అక్కడి క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే సరి.ఎక్కడికి కావాలంటే అక్కడికి టికెట్ తీసుకొని ఎంచక్కా వెళ్లిపోవచ్చు. క్షణాల్లోనే టికెట్ చేతిలోకి వస్తుండటంతో ప్రయాణీకుల వెతలు తప్పాయి. టికెట్ కౌంటర్ల వద్ద రద్దీ తగ్గింది. టికెట్ కోసం స్టేషన్‌కు ముందుగా రావాల్సిన భాధ కూడ తప్పింది. ఈ ప్రయోగం సత్ఫలితాలు ఇస్తుండటంతో ప్రస్తుతం 5 బుకింగ్ కౌంటర్ల వద్ద ఏర్పాటు చేసిన ఈ క్యూ ఆర్ కోడ్‌లను దశల వారీగా అన్ని ప్లాట్‌ఫామ్‌ల లోనూ ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

## గుజరాత్ సిఎంగా మళ్లీ భూపేంద్ర పటేల్

### శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవ ఎన్నిక

**గాంధీనగర్, డిసెంబరు 10:** గుజరాత్ ముఖ్యమంత్రిగా మళ్లీ భూపేంద్రపటేల్‌నే నియమించేందుకు హైకమాండ్ నిర్ణయించింది. రెండోసారి శాసనసభా పక్షనేతగా ఎన్నికయిన భూపేంద్రపటేల్ ఈనెల 12వ తేదీ ప్రమాణస్వీకారంచేస్తారని ప్రకటించారు. బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటుప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షాలుకూడా ఈ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొంటారు. గుజరాత్ బిజెపి చీఫ్ సిఆర్‌పాటిల్‌మాట్లాడుతూ సోమవారం పటేల్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రనమాణం చేస్తారని గాంధీనగర్ లోని హెలిపాడ్‌గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రకటించారు. 60ఏళ్ల భూపేంద్రపటేల్ ప్రస్తుతముఖ్యమంత్రిగా రాజీనామాచేసారు. దీనితో పాటే ఆయన కేబినెట్‌కూడా మొత్తం రద్దయింది. కొత్తప్రభుత్వం ఏర్పాటుకోసం ఆయన ఇప్పటికే గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తిచేసారు. రాష్ట్రంలో బిజెపి వెల్లువలాంటి విజయం సొంతంచేసుకుంది. 60 ఏళ్ల భూపేంద్రపటేల్ అంచలంచెలుగా బిజెపిలో ఎదిగారు. గత ప్రభుత్వంలో ఆయన పనితీరుకు మెచ్చిన హైకమాండ్ మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించింది. సీనియర్ బిజెపి నాయకులు రాజ్‌నాథ్ సింగ్, బిఎస్ యెడియూరప్ప, అర్జున్ ముండాలు కేంద్రపరిశీలకులుగా శనివారం ఎమ్మెల్యేల సమావేశం నిర్వహించారు. అందరూ ఏక ≫2



కడప జిల్లాలో తుఫాను ధాటికి ధ్వంసమైన అరటి తోటలు

# ముంచేస్తున్న మాండుస్

కురుస్తున్నాయి,వానలు భారీగా కురిసే అవకాశం ఉండటంతో వాతావరణ హెచ్చరిక మేరకు అధికారులు అప్రమత్తమయ్యారు. ధాన్యం కొనుగోళ్లను ముమ్మరం చేసారు. జిల్లాలో ఇప్పటి వరకు 30,126 మంది రైతుల నుంచి 1.46లక్షల 417 మెట్రిక్‌టన్నుల ధాన్యంసేకరించారు. వాన ప్రభావం ధాన్యంపై పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. మాండూస్ తుఫానుప్రభావంతో తిరుమలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వానలు నేపథ్యంలో టిటిడి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. వర్షం కారణంగా పాపవినాసం, జపాలి, వేణుగోపాలస్వామి ఆలయం,ఆకాశగంగా, శ్రీవారి పాదాలకు వాహనాలను టీటీడీ అనుమతించడం లేదు. ఘాట్‌రోడ్డులో అక్కడక్కడా కొండ చరియలు విరిగిపడుతున్నాయి.ఈ క్రమంలో వాహనదారులకు టిటిడి అప్రమత్తం చేసింది.ఈ పరిణామాల నడుమ తిరుపతిలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎంఎల్ఏ భూమన నాగిరెడ్డి పర్యటించారు, విశాఖ, ఉమ్మడి గోదావరి, కృష్ణా, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోను, ఇతర జిల్లాలోను తుఫాను కారణంగా మంగు వాతావరణం నెలకుంది.వాతావరణం చల్లబడింది.పగటి ఉష్ణోగ్రతలు 12-18 డిగ్రీల నడుమ ఉన్నాయి. సన్నటి జల్లు వానలు కురుస్తున్నాయి. తుఫాను కారణంగా కురుస్తున్న వానలు, వరదలపై ఏపీప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఆయా జిల్లా కలెక్టర్లు, అధికారులతో టెలికాన్ఫరెన్స్‌ను నిర్వహించారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించడంతో పాటుగా నేడు,రేపు పర్యటించాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. రాష్ట్ర విపత్తుల నిర్వాహణాధికారి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో శుక్రవారం అర్ధరాత్రిదాటిన తరువాత నుంచి శనివారం ఉదయంవరకు అన్నమయ్య జిల్లాలో 23.3మిమీ, చిత్తూరు జిల్లాలో 30.5 మిమీ, ప్రకాశం జిల్లాలో 14.1 మిమీలు, నెల్లూరు జిల్లాలో 57.6మిమీలు, తిరుపతి జిల్లాలో 75.7 మిమీలు,కడప జిల్లాలో 14,5 మిమీల వర్షపాతం కురిసింది.

లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలోని ఆరుజిల్లాలోని 109 ప్రాంతాల్లో 64.5 మిమీటర్లు వర్షపాతం నమోదైంది. తుఫాను ప్రభావంతో పలు తీరాల్లో సముద్రం 10 నుంచి 20 మీటర్లమేరకు సముద్రం ముందుకు వచ్చాయి. తిరుపతితో పాటు పలునగరాల్లో వర్షపు నీరు రోడ్లు పైకి రావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. విజయవాడ,గుంటూరు.నెల్లూరు, కడప, చిత్తూరు నగరాలపైన తుఫాను ప్రభావం చూపింది.

# రాజంపేట నియోజకవర్గంలో విషాదం

## ఒంటిమిట్ట మండలంలో ముగ్గురు మృతి

## తుఫాను తాకిడికి 110 ఎకరాల్లో నేలకూలిన అరటితోటలు

## పొంగి ప్రవహించిన గుంజననది

**రాజంపేట అర్బన్, డిసెంబరు 10 ప్రభాతవార్త :** మాండూస్ తుఫాను తాకిడితో కడప - అన్నమయ్య జిల్లాల పరిధిలోని రాజంపేట నియోజకవర్గంలో విషాదం నెలకొంది. ఒంటిమిట్ట మండలంలో తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షం, ఈదురుగాలులతో గోడ కూలిన దుర్ఘటనలో కొమ్ము పద్మావతి(43) అనే మహిళ అక్కడికక్కడే మరణించింది. అలాగే ఇదే మండలంలోని సాలాబాదు ఎస్‌టికాలనిలో నీటికుంటలోపడి వర్ష(6), శ్రావ్య (5) అనే చిన్నారులు దుర్మరణం చెందారు. ఇంటి ముందు మరుగుదొడ్డి కోసం తవ్విన గుంతలోకి నీరు చేరాయి. ఈ సమయంలో వారు అక్కడికి వెళ్లి జారిపడడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు ఇద్దరిని వెలికితీసి 108లో కడప రిమ్స్‌కు తరలించారు. వారు మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. దీంతో సాలాబాదు దళితవాడలో విషాదం నెలకొంది. కాగా మాండూస్ తుఫాను తాకిడికి రాజంపేట డివిజన్‌లో అరటి తోటలకు భారీ నష్టం వాటిల్లింది. ఆకేపాడు ప్రాంతంలోనే 110 ఎకరాలు అరటి తోటలు నేలకూలాయి. పలుచోట్ల బొప్పాయ తోటలు కూడ దెబ్బతిన్నాయి. పోలి పంచాయతిలో దెబ్బతిన్న అరటి తోటలను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పరిశీలించారు. రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌కు ఫోన్‌ద్వారా తెలియజేశారు. అలాగే ఒంటిమిట్టలో మరణించిన మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సొంతంగా అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయాన్ని ఎంపిపి జనార్ధన్‌రెడ్డి ద్వారా అందజేశారు. రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని ఆర్‌డిఒ కోదండ రామిరెడ్డి 'వార్త'కు తెలిపారు. తుఫాను తాకిడికి 76 లక్షల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పంచాయతి రాజ్ రోడ్లకు 20 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. రైల్వేకోడూరు అత్యధికంగా 19 సెం.మి వర్షపాతం నమోదు అయ్యింది. గుంజననది పొంగి ప్రవహించింది. ముస్టేరు, పుల్లంగేరు కూడ పొంగి ప్రవహించాయి. రాజంపేటలో కూడ 10 సెం.మి మేర వర్షపాతం నమోదు అయ్యింది.

**వందలాది ఎకరాల్లో పంట పొలాలు మునక..**

**తడ, డిసెంబరు 10 ప్రభాతవార్త:** మాండోస్ తుపాను ప్రభావంతో భారీ వర్షాల వల్ల వందలాది ఎకరాల వరిపంట జలమయమైంది. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు తడ మండలంలోని పలు గ్రామాల్లోపంట నీటిపాలైంది. వర్షం ప్రభావం ఎక్కువగా ఉన్నందున లేత వరిపైరుతో పాటు ముదురు చల్లకం పైర్లు కూడా దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు. అవసరమైన సమయాన వర్షాలు లేకుండా ప్రస్తుతం ఒకేసారి కుంభవృష్టిగా కురవడం వల్ల పంట నష్టం ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇదిలావుంటే తడ మండలంలోని పంట నష్టాన్ని అంచనా వేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించినట్లు తెలిసింది. వ్యవసాయ, ఉద్యానవన శాఖలకు నష్టాలు అంచనా వేయాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు అందాయి. తుపాను వెలిసినప్పటికీ వరద ప్రభావం వల్ల పల్లెల్లో పాడైపోయిన పారిశుధ్యంను తిరిగి పునరుద్ధరించాలని, దెబ్బతిన్న రోడ్ల గురించి ఉన్నతాధికారులకు తెలపాలని కూడా చెప్పారు. ఇదిలావుంటే ఒక్క తడ మండలంలోనే వరిపంట భారీగా దెబ్బతిన్నట్లు అధికారులకు రైతుల నుంచి విజ్ఞప్తులు అందుతున్నాయి. పాముల కాలువ సమీపంలో పంట మునిగి పైభాగం మాత్రమే కనిపిస్తోంది. శనివారం సాయంత్రానికి కూడా వరద ప్రభావం తగ్గకపోవడంతో నెర్రికాలువ గట్లుపలుచోట్ల నీటితో ప్రవహిస్తున్నాయి. రైతులు కూడా అక్కడక్కడా వరద నీటిని మళ్లించుకుంటూ పంటను కాపాడుకునే ప్రయత్నిస్తున్నారు.



శనివారం బెంగళూరులో జాతీయ గ్రామీణాభివృద్ధి అకాడెమీ కొత్త క్యాంపస్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్

# అతలాకుతలం

ప్రాంతంలోకి వది లారు. లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేసి బాధితులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూశారు. సప్తగిరుల కొండల్లోంచి భారీగా వరదనీరు చేరడంతో శ్రీనివాసమంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్లు కాలినడక దారి మెట్లపై భారీగా వరదనీరు రావడంతో దారిని తాత్కాలికంగా మూసివేశారు. తిరుమలలోనూపాపవినాశనం, శిలాతోరణం, శ్రీవారిపాదాలకు వెళ్లేమార్గాలను ఉదయం నుంచే టిటిడి అధికారులు ముందు జాగ్రత్తగా మూసేసి రాకపోకలనునిషేధించారు. ఈ మార్గంలో భక్తులరాకపోకలను ఆదివారం మధ్యాహ్నం వరకు నిలుపుదలచేయనున్నారు. ఇదిలా ఉండగా మాండూస్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా తిరుమల, తిరుపతిలో భారీ వర్షం కురుస్తుండటంతో తిరుమలకు వచ్చే రెండో ఘాట్ మార్గంలో ద్విచక్రవాహనాలను నిలుపుదల చేశారు. ఉదయం నుంచి ఘాట్‌లో పూర్తిగా ద్విచక్రవాహనాలను అనుమతించలేదు. రెండోఘాట్‌లో వరదనీటి ఉధృతి ఎక్కువగా ఉండటం, బలమైన గాలులు వీయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. తిరుమలకొండపై కూడా ఉదయం నుంచి పొగమంచు దట్టంగా అలముకుంది. మనిషికి మనిషి దగ్గరగా చేరవరకు గుర్తించలేని పరిస్థితి ఏర్పడింది. దేవదేవుని ఆలయం కూడా పొగమంచుతో కమ్మేసింది. ఆలయంలోపలకు వెళ్లే భక్తులు, దర్శనానంతరం వెలుపలకు వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉన్నారు. ఆలయం పరిసరాలు పూర్తిగా పొగమంచుతో కమ్మేయడంతో భక్తులు కూడా కొంత ఇబ్బంది పడ్డారు. తుఫాన్ బీభత్సంతో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. మొదటిఘాట్‌లోనూ వరదనీరు ప్రవహించే చోట్ల విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బందిని నియమించి వాహనదారులను, అలిపిరి మార్గంలో కాలినడక భక్తులకు జాగ్రత్తలు సూచిస్తున్నారు. తిరుమలలో పలు ప్రాంతాలు వరదనీరు చేరింది. ఆటోక్లినిక్ వాహనాలను, క్రేన్‌లను సిద్ధంగా ఉంచుకున్నారు. తిరుమల కొండపై,శ్రీవారి మెట్టుదారి, ఘాట్‌రోడ్లపై పరిస్థితిని ఎప్పటికప్పుడు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్‌ఓ నరసింహకిశోర్ క్రిందిస్థాయి అధికారులను అప్రమత్తం చేస్తూ సమాచారం సేకరిస్తున్నారు. శనివారం రాత్రి 11గంటలకే రెండోఘాట్‌లో వాహనాలను తాత్కాలికంగా నిలుపుదలచేశారు. మాండూస్ తుఫాన్ తీరం దాటడంతో బీభత్సం సృష్టించింది. శనివారం సాయంత్రం వరకు తిరుమలలో ఎడతెరపిలేని వాన కురిసింది. పూర్తిగా మారిన వాతావరణంతో చలిగాలులు బలంగా వీస్తున్నాయి.

# భూపేంద్ర పటేల్

గ్రీవంగా భూపేంద్రపటేల్‌కు మద్దతిస్తూ తీర్మానించడంతో పటేల్ శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు. ఇదిలా ఉండగా శనివారమే గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని తమ పార్టీ మెజార్టీ స్థానాలు గెలుచుకున్నదని లేఖను అందించారు.

# సిబిఐకి నేడు కవిత వివరణ

## ప్రగతి భవన్‌కు వెళ్లి సిఎంతో చర్చించిన కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,డిసెంబరు10:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో టిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆదివారంనాడు సిబిఐ అధికారులు విచారించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో, పలువురు న్యాయ నిపుణులతో కవిత చర్చించి తగు సలహాలు తీసుకునేందుకు శనివారం సాయంత్రం ప్రగతి భవన్‌కు వెళ్లారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆదివారంనాడు కవిత స్టేట్‌మెంట్ సిబిఐ తీసుకోనున్న నేపథ్యంలో కవిత ప్రగతి భవన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత ప్రమేయంద ఉందని సిబిఐ ఆరోపించింది. ఈ మేరకు సిబిఐ కవితకు సీఆర్పీసీ సెక్షన్ 160 కింద నోటీసులు సైతం జారీ చేసింది. అంటే ఈ స్కామ్‌కు సంబంధించి ఆమెను తొలుత ఒక సాక్షిగా విచారిస్తారు. హైదరాబాద్‌లోగానీ, ఢిల్లీలో గానీ వీలున్నచోట ఈనెల 6వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొంది. దీనిపై స్పందించిన కవిత తన ప్రమేయం ఉందంటూ వచ్చిందంటున్న ఫిర్యాదు కాపీ, ఎఫ్ఆర్ఐ కాపీ కావాలని సిబిఐకి లేఖ రాయగా, దానికి స్పందించిన సిబిఐ మద్యం కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కాపీని వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లుగా సమాచారం ఇచ్చింది. కవిత ఆ ఎఫ్ఐఆర్‌ను పరిశీలించి అందులో తన పేరు లేదని, అయినప్పటికీ సిబిఐ విచారణకు సహకరిస్తానని, 6వ తేదీన తాను అందుబాటులో ఉండలేనని తెలిపారు. ఈనెల 11,12,14,15వ తేదీలలో తాను హైదరాబాద్‌లో తన నివాసంలో అందుబాటులో ఉంటానని సిబికి సమాచారం అందించారు. దీనిపై స్పందించిన సిబిఐ ఈనెల 11న విచారణ జరిపేందుకు అంగీకరించింది. ఈనెల 11న ఉదయం 11 గంటలకు వాంగ్మూలం నమోదు చేస్తామని సిబిఐ అధికారులు కవితకు రిప్లై ఇచ్చారు. దీంతో ఆదివారం సిబిఐ అధికారులు బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లోని ఆమె నివాసంలో కవితను ప్రశ్నించనునా న్నరు.

**కవిత నివాసం వద్ద భారీగా ఫ్లెక్సీలు**

మరోవైపు కవిత నివాసం వద్ద భారీగా ఫ్లెక్సీలు వెలిశాయి. రోడ్డుకు ఇరువైపుల హోర్డింగ్స్, బ్యానర్స్‌లను భారీ ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేశారు. కవితను ఉద్దేశిస్తూ... 'డాటర్ ఆఫ్ ఫైటర్... విల్ నెవర్ ఫియర్' అని బ్యానర్లపై రాశారు. సిబిఐ విచారణలో తేలే విషయాలను బట్టి ఆమెను కేసులో ముద్దాయిగా చేర్చవచ్చునని తెలుస్తోంది.

# కెసిఆర్‌ది ఆబ్కారీ సర్కార్

## బిజెపితో కలిసి రండి.. ప్రగతి భవన్ బద్దలు కొడదాం : తెలంగాణ ఎంపిబండి సంజయ్

**కోరుట్ల, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేల్లారా మీలో తెలంగాణ రక్తం ప్రవహిస్తే మాతో కలిసి రండి ప్రగతి భవన్ బద్ధలు కొడుదామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. 5వ విడుత ప్రజా సంగ్రామ యాత్ర కోరుట్ల మండలంలో ముగించుకొని కోరుట్ల చేరుకోగా పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మంగళహారులతో ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక కార్గిల్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు పాదయాత్రతో వచ్చి స్థానిక కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రసంగించారు. గత 4ఏళ్లలో నోటిఫికేషన్లు ఇవ్వడమే తప్పా ఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయడం చేతగాని దద్దమ్మ కేసీఆర్ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా సబ్సిడీలన్ని బంద్ చేసి రైతుల ఉసురు తీసుకుంటున్నార్నారు. లక్ష కోట్ల దొంగ సారా దందా, పత్తాల దందాలతో కేసీఆర్ బిడ్డ రాష్ట్రం పరువు తీశారన్నారు. దొంగసారా, క్యాసనో దందా స్కాంలు చేసిన కేసీఆర్ బిడ్డను ఎందుకు అరెస్ట్ చేయకూడదన్నారు. కేసీఆర్ పాలనలో కుల వృత్తులన్నీ ధ్వంసమయ్యాయని, ఒక వర్గం వారే నిర్వహిస్తున్నారన్నారు. కరోన సమయంలో గల్ఫ్ నుండి హిందూ యువకులను తరలించి ఒక్కొక్కరికి రూ. 15నుండి 20వేలు వసూలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఒక వర్గం వారికి ఉచితంగా బాదం, పిస్తాలు పెట్టి పోషించారన్నారు. టీఆర్ఎస్ ఎమె ్మల్యేలో ఎంతో మంది ఎమె ్మల్లేకు సీయం అయ్యే అర్హత ఉన్నప్పటికీ కేసీఆర్ మాత్రం తన కొడుకును సీయం చేసేందుకు సిద్ధమై వారందరినీ అవమానపరస్తున్నార్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్య అందించడంతో పాటూ ఇల్లు లేని పేదలందరికీ పక్కా ఇండ్లు కట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, మాజీ ఎమె ్మల్యే యెండాల లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు సురభి నవీన్, జెఎన్.వెంకట్, సునీతలతో పాటూ బీజేపీ ప్రజాప్రతినిధులు నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**బిజెపికి అవకాశం ఇస్తే పేదోళ్ల రాజ్యం తెస్తాం : బండి సంజయ్**

బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు విచ్చేసిన ఇతర రాష్ట్రాల నేతలంత ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ గాళ్లేనని, బీజేపీకి అవకాశం ఇస్తే పేదోళ్ల రాజ్యం తీసుకువస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అన్నారు. 5వ విడుత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా శనివారం కోరుట్ల మండలంలోని యూసుఫ్‌నగర్, అయిలాపూర్, కిసాన్‌రావుపల్లె, కోరుట్ల పట్టణంతో పాటూ వెంకటాపూర్‌లో ఎంపీ సంజయ్ పాదయాత్ర సుమారు 13.5కిలోమీటర్లు కొనసాగింది. శుక్రవారం రాత్రి యూసుఫ్‌నగర్‌లో బస ఏర్పాటు చేయగా ఉదయం నుండి రాత్రి వరకు పాదయాత్ర కొనసాగి వెంకటాపూర్ వరకు చేరుకోగా వెంకటాపూర్ సభ ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావ కార్యక్రమం టీఆర్ఎస్ సంతాప సభల ఉందని ఎద్దేవా చేశారు. లక్ష కోటల దొంగసారా దందా చేసి కేసీఆర్ బిడ్డను చూసి దేశమంతా నవ్వుతుందని, తెలంగాణ ఆడబిడ్డలు తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. బిడ్డను అరెస్టు చేస్తారనే భయంతో తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి లబ్దిపొందుతున్నారన్నారు. తెలంగాణలో కేసీఆర్ చెల్లఇన రూపాయని, ఆయన ముఖం చేసి ఓట్లేసే రోజులు పోయాయన్నారు. మండలంలోని అయిలాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాడని, కేసీఆర్ దేశ పర్యటనల పేరుతో అటేపోతాడన్నారు. గత సంవత్సరం నుండి పేదోళ్ల కష్టాలు, బాధలు తెలుసుకునేందుకు ఈ పాదయాత్ర చేస్తున్నానని, పాదయాత్రలో తెలుసుకున్న అంశాలను బీజేపీ మానిఫెస్టోలో పెడుతామన్నారు. వేములవాడ ఆలయానికి రూ. 100కోట్లు, బాసరకు రూ. 120కోట్లు ప్రకటించిన కేసీఆర్ ఒక్క రూపాయి అయినా విడుదల చేశారని, ఇప్పుడు కొండగట్టుకు రూ. 100కోట్లు అనడం హాస్యాస్పదమన్నారు. కొండగట్టుకు ఇంతవరకు పోనీ కేసీఆర్ అక్కడే కూర్చి వేసుకొని 100కోట్ల పనులు చేయిస్తాడని ప్రశ్నించరు. కేసీఆర్ సభకు గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను తరలించడంతో పాటూ వారితో కూర్చీలు మోయించడం సహా పనులు చేయించారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని రూ.5లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారని, పంజాబ్‌లో రైతులకు కేసీఆర్ ఇచ్చి చెక్కులు చెల్లని పరిస్థితిదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని, ప్రధాని మోడీ ఇస్తున్న నిధులతో కేసీఆర్ తన పోటో పెట్టుకొని ప్రచారం చేసుకుంటున్నాడన్నారు.

## వారం - వర్జ్యం

11-12-2022 ఆదివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ
తదియ మ.01-08; పునర్వసు సా.06-27
శేష వర్జ్యం ఉ.06-56
తిరిగి వర్జ్యం తె.03-20 ల 05-06
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు.

**వృషభం:** సంతానాభివృద్ధి సంతృప్తికరంగా టుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. చిరు వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** విద్యా, వైద్య రంగాల్లో వున్నవారికి పదోన్నతి లభిస్తుంది.

**సింహం:** చిరకాల వాంఛ నెరవేరుతుంది. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**కన్య:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. శుభ వార్తలు వింటారు. రుణాలు తీరుస్తారు.

**తుల:** సన్నిహితుల సహకారం లభిస్తుంది. ముఖ్య వర్తమానం తెలుసుకుంటారు.

**వృశ్చికం:** కళాకారులకు సన్మాన యోగం. శత్రువులు మిత్రులవుతారు. గృహ ప్రాప్తి.


**ధనుస్సు:** ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**మకరం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కుంభం:** కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మీనం:** సాహితీ చర్చలు వాయిదా. ఉద్యోగులకు ఎదురు చూస్తున్న పదోన్నతి లభిస్తుంది.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
65.32 కోట్లు
మరణాలు-66.57 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 210
మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 9
మృతులు -0

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:10/12/22

DAY - SINGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 344357
2nd Prize Rs.7000/- 42733
3rd Prize Rs.3500/-
22031 30527 35004 44144 52588
58058 64875 66054 68104 83096
4th Prize Rs.200/-
0476 1185 2299 2398 2479 2502 6379
6753 7442 9442
5th Prize Rs.100/-
2641 2718 3138 5006 5310 5934 6134
6962 7561 7842
6th Prize Rs.50/-
0066 1607 3136 4554 6126 7778 9179
0704 1611 3183 4669 6191 7798 9305
0729 1623 3375 4732 6370 7995 9318
0747 1706 3420 4787 6417 8018 9451
0772 1781 3514 5034 6621 8192 9617
0885 1803 3936 5053 6654 8208 9661
1034 1935 4093 5064 6731 8239 9664
1132 1940 4121 5223 6755 8265 9775
1165 2127 4131 5245 6772 8388 9825
1197 2216 4200 5391 6907 8487 9889
1213 2684 4208 5482 7014 8538
1312 2828 4262 5844 7117 8718
1334 2863 4273 5977 7644 8753
1405 2907 4378 6098 7765 9102
1450 3059 4390 6104 7769 9176

DAY - KUIL SERIES Dr No:164
1st Prize Rs.100000/- 627893
2nd Prize Rs.7000/- 98084
3rd Prize Rs.3500/-
03834 09037 19974 25706 44844
62303 63755 76625 83429 88865
4th Prize Rs.200/-
0748 0980 2399 3735 5120 5822 6679
7000 7389 9173
5th Prize Rs.100/-
0402 2831 4806 5025 5054 5395 5680
5743 6851 8412
6th Prize Rs.50/-
0062 2232 3375 4840 6598 7665 8608
0092 2260 3630 4966 6716 7780 8781
0215 2306 3685 5045 6769 7879 8808
0398 2329 3807 5348 6839 8018 9079
0414 2403 3857 5458 6881 8086 9111
0487 2456 4006 5524 6947 8098 9175
0657 2620 4217 5583 7015 8194 9318
1045 2623 4334 5636 7051 8203 9651
1122 2825 4494 5783 7123 8307 9756
1200 2878 4553 5890 7279 8327 9988
1268 3020 4630 5895 7347 8406
1306 3049 4639 6018 7392 8407
1430 3155 4686 6084 7470 8445
1578 3297 4730 6393 7521 8531
1966 3325 4823 6472 7600 8594

## ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:10/12/22

DAY - ROSA SERIES Dr No:164
1st Prize Rs.100000/- 986986
2nd Prize Rs.7000/- 84910
3rd Prize Rs.3500/-
09996 20550 29375 33052 70787
71209 74008 86119 86852 97632
4th Prize Rs.200/-
0553 0798 1867 4135 4649 6728 6875
8440 8814 9430
5th Prize Rs.100/-
0457 1878 2914 3668 4208 4598 4625
5662 5896 8408
6th Prize Rs.50/-
0010 1452 2600 4134 6864 7860 9036
0133 1580 2944 4231 6941 7938 9121
0142 1818 3101 4305 6959 7960 9178
0202 1846 3114 4484 7330 7974 9281
0220 1863 3198 4688 7365 8015 9359
0495 1923 3218 4927 7398 8017 9376
0629 1954 3380 5077 7429 8138 9651
0782 2005 3420 5324 7450 8305 9758
0977 2021 3543 5603 7459 8375 9812
1063 2097 3798 5605 7485 8403 9995
1082 2267 3860 5623 7512 8480
1147 2294 3895 5732 7597 8653
1314 2314 3939 5871 7704 8700
1335 2381 4002 6246 7733 8859
1380 2525 4019 6318 7819 8992

DAY - DEER SERIES Dr No:164
1st Prize Rs.100000/- 448349
2nd Prize Rs.7000/- 78682
3rd Prize Rs.3500/-
16074 16767 21011 23637 28252
57796 67487 68388 86847 91265
4th Prize Rs.200/-
0254 0556 3263 4597 6807 6904 7161
7687 8442 9108
5th Prize Rs.100/-
1924 2128 2330 2972 4061 5935 6177
7124 7974 9576
6th Prize Rs.50/-
0014 1569 2915 4647 7020 8510 9332
0022 1582 2952 4731 7096 8579 9442
0247 1632 2960 5295 7183 8727 9444
0665 1788 2990 5497 7275 8770 9565
0704 1940 2992 5842 7293 8816 9595
0722 1964 3057 5897 7318 8824 9841
0758 1990 3269 6023 7440 8978 9844
0766 2099 3403 6129 7542 9024 9918
1032 2320 3459 6162 7625 9060 9932
1148 2367 3613 6456 7627 9073 9940
1301 2433 3770 6672 7875 9123
1307 2570 3780 6736 7991 9135
1328 2624 4168 6916 8070 9170
1475 2660 4258 6976 8198 9206
1491 2665 4628 6990 8500 9293

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:10/12/22

DAY - THANGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 825724
2nd Prize Rs.7000/- 14437
3rd Prize Rs.3500/-
05740 06814 17853 37481 44750
51947 52750 55042 68373 71669
4th Prize Rs.200/-
0042 0995 1818 1989 3047 3494 5626
6531 6878 8574
5th Prize Rs.100/-
0823 1013 3630 3933 5099 5345 6279
7667 9524 9967
6th Prize Rs.50/-
0041 1349 2929 4267 5981 7358 9160
0081 1458 2948 4305 6237 7430 9310
0135 1460 3076 4381 6260 7650 9328
0152 1604 3112 4386 6296 7715 9336
0167 1710 3122 4543 6511 7887 9343
0333 1745 3148 4649 6537 8002 9455
0345 1751 3221 4715 6539 8157 9809
0631 1764 3283 4742 6576 8191 9848
0679 1873 3461 4966 6648 8242 9870
0717 2037 3492 5213 6811 8390 9913
0722 2045 3766 5458 7043 8552
1053 2126 3796 5516 7097 8581
1084 2390 3993 5583 7098 8719
1118 2441 4099 5772 7120 8956
1251 2662 4129 5781 7134 9120

DAY - VAIRAM SERIES Dr No:23
1st Prize Rs.50000/- 226150
2nd Prize Rs.7000/- 35122
3rd Prize Rs.3500/-
06311 10902 20042 21643 38454
40702 62031 67839 82359 97027
4th Prize Rs.200/-
1185 2088 3879 5692 6341 7553 7813
8055 8175 8999
5th Prize Rs.100/-
1703 2018 2654 3814 4449 5403 6548
7042 7324 8244
6th Prize Rs.50/-
0001 1582 2762 4551 6133 7283 8516
0099 1758 2855 4597 6143 7377 8622
0107 1808 3017 4607 6253 7414 8687
0456 1813 3126 4754 6297 7460 8739
0581 1907 3253 4794 6310 7567 8867
0598 1945 3310 4880 6387 7594 9004
0621 2165 3688 4928 6639 7628 9319
0743 2215 3716 4980 6783 7933 9724
0821 2368 3768 5009 6947 8000 9900
1048 2377 3784 5141 7114 8018 9922
1119 2451 4051 5219 7166 8034
1143 2545 4301 5443 7188 8094
1341 2570 4302 5499 7195 8195
1407 2647 4529 5684 7209 8227
1550 2733 4531 6076 7249 8277

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:10/12/22

DAY - NALLANERAM SERIES Dr No:164
1st Prize Rs.50000/- 265783
2nd Prize Rs.7000/- 77735
3rd Prize Rs.3500/-
03611 18752 30604 32723 32916
51961 68672 69636 78276 94589
4th Prize Rs.200/-
0927 1621 1685 2437 2853 3437 6218
7396 8494 9878
5th Prize Rs.100/-
0005 0495 1409 2857 3660 5135 5924
6510 7625 8526
6th Prize Rs.50/-
0001 1460 3068 4325 5685 7543 9085
0352 1473 3206 4489 5878 7909 9178
0570 1648 3556 4510 6089 8036 9258
0670 1752 3701 4706 6092 8434 9354
0784 1929 3744 4714 6217 8448 9451
0799 1930 3830 4721 6470 8452 9549
0827 2326 3890 4929 6621 8678 9596
0830 2416 3929 5104 6940 8686 9624
0868 2505 3999 5114 6972 8714 9830
1235 2543 4078 5154 7025 8716 9856
1237 2643 4112 5198 7179 8843
1251 2660 4114 5369 7226 8884
1286 2685 4195 5379 7331 8921
1355 2924 4201 5586 7342 8971
1380 2972 4265 5650 7452 9032

DAY - MANI SERIES Dr No:23
1st Prize Rs.50000/- 724989
2nd Prize Rs.7000/- 83736
3rd Prize Rs.3500/-
03059 04082 12161 32922 38383
55068 63088 66552 84682 94611
4th Prize Rs.200/-
0897 2897 3339 4024 4961 5272 6320
6750 6999 9653
5th Prize Rs.100/-
0990 2238 4686 4787 4870 5402 6620
7315 9181 9947
6th Prize Rs.50/-
0444 1389 3331 4131 5898 7562 9422
0455 1554 3479 4143 5941 7769 9481
0493 1776 3508 4192 6046 7818 9581
0616 1814 3537 4194 6129 7847 9778
0636 1816 3598 4241 6195 7848 9795
0739 1961 3692 4337 6254 7883 9878
0791 2016 3694 4723 6621 8124 9879
1025 2086 3721 4852 6855 8196 9880
1067 2213 3847 5057 6947 8320 9894
1118 2281 3874 5172 6989 8720 9976
1239 2488 3913 5205 6995 8850
1262 2964 3945 5413 7100 8918
1284 2966 3965 5491 7313 9016
1330 3260 3980 5561 7318 9162
1376 3288 3997 5742 7329 9174

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:10/12/22

DAY - KUMARAN SERIES Dr No:164
1st Prize Rs.50000/- 465740
2nd Prize Rs.7000/- 32292
3rd Prize Rs.3500/-
08380 13508 18786 55760 65526
67380 68545 70190 83354 86719
4th Prize Rs.200/-
0519 0666 1714 3373 4596 7600 7807
7998 8343 9036
5th Prize Rs.100/-
0189 0464 0669 1808 2097 3105 4122
5621 7393 8072
6th Prize Rs.50/-
0117 1343 2975 4402 5787 7395 9066
0227 1468 3086 4424 5963 7417 9183
0262 1562 3183 4501 6050 7424 9417
0435 1787 3229 4562 6218 7783 9442
0713 1848 3341 4801 6260 7802 9770
0769 1914 3347 4882 6321 7866 9786
0814 2116 3396 4907 6630 8002 9820
0843 2197 3528 4934 6664 8041 9877
1036 2234 3696 4945 6711 8366 9926
1111 2356 3775 5047 6759 8446 9963
1202 2371 3938 5131 6887 8633
1231 2590 4026 5183 7106 8657
1293 2604 4116 5320 7119 8660
1320 2919 4258 5408 7125 8958
1332 2952 4319 5499 7263 8983

DAY - VISHNU SERIES Dr No:164
1st Prize Rs.50000/- 332862
2nd Prize Rs.7000/- 84538
3rd Prize Rs.3500/-
08137 10121 17475 26086 58625
59081 59356 60126 70265 71089
4th Prize Rs.200/-
0526 2354 2661 3436 5792 6834 7215
8308 9433 9782
5th Prize Rs.100/-
0837 1244 3286 3417 3959 4631 4855
6745 8472 8629
6th Prize Rs.50/-
0083 2063 3833 5194 6578 7786 9049
0096 2212 4209 5318 6697 7803 9069
0105 2300 4255 5354 6730 7856 9092
0196 2523 4300 5493 6768 7930 9221
0384 2865 4348 5572 6830 7964 9250
0429 2895 4411 5630 6860 8003 9336
0480 2897 4504 5732 6980 8180 9597
0715 3039 4513 5966 7017 8290 9960
0902 3061 4526 6103 7041 8380 9980
0939 3413 4553 6143 7050 8554 9991
0983 3499 4653 6193 7089 8675
1094 3642 4823 6367 7363 8699
1376 3729 4925 6458 7366 8745
1633 3749 5025 6486 7466 8875
1965 3822 5189 6493 7557 9023

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:10/12/22

SWARNALAXMI SERIES Dr No:164
1st Prize Rs.50000/- 719128
2nd Prize Rs.7000/- 87810
3rd Prize Rs.3500/-
19666 21553 32119 43434 54523
65322 76303 87220 98306 98540
4th Prize Rs.200/-
0624 0918 2917 2998 4817 5210 7200
7809 7948 7949
5th Prize Rs.100/-
0122 0275 0950 1766 4162 4526 4865
4959 8084 8236
6th Prize Rs.50/-
0009 0662 1982 3657 5298 6896 8644
0180 0734 2000 3891 5442 7146 8738
0182 0813 2207 4138 5539 7194 8740
0237 0971 2225 4183 5560 7234 8795
0258 1010 2293 4297 5674 7276 8825
0302 1099 2532 4534 5820 7517 9007
0365 1104 2583 4555 5858 7785 9446
0375 1238 3112 4593 6039 7924 9469
0438 1255 3132 4678 6118 8090 9600
0446 1457 3134 4842 6283 8281 9659
0501 1497 3196 4888 6350 8285
0537 1759 3204 5007 6356 8351
0621 1789 3232 5089 6467 8368
0643 1837 3432 5133 6793 8377
0657 1850 3556 5134 6874 8516

DAY - LION SERIES Dr No:23
1st Prize Rs.50000/- 831297
2nd Prize Rs.7000/- 42311
3rd Prize Rs.3500/-
18645 29739 31596 42990 47589
53513 64332 64975 75362 86725
4th Prize Rs.200/-
0592 1488 2125 3649 5825 7774 7896
8215 9065 9789
5th Prize Rs.100/-
0854 3452 3804 4698 4983 5609 5629
6598 6774 9957
6th Prize Rs.50/-
0090 1904 2783 4342 5316 6870 8556
0148 1952 2971 4504 5495 6922 8589
0219 2108 3207 4509 5526 7056 8654
0353 2163 3211 4619 5537 7228 8718
0463 2253 3235 4653 5599 7373 8807
0483 2390 3239 4671 5602 7426 8869
0596 2411 3570 4804 5650 7514 8903
0720 2459 3590 4814 5698 7597 9124
0870 2462 3643 4835 5901 7651 9296
0918 2552 3675 4842 6360 8072 9912
0994 2562 3925 4947 6386 8087
1197 2597 3930 5063 6414 8141
1536 2625 4062 5140 6416 8162
1614 2703 4177 5199 6464 8288
1652 2704 4252 5281 6793 8479

# నీట మునిగిన శ్రీకాళహస్తి

## భారీగా పంట నష్టం



నదిలో నీటి ప్రవాహం దృశ్యం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 10 ప్రభాతవార్త** ఈ ఏడాది వర్షాభావంతో అల్లాడుతున్న అన్నదాతలకు మాండూస్ తుఫాను జనాన్ని గడ గడ లాడించింది, రెండు రోజుల పాటు ఇటు జనాన్ని గడ గడలాడించగా అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేసింది.గ్రామాలకు పట్టణాలకు సంబంధం లేకుండా చేసింది.రోడ్లను చిందర వందర చేసింది,రైతులకు వెతలు మిగిల్చింది.ఎటు చూసినా వరదలే వరదలు అన్నట్లు మారింది. 2008 తరువాత మళ్ళీ భారీ ఎత్తున ఒక్కరోజు వర్షం జన జీవనాన్ని అతలాకుతలం చేసింది. నష్టాలను ఇప్పటి వరకు అంచనా వేయటానికి వీల్లేకుండా ఉంది. శనివారం సాయంత్రం వరకు అందిన సమాచారం మేరకు శ్రీకాళహస్తి పట్టణంతో చుట్టుపక్కల ఉన్న పల్లెలకు సంబంధాలు తెగాయి. ఇక పట్టణంలో వాన నిలిచినా జన జీవనం కుదుట పడలేదు. శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయం వద్ద శనివారం ఉదయం 227 మిమీల వర్షపాతం నమోదైనట్లు తహశీల్దార్ జరీనా తెలిపారు. శివారు కాలనీలు నీటిలో తేలియాడుతున్న తెప్పలా కనబడుతున్నాయి.ఎటు చూసినా నీళ్ళు అన్నట్లు జలమయమైంది. ప్రభుత్వ కార్యాలయాలు నీటిలో తెప్పలా తేలియాడుతూ కనబడింది. ముఖ్యంగా ఏరియా ఆసుపత్రి, అర్బన్, తొట్టంబేడు పోలీసుస్టేషన్లు ఆర్ అండ్‌బి అతిథి గృహం, జూనియర్ కళాశాల ప్రాంతాలతో పాటు తుడా కార్యాలయం, విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఇక లోతట్టు ప్రాంతాలైన ఎంఎంవాడ, సంతమైదానం చెంచులక్ష్మీకాలనీలో కొంత భాగం లో నీరు ప్రవేశించి గందరగోళంగా మారింది.సోమవారం సాయంత్రానికి కూడా రోడ్ల మీద, పంటపొలాల్లో నీరు నిలిచి సముద్రంలా మారింది. ఎటుచూసినా వర్షపు నీరుతో మునక ప్రాంతాలుగా మారింది. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న కాలనీ ఎస్‌డికె నగర్. ఈ కాలనీ అయ్యలనాడు చెరువుకు దిగువన ఉంది. అయితే పట్టణంలోని నీటితో పాటు కైలాసగిరుల్లో కురిసిన వర్షపు నీరు మంచినీళ్ళ గుంట నిండితే వచ్చే నీళ్ళు ఈ చెరువుకు చేరుతుంది. ఈ చెరువుకు వచ్చే వరవ కాలువ ఆక్రమణలకు గురైంది. దాంతో ఎంఎంవాడ పరిస్థితి దయనీయంగా మారింది. ఇక చెరువులోతట్టు ఆర్‌అండ్‌బి కార్యాలయం, జూనియర్ కళాశాలలను నిర్మించటంతో నీరు నిల్వ ఉండటానికి వీల్లేకుండా పోయింది. దాంతో నీరు.నిండాయి. మిగులు నీరు ఎటు వెళ్ళాలో తెలియని స్థితి ఇప్పటికే ఆర్‌అండ్‌బి అతిథి గృహం, కార్యాలయం నీటిలో తెప్పల్లా తేలుతున్నాయి. 9వవార్డు సచివాలయం బిసి హాస్టల్ పరిస్థితితోపాటు విద్యుత్ సబ్‌స్టేషన్ నీటిలో తేలియాడుతున్నాయి.ఇక ఈ కార్యాలయాలకు దిగువన ఉన్న ఎస్‌డికె నగర్ పరిస్థితి దయనీయంగా మారింది. శనివారం ఉదయం మోకాలులోతునీళ్ళు పారుతుంది. రోడ్డు మీదనే చేపలు పడుతున్నారు. కాలనీలో లక్షలు వెచ్చించి నిర్మించుకున్న అందమైన ఇళ్లలోకి నీరు చేరుతుంది. అధికారులు కూడా ఏమి చేయలేని దుస్థితి చోటు చేసుకుంది. రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గుతుంది. చుట్టుపక్కల నీళ్ళు నిలిచి గందరగోళంగా మారింది.

**మున్సిపల్ అధికారుల తిప్పలు:** శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పురాతన కాలం నాటి కాలువలు నేటి అవసరాల్ని తీర్చలేకపోతున్నాయి. ముఖ్యంగా జయరామారావువీధి, సంతమైదానంలో పరిస్థితి దయనీయంగా మారింది. అంతేకాక కాలువలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంతో భారీ వర్షాలతో పరిస్థితి ఆగమ్మగోచంగా మారింది. మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్ ముందు జాగ్రత్తగా గొడ్డెరు,ఎస్‌డికె నగర్ ప్రాంతాల్లోని అక్రమణలను తొలగించటంతో ఆ ప్రాంత ప్రజలు సురక్షితమయ్యారు. ఇక్కడ వచ్చిన భారీ నీరు స్వర్ణముః నదిలో కలిసింది.అయితే ఎడతెరపి లేని వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు వారి సిబ్బందిచే పనులు చేయించారు. ఇక అన్ని సచివాలయాలు పని చేశాయి. ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయి. ముందుజాగ్రత్త చర్యలుగా ప్రైవేటు పాఠశాలలు కూడా పని చేయలేదు. ఎడతెరపిలేని వర్షంతో దుకాణాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి.

# విజయవాడ అమరావతి ఎక్స్‌ప్రెస్ నర్సాపూర్ వరకు..

## జైపూర్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ కర్నూలు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల మధ్య తిరుగుతున్న పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల గమ్యస్థానాలను ప్రయాణికుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాలకు పెంచాలని భారతీయ రైల్వే టైం టేబుల్‌కమిటీ చేసిన ప్రతిపాదనలను రైల్వే బోర్డు ఆమోద ముద్ర వేసింది. విజయవాడ-సాయినగర్ షిర్డి-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 17208/07 ఎక్స్‌ప్రెస్ రైలును మచిలీపట్నం వరకు పొడిగించారు. విజయవాడ-ధర్మవరం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 17215/16 ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా మచిలీపట్నం వరకు పొడిగించారు. దీంతో ఈ నాలుగు రైళ్లుకూడా గుడివాడ, గుడ్లవల్లేరు, పెదనరైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విజయవాడ-హుబ్లీ-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపూర్ వరకు పొడిగించారు. దీంతో అమరావతి ఎక్స్‌ప్రెస్ గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, భీమవరం, పాలకొల్లు రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది. తాండూరు-నాందేడ్-తాండూరుల మధ్య తిరిగే నెంబర్ 17663/64 ఎక్స్‌ప్రెస్ రైలును గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రాయచూరు వరకు పొడిగించార. ఈ రైళ్లకు సేడం, చిత్తాపూర్, సైదాపూర్, యాద్గీర్‌రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ కల్పించారు. హైదరాబాద్-హడాప్సర్-హైదరాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17013/14 త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఖాజీ పేట వరకు పొడిగించారు. దీంతో ఈ రైళ్లు సికింద్రాబాద్, భువనగిరి జనగాం రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది. నంద్యాల-కడప-నంద్యాల మధ్య తిరిగే నెంబర్ 77401/02 పాసింజర్ రైలును రేణిగుంట వరకు పొడిగించారు. దీంతో ఈ పాసింజర్ రైళ్లు మార్గ మధ్యంలో ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, ఓబుళవారిపల్లి, కోడూరు, బాలపల్లె రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ కల్పించారు. నిజామాబాద్-కరీంనగర్-నిజామాబాద్‌ల మధ్య తరిగే నెంబర్ 77259/60 పాసింజర్ రైళ్లను బోధన్ వరకు పొడిగించారు. దీంతో ఈ రైళ్లు మార్గ మధ్యంలో జనకంపేట, గాంధీ పార్కులలో నిలుస్తోంది. విశాఖ-కాచిగూడ-విశాఖల మధ్య తిరిగే నెంబర్ 12861/62 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను మహబూబ్‌నగర్ వరకు పొడిగించారు. దీంతో ఈ రైళ్లు మార్గ మధ్యంలో కాచిగూడ, సాద్‌నగర్, మహబూబ్‌నగర్, గద్వాలలో నిలుస్తోంది. విశాఖ-విజయవాడ-విశాఖల మధ్య తిరిగే నెంబర్ 22701/02 డబుల్‌డెక్కర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను గుంటూరు వరకు పొడిగించారు. ఇందుకు సంబంధించి ఆయా రైళ్లకు సంబంధించిన రైళ్ల రాకపోకల వివరాల తేదీలను నిర్ణయించి తగుచర్యలు తీసుకోవాల్సిందిగా పేర్కొంటూ రైల్లే బోర్డు ఈ మేరకు ఆయా రైల్వే జోన్, డివిజన్‌లను ఆదేశించింది.

> - తెలుగు రాష్ట్రాల్లో పలు రైళ్ల గమ్యస్థానాల పెంపు
> - టైం టేబుల్‌కమిటీ ప్రతిపాదనలను ఆమోదించిన రైల్వే బోర్డు




## బడి ఈడుపిల్లలు చక్కగా చదువుకోవాలి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ అప్పారావు

**తిరుమల,డిసెంబర్ 10 ప్రభాతవార్తప్రతినిధి**:రాష్ట్రంలో బడి ఈడు పిల్లలు బడిలోఉండి చక్కగా చదువుకోవాలనే ఆశయంతో ముఖ్యమంత్రి నాడునేడు కార్యక్రమం అమలుచేశారని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావుఅన్నారు.

ప్రతి పిల్లవాడు చక్కగా చదువుకుని ఆ కుటుంబం, ఆ తరువాత గ్రామం, జిల్లా, రాష్ట్రం బాగుపడాలనే సంకల్పం ముఖ్యమంత్రిదన్నారు.

ప్రతి కుటుంబంలో పిల్లలు బడిలో ఉండాలని ,బాలల హక్కులను పరిరక్షిస్తామని తెలిపారు. శనివారం ఉదయం అప్పారావు వెంకన్నను దర్శించుకున్నారు.

# తొట్టంబేడు మండలాన్ని కుదిపేసిన తుఫాన్

**తొట్టంబేడు, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** మాండూస్ తుఫాను ప్రభావం తొట్టంబేడు మండలాన్ని తీవ్రంగా కుదిపేసింది. లోతట్టు ప్రాంతాల్లో సహా పలుదళిత, గిరిజనవాడలు నీటితో నిండిపోయాయి. ఎక్కడ చూసినా రోడ్లుపై నీటిప్రవాహం కనపడుతూ పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు ఎడతెరపిలేని వర్షం పడడంతో మండలంలో ఎన్నడూ లేని విధంగా ఒకేరోజు 216.6మి.మీ వర్షపాతం నమోదవడం రికార్డుచోటుచేసుకుంది. మండలంలో ఈనెల వర్షపాతం175.5మి.మీ వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా ఈనెల 2వతేదీన 13మి.మీ. 9వ తేదీన 3.6మి.మీ వర్షపాతం నమోదైంది. ఒక్క పదోతేదీ మాత్రమే 216.6మి.మీ వర్షపాతం నమోదైంది. గతనెల సాధారణ వర్షపాతం 330.4మి.మీ ఉండగా 267.6మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు గ్రామాల్లో ప్రజల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఓవైపు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు నీటిలో మునిగిపోవడంతో పాటు రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఇక మండలంలోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామంలో రోడ్డుపైనే నీటిప్రవాహం రావడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి నీరు చేరడంతో వారు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. గ్రామంలోని నిమ్మకాయల శ్రీరాములురెడ్డి, లక్ష్మమ్మలు ఇంటిలోకి నీరు మోకాలిలోతు చేరడంతో వారిద్దరిని చుట్టుపక్కల కాలనీ వాసులు వారి ఇంటికి తీసుకెళ్ళారు. ఇక బోనుపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఏరు పొంగి ప్రవహించడంతో బోనుపల్లి, కంచనపల్లి, అంజూరు, శ్రీకృష్ణాపురం గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఇక కారాకొల్లు గ్రామానికి వెళ్ళే సమీపంలో ఉన్న వాగు పొంగడంతో దొంగలముదూరు, కారాకొల్లు గ్రామాలకు రాకపోకలు లేవు. శుక్రవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు అవస్థలు పడ్డారు. ఇక చిట్టత్తూరు నుంచి రామలింగాపురంకు వెళ్లే మార్గం వర్షపునీటితో కొట్టుకుపోవడంతో ఈమార్గంలో కూడా రాకపోకలు లేవు. చియ్యవరం మార్గంలో ఉన్న వాలగలమంద బ్రిడ్జిపై నీటి ప్రవాహం ఓమోస్తారుగా ప్రవహిస్తోంది. మండలంలో వరిపైర్లు ఎక్కడ చూసినా చెరువులను తలపిస్తున్నాయి. చిట్టత్తూరు, కొత్తకండ్రిగ, రాంబట్లపల్లి, చియ్యవరం, చోడవరం, కాసారం, లక్ష్మిపురం గ్రామాల్లో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వర్షాభావ పరిస్థితిని తెలుసుకునేందుకు తహశీల్దార్ ఐ.సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ మురళీ, విఆర్‌ఓ గోపి, పంచాయతీ కార్యదర్శి భార్గవ్‌లు గ్రామస్తులతో చర్చించారు. చిట్టత్తూరు కొత్తకండ్రిగ వద్ద కొందరు మట్టిని తొలడంతో వర్షపునీరంతా సమీపంలోని ఇండ్లలోకి చేరుకుంది. దీంతో అధికారులు చిట్టత్తూరు సర్పంచ్ కృష్ణమూర్తి, గ్రామస్తులతోచర్చించి వర్షపునీటిని వెళ్ళేందుకు జెసిబితోకాలువలు తవ్వించారు. ఏది ఏమైనా మాండోస్ తుఫాను తొట్టంబేడు మండలాన్ని కుదిపేసిందని చెప్పవచ్చును.

# మోడీ డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ట్రిపుల్ ఇంజన్‌తో కూలుస్తాం!

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త**దేశంలో మతోన్మాద కార్పొరేట్ భక్తుల కబంధ హస్తాలు నడుపుతునన మోడీ డబుల్ ఇంజన్ ప్రభ్వాన్ని ట్రిపుల్ ఇంజన్‌లో కూలుస్తామని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం అఃల భారత కార్యదర్శి బి.వెంకట్ హెచ్చరించారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని దండమూడి రామలక్ష్మి కళ్యాణ మండపంలో గత మూడ్రోజులుగా నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. మోడీ డబుల్ ఇంజన్‌ను కూల్చడానికి వ్యవసాయ కార్మికులు, కార్మికులు, దళితులు, రైతులను ఏకం చేస్తామన్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది ఏప్రియల్ 5వ తేదిన పార్లమెంట్ మార్చ్ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. పోలవరం ప్రాజెక్ట నిర్వాసితులకు పూర్తి పరిహారం ఇచ్చేందుకు సీఎం జగన్ నోరు విప్పాలన్నారు. ప్రజల జీవన విధానాలు మారేందుకు కార్మిక లోకాన్ని ఏకం చేసి ఐక్య ఉద్యమాలు నిర్మిద్దామని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, ఎ.రవి, జిల్లా అధ్యక్షుడు ఎం.జీవరత్నం, కార్యదర్శి పి.రామకృష్ణ పాల్గొన్నారు.

# ఫ్లోరోసిస్‌తో చతికిలబడుతున్న బతుకులు

## - ఆర్థిక స్థితిగతుల కారణంగా ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్న ప్రజలు

## - మోకాళ్ల నొప్పులు పోవడానికి స్టెరాయిడ్స్ వినియోగిస్తున్న ఆర్‌ఎంపిలు

**ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** మోకాళ్ల నొప్పి తగ్గేందుకు వేసుకున్న ఇంజెక్షన్ వికటించి ఇద్దరు మృతి చెందిన సంఘటన శ్రీ సత్యసాయి జిల్లా ఓబుళదేవరచెరువు మండలం తుమ్మలకుంట్లపల్లిలో చోటు చేసుకున్న విషయం విదితమే. తుమ్మలకుంట్లపల్లి గ్రామానికి చెందిన పప్పూరమ్మ(52), బసప్పగారిపల్లికి చెందిన మంకముతక రామప్ప(60) మృతి చెందారు. తుమ్మలకుంట్లపల్లి గ్రామానికి చెందిన ఓబులేసు, పీరాల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. శ్రీ సత్యసాయి జిల్లా ఓబుళదేవరచెరువు మండలంలో కొన్ని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని భూ గర్భ జలాలలో అధిక శాతం ఫ్లోరిన్ కెమికల్ అధికంగా ఉంది. అయితే ఇటీవల కాలంలో అంటే గడచిన 10 సంవత్సరాల నుండి మినరల్ వాటర్‌ను ప్రజలు తాగడానికి వినియోగిస్తున్నారు. అయితే గతంలో చేతిపంపునీరు, బావుల్లో నీరు తాగడానికి ఉపయోగించేవారు. ఆ సందర్భంలో అప్పటి కాలంలో ఉన్న నడివయస్కులు, వృద్ధులకు ఆ నీటిలో ఎక్కువ శాతం ఫ్లోరిన్ ఉండడం వల్ల వారికి ఎముకలు చాలా బలహీనమై మోకాళ్ల చిప్పలు, కీళ్లు అరిగిపోయి చతికిలపడ్డాయి. ఈ నేపథ్యంలో తాము నడవలేనిసి స్థితిలో ఉన్న కారణంగా లక్షలు వెచ్చించి వైద్యచికిత్సలు చేయించుకోలేక నాటు వైద్యులను ఆశ్రయించక తప్పడం లేదు. ఇందుకు మరో కారణం ఏమిటంటే కేవలం రూ 500లతో మోకాళ్లకు ఇంజెక్షన్‌లు వేసి నయం చేస్తామన్న గంపెడు ఆశతో నాటు వైద్యుల బారిన పడుతున్నట్లు తెలుస్తోంది. గ్రామీణుల అవసరాన్ని కొంత మంది నాటువైద్యులు అవకాశంగా తీసుకుని మోకాళ్ల నొప్పులు నయం చేస్తామంటూ మెడికల్ క్యాంపులు పెడుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే అమడగూరు మండలం పూలకుంటపల్లి గ్రామ పంచాయితీ కేంద్రంలో చిత్తూరు జిల్లాలోని కలికిరి, సదుం, మహల్ తదితర ప్రాంతాల నుంచి ఆర్‌ఎంపి వైద్యులు ఈ నెల 3వ తేదీన మెడికల్ క్యాంపు పెట్టారు. ఇందులో భాగంగానే దాదాపు 30 మందికి పైగా నడివయస్కులు, వృద్ధులకు మోకాళ్లకు ఇన్‌జెక్షన్‌లు వేసినట్లు తెలిసింది. కాగా వీరిలో 20 మందికి పైగా ఈ సూది మందు వేసిన వారు ప్రస్తుతం బాగానే ఉన్నట్లు సమాచారంగా ఉంది. అయితే మిగిలిన 5, 6 మందికి ఈ మందు వికటించి ఇద్దరు మృతి చెందగా మరో నలుగురు పరిస్థితి ఆందోళకరంగా ఉంది. ఇందుకు ప్రధాన కారణం మోకాళ్ల నొప్పులను తగ్గించేందుకు ఆర్‌ఎంపి వైద్యులు కొత్తగా మందులు ఏవి కనిపెట్టలేదన్నది జగమెరిగి సత్యం మరీ ముఖ్యంగా మోకాళ్ల నొప్పులను తగ్గించేందుకు వారు ప్రధానంగా వాడే మెడిషన్ విషయానికి వస్తే స్టెరాయిడ్స్, కార్టీజోన్స్ తప్ప వేరే ఏ మందు వాడడం లేదని పలువురు మెడికల్ సర్జన్ డాక్టర్లు ఘంటాపథంగా చెబుతున్నారు. ఇందులో మొదటిగా హైలురానిక్‌యాసిడ్, కార్టికోస్టెరాయిడ్, ప్లానెట్‌రిచ్‌ప్లాస్మా, విస్కోసంప్లిమెంటేషన్ వంటి ఇంజెక్షన్‌లను లేదా మాత్రలను ఇస్తారని ఇందులో ప్రత్యేక ఏమీ లేదని ప్రముఖ వైద్యులు చెబుతునాన్నరు. ఈ స్టెరాయిడ్స్, కార్టీజోన్ మందులను వైద్య నిపుణల పర్యవేక్షణలో మాత్రమే అది తగిన మోతాలో మాత్రమే వినియోగించాలని చెబుతున్నారు. మరీ ముఖ్యంగా ఈ స్టెరాయిడ్స్ ఇంజెక్షన్‌లు వేసేటప్పుడు డయాబెటిష్, హైబీపి, ఆస్మా ఉన్న వారికి అదికూడా వారి వయసును బట్టి, రోగనిరోదకశక్తిని బట్టి వేయాలని సూచిస్తున్నారు. పూలకుంటపల్లిలో నాటు వైద్యులు కూడా ఇదే తరహాలో స్టెరాయిడ్స్‌ను మితిమీరిన మోతాదులోనూ, వృద్ధులకు, షుగర్, బీపి ఉన్న వారికి వాడడం వల్ల వారు ఆమోతాదుకు తట్టుకోలేక మృతి చెంది ఉండవచ్చునని వైద్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నాటు వైద్యులు ఆర్థికంగా పుంజుకోవాలన్న ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాల వారి జీవితాలతో చెలగాటం ఆడడం శ్రేయష్కరం కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వైద్యం వికటించి మంచానపడ్డ పీరా



## తుఫాన్ ఎఫెక్ట్ !

### తిరుమలలో పాపవినాశనం గేట్లు ఎత్తివేత

### - ఐదు జలాశయాల్లో నిండుకుండలా వరదనీరు

**తిరుమల,డిసెంబర్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడి తీరందాటిన మాండూస్ తుఫాన్ ప్రభావంతో శనివారం వేకువజాము నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఎడతెరపిలేకుండా జోరు వాన కురుస్తుండటంతో భారీగా వరదనీరు చేరింది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుమలక్షేత్రంలోని ఐదు ప్రధాన జలాశయాలకు భారీగా వరదనీరు చేరింది. ఇప్పటికే ఈశాన్యరుతుపవనాలు, బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో గతనెలలో కురిసిన వర్షాలకు వరదనీటితో జలకళ సంతరించుకున్నా, మాండూస్‌తో పూర్తిగా జలాశయాలన్నీ సామర్థ్యానికి చేరాయి. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం వరకు వరదనీటితో నిండిపోయి నిండుకుండల్లా మారాయి. శనివారం ఉదయానికి తిరుమలకు ప్రధాన తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు అయితే దాదాపు 2,893 అడుగుల వరకు నీరు చేరింది. పాపవినాశనం 697.14అడుగులు కాగా పూర్తిస్థాయిలో నీటితో కళకళలాడుతోంది. భారీగా వరద నీరు చేరుతుండటతో మధ్యాహ్నానికి పాపవినాశనం గేట్లు తెరిచి నీటిని బయటకు విడుదలచేశారు. ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యంతో నిండిపోయింది. ఇక తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. పసుపుధార 2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం, కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యంతో తొణికసలాడుతున్నాయి. తిరుమల లోని ఐదు జలాశయాలు కలిపి 14,304, 49లక్షలగ్యాలన్లు నీటిసామర్థ్యం . శనివారంనాటికి ఈ ఐదుజలాశయాలు పూర్తిస్థాయిలో 13, 886,49లక్షల గ్యాలన్లు నీటితో ఉన్నాయి. ఇప్పుడు కురిసిన భారీ వర్షాలకు ఐదు జలాశయాల్లో నీరు దాదాపు పూర్తిస్థాయిలో చేరి ంది. తిరుమలలోని జలాశయాలన్నీ నీటితో నిండి పోయాయి. టిటిడి అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భక్తులసంఖ్య రోజుకు 95వేలమంది వరకు తిరుమలకు వచ్చేరోజుల్లో నీటి వాడకం కూడా అధికంగానే వుంటుంది. అన్ని జలాశయాలు నిండితే ఏడాదివరకు నీటిసమస్య తలెత్తదు.

# మంచుపల్లకి కవితా సంపుటి పుస్తకావిష్కరణ



కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న మంత్రి రోజా

**పుత్తూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త :** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా శనివారం తిరుపతిలో రాయచోటి ఎమ్మెల్యే, అసెంబ్లీ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి ఒఎస్‌డిగా అమరావతిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎం.ప్రభాకర్ రచించిన మంచుపల్లకి కవితా సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరించారు. రచయిత ప్రభాకర్ కడప జిల్లా పొద్దుటూరు పట్టణానికి చెందిన వారు. సాహిత్యంలో రచయితకు ఇటీవలే తమిళనాడు హోసూరులోని ఆసియా వేదిక్ కల్చరర్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఇది వరకు డాక్టర్ ప్రభాకర్ ‘నో మోర్ టియర్స్’, ‘జననం-జీవనం-మరణం’, వాయులీన విధ్వాంసుడు పెద్ద జమాలప్ప జీవిత సంగ్రహం, అభివృద్ధి - సంక్షేమం, శ్రీకృష్ణదేవరాయల 500 సంవత్సర పట్టాభిషేక మహోత్సవం తదితర పుస్తకాలను రచించారు. పుత్తూరు పట్టణంలోని పలు విద్యా సంస్థలు సంయుక్తంగా 2021వ సంవత్సరంలో డాక్టర్ ప్రభాకర్‌కు ‘సాహితీ రత్న’ బిరుదుతో గౌరవించాయి. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ సామాజిక స్పృహ, విజ్ఞానం తదితర అంశాలకు సంబంధించిన రచనలు కూడా చేసి సమాజాన్ని జాగృత పరచాలని రచయిత డాక్టర్ ప్రభాకర్‌ను కోరారు. ఆయన మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్షించారు. రచయిత డాక్టర్ ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ మొదట నో మోర్ టియర్స్, తన రెండో కవితా సంపుటి మంచుపల్లకి అని తెలిపారు. జీవితం సంపూర్ణమవడానికి మనిషి మస్తిష్కానికి కవిత్వం అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉమర్ ఖయ్యాం, గాలిబ్ గజల్స్, ఎంకి, కిన్నెర సాని పాటలు, కృష్ణశాస్త్రి పక్షాలు, గుంటూరు శేషేంద్ర శర్మ, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి, శ్రీశ్రీ కవిత్వంతో తాను ప్రభావితమైనట్లు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో పుత్తూరు మునిసిపల్ వైస్‌ఛైర్మన్ డి.జయప్రకాష్ (చిట్టి), కెఎంఆర్ గ్రూప్ ఆఫ్ కాలేజీస్ డైరక్టర్ కె.టి.ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎజిపి బి.రవీంద్ర, రాయలసీమ విద్యాసంస్థల అధినేత ఆనందరెడ్డి, మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ అధికారిక ట్విట్టరు ఖాతా హ్యాక్

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విటరు ఖాతా హ్యాకింగ్ గురైంది.శుక్రవారం అర్ధరాత్రి నుంచి కొందరు హ్యాకర్లు వైకాంగ్రెస్ పార్టీ ట్విటరు ఖాతాను హ్యాక్ చేసి వింతవింత ట్వీట్‌ను చేయడాన్ని ఆ పార్టీ డిజిటల్ మీడియా ప్రతినిధులు గుర్తించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ(ఆంగ్లంలో పెద్ద అక్షరాలల్లో) పేరిట ఆ పార్టీ ఏర్పాటు చేసిన ట్విటరు ఖాతాలో ప్రభుత్వ కార్యక్రమాలు,సీఎం జగన్ ప్రసంగాలు,పార్టీకి సంబంధించిన కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు పోస్టులు పెడుతుంటారు.ట్విటర్ ఖాతాలో ప్రొఫైల్ ఫోటో, ఖాతా వివరాలను హ్యాకర్లు మార్చివేసినట్లు తెల్లవారు జామున గుర్తించారు.పలు రకాల జంతువుల కార్టూనుల ఫోటోలను హ్యాకర్లు ట్విటరులో హ్యాకర్లు పోస్టు చేసారు.కొన్ని గంటలూ ఈ తరహా పోస్టులు కొనసాగుతున్నాయి,

పార్టీ ట్విటరు ఖాతా హ్యాకింగ్‌ను గుర్తించి వైకాంగ్రెస్ పార్టీ డిజిటల్ మీడియా విభాగం గుర్తించింది.పోస్టుల్లో భిన్నత్వాన్ని ఈ విభాగం గుర్తించింది.ట్విటరు ఖాతా పునరుద్దరణ కోసం ప్రయత్నాలు చేస్తోంది.

ఈ ఖాతాను హ్యాక్ చేసిన వారిని సైబర్‌క్రైమ్ పోలీసు గుర్తించినట్లు సమాచారం ప్రచారం అవుతుంది.

తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశవ్యాప్తంగా రబీ (యాసంగి) సాగు ఆలస్యమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. సీజను ప్రారంభమై నెల రోజులు అయినా ఇంకా స్పీడందుకోలేదు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఖరీఫ్ (వానాకాలం) పంటల వసూళ్లలో జరుగుతున్న ఎనలేని జాప్యం కారణంగా రబీ సాగుకు రైతులు సమాయుత్తం కాలేని నిస్సాహాయ పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఖరీఫ్ కోతలు పూర్తవ్వాలంటే ఈ నెలాఖరు వరకూ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. దీనికి తగినట్లుగా కొన్ని చోట్ల అధిక వర్షాలు,మరికొన్ని చోట్ల లోటువర్షపాతం వెరసి ఖరీఫ్ పంటల కోతలు, మార్కెటింగ్‌కు అంతరాయం ఏర్పడుతుండగా, రబీనాట్లకు అవాంతరాలు ఎదురవుతున్నాయి.ప్రస్తుతపరిస్థితుల్లోవివిధ ప్రాంతాల్లో నారు మడులు పూర్తయ్యే సరికే ఈ నెలాఖరు అయ్యే వీలుంది.దీంతో జనవరి నెలాఖరుకు గాని రబీ నాట్లు పూర్తయ్యే అవకాశాలు లేవనేది స్పష్టమవుతోంది. మరోపక్క కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు, దీనికి తగినట్లుగా కొనుగోలు కేంద్రాల్లో కోతల ఫలితంగా వ్యవసాయ పంటలనిమిత్తం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రానిదుస్థితి నెలకొంది. ఏటా పెట్టుబడులు పెరుగుతున్నా, మద్దతు ధరలు మాత్రం ఆ మేరకు పెరగడం లేదు. కేంద్ర ధరల నిర్ణయక కమిటీ ఆధ్వర్యంలోఅంతంత మాత్రంగా పెంచి మద్దతు ధరలను ప్రకటిస్తున్నాతక్కువ పెట్టుబడి పెడుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడం విచిత్రం. ఇక కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు గిట్టుబాటుకాని నేపథ్యంలో ఆయారాష్ట్ర ప్రభుత్వాలుదానికి అదనంగా మరికొంత మొత్తాన్ని ప్రకటించడం సర్వసాధారణం.కర్ణాటక,తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అక్కడి ప్రభుతాలు కేంద్రం ప్రకటించే మద్దతు ధరలకు అదనంగా క్వింటాకు రూ.500నుండిరూ.800 వరకూ భరిస్తూ రైతులకు నష్టంలేకుండా సహాయం చేస్తున్నాయి.అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం రెండు ప్రభుత్వాలు అటువంటి అదనపు ఆర్థిక సాయాన్ని చేయకుండా చోద్యం చూస్తున్నాయి.

# అంతంత మాత్రంగానే రబీసాగు

**సిహెచ్ వి వి రఘుబాబు**

ప్రస్తుత రబీ సీజనులో దేశ వ్యాప్తంగా సాగు ఇంకా ఊపందుకోలేదు. సీజన్ ప్రారంభమై నెల దాటినా ఇంకా ముందుకు సాగడం లేదు. రబీ సాగుకు కేంద్ర రాష్ట్రాలు అరకొరగానే ఏర్పాట్లు చేయడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుత 2022-23 రబీలో విత్తనాలను యథావిధిగా పంపిణీ చేయడమే కాకుండా రాష్ట్రాల్లోని వర్షపాత లోటు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడానికి పప్పు ధాన్యాలు, నూనెగింజల విత్తన మినీ కిట్లను నేషనల్ సీడ్ కార్పొరేషన్, నాఫెడ్ వంటి సంస్థల ద్వారా కేంద్రం అందిస్తోంది. రబీలో ప్రత్యేక కార్యక్రమంగా 18 రాష్ట్రాల్లోని 301 జిల్లాల్లో రూ.50.41 కోట్ల విలువ చేసే 26,53,183 రాప్సీడ్, ఆవాలు మినీకిట్లను ప్రంపిణీ చేపట్టింది. ఖరీఫ్‌లో వర్షపాతం తక్కువ,లోటు ఉన్న బీహార్, ఉత్తరప్రదేశ్,జార్ఖండ్‌తో పాటు, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలకు పప్పుధాన్యాలు, నూనెగింజల విత్తన మినీకిట్‌లను పంపిణీ చేసింది. తెలంగాణ,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాల కోసం రబీకి వేరుశెనగ వంటి నూనెగింజలు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్‌లో అవిసె గింజలు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణల్లో కుసుమ, సోయాబీన్ వంటి చిన్న నూనెగింజలను పంపిణీ చేసింది. మద్దతు ధరల విషయానికి వస్తే రబీ సీజనులో ఎంఎస్పీని కేంద్రం పెంచింది. గోధుమలు,ఆవాలు, శనగలు, మసూర్, బార్లీ, కుసుమ పంటలకు రూ.200 నుండి రూ.500 వరకూ పెంచింది. అలాగే 2022-23 పంట కాలంలో 180.18 లక్షల టన్నుల యూరియా, 55.38 లక్షల టన్నుల డీఏపీ, 14.35 లక్షల టన్నుల ఎంఓపి, 56.97 లక్షల టన్నుల ఎన్‌పికె, 33.64 లక్షల టన్నుల ఎస్ఎస్పీ అవసరం ఉంటుందని అంచనా వేసింది. ఇందులో ఇప్పటివరకూ యూరియా 92.54 లక్షల టన్నులు, డీఏపీ 36.90 లక్షల టన్నులు, ఎంఓపి 5.28 లక్షల టన్నులు, ఎన్‌పికె 40.76 లక్షల టన్నులు, ఎస్ఎస్పీ 24.79 లక్షల టన్నులను అందుబాటులో ఉంచింది. ఇక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల వద్ద 54.11 లక్షల టన్నుల యూరియా, 12.33 లక్షల టన్నుల డీఏపీ, 5.03 లక్షల టన్నుల ఎంఓపి, 24.77 లక్షల టన్నుల ఎన్‌పికె, 15.54 లక్షల టన్నుల ఎస్ఎస్పీ ఎరువుల నిల్వలు ఉన్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు, మరికొన్ని రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత రబీ సీజనులో దేశవ్యాప్తంగాఇప్పటి వరకూ 514.41 లక్షల హెక్టార్లలో మాత్రమే వివిధ పంటలు సాగయ్యాయి. వీటిలో గోధుమలు 255 లక్షల హెక్టార్లలో, వస్తోంది. రెండు తెలుగు రాష్ట్రంల్లో దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ వరి నాట్లు వేయడానికి కూలీలు దొరకడం లేదు. మరి కొన్ని ప్రాంతాల్లో ఒక్కో కూలిరోజుకు రూ.500 నుండి రూ. 700 వరకూ డిమాండ్ ఉంటోంది. యంత్రాలను ఉపయోగిస్తే వాటికి డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె భారీగా ఉంటోంది. ఈ పరిస్థితుల్లో తెలంగాణలో వానాకాలం పంటలు పూర్తయిన ప్రాంతాల్లో పొలాలు దుక్కులు దున్ని



వరి కేవలం 10 లక్షల హెక్టార్లలో వేశారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రబీ పంటల సాగు రైతులకు పెను భారంగా తయారైంది. గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. పెట్టుబడులు భారీగా పెరగడం, పంటలకు తెగుళ్లు, చీడ పీడలు సోకడం, అసలు పంటలను కొనుగోలు చేస్తారో లేదో తెలియక అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరిగాయి. వరి నాట్ల నుండి దాదాపు అన్ని పంటల సాగుకు పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సి యాసంగి పంటల సాగుకు సిద్ధం చేస్తూ విత్తనాలు వేస్తున్నారు. వానాకాలం సాగు చేసిన వరి పంట కోతలు పూర్తయ్యేందుకు మరో రెండు వారాలు పట్టనుంది. నాలుగో వారం నుండి తెలంగాణలో యాసంగి పంటల సాగుఊపందుకుంటుందనే అంచనాలు ఉన్నాయి. ఇందుకుగాను తెలంగాణకు 10.21 లక్షల టన్నుల ఎరువులను కేంద్రం కేటాయించింది. ఇందులో యూరియా 7.89 లక్షల టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 5.76 లక్షల టన్నులు, డీఏపీ 1.25 లక్షల టన్నులు, పొటాష్ 1.02 లక్షల టన్నులు, సూపర్ ఫాస్ఫేట్ 0.29 లక్షల టన్నులు కేటాయించింది. సాగు విషయానికి వస్తే సాధారణ విస్తీర్ణం 47,85,513 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 13.27 శాతం మేర 6,35,227 ఎకరాల్లో విత్తడం జరిగింది. గత ఏడాది ఇదే సమయానికి 8,14,862 ఎకరాల్లో విత్తనాలు వేశారు. ప్రధాన పంట వరి సాగు నత్తనడకన సాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 33.53 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయాలనే లక్ష్యం కాగా ఇప్పటివరకూ కేవలం 6,459 ఎకరాల్లోనే పడ్డాయి. ఈ విధంగా వరి నాట్లు ఒక్క శాతానికి కూడా చేరలేదు. అయితే కంది, పెసర, శెనగ, మినుము వంటి అన్ని రకాల పప్పు ధాన్యాలు 76.90 శాతంగా 3.01 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. అలాగే 1.17 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 19,127 ఎకరాల్లో జొన్న, 1,572 ఎకరాల్లో గోధుమ, 2.75 లక్షల ఎకరాల్లో శెనగ, 18,453 ఎకరాల్లో మినుము, 1,775 ఎకరాల్లో పెసర, వేరు శెనగ 1.40 లక్షల ఎకరాలు, పొద్దుతిరుగుడు 3,585 ఎకరాలు, కుసుమ, ఆవాలు మరో 9 వేల ఎకరాల్లో సాగయ్యాయి. దీనికి తగినట్లుగా ఈ సీజనులో తెలంగాణలో విత్తనాలకు కొరత ఏర్పడింది. మేలు రకం విత్తనాలను అందుబాటులో ఉంచడంలో వ్యవసాయ శాఖ విఫలమైంది. మూడు కిలోలు ఉండే ఆర్ ఎక్స్ బ్యాగ్ 900 రూపాయలు ఉండగా వ్యాపారులు ఒక్కోలా 1,800 రూపాయల నుండి 3,500 రూపాయల వరకూ అమ్ముతున్నారు. విత్తనాలకు ఇచ్చే రాయితీలకు సైతం మంగళం పాడింది. కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు ఎత్తివేశారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా 28 శాతం మేర వివిధ పంటలు సాగయ్యాయి. మొత్తం 58 లక్షల ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటి వరకూ 16 లక్షల ఎకరాల్లో వేశారు. ఇందులో వరి 20.77 లక్షల ఎకరాలకు 12 శాతం మేర 2.45 వేల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. వరి, కంది, మొక్కజొన్న తదితర ఆహార ధాన్యాల సాగు లక్ష్యం 52.45 లక్షల ఎకరాలకు 27 శాతం చొప్పున 14.10 లక్షల ఎకరాల్లో, ఆయిల్ సీడ్ 3.68 లక్షల ఎకరాలకు 27 శాతంగా లక్ష ఎకరాల్లో సాగు చేశారు. ఈ విధంగా తెలుగు రాష్ట్రాల్లో రబీ సాగు జోరందుకోవాలంటే జనవరి వరకూ సమయం పట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి. ●

గుజరాత్

# మోడీ మేజిక్!

**ఎ.వి.వి ప్రసాద్**

అనూహ్యమైన ఆధిక్యం, ఇప్పుడు బిజెపి సొంతం. గుజరాత్‌లోనే గతంలో సృష్టించిన రికార్డులను సైతం అధిగమించి సరికొత్త రికార్డును ఎన్నికల తెరపై నిలిపింది. రాజకీయ విశ్లేషకుల అంచనాలను సైతం మించి బిజెపి దూసుకుపోయింది. ఇది ఒక రకంగా ఆ పార్టీకి శుభసూచకమే. కేంద్రంలో నరేంద్రమోడీ, అమిత్‌షాలు అధికారంలో ఉండగా గుజరాత్‌లో బిజెపి ఓడిపోయే అవకాశమే లేదు. అందుకే అందరు బిజెపి మరోసారి తప్పక విజయం సాధించగలదనే అంచనా వేశారు. ఎగ్జిట్‌పోల్స్ కూడా అదే చెప్పాయి. అయితే ఆ పోల్స్‌లో ఇచ్చిన నంబర్ల కంటె చాలా ఆధిక్యతతో బిజెపి వరుసగా ఏడోసారి అధికారంలోకి రావడమే విశేషం. ఎన్నికలంటే ఓట్లు, సీట్లే గనుక జయాపజయాలను వాటితోనే తూచడం జరుగుతుంది. ఆ లెక్కన చూస్తే బిజెపి సాధించిన విజయం అద్వితీయం. అసెంబ్లీలోని 182 సీట్లలో 156 సీట్లు సాధించడమంటే సాధారణ విషయమేమీకాదు. గతంలో కాంగ్రెస్ మాధవ్‌సింహ్ సోలంకి నాయకత్వంలో అత్యధికంగా 149 సీట్లు సాధించి రికార్డులు సృష్టించగా, ఇప్పుడు ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి ఆ రికార్డును అధిగమించి 156 సీట్ల దాకా వెళ్లింది. పశ్చిమబెంగాల్‌లో లెఫ్ట్‌ఫ్రంట్ గతంలో వరుసగా ఏడుసార్లు అధికారంలోకి వచ్చి దేశఎన్నికల చరిత్రలోనే సరికొత్త రికార్డ సృష్టించగా, ఇప్పుడు బిజెపి కూడా గుజరాత్‌లో వరుసగా ఏడోసారి అధికారంలోకి వచ్చి లెఫ్ట్‌ఫ్రంట్ రికార్డుతో సరితూగింది. అంతేగాక ఓట్ల శాతంలో కూడా ఈ ఎన్నికల్లో బిజెపి సరికొత్త రికార్డును సృష్టించడం మరో విశేషం.అధికార బిజెపికి అత్యధికంగా 52.50 శాతం ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థిఅయిన కాంగ్రెస్‌కు 27.28శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. ఢిల్లీలోను, పంజాబ్‌లోను అధికారంలో ఉన్న కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆప్ గుజరాత్ ఎన్నికల్లో బరిలోకిదిగి దాదాపు 13శాతం ఓట్లు సాధించిందంటే దేశంలో ఆ పార్టీ క్రమంగా ఎలా బలం పెంచుకొంటున్నదో అర్థంచేసుకోవచ్చు.ఇక్కడ బాగా నష్టపోయింది కాంగ్రెస్ ఒక్కటే. ఉత్తరప్రదేశ్ తరహాలోనే గతంలో గుజరాత్‌లోనూ ఓ వెలుగు వెలిగిన కాంగ్రెస్ పార్టీ క్రమంగా కనుమరుగయ్యే దశకు చేరుకొంది. గుజరాత్‌తోపాటు ఎన్నికలు జరిగిన హిమాచల్‌ప్రదేశ్‌లో మెజరిటీ సీట్లు సాధించి అధికారంలోకి రాగలిగినా అక్కడ ఆ పార్టీకి లభించిన ఓట్ల శాతం ఆశాజనకంగా లేదనేచెప్పాలి. అక్కడ కాంగ్రెస్‌కు 43.9 శాతం ఓట్లు వస్తే,బిజెపికి 43శాతం లభించాయి.అంటే తేడా ఒక్క శాతం కంటె తక్కువన్నమాట. అంత తక్కువ తేడాతో అధికారంలోకి వస్తే అది నిరంతరం ఆందోళన కలిగిస్తూనే ఉంటుంది. గుజరాత్‌వరకుచూస్తే కాంగ్రెస్‌కు తీవ్రనష్టం వాటిల్లిందనే చెప్పాలి.కనీసం ప్రతిపక్ష హోదానైనా దక్కించుకోలేకపోయింది. ఆ హోదారావడానికి కనీసం 19 సీట్లు లభించవలసి ఉండగా,కాంగ్రెస్‌కు దానికి రెండు తక్కువగావచ్చాయి.



నరేంద్రమోడీ

అదే సమయంలో బిజెపి మరింతగా బలపడడం గమనించవలసిన అంశం. దానికి ప్రధాన కారణం మోడీ తన రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యమివ్వడమేనని చెప్పాలి. ఇటీవలి కాలంలో గుజరాత్‌లో అన్నిరంగాలలోను సాధించిన ద్విగుణీకృతమైన అభివృద్ధి ఆ పార్టీ ఆధిక్యతను పెంచడానికి ఎక్కువ దోహదపడిందనిపిస్తుంది. ప్రధాని మోడీ కాలికిబలపం కట్టుకొన్నట్లుగా రాష్ట్రంలో అడుగడుగునా పర్యటించి, సాధించిన అభివృద్ధిని ప్రజలకు తెలియచెప్పడంలో నూరు శాతం ఫలితాలు సాధించారని కూడా చెప్పాలి. 15రోజుల్లో 31 ఎన్నికల ర్యాలీలలో పాల్గొనడమేగాక కీలకమైన అహ్మదాబాద్, సూరత్ జిల్లాల్లో రెండు భారీరోడ్‌షోలు కూడా నిర్వహించారు. ముఖ్యంగా అహ్మదాబాద్‌లో 16 నియోజకవర్గాల పరిధిలో డిసెంబర్ 1న చేపట్టిన భారీరోడ్‌షోకు దాదాపు 10లక్షల మంది తరలివచ్చారంటే ప్రజలను ఆకర్షించడంలో మోడీ మంత్రం ఎంత బాగా పనిచేసిందో అర్థమవుతుంది. అమిత్ షా అయితే నెలరోజులపాటు రాష్ట్రంలోనే మకాంవేశారు.కేంద్ర మంత్రులు, సీనియర్ నేతలు రాష్ట్రానికి ప్రవాహంలా వచ్చారు. బూత్‌స్థాయిలో ఓటింగ్ శాతం పెరిగేట్లు చేయడంలో బిజెపి నేతలు కృతకృత్యులు కావడం వల్లనే ఓటింగ్ శాతం అంత అధికంగా పెరిగినట్లు కనిపిస్తుంది. 2017లో కాంగ్రెస్ గెలిచిన మూడుడజన్ల సీట్లపై ఈసారి బిజెపి ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించింది.మోర్బీ, సురేంద్రనగర్, సోమనాథ్, అమ్రేలీ వంటి కాంగ్రెస్ కంచుకోటల్ని సైతం కూల్చివేయడానికి ప్రణాళికలు వేసి ఫలితం సాధించింది.మూడేళ్ల క్రితం లోక్‌సభ ఎన్నికల్లో 62 శాతం ఓట్లతో 173అసెంబ్లీ స్థానాలకు సమానమైన 26పార్లమెంటు సీట్లను బిజెపికి అప్పగించిన ప్రజలు ఇప్పటికీ అదే ఆదరాభిమానాలను కలిగి ఉన్నారని తాజా ఫలితాలతో తెలుస్తుంది. ఈ విజయాలను సాధించడంలో మోడీప్రభావమే ప్రధానంగా కనిపిస్తుంది. జనాభాలో దాదాపు 13 శాతం ఉన్న పటేదార్ల మద్దతును తిరిగి కూడగట్టుకోవడంలో మోడీ రూపొందించిన వ్యూహం మరింత రాచబాటనువేసింది. పటేదార్ల నేత హార్దిక్‌పటేల్‌ను కాంగ్రెస్‌నుంచి రప్పించడంలో వ్యూహం ఫలించడం,రిజర్వేషన్లలో వారికి లాభం చేకూరడం బిజెపికి ఎక్కువలాభించాయి. ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువగా ఉన్నదని ప్రతిపక్షాలు చేసిన ప్రచారం కూడా తాజా ఫలితాలతో వీగిపోయింది. ఇక దృష్టి అంతా మరో 12 లేదా14నెలల్లో జరిగేసాధారణ ఎన్నికలపైనే.గుజరాత్ మోడల్ ఆ ఎన్నికలపై కూడా పనిచేస్తే మరోసారి బిజెపి కూటమి తప్పక అధికారంలోకి వస్తుందనే చెప్పాలి.ఓ అయిదారు రాష్ట్రాలలోని ప్రాంతీయపార్టీలు బలంగా ఉన్నచోట కూడా ఫలితాలు మెరుగు పరచుకొనే కృషిని బిజెపి సమర్థంగా చేయగలిగితే వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి రాగలుగుతుంది. మోడీ, అమిత్‌షాల వ్యూహరచన ఎలా ఉంటుందో మరి. ●

అమెరికా

# చరిత్రపుటలకెక్కిన 'స్వలింగ' చట్టబద్ధత!

**గన్ని మోహన్**

ప్రపంచవ్యాప్తంగా స్వలింగ వివాహాల జనాభా పెరుగుతోంది. ఒకే లింగనిష్పత్తికి చెందిన వారు పెళ్ళిళ్ల చేసుకోవడం ప్రపంచంలోని మొత్తం 33దేశాలు చట్టబద్ధం చేసాయి. అత్యధికంగా మెక్సికోలో ఉన్నట్లు తేలింది. ప్రపంచంలో సుమారు 1.35 బిలియన్ల జనాభా ఇలా స్వలింగ వివాహాలు చేసుకుంటున్న జంటలున్నారు. అంటే ప్రపంచంలోని మొత్తం జనాభాలో వీరి వాటా 17శాతంగా ఉంది. ఇటీవలే కొత్తగా ఆండోర్రాదేశంలో స్వలింగ వివాహాలకు అనుమతినిచ్చే చట్టం వచ్చే ఏడాది ఫిబ్రవరినుంచి అమలుకువస్తోంది. వీరిలో స్వలింగవివాహాలు చేసుకున్న జంటలు 44.7 సంవత్సరాల సగటు వయసుతో ఉన్నారు.అదేవిధంగా లెస్బియన్లుగా పేర్కొంటున్న మహిళల్లో వయసు సగటున 49.6గా ఉంటున్నట్లు అంతర్జాతీయ సర్వేలు సైతం చెపుతున్నాయి. వీరిలో శ్వేతజాతీయులు 74శాతం ఉంటే లాటిన్ అమెరికా జనాభాల్లో 11 శాతం, నల్లజాతీయుల్లో తొమ్మిది శాతం మందివరకూ ఉన్నారు. అమెరికా చట్టసభల్లో తాజాగా స్వలింగ వివాహాలు, కులాంతర వివాహాలను చట్టబద్ధంచేసే బిల్లుకు ఆమోదం పొందడం ఆదేశంలోని సేమ్‌సెక్స్ జంటల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. సెనేట్‌లో ఆమోదం పొందిన ఈ బిల్లు తాజాగా ప్రతినిధుల సభలోకూడా ఆమోదంపొందింది. ఇక బిల్లుపైఅమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకంచేస్తే చట్ట రూపంలోకి వస్తుంది.ఎన్నోఏళ్లుగా ఈ స్వలింగ వివాహాలు, కులాంతర వివాహాలు చేసుకుంటున్న జంటల పరిరక్షణకోసం అమెరికాలో పెద్దపెద్దపోరాటాలే జరిగాయి. గడచిన మూడుదశాబ్దాలుగా జరుగుతున్న ఈపోరాటం ఇపుడు వారికి ఊరటనిచ్చింది. ఈ బిల్లు 258:169 ఓట్ల మెజార్టీతో ఆమోదం పొందింది. డెమొక్రాట్లతోపాటు రిపబ్లికన్లు 38 మంది సైతం ఈ బిల్లుకు మద్దతు తెలపడంతో అనూహ్యమెజార్టీతో ఆమోదం పొందిందని సభాస్పీకర్ నాన్సీ పెలోసీ ప్రకటించారు. రిపబ్లికన్లలో 169మంది మాత్రం ఈ బిల్లును వ్యతిరేకించారు. అయినా కూడా ఈ బిల్లుకు చట్టబద్ధత కావాలని పోరాడుతున్న మహిళా నేతల్లో స్పీకర్ నాన్సీ పెలోసీ కూడా ఒకరు. గతనెలలోనే సెనేట్‌లో ఈ బిల్లును 61:36 ఓట్లతేడాతో ఆమోదించారు. ఆ తర్వాత వివాహ చట్టం కోసం ఓటింగ్ నిర్వహించారు. ఓటింగ్ సమయంలో సెనేట్ డెమొక్రాట్లు 12మంది రిపబ్లికన్ల కూడా బిల్లుకు తమసమ్మతి తెలుపుతూ ఓటింగ్‌లో పాల్గొన్నారు. ప్రతి అమెరికన్ గౌరవం, సమానత్వం కోసమే డెమొక్రాట్లపోరాటానికి చట్టరూపం కలుగుతోందని, స్వలింగ, కులాంతర వివాహాల ఉల్లంఘనను సమర్థించాలని ఈసందర్భంగా సభలో స్పీకర్ పెలోసీ మద్దతివ్వడం చూస్తుంటే అమెరికా జనాభాలో అత్యధికంగా ఉన్న ఈజనాభాకు పెద్ద ఊరట లభించినట్లయింది. అమెరికా చట్టాల ప్రకారం వివాహసమానత్వాన్ని కాపాడేందుకు చట్టం చర్యలుచేపడుతుంది. ఈ బిల్లు వల్ల అన్ని రాష్ట్రాల్లో ఇకపై ఈ తరహా పెళ్ళిళ్లకు



శ్వేతసౌధం


గుర్తింపు వస్తుంది. ఈ చట్టం ఎల్జీబిటి న్యాయవాదుల మద్దతుతోపాటు చర్చ్‌ఆఫ్ జీసస్‌క్రైస్ట్ ఆఫ్ లేటర్‌డే సెయింట్స్‌సహా అనేక మతపరమైన సంస్థల మద్దతు కూడా లభించింది. అయినా కూడా చాలామంది అమెరికా మతపరమైన సాంప్రదాయ వాదులు ఇప్పటికీ స్వలింగ వివాహాన్ని బైబిల్‌కు విరుద్ధంగానే భావిస్తున్నారు. 2015లో అమెరికా సుప్రీంకోర్టు స్వలింగ వివాహాలను చట్టబద్ధంచేస్తూ తీర్పునిచ్చింది. దీనితో ఈ తీర్పుకు అనుగుణంగా ఇప్పుడు బైడెన్ పాలకులకు చట్టం తప్పనిసరిగా చేయాల్సిన అవసరం ఏర్పడింది. కొత్తగా వస్తున్న ఈబిల్లుతో 1996నాటి వివాహ పరిరక్షణ చట్టం రద్దవుతుంది. ఈ చట్టంప్రకారం వివాహాన్ని ఒకపురుషుడు, ఒకస్త్రీమధ్య కలియకగా నిర్వచించింది. సుప్రీంకోర్టు తీర్పులో స్వలింగ జంటలకు సమాఖ్య ప్రయోజనాలను నిరాకరించిన వివాహ పరిరక్షణ చట్టంలోని కొంతభాగం 2013లోనే మార్పులు చేసారు. ఇపుడు ఈ కొత్తచట్టంతో అమెరికా సంయుక్త రాష్ట్రాల పరిధిలోని స్వలింగ సంపర్కులు, కులాంతర వివాహాలు చేసుకునే జంటలకు ఎంతో రక్షణ లభిస్తుందని అంచనా. ప్రత్యేకించి ఈబిల్లుపైనే డెమొక్రాట్లు చిరకాలంగా పోరాటం చేసారు. 2019 నాటి జనాభా లెక్కలను పరికిస్తే అమెరికాలో స్వలింగ జంటలు 9.80 లక్షలమందివరకూ ఉన్నారు. అలాగే 4.69 లక్షలమంది అవివాహిత స్వలింగ సంపర్కులు ఉన్నట్లు తేలింది.వీరు ఇప్పటికీసహజీవనం చేస్తున్నట్లు అమెరికా జనాభా గణాంకాల నివేదికల్లోనే స్పష్టం చేసారు.వీటికితోడు ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే 1.91లక్షలమంది చిన్నారులు వారిస్వలింగ తల్లితండ్రులతోనే జీవిస్తున్నారు. ప్రస్తుతం సాంప్రదాయ బద్ధంగా జరుగుతున్న మహిళ పురుషజంటలవివాహాలతోపోలిస్తే వీరి జనాభా రానురాను పెరుగుతోంది. అలాగే వివిధ కులాలుమతాల్లో పెరుగుతున్న చైతన్యంతో యువతలో కూడా ప్రేమవివాహాలకు మొగ్గుచూపిస్తున్నారు. రాజకీయాల్లో ఓటుబ్యాంకు కోసమైనా వీరివివాహాలకు చట్టబద్ధత తీసుకురావాలన్న నినాదం డెమొక్రాట్లు భుజాన వేసుకున్నారు.సుమారు 30ఏళ్లనుంచి ఈ హక్కుల పరంగా పోరాటం జరుగుతున్నప్పటికీ రిపబ్లికన్ల హయాంలో ఇలాంటి చట్టాలకు అంతగా ప్రాధాన్యత లభించలేదు.ఇపుడు జోబైడెన్ అధ్యక్షుడుగా ప్రమాణం చేసినతర్వాత ఎన్నాళ్లుగానో స్వలింగజంటలకు మోక్షం లభించినట్లయింది.వారి వివాహాలకు చట్టంరక్షణ కల్పిస్తోంది.అందుకేనేమో ఇపుడుడెమొక్రాట్లవైపే ఈజనాభా ఎక్కువ శాతం మొగ్గుచూపుతున్నట్లు అక్కడి సర్వేలు కూడా స్పష్టంచేస్తున్నాయి.కొన్ని దేశాల్లో ఈవివాహాలు ఎక్కువగా మహిళల్లోనే కనిపిస్తున్నాయి. ఈతరహా జంటల్లో మొత్తం 53.4శాతం వారే ఉంటున్నట్లు అంచనా.కేవలం 46.6శాతం మంది మాత్రమే పురుషులుంటున్నారు.మొత్తంగాచూస్తే ఏళ్లతరబడి ఎదురు చూస్తున్నబిల్లు ఆమోదంపొంది చట్టబద్ధతకురావడంతో ఇపుడు ఈజాతిలో ఆనందాలకు అవధుల్లేవు. ●

# బిసిలకు న్యాయం జరిగేదెప్పుడు?



మన్నరం నాగరాజు

భారతదేశ ప్రజలమైన మేము అనే భావాక్యంతో మన రాజ్యాంగం ప్రారంభమవుతుంది. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేయడం, ప్రజాప్రతినిధులు, అధికారులు, న్యాయమూర్తులు ప్రజానీకానికి జవాబుదారీ వహించడం కీలకం. వీటికి చట్టబద్ధత కల్పించిందే రాజ్యాంగం. రాజ్యాంగ బద్ధత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ఇక భారత్ ఒక సంపూర్ణ ప్రజాస్వామ్య దేశం. అర్థబానిస సమాజం నుంచి రాజరికం దాకా వచ్చి ప్రస్తుతం ప్రజాస్వామ్యం వద్ద మనదేశం నిలిచింది. అందుకు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు సాగాయి. అన్నీ కులాలకు, సామాజికవర్గాలకు వారి జనాభా దామాషా వాటా దక్కాలి. అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి వెల్లివిరిస్తుంది. కానీ ఈ దేశంలో గత 75సంవత్సరాలుగా తెలంగాణలో మెజారిటీ ప్రజలు 56శాతం జనాభా కలిగిన బిసిలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ, న్యాయ సామాజిక రంగాలలో వాటా దక్కడం లేదు. ఉన్నత న్యాయస్థానాలలో ప్రైవేట్‌రంగంలో, పారిశ్రామిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లేదు. బిసిలకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరగాలి. బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, వాటా కల్పించాల్సిన సమయం ఆసన్నమైంది. ఎందుకంటే బిసిలు పన్నులు కట్టి కేంద్రరాష్ట్ర బడ్జెట్లు పెంచుతున్నారు. బిసిలు కష్టపడి పనిచేసి దేశ సంపద సృష్టిస్తున్నారు. బిసిలు ఓట్లేసి రాజ్యాధికారం ఇస్తున్నారు. ఇది ఒక కోణం. ఇంకొక కోణంలో బిసిల మానవ వనరులను, వారి శక్తియుక్తులను ప్రతిభను, సృజనాత్మక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవలసిన అవసరం ఉంది. భారతదేశం ప్రపంచంలో అగ్రభాగాన నిలవాలంటే అధికశాతం జనాభా గల బిసిలను అభివృద్ధి చేయకపోతే ఎలా అవుతుంది?వారి మేధోశక్తిని, శ్రమశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించాలి. భారతదేశంలోని బిసిలకు అన్ని రంగాలలో ముఖ్యంగా రాజకీయ, పాలన, న్యాయ, ఆర్థిక, పారిశ్రామిక, ఉద్యోగాలలో జనాభా ప్రకారం ఇవ్వాలి. ఈ దేశంలోని దాదాపు 85 కోట్ల మంది బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించలేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఒక సర్వేలో బిసిల శాతం రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగరంగంలో 15 శాతం, ఉన్నత న్యాయవ్యవస్థలోనూ 2 శాతం, పారిశ్రామిక రంగంలో ఒక శాతం మాత్రమే ప్రాతినిధ్యం ఉన్నట్లు లెక్కలు తేల్చారు. దేశంలోని దాదాపు 75 శాతం జనాభా గల బిసిలకు 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఈ దేశం ప్రజాస్వామ్యదేశం ఎలాఅవుతుంది? ఈ దేశ సామాజిక పునాదుల నిర్మాణం కులం ఆధారంగా నిర్మించబడింది. అలాంటప్పుడు ప్రతికులానికి, వర్గానికి వారి వారి జనాభా నిష్పత్తిలో అన్ని రంగాలలో వాటా ఇవ్వాలి. కాని ఏడు దశాబ్దాలుగా ఇవ్వకుండా అన్యాయం చేశారు. ఇప్పుడైనా ఇవ్వడానికి ముందుకు రావాలి. రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని కేంద్రప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వారా తెలిసింది. కేంద్రమంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రి వర్గంలో లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీలు, కౌన్సిల్‌లో 75 సంవత్సరాలు బిసిల ప్రాతినిధ్యం సర్వేచేసి లెక్కించగా, 14 శాతం దాటలేదంటే బిసిలకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. అలాగే దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే 16 రాష్ట్రాల నుండి ఒక బిసి ఎంపి స్థానం కూడా లేదు. దేశంలో 2,642 బిసి కులాలు ఉండగా 2,550 కులాలు ఇంతవరకు పార్లమెంటులో అడుగుపెట్టలేదు. తెలంగాణలో 119 ఎమ్మెల్యేలు ఉంటే బిసిలు కేవలం 21 మంది మాత్రమే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 175 మంది ఎమ్మెల్యేలు ఉండగా బిసిలు కేవలం 42 మంది మాత్రమేఉండటం శోచనీయం. ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఇదెలా ప్రజాస్వామ్యమవుతుంది. 56 శాతం జనాభా గల బిసిలకు ప్రాతినిధ్యం ఏదని ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. బిసిలు ఓట్లు వేయడానికేనా! అలాంటప్పుడు ఇది ఎట్లా ప్రజాస్వామ్యం అవుతుంది. ఇంత అన్యాయమా! ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది. డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో డబ్బులు లేని




బిసిలు ఎన్నికలలో గెలవలేరు. ప్రజాస్వామ్యం, ధనస్వామ్యంగా మారింది. రానురాను ఎన్నికల ఖర్చు పెద్దఎత్తున పెరుగుతుంది. కొన్ని రాష్ట్రాల్లో ఎంపి ఎన్నికల ఖర్చు అనాది కారణంగా దాదాపు 50 కోట్ల నుండి రూ.100 కోట్ల వరకు ఖర్చుపెడుతున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల ఖర్చు రూ.5కోట్ల నుండి రూ. 40కోట్ల వరకు ఖర్చుపెడుతున్నారు. ప్రజాస్వామ్యం ఎలా మనుగడ కొనసాగుతుంది. పేద బిసి కులాల వారు ఇంత పెద్దమొత్తం ఖర్చు ఎలా పెడతారు.ఎలా పోటీ చేస్తారన్న వెయ్యి మిలియన్ డాలర్ల ప్రశ్న. బిసిలకు రిజర్వేషన్లు పెడితే తప్ప బిసిలు ఎన్నికల్లో పోటీ చేయలేరు. ఈ దేశంలోని ప్రతి కులానికి, సామాజిక వర్గానికి వారి వారి జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య మౌలిక లక్షణం. బిసిలకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారు. కానీ రాజకీయ రంగంలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించలేదు. రాజ్యాంగ రచన సమయంలోనే బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సినప్పటికీ కానీ కల్పించకుండా అన్యాయం చేశారు. 75 సంవత్సరాల కాలంలో 121 సార్లు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టారు కానీ బిసిలకు రాజ్యాధికారంలో వాటా కల్పించడానికి పార్లమెంటులో బిసిబిల్లు పెట్టలేదు. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశంలో అతిపెద్ద జనాభా గల బిసిలకు రాజకీయ రంగంలో 14 శాతం ప్రాతినిధ్యం లేదంటే చట్టసభలలో బిసిలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెట్టవలసిన అవశ్యకతను తెలుపుతుంది. రాజకీయ రిజర్వేషన్లు పెట్టినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం వస్తుంది. ప్రజాస్వామ్యంలో మూడు వ్యవస్థలు కీలకమైనవి. న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ, ఎగ్జిక్యూటివ్ వ్యవస్థ. ఇందులో అన్ని సామాజిక వర్గాలకు వారి ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీలకు వారి జనాభా ప్రకారం ప్రాతినిధ్యం ఉండడం ప్రజాస్వామ్యంలో అనివార్యమైన పరిణామం.రాజ్యాంగబద్ధమైన బాధ్యత కూడా.ఇలాంటి పరిస్థితులలో పార్లమెంటులో బిసిబిల్లు పెట్టవలసిన సమయం కూడా ఆసన్నమైంది. పార్లమెంటులో బిసిబిల్లు పెట్టి చట్టసభలలో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జాతీయ బిసిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా రాష్ట్రంలో వేలాది ఉద్యమాలు జరిగాయి. పార్లమెంటు వద్ద ధర్నాలు జరిపి 40 సార్లు ప్రధానమంత్రితో చర్చలు జరిపారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లుపెట్టి ఆఘమేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టిన కేంద్ర ప్రభుత్వం. ఇక మూడు శాతం వారికి,పది శాతం రిజర్వేషన్లా?కాకా కాలేల్కర్ కమిటీ, మండల్ కమిషన్, వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన బిసి కమిషన్లు అన్నీ బిసిలు, ఓబిసిల జనాభా 52-55 శాతంగా నిర్ధారించాయి. చట్టప్రకారం జనాభా లెక్కల్లో ఎస్సీ,ఎస్టీ వివరాలు సేకరిస్తున్నారు. అందులో నిర్ధారించిన వారి జనాభాకు అనుగుణంగా వరుసగా 15 శాతం, 7.5 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సమూహంలో వీళ్లను మినహాయించారు. అంటే 55+15+7.5 కలిపితే 77.5 శాతం. మిగిలిన 22.5 వారికి 10 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. ఈ 22.5 శాతంలో 15 శాతం ముస్లింలు ఉన్నారు. ఈ 15 శాతం ముస్లింలలో 2019 నుండి ఇప్పటివరకు 0.5 శాతం మంది కూడా విద్యా, ఉద్యోగావకాశాలు పొందలేకపోయారు. ఈ ఏడున్నర శాతం ఈడబ్ల్యుఎస్ వర్గాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారు అంటే 8లక్షల లోపు ఆదాయం ఉన్నవాళ్లు రెండున్నర శాతానికి మించి ఉండరు.దీనివల్ల తేలేదేమిటంటే మూడుశాతం వారికి పదిశాతం రిజర్వేషన్లు దోచిపెట్టడమే. కానీ బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు పెట్టాలని 35 సంవత్సరాలుగా పోరాడుతున్నా ఇంతవరకు కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బిసిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా ఇంకా వారి సంక్షేమ పథకాలచుట్టే తిప్పడం పాలకుల అవకాశవాదానికి పరాకాష్ఠ. విద్యా, ఉద్యోగ, రాజకీయ, పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో దేశం రాకెట్ కంటే వేగంగా దూసుకుపోతున్నా, కొన్ని కులాలకు మాత్రం తాబేలు కంటే మెల్లగా తమ జాతి పయనాన్ని కొనసాగించడం పాలకుల ద్వంద్వవైఖరికి నిలువెత్తు నిదర్శనం. ప్రజాస్వామ్యంలో అన్నివర్గాల ప్రజలకు అన్ని రంగాలలో ప్రాతినిధ్యం ఉండాలి. కానీ మన భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో మెజారిటీ ప్రజలైన బిసిలకు రాజకీయ పాలన, విద్యా, ఉద్యోగ రంగాలలో ప్రాతినిధ్యం లేకపోవడానికి కారణాలను లోతుగా పరిశీలించవలసిన అవసరం ఉంది. లేనిపక్షంలో భవిష్యత్‌లో రాబోయే బిసి విప్లవానికి అగ్రకుల పాలకులు, ప్రభుత్వాలు ఆహుతి కాకతప్పదు. ●

11-12Pg5:Layout 1 12/11/22 12:33 AM Page 1





## హిమాచల్ సిఎంగా సుఖ్వీందర్ సుఖు

**సిమ్లా, డిసెంబరు 10:** హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా పని చేస్తున్న సుఖ్వీందర్‌సింగ్ సుఖును రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక చేసారు. 58ఏళ్ల సుఖు హమీర్‌పూర్‌జిల్లాలోని నాదౌన్ నియోజకవర్గంనుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండురోజులపాటు రాష్ట్ర రాజధానిలో నడిచిన హైడ్రామాకు పరిశీలకులు తెరదించారు. రాయల్‌కుటుంబానికి చెందిన మాజీ సిఎం వీరభద్రసింగ్ సతీమణి ప్రతిభాదేవిసింగ్, ఆమెకుమారుడు విక్ర మాదిత్యసింగ్‌లు గట్టిపోటీ ఇచ్చినప్పటికీ హైకమాండ్ సుఖువైపే మొగ్గు చూపించింది. పరిశీలకులు బసచేసిన హోటల్ ఎదుట రెండు వర్గాలు భారీ బలప్రదర్శనలకు దిగినప్పటికీ హైకమాండ్ రాష్ట్ర పరిస్థితులను పరిగణనలోనికి తీసుకుని సుఖునే ఎంపికచేసింది. విద్యార్థి విభాగం ఎన్‌ఎస్‌యుఐనుంచి అంచ లంచెలుగా ఎదిగిన సుఖు ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్‌గా కొనసాగుతున్నారు. న్యాయవిద్యలో పట్టభద్రుడయిన సుఖ్వీందర్ పూర్తికాలం కాంగ్రెస్ రాజకీయా ల్లోనే కొనసాగారు. హిమాచల్‌ప్రదేశ్ యూనివర్సిటీలో ప్రముఖ కార్యకర్తగా కూడా పనిచేసారు. 1980లో ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర యూనిట్‌కు నియమితుల య్యారు. రాష్ట్రయూత్‌కాంగ్రెస్‌కు 2000వ సంవత్సరంలో ప్రాతినిధ్యం వహిం చారు. ఇతర జిల్లాలనుంచే వచ్చినప్పటికీ సిమ్లా మున్సిపల్ ఎన్నికల్లో రెండు సార్లు గెలిచారు. 2008లో రాష్ట్ర యూనిట్ కార్యదర్శిగా పనిచేసారు. తర్వాత 2019లో కుల్దీప్ రాథోర్‌నుంచి రాష్ట్రచీఫ్ పగ్గాలు చేపట్టారు. ఆయనకు వీరభద్ర సింగ్‌తో ఎప్పుడూ సంబంధాలు సక్రమంగా లేవు. ఆయన్నుంచే పిసిసి చీఫ్ పదవిని హైకమాండ్ వీరభద్రసింగ్ సతీమణి ప్రతిభాసింగ్‌కు అప్పగించింది. ఎన్నికైన ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ హైకమాండ్‌కే పార్టీ శాసనసభాపక్ష నేత ఎంపిక బాధ్యతలను అప్పగిస్తూ తీర్మానించారు. అసెంబ్లీ 68 స్థానాల్లో 40గెలుచుకున్న కాంగ్రెస్ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపడుతోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 210, ఒకరు మృతి

### దేశంలో మొత్తం బాధితులు 4,46,74,649

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 210 కేసులు నమోదయ్యాయి. మృతులసంఖ్య లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,46,74,649కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటి వరకు 4,41, 39,948 మంది కోలుకోగా 4047 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెం దినవారి సంఖ్య 5,30,654కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,125కి చేరగా,79,87,486 మంది వరకు కోలుకున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,27,053కి చేరింది.అందులో 67,54,079మంది కోలుకున్నారు.71,521మంది మర ణించారు.కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,71,513కి చేరింది. అందులో 40,29,708మంది కోలుకున్నారు.40,306మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,247కి చేరింది.అందులో 35,56.121 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ఉగ్రవాదుల ఇళ్లపై బుల్డోజర్ కవాతు షురూ!

**శ్రీనగర్, డిసెంబరు 10:** జమ్ముకాశ్మీర్‌లో బుల్డోజర్ కవాతును భద్రతా బలగాలుప్రారంభించాయి. కాశ్మీర్‌లో పుల్వామా ఘటననిందితుడి ఇంటిని నాశనంచేసారు. ఉగ్రవాదసంస్థలపై కఠిన చర్యలుచేపట్టిన కేంద్రం శనివారం ఈకూల్చివేతలు ప్రారంభించింది. అయితే ఈ ఇంట్లో ఉండే ఉగ్రవాది పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కు పరారయ్యాడు. ఆ ఇంట్లో ప్రస్తుతం ఎవరూ ఉండటంలేదు. పుల్వామా జిల్లాలోని రాజౌరిలో పాకిస్థాన్ జైషే మహ్మద్‌కు చెందిన ఉగ్రవాది ఆషిక్ నెన్‌గ్రూ ఇంటిని ప్రభుత్వం బుల్డోజర్‌తో ధ్వంసంచేసింది. ఆషిక్‌నెన్‌గ్రూ పుల్వామా ఘటనలో నిందితుడిగా ఉన్నాడు. గతంలో ఓ టెన్నల్‌ద్వారా



పాకిస్థాన్‌కు పారిపోయిన ఆషిక్ పికెలో ఉంటూ భారత భూభాగంపై ఉగ్ర దాడులకు ప్లాన్‌చేస్తు న్నాడు. నైన్టన్లు అక్ర మంగా ఆక్రమించి ఇంటిని కట్టుకు న్నట్టు అధికారులు తెలిపారు. పుల్వామా ఘటనతోసహా అనేక ఉగ్రదాడుల్లో ఆషిక్ పాల్గొ న్నట్లు కేంద్ర ప్రభుత్వ విచారణసంస్థలు పేర్కొంటున్నాయి. భారత సర్కారుజారీచేసిన ఉగ్రవాదజాబితాలో నెన్‌గ్రూపేరును కూడా చేర్చారు. ఆషిక్ ఇల్లు కూల్చివేత చర్యతో టెర్రిస్టులు వారికి సహాయపడేవారికి ప్రభుత్వం స్పష్టమైన సందేశాన్ని ఇవ్వాలని భావించింది. ఉగ్రవాదచర్యలకు ఎవరు పాల్పడినా సాయపడినా ఇలాంటి కఠినమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉం టుందని ప్రభుత్వం హెచ్చరించినట్లయింది.

## కొడుకు చేతిలో హత్యకు గురైన బాలివుడ్‌నటి



**ముంబయి:** ఆస్తుల తగాదాలు రక్త సంబంధీకులను సైతం మట్టుబెడతాయన డానికి ముంబైలో జరిగిన హత్య ఒక ఉదంతం. ప్రముఖ సీనియర్‌నటి వీణాక పూర్(74)ను ఆమె కుమారుడే దారు ణంగా హత్యచేసాడు. ఈ సమాచారం తెలుసుకున్న బాలివుడ్ వర్గాలు నిర్ఘాంత పోయాయి. వీణాకపూర్‌కు ఇద్దరు కొడుకులు వారిలో ఒకడు సచిన్ ఆమెను ఆవేశంతో ఆక్రోశంతో చంపేసాడు. వీణాకపూర్ మరో కొడుకు అమెరికాలో ఉం టాడు. ఆతనికి అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పోలీ సులు కూపీ లాగడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వీణాకపూర్, సచిన్‌మధ్య ఆస్తి గొడవలు జరిగాయి. సహనం కోల్పోయిన సచిన్ తల్లిని బేస్‌బాల్ బ్యాట్‌తో కొట్టి చంపేసాడు. ఈ సంఘటనలో ఆతనికి లాలేకుమార్ మండల్‌కూడా సాయపడ్డాడు. పోలీసుల విచారణలో సచిన్ తన నేరాన్ని అం గీకరించాడు. డబ్బుకోసం కన్నతల్లిని దారుణంగా కొట్టిచంపిన కొడుకు ఘాతు కాన్ని బాలివుడ్‌వర్గాలు తీవ్రనిరసన వ్యక్తంచేసి మృతికిసంతాపం ప్రకటించాయి.



## బిఎస్‌ఎఫ్ పాక్‌రేంజర్ల మధ్య సరిహద్దుల్లో కాల్పులు

**జైపూర్, డిసెంబరు 10:** రాజస్థాన్‌లోని పాకిస్థాన్ సరిహద్దు వెంబడి ఇరుపక్షాల సైని కుల మధ్య కాల్పులు జరిగాయి. రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాలోని అనూప్ ఘర్‌సెక్టార్‌వద్ద ఈసంఘటన జరిగినట్లు సమాచారం. సరిహద్దు భద్రతాదళం, పాక్ రేంజర్ల మధ్య అంతర్జాతీయ సరిహద్దుల్లో కాల్పులు జరిగినట్లు బిఎస్‌ఎఫ్ ప్రకటించింది. సరిహద్దుల్లో భారత్‌పాకిస్థాన్ రాజస్థాన్ సరిహద్దువద్ద మొద టిసారి కాల్పులు సంఘటన చోటుచేసుకుంది. అయితే ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తేలింది. అయితే ఉద్రిక్తతలను సడలిం చేందుకుగాను బిఎస్‌ఎఫ్ ఒక సమావేశం నిర్వహించేందుకు నిర్ణ యించింది. శనివారం ఈ సమావేశానికి పాకిస్థాన్ వారినికూడా అనుమతిచ్చింది. అనూప్ ఘర్ సెక్టార్‌లోనే ఈ భేటీ నిర్వహించి ఇరుపక్షాలవారిస్థితులపై పరస్పరం చర్చిం చాలనినిర్ణయించింది. మొదట పాకిస్థాన్‌వైపునుంచి కాల్పులుప్రారంభం అయ్యా యని స్థానికులు చెప్పారు. దీనితో బిఎస్‌ఎఫ్ జవాన్లు ప్రతిఘటనచర్యగా కాల్పులుజరిపారు. గుజరాత్, పంజాబ్, జమ్ము ప్రాంతాల్లోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద. అయితే రాజస్థాన్ సరిహద్దు వెంబడి ఇలా ఎదురు కాల్పులు జరగడం చాలా కాలం తర్వాత ఈవారంలోనే జరిగింది. మరింత సమాచారం కోరుతున్నట్లు బిఎస్‌ఎఫ్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

# ఒక్కొక్కరికీ పదికోట్లు ఎరవేస్తున్న బిజెపి


### ఆమ్ ఆద్మీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకుల ధ్వజం




**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఢిల్లీమున్సిపల్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ అఖండమెజార్టీతో గెలుపొందడంతో కేంద్రంలోని బిజెపి అప్పుడే కొనుగోళ్ల కార్యక్రమాన్ని మొదలుపెట్టిందని ఆప్ నాయకులు ఆరోపించారు. బిజెపి తన చెత్తరాజకీయాలను ముమ్మరంచేస్తోందని దుయ్యబట్టారు. ఆప్ కౌన్సిలర్లు డా.రోనాక్షి శర్మ, అరుణ్ నవారియా,జ్యోతిరాణి, సీనియర్ ఆప్ నేత రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్‌లు మీడియాతో మాట్లాడుతూ మెజార్టీ మార్కుకు 30 సీట్లు తక్కువ వచ్చిన బిజెపి ఇపుడు ఆసీట్లను ఆప్ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసి తమవైపునకు తిప్పుకోవాలని చూస్తోందని ఆరోపించారు. గత ఎన్నికలకంటే సుమారు 80 స్థానాలు నష్టపోయినా ఆ పార్టీకి ఇప్పటికీ బుద్ధిరాలేదని వారు దుయ్యబట్టారు. ఎమ్మెల్యేలను కొనుగోళ్లు చేసినట్లు ఇపుడు ఢిల్లీలో కూడా ప్రారంభించిందని ఆరోపించారు. మహారాష్ట్ర, అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గోవా, గుజరాత్‌లలో అమలుచేసిన వ్యవ హారాలను ఇక్కడ కూడా అమలుచేసేందుకు నిర్ణయించిందని అది ఎంతమాత్రం వీలుకాదని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని భావించేవారిని, ప్రజల తీర్పును అవమానించేవారిని సొమ్ములతో కొను గోలు చేయాలనుకునే వారిని అరెస్టుచేయాలని ఢిల్లీపోలీస్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసారు. 30సీట్లు తక్కువ వచ్చినా మేయర్‌పీఠం మాదేనని చెప్పడం బిజెపి సిగ్గులేని తనానికి నిదర్శనమన్నారు. యోగేంద్ర చందోలియా అనే వ్యక్తి శర్మకు ఫోన్‌చేసి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశ్‌కుమార్ గుప్తా మీతో మాట్లా డ తారని, బిజెపి లోకి వచ్చేవారికోసం వందకోట్లు కేటాయించామని చెప్పారని కేవలం పదిమంది కౌన్సిలర్లను కొనుగోలుచేసేందుకేనని ఈ భారతీయ ఖోఖా పార్టీ ఒక్కొక్క కౌన్సిలర్‌కు పదికోట్లు చొప్పున కేటాయించిందని అన్నారు. తనకు మద్దతిచ్చిన వారిని, తనతో కలిసి పనిచేసినవారిని ఇపుడు వేది స్తున్నారని, వారు వారి ఇళ్లకు వెళ్లి అసభ్యంగా తిడు తున్నారని ఆరోపించారు. తీవ్రపరిణామాలుం టాయని హెచ్చరిస్తున్నారని, ప్రమాణస్వీ కారంముందే నిన్నుచంపేస్తామని హెచ్చరిస్తున్నారని చెప్పారు.

జ్యోతిరాణి భర్త మాట్లాడుతూ రోడ్డుపైనే తనను ఒక వ్యక్తి పట్టుకుని మీకు ఆఫర్ ఇస్తున్నామని, క్రాస్‌ఓటీచేస్తే 50 లక్షలు ముడ తాయని చెప్పాడని అయితే తాను తిరస్కరించారని, ఎవ్వరికీ తెలియ కుండా క్రాస్ చేయకపోతే తీవ్ర పరిణామాలుం టాయన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ నేతలు మాట్లాడుతూ ఇపుడు ఢిల్లీలో బిజెపి ఆపరేషన్ లోటస్ చేపట్టిందని ధ్వజమెత్తుతుంటే బిజెపి కూడా ఇపుడు ఆప్ ఆపరేషన్ ఝాడూ నిర్వహిస్తోందని ప్రత్యారోపణలు చేసింది.

## జి-20 ప్రెసిడెన్సీ భారత్‌కు గర్వకారణం: రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లాట్



**జైపూర్, డిసెంబరు 10:** జి-20 సదస్సుకు అధ్యక్షత వహించే అవకాశం భారత్ కు దక్కడం మన దేశానికి ఎంతో గర్వకారణమని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ అన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి పాలించిన ప్రధానమంత్రులందరు దేశాభివృద్ధికి అందించిన సహకారం, అవిరళ కృషి వల్లనే ఈ అవకాశం దక్కిందని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం సాధించినప్పటి నుంచి ప్రధానమంత్రులుగా విధులు నిర్వర్తించిన, ఇప్పటి వరకు దేశానికి చేసిన సేవలందించిన వారి సహకారం వల్లే భారత్‌కు జి-20 సదస్సుకు అధ్యక్షత వహించే సదవకాశం వచ్చిందని గెహ్లాట్ అన్నారు. దేశానికి స్వాతం త్ర్యం వచ్చిన తర్వాత.. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రపంచ సంక్షేమం కాంక్షించి పంచశీల సూత్రాలు, అలీన ఉద్యమం వంటి ఆలోచనలు చేయడం ద్వారా స్ఫూర్తిచ్చారని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో 1983లో జరిగిన అలీనోద్యమ (నామ్) సదస్సుకు భారత్ ఆతిధ్యమిచ్చిన సంగతి విదితమే. జి-20 సభ్య దేశాలన్నీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, జనాభాలో ప్రధాన వాటా కలిగి ఉన్నాయని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత దేశం జి-20 సదస్సుకు ఆతిధ్యమిస్తూ అధ్యక్ష స్థానంలో ఉండడం ద్వారా మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ స్థాయిలో చాటిచెప్పే, ప్రదర్శించేందుకు జి-20 సదస్సు ఓ గొప్ప వేదికలా ఉపయోగించుకోవచ్చన్నారు. జి-20 సదస్సు ఈసారి ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరుగుతున్న నేపథ్యంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ తన నివాసం నుంచి విడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. మన దేశంలో నిర్వహిస్తున్న జి-20 సదస్సు సందర్భంగా భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచంలో చెరగని ముద్ర వేస్తాయని, రాబోయే దశాబ్దం భారత్ దశాబ్దంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో నిర్వహించిన జి-20 సన్నాహక సమావేశంలో అనుసరించాల్సిన కార్యక్రమాలపై ప్రధానమంత్రి ఈ విడియో కాన్ఫరెన్స్‌లో మార్గనిర్దేశాలు జారీ చేశారు. ఉదయ్‌పూర్‌లో నిర్వహించిన జి-20 సన్నాహక సదస్సు సందర్భంగా రాజస్థాన్ ప్రభుత్వం కల్పించిన ఏర్పాట్లకు, ఆతిథ్యానికి, స్థానిక వంటకాలు సిద్ధం చేసినందుకు, ప్రతినిధులకు సంప్రదాయ రాజస్థానీ పద్ధతుల్లో స్వాగతాలు పలికినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ విడియో కాన్ఫరెన్స్‌లో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రాజస్థాన్‌లో ఉపయోగంలో ఉన్న డిజిటల్ లావాదేవీలు అత్భుతమని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి రాజస్థాన్ గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు హాజరయ్యారు.

# సీమాంతర ఉగ్రవాదాన్ని నిరోధించేవరకూ నో క్రికెట్

### పాకిస్థాన్ వర్సెస్ భారత్‌మ్యాచ్‌లపై కేంద్ర మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** వచ్చే ఏడాది పాకిస్థాన్‌లో జరగనున్న ఆసియా కప్‌పై వివాదాలు కొనసాగు తూనే ఉన్నాయి. పాక్‌లో భారత్ పర్యటించేది లేదని ఇప్పటికే బిసిసిఐ కార్యదర్శి జైషా చెప్పిన నేపథ్యంలో ఇరుదేశాల బోర్డుల మధ్య తీవ్ర మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్‌జైశంకర్ కూడా స్పందించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని నిరోధిం చేవరకు భారత్,పాక్ మధ్య ఎలాంటి క్రికెట్ సం బంధాలు ఉండబోవని స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన చర్చా వేదికలో ఆయన ఈ వ్యా ఖ్యలు చేశారు. టోర్నమెంట్లు వస్తూనే ఉంటాయి. అయితే ప్రభుత్వ విధానాలు, వైఖరి ఏంటో మీరు తెలుసుకోవాలి. భవిష్యత్‌లో ఏం జరుగుతుందో చూ ద్దాం. ఇదో క్లిష్టమైన సమస్య. మీతలపై గన్ పెడితే మీరు నాతో మాట్లాడుతారా? మీ పొరుగువారు బహిరంగంగా ఉగ్రవాదానికి సహాయం అందిస్తుంటే అక్కడ నాయకులు ఎవరు? క్యాంపులు ఎక్కడ ఉన్నాయనే దానిలో రహస్యమేముంటుంది. సీమాంతర ఉగ్రవాదమనేది సాధారణ విషయమని మనం ఎప్పుడూ అనుకోకూడదు. పొరుగు దేశాలపైనే ఉగ్రవాదుల్ని ప్రోత్సహించే ఘటనలు ప్రపంచంలో మరెక్కడైనా ఉన్నాయా? అలాంటిది ఎక్కడా లేదు. కాబట్టి ఇది అత్యంత సాధా రణమైనది అని జైశంకర్ అన్నారు. ఇక క్రికెట్ గురించి మాట్లాడుతూ క్రికెట్ విషయంలో మా వైఖరేంటో మీకు తెలుసు. ఉగ్రవాదాన్ని ఓ దేశం ప్రోత్సహిస్తుంటే దాన్ని మనం అంగీకరించకూడదు. మేం దీనిపై చర్యలు తీసుకోకపోతే ఇది అలాగే కొన సాగుతుంది. కాబట్టి పాక్‌పై ప్రపంచ ఒత్తిడి ఉం డాలి. ఉగ్రదాడుల బాధితులు తమ స్వరం వినిపించకపోతే పాక్‌పై ఆ ఒత్తిడి రాదు. ఆ దేశంపై ఒత్తిడి తీసుకువచ్చే విషయంలో మేం నాయకత్వం వహిస్తాం. ఎందుకంటే ఉగ్రవాదం వల్ల మనం ఎంతగానో నష్టపోయాం అని జైశంకర్ అన్నారు. జైశంకర్ తాజా వ్యాఖ్యలను పరిశీలిస్తే బిసిసిఐ, భారత ప్రభుత్వం ఈ విషయంలో ఒకే వైఖరితో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో వచ్చే ఏడాది పాక్‌లో భారత్ పర్యటించడం సాధ్యం కాకపోవచ్చు. ఇక వచ్చే ఆసియాకప్‌లో భారత్ పాక్‌లో పర్యటించ కపోతే తాము కూడా భారత్‌లో జరిగే వన్డే ప్రపం చకప్ టూర్‌కు రాబోమని పిసిబి చీఫ్ రమీజ్ రాజా ఇప్పటికే హెచ్చరించిన విషయం తెలిసిందే.

# తైవాన్‌కు 10 బిలియన్ డాలర్ల అమెరికా సైనిక సాయం



**వాషింగ్టన్, డిసెంబరు 10:** చైనా, తైవాన్‌ల మధ్య వివాదం కొనసాగుతోన్న వేళ ఆ ద్వీప దేశానికి అమెరికా భారీ సైనిక సహాయ నిధిని ప్రకటించింది. అగ్రరాజ్య ప్రతినిధుల సభ తాజాగా ఆమోదించిన రక్షణ వ్యయ బిల్లులో దీన్ని పొందు పరిచింది. ఇందులో భాగంగా తైవాన్‌కు అమెరికా నుంచి 10 బిలియన్ డాలర్ల వరకు సైనిక సాయం అందనుంది. 2023 నుంచి 2027 వరకు ఏడాదికి రెండు బిలియన్ డాలర్ల చొప్పున ఈ మొత్తాన్ని మంజూరు చేయనుంది. సెనేట్ ఆమోదం, దేశ అధ్యక్షుడు జో బైడెన్ సంతకంతో ఈ బిల్లు జాతీయ రక్షణ అధికార చట్టంగా రూపొందుతుంది. తైవాన్‌కు అమెరికా తన ఆయుధ నిల్వల నుంచి ఏడాదికి ఒక బిలియన్ డాలర్ల విలువైన రక్షణ సామగ్రి అంతజేత లేదా సైనిక శిక్షణ వంటి సేవలను సమకూర్చేందుకు ఈ చట్టం అధికారం కల్పిస్తుంది. ఫారిన్ మిలిటరీ సేల్స్ ప్రోగ్రాం కింద ఈ తోడ్పాటు అందించనుంది. తైవాన్‌తో అమెరికా రక్షణ భాగస్వామ్యాన్ని ఈ నిర్ణయాలు గణనీయంగా మెరుగుప రుస్తాయని ఫారిన్ రిలేషన్స్ కమిటీ ఛైర్మన్ సెనేటర్ బాబ్ మెనెండెజ్ బిల్లు ఆమోదానికి ముందు ఒక ప్రకటలో తెలిపారు. మరోవైపు తైవాన్‌కు సైనిక సాయం అందించాలనే అమెరికా నిర్ణయంపై చైనా తీవ్రనిరసనవ్యక్తం చేసింది. చైనా విదేశాంగ అధికార ప్రతినిధి మావో నింగ్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఎఎ పేరిట చైనా వ్య తిరేక నిర్ణయాలను ఆమో దించడాన్ని ఖండిస్తున్నా మన్నారు. ఇదిలా ఉండగా తైవాన్ తమ భూభాగమే అని డ్రాగన్ పేర్కొంటోన్న విషయం తెలిసిందే. మరోవైపు తైవాన్ దీన్ని తోసిపుచ్చుతూ వస్తోంది. ఈ విషయంపై ఇరుదేశాలమధ్య వివాదం కొనసాగుతోంది. మరోవైపు ఏమైనా సమ స్యలు తలెత్తితే తైవాన్‌కు అండగా నిలుస్తామంటూ అమెరికా పలు సందర్భాల్లో ప్రకటనలు చేసింది. ఈ క్రమంలోనే తాజాగా సైనిక గ్రాంట్‌ను ప్రకటించింది.

## ప్రధానిగా మోడీ వచ్చాక రెట్టింపైన విమానాశ్రయాలు: 8యేళ్లలో 140కి పెరిగిన ఎయిర్‌పోర్టులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రధాని నరేంద్రమోడీ అధి కారంలోకి వచ్చాక దేశంలో కార్యకలాపాలు సాగి స్తున్న విమానాశ్రయాల సంఖ్య దాదాపు రెట్టిం పయిందని అధికార వర్గాలు తెలిపాయి. 2014లో 74గా ఉన్న విమానాశ్రయాల సంఖ్య 8 ఏళ్లలో 140 కి పెరిగిందని పేర్కొన్నాయి. రాబోయే అయి దేళ్లలో ఈ సంఖ్యను 220కి పెంచాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నాయి. గోవాలో మోపా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించనున్నారు. దీని ద్వారా గోవాలో రెండో విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. దీనివల్ల గోవాకు కనెక్టివిటీ మరింత పెరు గుతుంది. దేశంలో ప్రాంతాల మధ్య కనెక్టివిటీని పెంచేందుకు ప్రధాని మోడీ కృతనిశ్చయంతో ఉన్నారని ఇందులో భాగంగానే ఈ మధ్య విమా నాశ్రయాల శంకుస్థాపనలు చేయడంతోపాటు వరుస ప్రారంభోత్సవాలు చేస్తున్నారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది నవంబర్‌లో అరుణాచల్ ప్రదేశ్‌లోని దొన్యి పోలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని జులైలో దేవ్‌గఢ్ విమానాశ్రయాన్ని మోడీ ప్రారం భించారు. అలాగే గతేడాది ఉత్తర్‌ప్రదేశ్‌లోని జవార్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన్ చేశారు. ఆదివారం ప్రారంభించబోయే విమానాశ్ర యానికి సైతం ప్రధాని మోడీ 2016 నవంబర్‌లో శంకుస్థాపన్ చేశారని అధికారులు తెలిపారు. గోవాలో ప్రస్తుతం డబోలిమ్‌లో ఒక ఎయిర్‌పోర్టు ఉంది. దానికి అదనంగా మోపాలో మరిన్ని అధు నాతన సదుపాయాలతో విమానాశ్రయం అందు బాటులోకి రాబోతోంది. మోపా ఎయిర్‌పోర్టులో రాత్రివేళ పార్కింగ్ సదుపాయం, కార్గో టర్మినల్ సదుపాయం ఉన్నాయి.



## పంజాబ్,పాక్ సరిహద్దుల్లో పోలీస్‌స్టేషన్‌పై దాడి

**ఛండీఘర్,డిసెంబరు 10:** పంజాబ్‌లోని భారత్‌పాక్ సరిహద్దుల్లో ఉగ్ర కలకలం రేగింది. సరిహద్దు జిల్లా తరన్‌తరన్‌లోని ఒక పోలీస్ స్టేషన్‌పై అర్ధరాత్రి దాడిజరిగింది. గుర్తు తెలీని వ్యక్తులు రాకెట్ లాంచర్ సాయం తో గ్రనేడ్‌తో దాడిచేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సంఘటన వెను క ఉగ్రవాదుల హస్తం ఉండి ఉంటుందన్న అనుమానాలున్నాయి. తరన్ తరన్‌లోని సర్హలీపోలీస్‌స్టేషన్‌పై ఈ దాడిజరిగింది. ఘటన సమయంలో పోలీస్‌స్టేషన్‌లో కొంతమంది సిబ్బంది ఉన్నారు. హైవేనుంచి ఈ రాకెట్‌ప్రొపెల్లెడ్ గ్రనేడ్ ఉపయోగించారు. ఈగ్రనేడ్‌పేలకపోవడంతో ఎవ రికీ ఎలాంటి హాని జరగలేదు. లాంచర్‌కారణంగా పోలీస్ స్టేషన్ స్వల్పంగా ధ్వంసం అయింది. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తు న్నారు. ఈ దాడికి తామే కారణమని ఖలిస్థానీ ఉగ్రముఠా ఒకటి ప్రక టించింది. అయితే సెక్యూరిటీ ఏజెన్సీలు మాత్రం ధృవీకరించడంలేదు. దీనివెనుక సీమాంతర ఉగ్రవాదుల హస్తం ఉండవచ్చని అనుమానం. స్థానిక గ్యాంగ్‌స్టర్లు, ఉగ్రముఠాలతోకలిసి ఈ దాడికి యత్నించి ఉండ వచ్చని నిఘా వర్గాలు అనుమానం వ్యక్తంచేస్తున్నాయి. సర్హలీప్రాంతంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్విందర్‌సింగ్ రిండా స్వస్థలం. ఇటీవల పాకి స్థాన్‌లో మృతిచెందినట్లు వార్తలు వస్తున్నా ఖచ్చితమైన ఆధారాల్లేవు. రిండా భారత్‌లోని పలు ఉగ్రకేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. ఈ ఏడా దిమేనెలలో ఇదే తరహాలో పంజాబ్‌పోలీస్ ఇంటెలిజెన్స్ విభాగంప్రధాన కార్యాలయంపై జరిగిన రాకెట్‌ప్రొఫెల్లర్‌గ్రనేడ్ దాడిలో ఈయనహస్తం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తాజా ఘటనపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడినేపథ్యంలో రాష్ట్రంలోని ఆప్ సర్కారుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## నలుగురు ఉగ్రవాదులకోసం ఎన్‌ఐఎ కాశ్మీర్‌లో పోస్టర్లు

**శ్రీనగర్, డిసెంబరు 10:** జమ్ముకాశ్మీర్‌లో నలుగురు ఉగ్రవాదుల ఆచూ కీని కనిపెట్టేందుకు ఎన్‌ఐఎ అధికారులు పోస్టర్లు వేసారు. దిరెసిస్టెం ట్‌ఫ్రంట్ పేరిట ఉన్న సంస్థ లష్కరేతాయిబా పరిధిలోపనిచేస్తోందని అధికారులు శనివారం ప్రకటించారు. నలుగురిలో ఇద్దరు పాకిస్థానీ యులు కూడా ఉన్నారని వీరంతా కూడా ఎన్‌ఐఎ వాంటెడ్ ఉగ్రవా దులుగా చెప్పారు. యువతను విప్లవభావాలవైపు నడిపించి ఈనలు గురు ఉగ్రవాదులు ఒక్కొక్కరిపైనా పదిలక్షలరూపాయలు చొప్పున రివార్డును కూడా ఎన్‌ఐఎ ప్రకటించింది. ఈ నలుగురి ఆధ్వర్యంలో పాక్ స్థావరంగాపనిచేస్తున్న లష్కరేతాయిబా యువతను విప్లవభావాలవైపు రెచ్చగొట్టి రాష్ట్రంలో విధ్వంసక కార్యకలాపాలుచేపట్టేవిధంగా వారిని ప్రోత్సహిస్తోందని ఎన్‌ఐఎ వెల్లడించింది. అంతేకాకుండా వారి ఆచూకీ తెలిసినవారికి నగదు రివార్డును కూడా ప్రకటించింది. అలాగే వారి వివరాలతోకూడిన పోస్టర్లు కూడా ఇపుడు జమ్ముకాశ్మీర్‌లో వెలిసాయి. పాకిస్థాన్ జాతీయుడు సలీమ్ రెహమాని అలియాస్ అబూ సాద్ నవాబ్‌షా, సింధ్ ప్రాంతానికి చెందినవాడుగా చెపుతున్నారు. సైఫుల్లా సాజ్జిద్‌జాట్ కసార్‌ప్రాంతంలోని షంగమంగా ప్రాంతానికి చెందినవాడు. వీరిద్దరితోపాటు శ్రీనగర్‌కు చెందిన సజ్జద్‌గుల్, రెద్వాని పాయీన్‌కు చెందిన బాసిత్ అహ్మద్‌లను ఉగ్రవాదులుగా ఎన్‌ఐఎ ప్రకటించింది. ఆచూకీ తెలిసినవారు తమసంస్థ ఇమెయిల్‌కు పంపించవచ్చని పోస్టర్లలో ఎన్‌ఐఎ ఇమెయిల్ చిరునామాను కూడా ఇచ్చింది. ఫోన్‌నంబర్లు, వాట్సాప్, టెలిగ్రామ్ నంబర్లను కూడా ప్రజలకు తెలిసేలా పోస్టర్లను వేసింది. ఆచూకీ తెలిపినవారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచు తామని ప్రకటించింది.

## రోజురోజుకూ పెరుగుతున్న మహమ్మారి 65.32కోట్లకు పెరిగిన కరోనా కేసులు, 66.57 లక్షలమంది మృతులు

**జెనీవా,డిసెంబరు 10:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి మొత్తం 65.32 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయి 66.57 లక్షలమంది చని పోయారు. మరో 37,468 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.77కోట్లకుపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు యూరోప్ దేశాల్లో మొత్తం 24.03కోట్లకుపైగా కేసులునమోదయి 19.68లక్షలమంది చనిపో యారు. మరో 7775 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.99 కోట్లకుపైగా కరోనాబాధితులుంటేవారిలో 15.69 లక్షలమంది చనిపోయారు. మరో8923 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.83 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.14 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 15.02 లక్షలమందిచనిపోయారు. మరో 9583 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 84.90 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.56 కోట్లకుపైగా కరోనా బాధితులునమోదుకాగా వారిలో 13.37లక్షలమందిచనిపోయారు. మరో 10,193 మంది పరి స్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 2.58 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4.40లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.32కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,617మందిచనిపోయారు. రికవరీలు 1.28కోట్లకుపైగా నమో దుకాగామరో 4.24లక్షలమందిఇప్పటికీ ఆసుపత్రుల్లోనే మగ్గుతున్నారు.

## ధర అమూల్యం..పైనాపిల్‌కోసం బయ్యర్ల క్యూ: ఒక్కో పండు రూ.లక్ష పైమాటే!



**న్యూఢిల్లీ, డిసెంబరు10:** పైనాపిల్ విటమిన్ సి ఎక్కువగా లభించే పండు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు మాంగనీస్, పొటాషియం లాంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. తక్కువ ధరకే దొరకడంతోపాటు పోషకాలు ఎక్కువగా ఉండటంతో వైద్యులు కూడా దీనిని సూచి స్తుంటారు. కానీ, ఇంగ్లాండ్‌లో లభ్యమయ్యే హెలిగాన్ పైనాపిల్ ధర వింటే మాత్రం నోరెళ్లబెట్టాల్సిందే. ఎందుకంటే ఒక్కో పండు అక్షరాల రూ.లక్ష. ప్రపంచంలో ఇదే అత్యంత ఖరీదైన పైనాపిల్ అట. ధర ఎక్కువగా ఉన్నా దీనిని కొనుగోలు చేసేందుకు పోటీపడుతన్నారట. ఈ పంట చేతికొచ్చేందుకు దాదాపు రెండు నుంచి మూడేళ్లు పడుతుందని హెలిగాన్ గార్డెన్ నిర్వాహకులు వెల్లడించారు. అందుకేఇంత ధరేమో. తొలిసారిగా దీనిని 1819లో బ్రిటన్‌కు తీసుకొచ్చారు. అయితే అక్కడి వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెక్కతో చేసిన పెద్ద పెద్ద కుండీలు ఏర్పాటు చేసి అందులో సేంద్రీయ ఎరువులు నింపి, తగినంత ఉష్ణోగ్రత ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పైనాపిల్ సాగుకు చాలా మంది కూలీలు కావాలి. చిన్న పిల్లలను పెంచినంతలా వీటిపై శ్రద్ధ చూపాలి. దీనికి తోడు రవాణా ఖర్చులు, స్టోరేజి ఇలా అన్ని లెక్కవేస్తే కనీసం రూ.లక్ష రూపాయలు అమ్మనిదే గిట్టుబాటు కావడం లేదు అని హెలిగాన్ నిర్వాహకులు తెలిపారు.

ఈ హెలిగాన్ పైనాపిల్‌ను దివంగత ఎలి జబెత్ 2కి బహుమతిగా కూడా ఇచ్చారట. ప్రస్తుతం రూ.1లక్షకు విక్రయిస్తున్నామని ఒకవేళ వేలం పెడితే రూ.10 లక్షల వరకు ధర పలకవచ్చని గార్డెన్ నిర్వాహకులు అంటున్నారు.

## 15న లక్ష్మీపురం బ్రదర్ అనిల్ కుమార్ రాక

**భీమునిపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

భీమిలి మండలం లక్ష్మీపురం క్రీస్తు క్యూర్ కేర్ మిషనరీకు ఎ.డబ్ల్యూ.ఇ. మిషనరీస్, హైదరాబాద్‌కు చెందిన బ్రదర్ అనిల్ కుమార్ విచ్చేస్తున్నారు. ఉత్తరాంధ్ర పాస్టర్ అండ్ ఎల్డర్స్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సి.సి.సి.ఎం. క్యాంపస్‌లో ప్రార్థనా కూడికకు బ్రదర్ అనిల్ కుమార్ విచ్చేస్తున్నారు. బిషప్ మామిడి మోహన్‌రావు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో బ్రదర్ అనిల్ కుమార్ పాల్గొంటారు. బిషప్ కే.ఆర్ సింగ్, పాస్టర్ జె.ఆశీర్వాదం పాల్గొంటారు.

## భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశా నిర్ధేశం

**భీమునిపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



భీమిలీ జోన్ జీవీఎంసీ 1వ వార్డు కార్పొరేటర్ సీనియర్ నాయకులు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ అక్కరమాని రామునాయుడు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అక్కరమాని రామునాయుడు మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణపై దిశ నిర్దేశం చేశారు. ఈ మూడున్నర సంత్సరకాలంలో సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు కోసం ప్రజలకు వివరించి, మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు కోసం ప్రజలకు వివరిం చాలని తెలిపారు. పార్టీ కోసం శ్రమించిన వారికి తప్పకుండా మేలు జరుగుతుందని, కార్యకర్తల కు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని అక్కరమాని రామునాయుడు భరోసా ఇచ్చారు. జీవీఎంసి 1వ వార్డు అధ్యక్షులు జగ్గు పిళ్ళ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిలు ఉప్పాడ నాగేశ్వరావు, వెంపాడ వెంకటరమణ రెడ్డి, సీనియర్ నాయకులు అక్కరమాని చినబాబు, పందిరి విజయ కుమార్, జీ.వి రమణ, కుంచపు శివరామ కృష్ణ, కొప్పల కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిమిల ప్రసన్న, వార్డు అధ్యక్షులు జీరు శ్రీనివాస్ రెడ్డి, దుంప సాయి రెడ్డి, నీలాపు రామిరెడ్డి, తమ్మిన నర్సింగ్, తమ్మిన కుర్మరావు, రొక్కం శ్రీను పాల్గొన్నారు.

## అంధ విద్యార్థులకు కంటి పరీక్షలు

**భీమునిపట్నం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



ప్రభుత్వ అంధ బాలికల ఆశ్రమ పాఠశాల, విశాఖపట్నంలో స్థానిక ఎల్వి ప్రసాద్ ఐ ఆసుపత్రి, హనుమంతవాక వారి ప్రత్యేక కంటి వైద్య బృందం ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల అంధ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 15 మంది పాక్షిక అంధ విద్యార్థులకు ప్రత్యేక సహాయ పరికరాలు అందజేయాలని, ఇతర 40మంది అంధ విద్యార్థులకు మరో దఫా పరీక్షించి సహాయ పరికరాలను దివీస్ సంస్థ సహకారంతో వాటిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. దివీస్ లేబొరేటరీస్ చిప్పాడ, విశాఖపట్నం వారు పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్.స్వాములు, జి.అప్పలరాజు, లక్ష్మీ, రేవతి, ఈ.ఎస్.నాగరాజు, సామాజిక బాధ్యత అధికారి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.మహేశ్వరరెడ్డి,ఎం.మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

### తహశీల్దార్ శ్రీనివాసరావు ఆత్మహత్య సంఘటనలో

## పెదబయలు డిప్యూటీ తహశీల్దార్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్లపై సస్పెన్షన్ వేటు

**-ఇద్దరు సస్పెండ్.. ఉత్తర్వులు జారీ జిల్లా కలెక్టర్**

**పాడేరు, డిసెంబర్ 10,ప్రభాతవార్త**

పెదబయలు మండలం తహశీల్దార్ కార్యాలయంలో ఇద్దరిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో మీసేవ, మ్యూటేషన్, పోల్‌ఆర్, రీ-సర్వే, ఎలక్టోరల్ రోల్ పనులకు సంబంధించిన పనులకు హాజరుకావాలని తహశీల్దార్‌కు, ఆయన కింది స్థాయి సిబ్బందికి నిర్దిష్ట ఆదేశాలు జారీ చేసినప్పటికీ, టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా హెచ్చరించినప్పటికి వారి నుంచి సరైన సహకారం అందటం లేదని గుర్తించడం జరిగిందని, తద్వారా ప్రజలకు సకాలంలో సేవలు అందించబడక ప్రజలు చాలా అసౌకర్యానికి గురవుతున్నారని గుర్తించిన కలెక్టర్ ఆ వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని పెదబయలు ప్రధాన కేంద్రం ఉప తహశీల్దార్ వి.కుమార స్వామిని, సీనియర్ అసిస్టెంట్ కె.మత్స్యరాజుని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ కాలంలో వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 50 శాతం సబ్సిస్టెన్స్ అలవెన్స్ ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా సస్పెన్షన్‌కు గురైన వారిద్దరూ కలెక్టర్ నుండి ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కేంద్రం విడిచి వెళ్లకూడదని కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయన్నారు.

### పెదబయలు ఇన్‌చార్జి తహశీల్దార్‌గా భాస్కరరావు

పెదబయలు తహశీల్దార్ ఒ.శ్రీనివాసరావు మృతి చెందిన నేపథ్యంలో హుకుంపేట మండల కార్యాలయంలో ఉప తహశీల్దార్‌గా పని చేస్తున్న జె.భాస్కరరావును పెదబయలు తహశీల్దార్‌గా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఇన్‌చార్జి బాధ్యతలు తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యేవరకు అమలులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## అల్పపీడన ప్రభావంతో రైతన్నలు దిగులు

**యలమంచిలి, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

మండలంలో అల్ప పీడన ప్రభావంతో శుక్రవారం సాయంత్రం నుంచి ముసురు వాన కురిసింది. దీని ప్రభావం శనివారం కూడా కొనసాగింది. దీనితో ప్రజలు గ్రామాల్లో ఇళ్ళకే పరిమితం అవ్వగా, అటు రైతున్నలు ఎవరైతే వరి పంట కోసేసారో వాళ్ళకి, అలాగే అపరాలు పండించే రైతులు వర్షం ప్రభావం పడటంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. పంటలకు అప్పు చేసి పెట్టుబడి పెట్టామని, పంటలు చేతికి వచ్చే సమయానికి వర్షాలు ఎక్కువగా కురుస్తుండటంతో పెట్టుబడి సైతం వచ్చే అవకాశం లేదని రైతన్నలు దిగులు చెందుతున్నారు. యలమంచిలి మండలవ్యవసాయ శాఖ అధికారి ఉమాదేవి మాట్లాడుతూ ఇప్పటికే సామాజిక మాధ్యమాల ద్వారా రైతులందరికీ వర్షాలు తగ్గాక పంట కోసుకోవాలని సూచించామని దానివల్ల వరి పంటకు తక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు.



## కోడి పందేలపై పాడేరు పోలీసుల దాడి

**పాడేరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

వంట్లమామిడి గ్రామ శివారులో కోడి పందాల శిబిరం పై పాడేరు పోలీసుల రైడ్ నిర్వహించి 9 పందెం కోళ్ళు, 12 బైకులు, ఒక ఆటో, 6 వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. రూ.3500లను కూడా సీజ్ చేయడం జరిగింది.

## ఎన్ఏడి బిడ్జ్ పైకి భారీ వాహనాలకు మాత్రమే అనుమతి

**మాధవధార, డిసెంబర్ 10 ప్రభాతవార్త**




ఎన్ఏడి బిడ్జ్‌పైకి భారీ వాహనాలు మాత్రమే అనుమతించబడును. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఎన్ఏడి జంక్షన్ వద్ద కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. వాటిలో భాగంగా ఎన్ఏడి బ్రిడ్జ్ పైకి భారీ వాహనాలు మాత్రమే అనుమతించబడును. ఫ్లైఓవర్ పైకి ఎటువంటి టూ వీలర్స్, ఆటోలు, కారులను అనుమతించబడవు. మోటార్ సైకిల్స్, ఆటోలు, కార్లు బ్రిడ్జి కింద భాగము నుండే విధిగా ప్రయాణించేటట్టుగా నిబంధనలు విధించడం జరిగింది. భారీ వాహనాలు అయిన లారీలు, బస్సులు మొదలగు భారీ వాహనాలను మాత్రమే బ్రిడ్జిపైకి అనుమతించడం జరుగుతుంది. మిగిలిన వాహనాలన్నీ విధిగా ఎన్ఏడి బ్రిడ్జికి నలువైపులా ఉన్నటువంటి సర్వీసు రోడ్లు గుండా బ్రిడ్జ్ కిందకు ప్రయాణం చేసి బ్రిడ్జి కింద ఉన్న రోటరీ మార్గం ద్వారా వారికి నిర్దేశించిన ప్రదేశం వైపు వెళ్లవలసిందిగా సూచించడం అయినది. దానికి సంబంధించి బ్రిడ్జికి నాలువైపులా సూచిక బోర్డ్స్ ఏర్పాటు చేయడం అయినది. దీనిలో భాగంగా బుచ్చిరాజుపాలెం నుండి ఎన్ఏడి బ్రిడ్జికి అప్రోచ్ అయ్యే బిఆర్‌టీఎస్ సర్వీస్ రోడ్లు కటింగ్ పాయింట్‌ని స్టాపర్లు పెట్టి మూసి వేయడం జరిగింది. బిఆర్‌టిఎస్ రోడ్డుకి రెండువైపులా ఉన్నటువంటి సర్వీస్ రోడ్స్‌కి ఉన్నటు వంటి చిన్న చిన్న మార్గాలను కూడా స్టోపర్స్ పెట్టి మూసివేసి పాదచారులు ప్రమాదాలకు గురి కాకుండా, చిన్న వాహనాలు విధిగా సర్వీస్ రోడ్డులోనే ప్రయాణం చేసే విధంగా ఏర్పాట్లు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎన్ఏడి బ్రిడ్జి కింద స్టాపర్స్‌ని ఏర్పాటు చేయడమైనది. ఎన్ఏడి బ్రిడ్జి క్రిందకు ఆటోలు నిలిపి వుంచుట నిషేధించడమైనది. అక్కడ ఆటోలు నిలిచి ఉంచిన కఠినమైన చర్యలు తీసుకొనబడును. ఎన్ఏడి బ్రిడ్జిపైన 24గం.లు పహారా ఉండేవిధంగా ట్రాఫిక్ సిబ్బందిని నియమించడమైనది. ఎవరైనా నిబంధనలకు వ్యతి రేకంగా అక్కడ ఆటోలను నిలిపి ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును. అలాగే నిబం ధనలకు వ్యతిరేకంగా ఎన్ఏడి బ్రిడ్జిపైకి వచ్చే టూ వీలర్స్ ఆటోలు కార్లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. ఎన్ఏడి బ్రిడ్జికి సంబంచి ట్రాఫిక్ నియంత్రణ కొరకు ట్రాఫిక్ ఎస్ఐ వాసుదేవరావు ఆధ్వర్యంలో రెండు మొబైల్స్‌ని ఏర్పాటు చేయడమైనదని కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ల అప్పారావు తెలియజేశారు. ప్రజలందరూ పై సూచనలను గమనించి ట్రాఫిక్ పోలీసు వారితో సహకరించి ఎన్ఏడి బ్రిడ్జికి నలువైపులా ఉన్నటువంటి నిర్దేశించబడిన సర్వీసు రోడ్లలో బ్రిడ్జి కింద మార్గం గుండా ప్రయాణించవలసిందిగా సురక్షిత ప్రయాణానికి పోలీసు వారితో సహకరించవలసిందిగా కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ల అప్పారావు కోరడమైనది. దీనికి సంబంధించినటువంటి హెచ్చరిక బోర్డులను ఎన్ఏడి బ్రిడ్జికి నలువైపులా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు గమనించి సహకరించవలసిందిగా కోరడమైనది.



## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**చింతపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త**

ప్రముఖ వస్త్ర వ్యాపారి భార్య శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన బట్టల వ్యాపారి భోగినేని వెంకటేశ్వర్లు (వెంకటేష్) భార్య సంపూర్ణ, కుమారుడు విష్ణు(డ్రైవర్) హైదరాబాద్ నుంచి ఎపి 39 జెటి 0168 నెం.గల ఎక్స్ ఎల్ సిక్స్ కారులో చింతపల్లి వస్తుండగా ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ కృష్ణలంక ప్రాంతంలో ముందు వెళుతున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో సంపూర్ణ అక్కడికక్కడే మృతి చెందింది. విష్ణుకు తీవ్ర గాయాలయ్యాయి. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని విజయవాడ జిజెహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో చింతపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు.

## విభజన హామీల అమలు చేయండి

**రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పించండి -ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నారాయణరావు, ఉతరాంధ్ర పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్ఎల్‌సి అభ్యర్థి గుండుపల్లి సతీష్ డిమాండ్**

**పీఎం పాలెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు కల్పించిన ప్రత్యేక హెూదా, విభజన చట్టంలో హామీలు జరగనున్న పార్లమెంటు శీతాకాల సమావేశంలో నైనా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జివి నారాయణ రావుతో పాటుగా ఉతరాంధ్ర పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్ఎల్‌సి అభ్యర్థి గుండుపల్లి సతీష్ డిమాండ్ చేశారు. ఈనెల 11న ఆదివారం సాయంత్రం ఢిల్లీ పర్యటన తలపెట్టనున్నామని వెల్లడించారు. ఈ మేరకు శనివారం నగరంలో స్థానిక హెూటల్లో కార్యక్రమం సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుండుపల్లి సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర పునర్విభజన చట్టానికి ఏడాది కాలం మాత్రమే ఉన్నందున అందులో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో అభివృద్ధిలో పూర్తిగా వెనక పడిపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, వెనుకబడి ఉన్న ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలు తక్షణమే ఇవ్వాలని నిత్యం బాండ్లు అమ్ముతూ అప్పుల కోసం ఆర్బీఐని బతిమాలుకునే పరిస్థితిలోకి రాష్టం వెళ్లిపోయిందని అన్నారు. ప్రత్యేక హెూదా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జివి నారాయణరావు మాట్లాడుతూ ప్రత్యేక హెూదా, వాటితోపాటు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన డిమాండ్లు కేంద్ర ప్రభుత్వ హామీలపై ఢిల్లీ కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని వెల్లడించారు. ప్రత్యేక హెూదా పోరాట సమితి ఢిల్లీ యాత్రలో పై అంశాలపై చర్చిస్తామని వెల్లడించారు. రాష్ట్ర విభజన జరిగి సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో అభివృద్ధిలో పూర్తిగా వెనక పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, వెనుకబడి ఉన్న ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలు తక్షణమే ఇవ్వాలని రైల్వే జోన్ స్టీల్ ప్లాంట్ పర్యటక నిలుపుదల ప్రక్రియలు తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రత్యేక హెూదా పోరాట సమితి నాయకులు వివిధ సంస్థల ప్రతినిధులు చింతాడ సూర్యం, పాక సత్యనారాయణ, కాశీభట్ట స్వరూప్, త్యాగరాజన్, మూల లేపాక్షి గంట శ్యాంసుందర్, వావులపల్లి శ్యామ్, మంత్రి చంద్రశేఖర్, కేబీ తిలక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని దృష్టికి జర్నలిస్టు సమస్యలు

**నక్కపల్లి, డిసెంబర్ 10 పభాతవార్త**



రాష్టంలోని గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను, అవకాశం వచ్చినప్పుడు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లా లని, శుక్రవారం విశాఖ జిల్లా నక్కపల్లిలో, ఏపీ యూడబ్ల్యూజే పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రస్తావించడం జరిగింది. ఏపీ యూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సిహెచ్‌బిఎల్ స్వామి, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావు, పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆచంట రామకృష్ణ, కార్య దర్శి శ్రీనివాస్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ పాయకరావుపేట ఏరియా అధ్యక్షులు రానా, కార్యదర్శి లోవరాజు, గౌరవాధ్యక్షుడు లోవరాజు, జీవీ రమణ, నవర రమణా చార్యులు పలువురు విలేకరులు, ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు స్వామి, రాష్టంలో జర్నలిస్టులకు ప్రభుత్వం, గతంలో కల్పించిన అనేక సౌకర్యాలను రద్దు చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వంపై పెద్దగా ఆర్థిక భారం లేని, పథకాలను కూడా నిలిపివేశారని, చైర్మన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. హెల్త్ ఇన్సూరెన్స్ పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు గతంలో కల్పించిన, పది లక్షల రూపాయల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమల్లోకి తీసుకురావాలని, గతంలో జర్నలిస్ట్ వెల్ఫేర్ నిధి ఉండేదని, దీనిపై వచ్చే వడ్డీతో, రాష్టంలో అనేక జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవడం జరిగేదని, ప్రస్తుతం ఈ పథకం అమల్లో లేదని, తిరిగి ఈ పథకాన్ని పునరుద్ధరించి, జర్నలి స్టులకు మేలు చేయాలని, జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్‌కు నిధులు కేటాయించాలని, అక్రిడేషన్ నిబంధనలు సడలించాలని, జర్నలిస్టుగా పనిచేసిన మీరు ప్రస్తుతం ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా మీ వంతు సహకారం అందించాలని.. ఇవన్నీ న్యాయమైన కోరికలేనని... వీటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరడం జరిగింది. ఈ సమయంలో పాయకరావుపేట ప్రెస్ క్లబ్ పరిధిలోని పాత్రికేయులు, ఇళ్ల స్థలాల సమస్యను కూడా పరిష్కరించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరం మండలాల కు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

## కాలుష్య కోరల్లో విద్యార్థులు.. గ్రామస్తులు

**ఆనందపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



ఆనందపురం మండలం వెల్లంకి పంచాయితీ బొడ్డపాలెం పరిసర ప్రాంతాల్లో ఉన్న కర్మాగారాల్లో వెలువడిన కాలుష్యం కారణంగా విద్యార్థులు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ యాజమాన్యాలు నిబంధనలు పాటించకుండా దట్టమైన పొగ వెదజల్లడంతో కర్మాగారం చుట్టూ ఉండే విద్యాలయాల్లో విద్యార్థులు గ్రామస్తులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వెల్లంకి బొడ్డపాలెం హార్బర్ స్కూల్, వెల్లంకి జగనన్న కాలనీ, వెల్లంకి హై స్కూల్, ప్రాథమిక పాఠశాల, గారిపేట బోయపాలెం వేములవలస గ్రామాల నడుమ సుమారు 20 కంపెనీలు ఉన్నాయి. వీటిలో ప్రధానంగా ప్లైవుడ్ ఐరన్, కంపెనీల నుండి వెలువడిన కాలుష్యం కారణంగా ప్రతిరోజు ఉదయం నుండి సాయం త్రం వరకు విపరీతమైన పొగతో వాతావరణం కాలుష్యం అవుతుంది. ప్లైవుడ్ కంపెనీలో బాయిలర్‌లో వేసిన ప్లైవుడ్ చెక్క గమ్ముతో కూడుకొని ఉండడంతో మంటపెట్టే టప్పుడు అధికపొగతో పరిసరాలంతా వాతావరణం కాలుష్యం అయిపోతుంది. ఈ కంపెనీల సమీపంలోని స్కూల్, పాఠశాలలు నివాస గృహాలు ఉండడంతో ప్రతిరోజు కాలుష్యాల మధ్యనే గడపవలసిన పరిస్థితి నెలకొంది. అనేకసార్లు కంపెనీలపై ఫిర్యాదు చేసిన పట్టించుకోవలసిన అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు. కంపెనీల సమీపంలో ఉన్న విద్యాలయాలు, గ్రామస్తులు కాలుష్యం కారణంగా వ్యాధులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలుష్య నివారణ చర్యలు చేపట్టి విద్యార్థులు గ్రామస్తులు ఆరోగ్యాలు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## పొట్నూరు గ్రామపంచాయితీలో ఉచిత వైద్య శిబిరం

**పద్మనాభం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**




పద్మనాభం మండలం పొట్నూరు గ్రామ పంచాయితీలో నివాసం ఉంటున్న వైద్యుడు అవనాపు హరీష్ కుమార్ ఆహ్వానం మేరకు విశాఖపట్నం మెడికోవర్ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది 140 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక రేషన్ డీలర్ అవనాపు బంగారు నాయుడు ఆర్థిక సహాయం చేయుడంతోపాటు పొట్నూరు గ్రామ సర్పంచ్ బి.గురునాయుడు వైద్య సిబ్బందికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిం చారు. ఈ కార్యక్రమానికి పొట్నూరు గ్రామపంచాయితీతో పాటు పరిసర గ్రామ ప్రజలందరూ కూడా వైద్య శిబిరానికి వచ్చి కరోనా టెస్టులు ఈసీజీలు క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పొట్నూరు గ్రామ నివాసి తునివలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవనాపు అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు పద్మనాభ మండలంలో ఉన్న అన్ని పంచాయి తీలలో పేద ప్రజల కోసం ఉచితవైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని ప్రజలందరు వినియోగిం చుకోవాలని యువ వైద్యులు అవనాపు హరీష్‌కుమార్ తెలిపారు.

## అసాంఘిక శక్తులపై కొరడా

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

విశాఖ నగరంలో అసాంఘిక శక్తులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. గంజాయి, అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై ఉక్కుపాదం మోపారు. నగర కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది డిసెంబర్ 7 నుండి 9 వరకు ఇసుక, మద్యం, ఎన్.డి.పి.ఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి పలు కేసులు నమోదు చేశారు. రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక ఎన్డిపిఎస్ కేసు నమోదు చేసి, ఒకరిని అరెస్టు చేసి 1.7 కే.జిల గంజాయిని సీజ్ చేశారు. ఎం.వీ.పి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో కేసులో ఒకరిని అరెస్టు చేసి 2 కే.జిల గంజాయిని సీజ్ చేశారు. మరో కేసులో పోలీసులు, సెబ్ అధికారులు కలిసి 4 కేజీల గంజాయిని సీజ్ చేశారు. నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైమ్ బీట్స్, మొబైల్స్‌తో గస్తీ నిర్వహించి గత మూడు రోజులు కలిపి 818 వెహికల్స్‌ను తనిఖీ నిర్వహించారు. నగరంలో పలు ప్రాంతాలలో 148 మంది పై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు దాడులు నిర్వహించి పలు కేసుల్లో నమోదు చేసి, ఆరుగురిని అరెస్టు చేసి 4.50 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 217 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 139 కేసులు నమోదు చేశారు. ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన 3272 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 1177 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందో బస్త్ నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్, ఓటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## పార్ట్ టైమ్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త..

**విశాఖ క్రైమ్-ప్రభాతవార్త**

ప్రస్తుత రోజుల్లో అనేక మంది నిరుద్యోగులు వారి వ్యక్తిగత సమాచారాన్ని షైన్ కాట్ కమ్, నౌకరి కాట్ కమ్‌లలో పెట్టి ఉద్యోగానికి ఎదురు చూస్తుంటారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్లు మహిళలు గృహిణుల ను, నిరుద్యోగ యువతను టార్గెట్ చేసుకుని పార్ట్ టైం జాబ్ పేరుతో మోసాలు చేస్తున్నారని సైబర్ క్రైమ్ సిఐ దుర్గప్రసాద్ పేర్కొన్నారు. కావున ఈ తరహా నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

### సైబర్ నేరస్తుల ఉచ్చులో పడొద్దు..

సైబర్ నేరస్తులు ముందుగా ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్‌తోపాటు గూగుల్లో పార్ట్ టైం జాబ్ పేరుతో ఒక లింక్‌ని వుంచుతారు. లింక్‌పై క్లిక్ చేసిన అది నేరుగా వాట్సప్ అకౌంటుకి కనెక్ట్ చేయబడుతుంది. ఒక మెసేజ్ వచ్చి అందులో అమెజాన్‌లో అమ్మకానికి పెట్టె వస్తువుల యజమాని ప్రొడక్ట్ ఎక్స్‌క్లోజర్ నిమిత్తం, ఆన్లైన్ షాపింగ్ ఆర్డర్స్ పెంచాడమే జాబ్ యొక్క ఉద్దేశం అని వుంటుంది. చిన్న టాస్క్‌ని పూర్తిచేసిన మంచి కమిషన్ పొందవచ్చునని, కేవలం మొబైలు లేదా కంప్యూటర్ ద్వారా ఈ లెవెల్ టైపు టాస్క్ జాబ్ పూర్తి చేయవచ్చని చెబుతారు. నిజం అని నమ్మి రిజిస్టర్ మొబైల్ నెంబర్ ద్వారా రిజిస్టర్ అవుతారు. రీఛార్జి చేసుకున తరువాత జాబ్ ప్రాసెస్ నిమిత్తమ ఒక టెలీ గ్రామ అకౌంటు లింకుని పంపి రిజిస్టర్ చేసుకోమని చెబుతారు. తరువాత కొన్ని టాస్క్, రీఛార్జి అమౌంట్, వాటి పై వచ్చే కమిషన్ కలిపి లిస్ట్ రూపంలో పెట్టి రీఛార్జి చేసుకోమని అడుగుతారు. అది నిజం అని నమ్మి రీఛార్జి చేయించుకొన్నాక ఫస్ట్, సెకండ్ లెవెల్‌లో అమౌంట్‌ని కమిషన్‌తో పాటుగా విత్ డ్రా చేసుకొన్నాక సౌకర్యం కలిపిస్తారు. తరువాత నుండి రీఛార్జి చేసుకున్న మొత్తంతో పాటు కమిషన్‌ని కలిపి టోటల్ అమౌంట్ ఫ్రీజ్‌లో వునట్లు చూపిస్తూ విత్‌డ్రా చేసుకోవడానికి మళ్ళీ మళ్ళీ రీఛార్జి చేసేలా చేస్తారు. అలా బాధిత వ్యక్తి తనకు తానుగా తెలుసుకొనే వరకు రీఛార్జి చేసే విధంగా ప్రేరేపిస్తారు. ముఖ్యంగా విశాఖలో నివసించే ప్రజలు ఇటువంటి మెసేజ్లను నమ్మకూడదని, ఫేస్బుక్ ఇన్‌స్టాగ్రామ్ గూగుల్‌లో కనిపించే పార్ట్ టైం జాబ్ ఆఫర్‌పై వచ్చే ఎటువంటి లింక్లను ఓపెన్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మానవ హక్కుల ఉల్లంఘన అనేక చోట్ల జరుగుతూనే వుంది

## బార్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు




**విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

కాలం మారుతున్న ఇప్పటికీ మానవ హక్కుల ఉల్లంఘన అనేక చోట్ల జరుగుతూనే వుందని బార్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు వివరించారు. మానవ హక్కుల సమితి రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని డాబాగార్డెన్స్‌లో వున్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగిన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు మానవ హక్కులపై వివరించారు. గౌరవం-స్వేచ్ఛ-అందరికీ న్యాయం అనే అంశంపై ఆయన బార్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ సభ్యులు సుబ్బారావు మాట్లాడారు. రాజ్యాంగం ప్రజలకు అనేక హక్కులను కల్పించిందన్నారు. రాజ్యాంగంలో కల్పించిన మానవ హక్కులను నేడు ప్రభుత్వాలు తమ అధికార దుర్వినియోగంతో వాటికి భంగం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగానికి శాసనానికి బద్ధుడినై పనిచేస్తామని ప్రమాణం చేసిన వ్యక్తులే వాటిని ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రజలకు భావవ్యక్తీకరణ, నిరసన తెలిపే స్వేచ్ఛ కల్పించిందన్నారు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. భావవ్యక్తీరణ నిరసన తెలిపే స్వేచ్ఛను కాదనే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ రెండు హక్కులు హరించబడ్డాయన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించినా.. నిరసన తెలిపిన తక్షణమే ప్రభుత్వం పోలీసులు, సీఐడి పోలీసులతో కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను ఏలే పాలకులే ఉల్లంఘించడంతో ప్రజలకు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ తాము నిరంతరం మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. తమ హక్కులకు భంగం కలిగితే ఎవరైనా తమను సంప్రదిస్తే వారికి న్యాయం జరిగే వరకూ అండగా నిలబడి పోరాడుతామని స్పష్టం చేశారు. 1993లో అమల్లోకి వచ్చిన మానవహక్కుల పరిరక్షణ చట్టం సత్ఫలితాలు ఇస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావును హ్యూమన్ రైట్ కౌన్సిల్ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపిక చేసినట్లు రానున్న కాలంలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎంపిక చేయనున్నట్లు శ్యాం ప్రసాద్ తెలిపారు. అనంతరం జగన్మోహన్ మాట్లాడుతూప మానవ హక్కుల విషయంలో రాజీ పడకుండా పనిచేస్తున్నామని చెప్పారు. బాధితుల పక్షాన నిలబడి పోరాడి ఎన్నో విజయాలు సాధించామని తెలియజేశారు. డా.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజల్లో విస్తృతంగా మానవ హక్కులపై అవగాహన కల్పిస్తున్నామని ఫలితంగా వారు తమ హక్కులకు భంగం కలిగితే తెలుసుకోగలుగుతున్నారన్నారు. శతశాతం ప్రజల్లో మానవ హక్కులపై సంపూర్ణ అవగాహన కల్పించేందుకు తాము చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సూర్య శ్రీనివాస్, వివిఎస్‌మూర్తి, చిరంజీవి పాల్గొన్నారు.

## కోతులు.. బాబోయ్ కోతులు

### పెరిగిపోతోన్న 'వానరులు'., హడలెత్తిపోతోన్న 'నరులు'

**కొయ్యూరు, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో రోజు రోజుకూ కోతులబెడద ఎక్కువైపోతోంది. గణనీయంగా పెరిగిపోతోన్న కోతులను నియంత్రించే కోణంకానరాక మండలకేంద్రంతోపాటు చుట్టుప్రక్కల గ్రామాలప్రజలు నిస్సహాయతతో నిట్టూర్చుతున్నారు. ఆదమర్చితేచాలు ఇళ్లలోనికి, వ్యాపారదుకాణాల్లోనికి ఈ కోతులు ప్రవేశించి ఇళ్లలోని గృహోపకరణాలతోపాటు ఆహారపదార్థాలను ధ్వంసంచేస్తున్నాయి. అంతేగాక చిన్నపిల్లలపై దాడిచేసి గాయాలు చేస్తుండటంతో ఇప్పటికే పలువురు చిన్నారులలు ఆసుపత్రులపాలైన సంఘటనలున్నాయి. కొత్తగా మండలకేంద్రానికి వచ్చేవ్యక్తులు ఈ కోతులను చూసి హడలిపోతున్నారు. కోతులబారి నుండి రక్షణపొందేందుకు గృహాలకు, వ్యాపారసముదాయాలకు అదనంగా డబ్బులువెచ్చించి రక్షణవలయాలను ఏర్పాటుచేసుకోవాల్సి వస్తోంది. ప్రజలుపడుతున్న ఈ ఇబ్బందులను గుర్తించిన వివిధ పార్టీల నేతలు ఎన్నికల సమయంలో కోతులను నియంత్రించే చర్యలు చేపడతామంటూ ఎన్నికలహామీలో ఒకటిగా చేర్చుతూ లబ్ధిపొందుతున్నారు తప్పా, ఎన్నికలు ముగిసాక ఈ కోతుల నియంత్రణకు ఎటువంటి చర్యలు చేపట్టకపోతుండటం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కోతుల సమస్యను తీవ్రంగా పరిగణించి నియంత్రణాచర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం 11 డిసెంబర్ 2022






# విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం

## ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికులకు గాయాలు








(విశాఖ క్రైమ్/ గాజువాక ప్రభాతవార్త)

విశాఖ స్టీల్‌ప్లా ంట్ కోకోవొవెన్ బ్యాటీరీ 5లో శనివారం ఉరయం అగ్ని ప్రమాదం కోకోవొవెన్ బ్యాటరీ 5లో మంటలు చెలరేగండంతో ట్యాంక్ పై నుండి కాంట్రాక్ట్ కార్మికులు దూకేశారు. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన కాంట్రాక్టు కార్మికులు స్టీల్‌ప్లాంట్ కంపెనీ అంబులెన్స్‌లో ఇఎస్ఐ ఆసుప్రతికి తరలించారు.

### ప్రమాదం ఎలా జరిగిందంటే...

స్టీల్‌ప్లాంట్‌లోని తార్ ట్యాంక్ నెం 11 తార్ అండ్ ఆయిల్ స్టోరేజీ ప్రాంతంలో శనివారం 11:05 గంటల మిగతా 11లో



# చంద్రబాబును ప్రజలు ఎప్పటికీ నమ్మరు

## ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

ఎన్నికలు వస్తున్నాయంటే చాలు, చంద్రబాబు రకరకాల వేషాల్లో వచ్చి ప్రజలకు నమ్మించే ప్రయత్నం చేస్తాడని అయితే చంద్రబాబు మాటలు, హామీలు రాష్ట్ర ప్రజలు ఇక ఎప్పటికీ నమ్మరని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ మిగతా 11లో

# పార్టీ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులకు సీఎం జగన్ దిశానిర్దేశం

అల్లిపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

పార్టీ బలోపేతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి 50 కుటుంబాల వారీగా మ్యాపింగ్ చేస్తున్నట్టు జగన్ వెల్లడి కొత్తగా గృహ సారథులు, కన్వీనర్లు ఎంపిక పార్టీ బలోపేతంలో వారిదే కీలక పాత్ర అని వివరణ ఏపీలో అన్ని ప్రధాన పార్టీలు ఎన్నికల మంత్రం జపిస్తున్నాయి. మరో ఒకటిన్నర ఏడాదిలో ఎన్నికలు రానుండగా ఇప్పటి నుంచే సన్నాహకాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ఏపీ సీఎం జగన్ వైసీపీ సమన్వయకర్తలు పార్టీ జిల్లా అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. పార్టీని బలోపేతం చేయాల్సిన అంశాలపైవారితో చర్చించారు. గడప గడపకు పార్టీని తీసుకెళ్లాడంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. గరిష్టంగా 15 రోజుల్లో 1.66 కోట్ల కుటుంబాలను కలుసుకునే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైసీపీ సైన్యాన్ని వ్యవస్థీకృతం చేయడమే ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. 50 కుటుంబాల వారీగా మ్యాపింగ్ చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి 50 ఇళ్లకు ఒక మహిళ, మరో వ్యక్తి గృహ సారథులుగా ఉంటారని వివరించారు. ఆ విధంగా 15వేల గ్రామల్లో 5.2 లక్షల మంది గృహసారథులు ఉంటారని సీఎం జగన్ పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో పార్టీ తరపున ముగ్గురు కన్వీనర్లు ఉంటారని రాష్ట్ర మొత్తంమ్మీద 45 వేల మంది కన్వీనర్లు ఉంటారని తెలిపారు కన్వీనర్లను ఎంపిక చేసే బాధ్యత ఎమ్మెల్యేలు నియోజకవర్గాల పరిశీలకుల పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. ఎంపికైన వారు పార్టీ నుంచి వచ్చే సందేశాలను పబ్లిసిటి మెటీరియల్ ను గడపగడపకు చేరవేస్తారని సీఎం జగన్ వివరించారు. బూత్ స్థాయి నుంచే బలమైన నెట్వర్క్ ఏర్పాటు చేయడమే లక్ష్యమని, నెట్వర్క్ ఎంత బలంగా ఉంగే గెలవడం అంత సులువు అవుతుందని అన్నారు. మొత్తం 175 స్థానాలు గెలవడమే అందరి కర్తవ్యం కావాలని ఉద్బోధించారు.



# 'రోటరీ ఇంటర్నేషనల్' ఆపన్న హస్తం

## రైల్వే డిఆర్ఎంకి 250 వీల్‌చైర్లు అందజేత

విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

రోటరీ ఇంటర్నేషనల్ తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం నగరంలోని రాడిసన్ బ్లూ హోటల్ లాన్స్‌లో సరికొత్త వీల్‌చైర్లను డిఆర్ఎం అనూప్ సత్పతికి అందజేశారు. దాదాపు రూ.28 లక్షల విలువైన 250 వీల్‌చైర్‌లను రోటరీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ కేథరీన్ జోన్స్ వారికి




అందజేశారు. ఒక్కో వీల్‌చైర్ ఖరీదు రూ.11 వేలుగా వుంది. రోటరీ ఇంటర్నేషనల్ అందించిన వీల్‌చైర్‌లను రైల్వే స్టేషన్‌తో పాటు, ఆస్పత్రులు తదితర వాటిలో కూడా వినియోగిస్తామని రైల్వే డిఆర్ఎం అనూప్ సత్పతి వెల్లడించారు. ప్రస్తుతం వున్న వీల్‌చైర్లు మరమ్మతులకు గురయ్యాయని, వాటి స్థానంలో ఈ వీల్‌చైర్లు వినియోగిస్తామని డిఆర్ఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీసీఎం అఖిలేష్ త్రిపాఠితో పాటు పలువురు అధికారులు, రోటరీయన్స్ కూడా పాల్గొన్నారు.

# ఆవిష్కరణలు, పరిశోధనలకు కేంద్ర బిందువుగా ఏయూ

## ఉన్నత విద్యాశాఖా మండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

ఆంధ్రాయూనివర్సిటీ వివిధ ఆవిష్కరణలు, పరిశోధనలకు కేంద్ర బిందువు అయ్యిందని ఉన్నత విద్యాశాఖా మండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి స్పష్టంచేశారు. శనివారం ఏయూలో ఐ-20 ఫీవర్ సంస్థ ఆధ్వర్యంలో వివిధ దేశాలకు చెందిన విద్యావేత్తలు ఇక్కడి టిఎల్ఎన్ సభా హాల్లో విద్యార్థులతో ముఖాముఖీ ఏర్పాటు చేశారు. ఐర్లాండ్, ఫ్రాన్స్, అమెరికాకు చెందిన పది యూనివర్సిటీల విద్యావేత్తలు హాజరైన ఈ సమావేశంలో వివిధ దేశాల్లో అమలవుతున్న విద్యా విధానం, ఫీజుల వివరాలు, ఉపాధి అవకాశాలపై చర్చించారు. అనంతరం విద్యార్థుల సందేహాల్ని నివృత్తి చేశారు. ఇతర దేశాల్లో స్థిరపడేందుకు ఉన్న అవకాశాల్ని వివరించారు. ఉన్నత విద్యాశాఖా మండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మక ఏయూ ఆధ్వర్యంలో అనేక కొత్త ప్రాజెక్టులకు తావివ్వడం అభినందనీయమన్నారు.



ఏయూ వీసీ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన అనేక కోర్సుల్ని ఇప్పటికే ప్రవేశపెట్టామని, విదేశాలకు వెళ్లే విద్యార్థుల కోసం ఇక్కడ గేట్‌వే ఏర్పాటుచేసి తల్లిదండ్రులుమిగతా 11లో



6లో

# అసాంఘిక శుక్తులపై కొరడా

గంజాయి అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం
గత మూడు రోజుల్లో 818 వాహనాల తనికీ
148 న్యూసెన్స్ 139 డ్రంక్ డ్రైవ్ కేసులు నమోదు
ఎంవి నిబంధనలకు ఉల్లంఘించిన 3272 మంది గుర్తింపు
ట్రాఫిక్ భద్రతా నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు

# టిడిఆర్ ఇచ్చిన స్థలంను స్వాధీనం చేసుకున్న జీవీఎంసీ

## రోడ్డు విస్తరణలో భాగంగా తాత్కాలికంగా పార్కింగ్‌కు ఏర్పాట్లు

ప్రభాతవార్త, విశాఖపట్నం

సిబిసిఎస్‌సికి స్థలం మాస్టర్ ప్లాన్ రహదారి నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే జీవీఎంసీ టీడీఆర్ మంజూరు చేసిన స్థలంలో రోడ్డు విస్తరణ పనులను జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం సీసీపీ సరేష్‌కుమార్ సారధ్యంలో జోన్ 4 ఇన్చార్జ్ ఏసిపి వినయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టారు. సర్వే నెంబర్ 70లో సిరిపురం దత్ థాయిలాండ్ ఎదురుగా ఉన్న ఈ స్థలంలో రోడ్డు అభివృద్ధి ప్లాన్‌కు అనుగునంగా ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్టు టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ స్థలంను జీవీఎంసీ స్వాధీనం చేసుకుని పార్కింగ్ అనువుగా ఏర్పాటు చేస్తున్నారు. సిరిపురం జంక్షన్ నుంచి ఆసిల్ మెట్ట జంక్షన్ వరకూ ఈ రోడ్డు విస్తరణ పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.




# ఆన్‌లైన్ లోన్స్ రికవరీ వేదింపులు

# కేసులో మరో ఇద్దరు అరెస్ట్

## - సైబర్ క్రైమ్ పోలీసులకు ప్రశంసలు




విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)


జనాల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకున్న కొందరు కేటుగాళ్ళు రాత్రి, పగలు అనే తేడా లేకుండా లోన్ కట్టాలంటూ మెసేజ్లు, కాల్స్ చేస్తూ వేధింపులకు గురిచేయడంతో పాటుగా మార్పింగ్ చేసిన న్యూడ్ ఫొటోలు పంపి లోన్ కట్టకపోతే బంధువులకు స్నేహితులకు పంపుతామంటూ బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు లాగేస్తున్న ఘటనలు తెలిసినవే. బాధితుల ఫిర్యాదు గురిచేయంతో పాటుగా మార్పింగ్ చేసిన న్యూడ్ ఫొటోలు పంపిస్నేహితులకు పంపుతామంటూ బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు లాగేస్తున్న ఘటనలు తెలిసినవే బాధితులు ఫిర్యాదు మేరకు విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి ఇప్పటికే ముగ్గురు ఆన్‌లైన్ లోన్స్ రికవరీ ఏజెంట్లను అరెస్ట్ చేసిన సంగంతి తెలిసిందే. ఆ కేసులతో మరో ఇద్దరు టీమ్ లీడర్లను మిగతా 11లో

# జర్నలిస్టులకు పునశ్చరణ తరగతులు -ప్రెస్ అకాడమి ఛైర్మన్ కొమ్మినేని

## - కొమ్మినేనికి నక్కపల్లిలో ఘనస్వాగతం

నక్కపల్లి, డిసెంబర్ 10,ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న పాత్రికేయులందరికీ త్వరలో ఏపీ ప్రెస్ అకాడమి ఆధ్వర్యంలో పునశ్చరణ తరగతులను, చర్చవేధికలను, సెమినార్లను నిర్వహించనున్నామని ప్రెస్ అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తెలిపారు. అకాడమి ఛైర్మన్‌గాబాధ్యతలు చేపట్టిన అనంతరం ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా నక్కపల్లిలో ఏపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ ప్రింట్, ఎలక్ట్రానిక్‌మీడియా పాత్రకేయులు ఘనంగా స్వాగతం పలికారు. అధ్యక్షులు ఆచంట రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాస్‌కుమార్, జిల్లా అధ్యక్షులు సి.హెచ్.ఎల్.బి. స్వామి, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావు, కోశాధికారి నవర రమణాచార్యులు, గెట్టం వెంకటరమణ, ఆధ్వర్యంలో సత్కరించి ఉపమాక వెంకటేశ్వర చిత్రపటాన్ని, స్వామివారి శేషవస్త్రాన్ని ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ, నేటి సమాజంలో పాత్రికేయులు దూరమైన పరిస్థితి కనబడుతుందని, అపరిస్థితులు రాకూడదని, నిజాలు నిర భయంగా నిపక్షపాత్రంగా వెల్లడి చేస్తూ, వార్తలు రాసినపుడు ఆ పరిస్థితి రాదని, పాత్రికేయులకు గౌరవం పెరుగుతుందని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పాత్రికేయులు మరింత చైతన్యం తీసుకువచ్చేందుకు మంచి కథనాలపై దృష్టిపెట్టేటట్లు ఈ పునశ్చరణ తరగతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి మంచి వారధిలా పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిస్కారానికి ఉపయోగపడే వార్తలు రాసే పాత్రికేయులకు సమాజంలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంతరం పాత్రికేయుల సమస్యలు విన్న ఆయన హెల్త్ స్కీం, ప్రమాధ భీమా, సంక్షేమనిధి వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెలతానని అదేవిధంగా న్యాయబద్ధంగా ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టేందుకు కృషిచేస్తానని, జర్నలిస్టులకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడతాయని ఛైర్మన్ అన్నారు. ఇదిలా



ఉండగా రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ , ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. పాత్రికేయులు వెలగా లోవరాజు, సేనాపతి లోవరాజు, రాణ, గణేష్, హోయ్ సత్యనారాయణ, అశోక్, నాగేశ్వర్రావు, కోమర్తిగోవిందు, నర్సీపట్నం విజయ్, తూము కామేశ్వర్రావు, గొర్ల శ్రీను, అయినంపూడి రామకృష్ణరాజులతో పాటు వైకాపా నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, కాకర వెంకటరావు, పండు తదితరులు ఉన్నారు.

# విశాఖలో అమాయకులకు శఠగోపం

## - పప్పుల చీటల పేరుతో రూ. 15 కోట్ల టోకరా..!- వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన- నిందితుడి దుకాణం ముందు బాధితుల ధర్నా

**తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం అంటే ఏవరైనా బుట్టలో పడతారు. అందులోనూ మరీ అమాయకపు స్త్రీలు భర్తలతో గొడవ పడైనా, దాచుకున్న పదో పరకో జమ చేసి మరీ పప్పుల చీటీ కట్టారు. కొన్ని రోజులు బాగానే సరుకులు సరఫరా చేశాడు. రూ 15 కోట్లు జమ చేసుకొని జెండా పీకేశాడు. హఠాత్తుగా కస్టమర్ల కంటికి కనిపించకుండా ఊరు దాటాడు. ఈ ఘరానా మోసం విశాఖ నగరంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి గానుగుల వీధిలో జరిగింది.**




(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

అమాయకపు మహిళల్ని టార్గెట్ చేసి పప్పు చీటీల పేరుతో నగరంలో ఓ ప్రబుద్ధుడు భారీ మోసానికి పాల్పడ్డాడు. ప్రజల్ని నమ్మించి సుమారు పదిహేను కోట్ల రూపాయలు టోకరా వేశాడు. దీంతో వందలాది కుటుంబాలు లబోదిబోముంటూ ధర్నాకు మిగతా 11లో

## జనసైనికుడు వెంకటేష్ అకాలమృతి పట్ల 5 లక్షలు సహాయం



పాయకరావుపేటరూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం అరట్లకోట గ్రామానికి చెందిన జనసైనికుడు వెంకటేష్ అకాలమృతిపట్ల ఆకుటుంబానికి జనసేనరాష్ట్రఅధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఆదేశాలమేరకు రాష్ట్రజనసేనప్రధానకార్యదర్శి బోడపాటిశివదత్ ఆధ్వర్యంలో ఆపార్టీ రాజకీయవ్యవహారాలకమిటీ చైర్మన్ నాదెండ్లమనోహర్ 5లక్షలచెక్కును సహాయంగా అందచేసారు. వెంకటేష్ మృతిపట్ల తమప్రగాఢసంతాపం తెలియచేసారు. ఆకుటుంబానికి ధైర్యం నూరిపోసారు. అలాగే అరట్లకోటగ్రామసర్పంచ్ పులగలఅప్పలనర్సతో నాదెండ్లమనోహర్ ప్రస్తుత పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఎస్‌రాయవరంమండలంలో జనసేనపార్టీతరుపున ప్రెసిడెంటుగా పోటీచేసిన కుమార్తె కుసుమకావ్యనుపోగొట్టుకుని బాధలో ఉన్న శానాపతిబాబూరావు మాస్టర్‌ను ఓదార్చారు. అడ్డురోడ్డుప్రాంతంనుంచివివిధపార్టీలనుంచి వచ్చిన పలువురు నాదేండ్లమనోహర్ సమక్షంలో జనసేన పార్టీలోచేరినట్లు రాష్ట్రజనసేనప్రధానకార్యదర్శి బోడపాటిశివదత్ ఈసంధర్భంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## ప్రధానమంత్రి మోడీ రైతుల పక్షపాతి

### సోలార్ పంపుసెట్లు రైతాంగానికి ఎంతోమేలు - పాకలపాటి రవిరాజు



పాయకరావుపేట, డిశెంబర్ 10 ప్రభాతవార్త

ప్రధానమంత్రి కుసుం యోజన పధకంద్వారా రాష్ట్రానికి 50వేల సోలార్‌పంపుసెట్లు మంజూరయ్యాయ నిఅయితే వీటిని అర్హులైన రైతులకు అందచేయడంలో రాష్ట్ర ప్రభుత్వంనుండి ఎటువంటి స్పందనలేదని బిజెపికిసాన్‌మోర్చా ఉత్తరాంధ్రాజోనల్ ఇంచార్జి పాలకపాటి రవిరాజు శనివారంతెలియచేసారు. ఈపధకంలో కేంద్రం 30శాతం రాష్ట్రం 30శాతం లబ్ధిదారులు 40శాతం భరించాలనిఅయితే రాష్ట్రప్రభుత్వంనుండి ఈవిషయంలో 30శాతం భరించేందుకు ఎటువంటి స్పందన లేదన్నారు. అయితే బిజెపిపాలితరాష్ట్రాల్లో కేంద్రం 30శాతం రాష్ట్రం 60శాతం లబ్ధిదారులు 10శాతంతో అమలుచేస్తున్నట్లు తెలిపారు. రోజురోజుకూ పెరుగుతున్న డీజిల్ ధరలు పెంపుదల కారణంగారాబోయే రోజుల్లో సౌరవిద్యుత్‌పైనే ఆధారపడే పరిస్థితులు ఉండవచ్చునని రవిరాజు తమ అభిప్రాయంవ్యక్తంచేసారు. పెరుగుతున్న డీజిల్ ధరలు ప్రజలను ప్రత్యామ్నాయ మార్గంవైపుగా వెళ్ళేటట్లు చేస్తున్నాయనిసౌరనీటిపంపుకు కేంద్రప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. చమురవినియోగం ఉండదన్నారు. రైతులకు సోలార్ పంపుసెట్లు రావడంద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రవిరాజు తెలియచేసారు.

## జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్ధిని తనూజ ఎంపిక



పాయకరావుపేటరూరల్, డిశెంబర్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌హ్యాండ్‌బాల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5,6తేదీలలో సామర్లకోటలోజరిగిన 37వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలికల హ్యాండ్‌బాల్ చాంఫియన్‌షిప్‌పోటీలనందుఆంధ్రప్రదేశ్ రాష్ట్రజట్టుకు జరిగిన ఎంపికలో శ్రీప్రకాష్‌విద్యార్ధిని తనూజ అత్యుత్తమ ప్రతిభకనపరచడంతో విశాఖపట్నంజిల్లా తరుపున ఆంధ్రప్రదేశ్‌జట్టుకు తనూజ ఎంపికైన ట్లుప్రిన్సిఫాల్ మూర్తి తెలియచేసారు. ఈనెల14నుండి 18వరకూ బీహార్ రాష్ట్రంలో శరన్‌జిల్లాలో హ్యాండ్‌బాల్ పెఢరేషన్ ఆఫ్‌ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగే జాతీయస్థాయిపోటీలలో తనూజ పాల్గొననున్నట్లు తెలిపారు. గతంలో కూడా విద్యార్ధిని తనూజ బేస్‌బాల్‌పోటీలనందు ద్వితీయస్థానం సాధించడం జరిగిందన్నారు. జాతీయస్థాయి హ్యాండ్‌బాల్‌పోటీలకు ఎంపికైన తనూజను విద్యాసంస్థ యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, కోచ్‌సురేష్, వ్యాయాముపాధ్యాయులుబాలరాజు అభినందించారు.

## జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు -ఎమ్మెల్యే గణేష్



మాకవరపాలెం డిశంబరు 10 ప్రభాతవార్త ః

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేపమ పధకాలు అందుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈమేరకు శనివారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముసిడిపాలెం పంచాయితీలోని బుచ్చన్నపాలెం వీరపురాజుపేట గ్రామాల్లో ప్రతీ ఇంటికి ఎమ్మెల్యే నేరుగా వెళ్లి ప్రజలతో మాట్లాడారు. బుచ్చన్నపాలెం వైసిపి నాయకులు రుత్తల రాజుబాబు ముసిడిపాలెం నాయకుడు లగుడు సత్తిబాబు అధ్వర్యంలో ఎమ్మెల్యే గణేష్‌కు భారీస్థాయిలో అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా ముసిడిపాలెం చేరుకున్న ఎమ్మెల్యే గణేష్‌కు అప్పటికే స్థానిక నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలతో సాధర స్వాగతం పలికేందుకు తరలి వచ్చారు. ఎమ్మెల్యే గ్రామంలో చేరుకోగానే మహళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముసిడిపాలెం బుచ్చన్నపాలెం గ్రామంలో ప్రధాన రోడ్డులో కలియ తిరిగి ప్రజలు ప్రభుత్వ పరంగా అందుతున్న పధకాలు వివరాలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. బుచ న్న పాలెంలో కాలనీలో అసంపూర్తిగాఉన్న రోడ్డు నిర్మాణం చేయాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరిరు. దీనిపై స్పంధించిన అయన రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. కార్యక్రమలో భాగంగా గ్రామాల్లో కలియ తిరిగిన ఎమ్మెల్యేకు వైసిపి నాయకులు రుత్తల రాజుబాబు(నాయుడు) పలు సమస్యలు అయన దృష్టికి తీసుకువచ్చారు. కార్య క్రమంలో ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు మండల వైసిపి యూత్ అధ్యక్షులు పిల్లా శ్రీను వైసిపి సీనియర్ నాయకులు పెట్ల బద్రాచలం గొంతిన హరిబాబు చిటికిల వెంకటరమణ రుత్తల రాజుబాబు పాపయ్యపాలెం వైసిపి నాయకులు యర్రాలోరాజు బుచ్చన్నపాలెం వైసిపి నాయకులు రుత్తల సత్యన్నారాయణ బొడ్డుగోవింద అధిక సంఖ్యలో కార్యకర్తలు మహళలు పాల్గోన్నారు.

## నేడు లబ్బర్తిలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం : గొల్లపూడి పెద్దిరాజు



రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త

ఆదివారం రాజవొమ్మంగి మండలం లబ్బర్తి గ్రామపంచాయతీ కేంద్రంలో టిడిపి రంపచోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి ఆదేశాలుతో అరకు పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమంలో పాల్గొనాలని మండల టిడిపి ప్రచార కార్యదర్శి ముప్పన కేశవ్ కోరుతున్నారు.

## లబ్బర్తిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని నిరసనలు



రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం లబ్బర్తి పంచాయతీ కేంద్రంలో ఉన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ లబ్బర్తి యువసిపిటి, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు, స్థానికులు నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంలో ఉన్న త్రాగునీటి పథకం క్రీడకకు వేల కసిరం త్రాగునీటి నిల్వ కూడా ఉండటం లేదని పెద్దిరాజు అన్నారు. నూతన త్రాగునీటి పథకాన్ని నిర్మించి శాశ్వతంగా సమస్యను పరిష్కరించాలని లబ్బర్తి మాజీ యంపిటిసి మాతిరెడ్డి సోమినాయుడు, పంచాయతీ టిడిపి ఇన్‌ఛార్జ్ సూరిశెట్టి సురేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాతిరెడ్డి సోమినాయుడు, విద్యాకమిటీ చైర్మన్ బత్తిన రామకృష్ణ, వార్డుమెంబర్లు తేజ, జీరెడ్డి రాంబాబు, పంచాయతీ టిడిపి యూత్ ప్రసిడెంట్ బచ్చి సత్యనారాయణ, సూరిశెట్టి శ్రీను, స్థానికులు పాల్గొన్నారు.

## జిసిసి జూనియర్ అసిస్టెంట్‌గా బుచ్చిరాజు



రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల జిసిసి బ్రాంచ్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్‌గా కలిసికోట బుచ్చిరాజు విధుల్లోకి చేరే నట్లు బ్రాంచ్ మేనేజర్ యం.విజయలక్ష్మి తెలిపారు. కొయ్యూరు బ్రాంచ్ నుండి బుచ్చిరాజు బదిలీపై వచ్చినట్లు మేనేజర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ విజయ లక్ష్మి, అకౌంటెంట్ గౌరమ్మ, బైసెన్స్ వీరభద్రరావు పాల్గొన్నారు.

## 12న జిపిడిపిపై శిక్షణా కార్యక్రమం

### కొయ్యూరు ఎంపిడిఓ మేరీరోజ్ వెల్లడి



కొయ్యూరు, డిసెంబర్10, ప్రభాతవార్త

ఈనెల12న సోమవారం మండలప్రజాపరిషత్ కార్యాలయంలో జిపిడిపిపై శిక్షణాకార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ మేరీరోజ్ శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణాకార్యక్రమానికి మండలంలోని అందరు ఎంపిటిసిలు, సర్పంచులు, మండలవ్యవసాయాధికారి, అందరు వైద్యాధికారులు, వెలుగుసిపిఎం, ఐసిడిఎస్ సిడిపిఒ, మండలవిద్యాశాఖాధికారి, పశువైద్యాధికారి విధిగా హాజరుకావాలని ఆమె వివరించారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే ఈ శిక్షణాకార్యక్రమంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి యాక్షన్‌ప్లాన్ తయారుచేయనున్నట్లు వివరించారు. ఈ శిక్షణాకార్యక్రమానికి అంతా విధిగా హాజరుకావాలని ఎంపిడిఓ కోరారు.

## అడవి బిడ్డలకు విందు.. ఒకపూట నావంతు

### నెలలో రెండు మూడు గ్రామాల గిరిజనులకు అన్నదానం



కొయ్యూరు, డిసెంబర్10, ప్రభాతవార్త

అడవిబిడ్డలకు విందు, ఒకరోజుపూట నావంతు అనే నినాదంతో మారుమూల గిరిజనగ్రామాల నిరుపేదగిరిజనులకు ఏదోఒకపూట అన్నదానం చేసాయలన్న సదుద్దేశ్యంతో కొయ్యూరుగ్రామానికి చెందిన దుమంతిసత్యనారాయణ శనివారం మండలంలోని బూదరాళ్లపంచాయితీ, లోయలపాలెంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామానికిచెందిన సుమారు 150మంది గిరిజనులకు స్వయంగా అన్నంవడ్డించి ఆయన సంతృప్తి చెందారు. ఈ సంధర్భంగా దాత దుమంతిసత్యనారాయణ మాట్లాడుతూ-నిరుపేద కుటుంబాలకు ఏదోచేయాలన్న తపన తనలో ఉందని, అయితే తనయొక్క ఆర్ధికస్థోమతనుబట్టి నెలలో రెండు,మూడు నిరుపేద గిరిజనగ్రామాలను ఎంపికచేసుకుని ఆ గ్రామాల గిరిజనులకు ఒకపూట అన్నదానంచేసి కడుపునింపాలని నిశ్చయించుకున్నానన్నారు. అంతేగాక గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులతో సమావేశమై విద్యయొక్క ప్రాముఖ్యతను తెలియజేసి పిల్లలను బడిబాటపట్టించేలా తనవంతు కృషిచేస్తున్నట్లు వివరించారు. కాగా ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ సాగినసంజీవ్, పంచాయితీసభ్యులు కిలెలక్ష్మణ్, దుమంతి కిరణ్, మొయిరినరేష్, దుంపాసతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్లపై నిల్చున్నా..మా'మొర' ఆలకించరా..?

### రోడ్డునిర్మాణానికై నిమ్మలగొంది గ్రామ గిరిజనుల ఆవేదన



కొయ్యూరు, డిసెంబర్10, ప్రభాతవార్త

రోడ్డులేక తాము పడుతున్న అవస్థలు అన్నీ,ఇన్నీకావని, తమ మనోవేదనను అర్ధంచేసుకోవాల్సిన అధికారులు,ప్రజాప్రతినిధులు తమను ఏమాత్రం పట్టించుకున్నట్లు కనబడలేదని మండలంలోని మర్రివాడపంచాయితీ, నిమ్మలగొందిగ్రగామ గిరిజనులు వాపోతున్నారు. రోడ్డులేక గ్రామంలోని సుమారు100కుటుంబాల ప్రజలంతా కాలినడకన మండలకేంద్రానికి, ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తోందని, అనారోగ్యంతో బాధపడుతున్నవారిని అత్యవసర చికిత్సకై ఆసుపత్రికి తరలించాలన్నాసరే డోలీబోతలపైనా ఆధారపడాల్సి వస్తోందని గతంలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిమార్లు విన్నవించినా తమగోడు వినకపోవడంతో తామే స్వయంగా శ్రమదానంతో మట్టిరోడ్డు నిర్మించుకున్నామన్నారు. అయితే అదికాస్తా వర్షాలకు కొట్టుకుపోయిందని వాపోతున్నారు. అటుపై కూడా ప్రజాప్రతినిధులనూ, ఉన్నతాధికారులను కలిసి తమకు రోడ్డుకావాలని ప్రాధేయపడినా ఇంకా ఎటువంటి స్పందన కనబడకపోవడంతో ఇటీవల గ్రామస్థులంతా మోకాళ్లపై నిలబడి ప్రాధేయపడ్డామని, అయినా తమపై ఏ ఒక్కరికి కనికరం కలగలేదని విచారం వ్యక్తంచేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కనీసం ఒక్కసారైనా తమగ్రామంవచ్చి తాము పడుతున్న రోడ్డుకష్టాలు స్వయంగా తెలుసుకోవాలని నిమ్మలగొంది గ్రామగిరిజనులు మొరపెట్టుకుంటున్నారు.

## మద్దిబందల గ్రామంలో విద్యుత్ పునరుద్ధరణ చర్యలు



రాజవొమ్మంగి, డిసెంబరు 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ మద్ధిబందల గ్రామంలో ఆవూరి రాంబాబు అనే గిరిజనుడు ఇల్లు ఆకస్మిక అగ్నిప్రమాదంలో సర్వం కాలిపోయిన విషయం తెలిసిందే. చీకట్లో ఆగ్రామమంతా జీవనం వెళ్ళదీసారు. ఆయింటి సమీపంలో విద్యుత్ స్థంబం వైర్లు కాలిపోవడంతో గ్రామానికి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సబ్ఇంజనీర్ సురేష్ ఆదేశాలుతో లైన్ ఇన్‌స్పెక్టర్ జామి వెంకట్రావు ఆధ్వర్యంలో సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణ పనులను నిర్వహించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ లైన్‌మెన్ బాపూజీ, ప్రాంచైజీ వర్కరు ప్రకాశ్ విధులను నిర్వహించారు.

## నూతన ఏఏసీ సభ్యులను అభినందించిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్



గాజువాక, డిసెంబర్10, ప్రభాతవార్త.

విశాఖపట్నం విమానాశ్రయంలో ఆకాష్ ఎయిర్ లైన్స్ వారి నూతన విమానం విశాఖ నుండి బెంగుళూరు, బెంగుళూరు నుండి విశాఖ ప్రతీ రోజు వచ్చి వెళ్లే నూతన విమానాన్ని రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా దేశాలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో ఒకటైన విశాఖపట్నంకి అంతర్జాతీయ స్థాయిలో నూతన విమానాలు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆకాశ్ ఎయిర్ లైన్స్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు డైరక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎయిర్ పోర్టు అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమితులయిన బిజెపి గాజువాక కో-ఆర్డినటర్ కరణంరెడ్డి నర్సింగరావు, వైజాగ్ జర్నలిస్ట్ ఫారమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబును మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అభినందించారు.

## గౌరీ పరమేశ్వర్ల సారె ఉత్సవం



గాజువాక, డిసెంబర్10, ప్రభాతవార్త.

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి గ్రామం శ్రీగౌరి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీగౌరి పరమేశ్వరి అనుపు సందర్భంగా 108రకాల వంటకాలతో సారె ఊరేగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సారె ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ నాయకులు బొడ్డ గోవింద్, దుగ్గపు దానప్పలు, ఆడారి శ్రీను, కాండ్రేగుల కనక, గౌరీ సేవా సంఘం కమిటీ సభ్యులు అతికింతశెట్టి రవి, మల్ల రాము, మళ్లా ప్రతాప్, కాండ్రేగుల రమణ, కాండ్రేగుల అరవింద్, సిరాపానాశెట్టి గణేష్, ఎస్.పెంటారావు అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## రెండో శనివారం సెలవులుపై బాలల కమిషన్‌కు ఫిర్యాదు



గాజువాక, డిసెంబర్10, ప్రభాతవార్త.

గాజువాక ప్రాంతంలో రెండో శనివారం సెలవులు ఇవ్వని కాలేజీలు, పాఠశాలలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు, విద్యా శాఖాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు చైల్డ్ ప్రొటెక్షన్ ఫారం గాజువాక జోన్ ప్రధాన కార్యదర్శి సనపల ఢిల్లీ, కో కన్వీనర్ బొడ్డేపల్లి సంతోష్‌లు అన్నారు. రెండు శనివారం సెలవు సందర్భంగా ప్రత్యేక తరగతులు ఎట్టి పరిస్దితుల్లోనూ నిర్వహించవద్దని ఇటీవల రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం గాజువాక పర్యటనలో ఆదేశాలు జారీ చేశారన్నారు. అలాగే ఇటీవల ఇంటర్మీడియట్ ఆర్ఐఓ కూడా ఈ సెలవు పై నోటీసులు జారీ చేశారని అన్నారు. ఈ ఆదేశాలు ఎంత వరుకు అమలు చేస్తున్నది శనివారం గాజువాకలో పరిశీలించిన సనపల ఢిల్లీ మాట్లాడుతూ గాజువాక పరిధిలోని అత్యదిక శాతం కార్పొరేటర్, ప్రైవేటు పాఠశాలలు సెలవులు ఇచ్చారని మరికొన్ని యాజమాన్యాలు ఈ సెలవులు అమలు చేయడంలో మీన మేషాలు లెక్కిస్తునా న్నరని ఇటువంటి వాటి పై తక్షణ చర్యలు తీసుకొని ఆయా కళాశాలలపై చర్యలు చేపట్టాల్సిందిగా తమ ఫారం తరుపున లేఖలు వ్రాయనున్నామని అన్నారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ ప్రతినిధులు కోట్ల గణేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని మరింత బలోపేతం చేస్తాం:బొడ్డేడ ప్రసాద్

గాజువాక, డిసెంబర్10, ప్రభాతవార్త



బీసీ రోడ్డు టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా గాజువాక నియోజకవర్గ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీని మరింత బలోపేతం చేస్తామని అందుకు బూత్‌స్థాయి కమిటీలు ఏర్పాటు ప్రతీ 50ఇల్లుకు పార్టీ తరుపున ఇద్దరు గృహ సారధులుగా ఉంటారని వీరు ప్రతి గ్రామ వార్డు, సచివాలయంనకు ముగ్గురు కన్వీనర్‌లు ముఖ్య కార్యకర్తలతో ఒకరు మహిళతో గృహసారధులుతో కలిపి పార్టీని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రతి ఎమ్మెల్యే అభ్యర్ధి గెలుపే లక్ష్యంగా 175కు 175గెలవాలని బలమైన గట్టి బాధ్యత గల పార్టీనెట్‌వర్క్ ఏర్పాటు చేయాలని ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, నాయకులు మార్టుపూడి పరదేశి, వేంపాడ అప్పారావు, తిప్పల వంశీరెడ్డి, ఇమ్రాన్, రాజానరామారావు, బొడ్డు నరసింహపాత్రుడు, చందు, భూపతిరాజు సుజాత, గుడివాడ లతీష్, గొందేశి శ్రీనివాసరెడ్డి, ఈగలపాటి యువశ్రీ, దొడ్డి రమణ, బోగాది సన్యాసిరావు, కోమటి శ్రీనివాస్, బొడ్డ గోవింద్, జీవీ రమణారెడ్డి, గంట్రెడ్డి మహాలక్ష్మీనాయుడు, సిరట్ల వాసు, మద్ది శంకర్‌రెడ్డి, దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక నియోజకవర్గ పరిశీలకుడుగా నియమితులైన ప్రసాద్‌కు శుభాకాంక్షలు



గాజువాక, డిసెంబర్10, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం వైసీపీ పరిశీలకులుగా నూతనంగా నియమితులైన రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేటి ప్రసాద్‌ని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో గాజువాక విచ్చేసిన బొడ్డేటి ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఎన్నికయినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రికి తన పై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయనని గాజువాక నియోజకవర్గంలో వైసీపీని బలోపేతంకు కృషి చేస్తానని వచ్చే ఎన్నికల్లో అందరితో సమిష్టిగా కలిసి పార్టీ కోసం పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో 87వ వార్డు సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, ఎన్నెటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మిద్ధి పాఠశాలలో ప్రీప్రైమరీని ప్రారంభించిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్






గాజువాక, డిసెంబర్10, ప్రభాతవార్త.

భెల్ క్వార్టర్స్‌లో ఉన్న సమ్మిద్ధి ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం ప్రీప్రైమరీని శనివారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భారీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరయి ఆయన చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మిద్ధి పాఠశాలలో ప్రతీ విద్యార్ధికి క్రమశిక్షణను, మెరుగైన విద్యను అందించడానికి యాజమాన్యం కృషి చేస్తుందని అటువంటి పాఠశాలలు విజయపదంలో ముందుకెళ్తాయని అన్నారు. సమ్మిద్ధి గ్రూప్స్ ఆఫ్ చైర్మన్ వాసా శ్రీనివాసరావు మాట్లాడుతూ తమకు 15బ్రాంచ్‌లు ఉన్నాయని కానీ చెన్నై, హైదరాబాద్, వైజాగ్ బ్రాంచ్‌లలో మూడు చోట్ల మాత్రమే ప్రస్తుతానికి ప్రీప్రైమరీని ప్రారంభించామని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క విద్యార్ధి తల్లిదండ్రులు గుర్తించి వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సమ్మిద్ధి డైరక్టర్ మాధవి వాసా, సీఈఓ ఇందు సానూ, లతా కృష్ణమోహన్, ఇతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రమాదాలు నివారణకు జాగ్రత్తలు పాటించండి

### సిఐ జి డి బాబు



అరకులోయ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

అరకులోయ అందాలను తిలకించడానికి విచేస్తున్న పర్యాటకులు, ప్రయాణికులు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు గాను తగు జాగ్రత్తలు పాటించాలని అరకు సిఐ జి డి బాబు అన్నారు. శనివారం ప్రముఖ సందర్శిత ప్రాంతమైన వ్యూపాయింటు వద్ద పర్యాటకులకు సిఐ జిడి బాబు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అరకులోయ కు విచ్చేస్తున్న యాత్రికులు, ప్రయాణికులు ఘాట్ ప్రయాణంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఘాట్ రోడ్డు లో మంచు ప్రస్తుతం విపరీతంగా కురుస్తుందని, ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని చెప్పారు. దీని దృష్ట్యా వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించాలని, అలాగే మలుపులు వద్ద తప్పనిసరిగా హార్న్ కొట్టాలన్నారు. అలాగే వ్యూ పాయింట్లు వద్ద మరీ దగ్గరగా వెళ్ళవద్దన్నారు. వ్యూ పాయింట్లు వద్ద ఉండే పోలీసు సిబ్బందికి, వాలంటీర్లుకు యాత్రికులు సహకరించాలని చెప్పారు. పోలీసు శాఖ ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. యాత్రికుల సౌకర్యార్థం హెల్ఫ్ లైన్ డెస్క్ లు కూడా ఏర్పాటు చేసినట్లు సిఐ తెలిపారు.

## మానవ మనుగడకు హక్కులు దోహద పడతాయి

### ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం




అరకులోయ, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మానవుడు తన మనుగడను సజావుగా సాగించడానికి అనేక హక్కులు తోడ్పడుతాయని అరకులోయ మండల జెడ్పీటిసి సభ్యురాలు శెట్టి రోషిణి, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి డి బాబు, ఎంపిటిసి దురియా ఆనంద్, వైకాపా సీనియర్ నాయకుడు కమిడి అశోక్, దండకారణ్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్రముఖ వ్యాపార వేత్త బేతా రాజారావు అన్నారు. శనివారం స్థానిక గిరిజన భవనం లో మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఏజెన్సీ కమిటీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షురాలు కె కృష్ణకుమారి నేతృత్వం లో అల్లూరి జిల్లా అధ్యక్షులు పి ధర్మ, ఉపాధ్యక్షులు చట్టు మోహన్, జిల్లా ఇన్‌చార్జ్ డి మహేష్, ఏజెన్సీ కమిటీ, అల్లూరి జిల్లా కన్వీనర్ కె రవీం ద్ర ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వివక్షత లేనటువంటి మానవ సమాజ నిర్మాణమే అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ లక్ష్యమని చెప్పారు. 1948 డిసెంబర్ 10 న ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల దినోత్సవంగా ప్రకటించిందన్నారు. అప్పటి నుండి నేటి వరకు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు. మానవ హక్కులు అనేవి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులనుద్దేశించినవని వారు అన్నారు. మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. భారత్ లో మానవ హక్కుల పరిరక్షణ చట్టాన్ని 1993 లో ఆమోదించారని, నాటి దేశ ప్రధాని పివీ నరసింహారావు అక్టోబర్ 12 న మానవ హక్కుల కమీషన్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కమీషన్ చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి కలిగిన




సంస్థ, కానీ దీనికి రాజ్యాంగ బద్దత లేదన్నారు. అయితే ఆ తరువాత 2006 లో సవరించి కొన్ని మార్పులు చేసినట్లు వారు తెలియజేసారు. సమానత్వపు హక్కు, స్వాతంత్ర హక్కు, దోపిడి నిరోదించే హక్కు, మత స్వాతంత్రపు హక్కు, విధ్యా సాంస్కృతిక హక్కు, రాజ్యాంగ పరిహారకపు హక్కు లు రాజ్యాంగం ప్రసాదించిన ఆరు ప్రాథమిక హక్కులని వారు అన్నారు. హెచ్‌ఆర్‌పిసిప నాయకులు కె కృష్ణకుమారి, పి ధర్మ, చట్టు మోహన్ లు మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల దిననోత్సవం ప్రాధాన్యతను వివరించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా విచ్చేసిన ప్రముఖులను, పలువురు పాత్రికేయులను, హెచ్‌ఆర్‌పిసిప సభ్యులను, ప్రజా సంఘాల నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో సిఐటియు, గిరిజన సంఘం నాయకులు పొద్దు బాలదేవ్, కె రామారావు, హెచ్‌ఆర్‌పిసిప సభ్యులు కె నగేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మినేనిని సత్కరించిన వైకాపా నేత వీసం



నక్కపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్, సీనియర్ పాత్రికేయులు కొమ్మినేని శ్రీనివాసరావును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఉత్తరాంధ్రా పర్యటనలో భాగంగా నక్కపల్లిలో ఆగిన సందర్భంలో కలిశారు. ఉత్తరాంధ్రా పర్యటనలో భాగంగా నక్కపల్లిలో ఆగిన సందర్భంలో ఆయనను వీసం రామకృష్ణ కలిసి ఘనంగా సత్కరించారు. పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆయనతో పాటు ఆయనను కలిసిన వారిలో వైకాపా నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, కాకర వెంకట్రావు, పండు పంతులు, పాత్రికేయులు తూము కామేశ్వరరావు, గొర్ల శ్రీను అయినంపూడి రామకృష్ణంరాజు, గణేష్(సాక్షి)లు ఉన్నారు.

## దేవవరంలో టీడీపీ ప్రచారం



నక్కపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని దేవవరం గ్రామంలో ఇంటింటికి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై అభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నారు. శనివారం మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సారధ్యంలో పార్టీ మండల నాయకులు కొరిమి సూర్యగణేష్‌లు ఇంటింటికి వెళ్లి ప్రచారంలో భాగంగా పలు సమస్యలు అడిగి వారికి రాష్ట్ర ప్రభుత్వ తీరును వివరిస్తున్నారు. వారితో పాటు సత్యనారాయణ, బత్తుల రమణ, కురందాసు లోవరాజు, యలమంచిలి అప్పలరాజు, దేవరశ్రీనులు ఉన్నారు.

## వైజాగ్ ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ ట్రోఫీ ప్రారంభం

అల్లిపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త





సౌత్ ఇండియా వుడోకాయ్ కరాటే డు అసోసియేషన్ సిహెచ్ సతీష్ ఆధ్వర్యంలో శనివారం పోర్టు స్టేడియంలో వైజాగ్ ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ ట్రోఫీ ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకట కుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కెరాజు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చాంపియన్ ట్రోఫీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణా శ్రీనివాసరావు, ఆళ్ళ శివగణేష్, సీనియర్ నాయకులు పేడాడ రమణికుమారి, బొడ్డేటి కాశీ విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పేడాడ, వైసీపీ మహిళలు

అల్లిపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త




విశాఖపట్నం మాధవధార వుడా లేఅవుట్‌లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్, ఎమ్మెల్సీ రఘువర్మ, జేపిసి చైర్మన్ లజపతిరాయ్, చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు, గోండు సీతారాం, 51వ వార్డు కార్పొరేటర్ రొయ్యి వెంకటరమణ, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ పప్పల రామ్మోహన్‌రావు, దమయంతి, మరియు వారి కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## సాంప్రదాయ కళలకు ప్రాధాన్యతను ఇవ్వాలి

అల్లిపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త



మార్గశిర మాసంలో శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి సాంస్కృతిక కళావేదికపై నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నృత్య భ్రూరతి డాన్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వి కనకమహాలక్ష్మి కార్యదర్శి నృత్య దర్శకురాలు కుమారి వి మౌనికల సారథ్యంలో వారి శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య అంశాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆలయ ఏఈఓ వి రాంబాబు ప్రసంగిస్తూ సాంప్రదాయ నృత్య కళలకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. నృత్యప్రదర్శన చేసిన చిన్నారులను ప్రశంసించారు. అనంతరం ఆధ్యాత్మికంగా సాంస్కృతిక పరంగా విశిష్టమైన సేవలందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మిక ఎంవి రాజశేఖర్ నృత్య సంస్థ తరుపునాలయ ఏఈవో వి రాంబాబు ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవాసంస్థ స్వపంతి మాతృమండలి అధ్యక్షురాలు ఆర్వి సూర్యకుమారి సీతారామ్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఉత్సాహంగా సాగుతున్న దివ్యాంగుల దక్షిణ భారత క్రికెట్ పోటీలు

రుషికొండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త



తానా ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు గీతం విశ్వవిద్యాలయంలో ఈనెల 9వ తేదీ న ప్రారంభం అయిన దక్షిణ భారత దివ్యాంగుల క్రికెట్ పోటీలు శనివారం ఉత్సాహంగా కొనసాగారు. మనం రెగ్యులర్ గా వీక్షించే క్రికెట్ క్రీడలో మాదిరగానే స్వల్ప మార్పులతో అదే స్ఫూర్తితో దివ్యాంగులు క్రికెట్ లోను తమకు సాటిలేదనేంతగా ప్రతిభను చాటుతున్నారు. వీల్‌చైర్‌లో కూర్చుని బౌలింగ్, బ్యాటింగ్, కీపింగ్ చేయడం అబ్బురపరిచేదిగా ఉంది, శరీరంలో ముఖ్య భాగానికి తగలకుండా బౌలింగ్ చేయడం ఒక ఎత్తైతే బ్యాటింగ్ ప్రతిభతో పరుగుల వరద పారించడం విశేషంగా ఆకట్టుకుంటోంది. తెలంగాణాపై ఆంధ్రప్రదేశ్ జట్టు విజయం పోటీలలో రెండువరోజైన శనివారం ఆంధ్ర తెలంగాణా జట్లు తలపడ్డారు. ముందుగా బ్యాటింగ్ చేసిన తెలంగాణా జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసింది. జట్టులో షేక్ మోసు 8ఫోర్లతో 48 పరుగులు సాధించాడు ఆంధ్ర బౌలర్ మురకపాక నళిని 3 ఓవర్లలో 3వికెట్లు చేజిక్కించుకుని బెంబేలెత్తించాడు సమాధానంగా బ్యాటింగ్ కు దిగిన ఆంధ్రజట్టు కేవలం 7ఓవర్లలోనే ఒక వికెట్ నష్టపోయారు. 78పరుగులు సాధించి విజయాన్ని కైవసం చేస్కుంది. ఆంధ్రజట్టులో ఎమ్ సంతోష్ 6ఫోర్లతో 34పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి జట్టు విజయంలో సహాయపడ్డారు. కర్ణాటక, తమిలినాడు జట్ల మధ్య జరిగిన మరో పోటీలో కర్ణాటక జట్టు 7వికెట్లతేడాతో ప్రత్యర్ధిపై విజయాన్ని నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ కు దిగిన తమిళనాడు జట్టు నిర్ణీత 15ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 167పరుగులు చేసింది. జట్టులో జయన్ అల్ట్ 14ఫోర్లతో 77పరుగులు చేసి నాటౌట్గా నిలివాడు, సమాధానంగా బ్యాటింగ్ కు దిగిన కర్ణాటక జట్టు సమిష్టిగా రాణించి 171 పరుగులతో విజయానిన కైవసం చేసుకుంది. జట్టులో హరీష్ కుమార్ 10ఫోర్లతో 68పరుగులు సాధించి విజయంలో కీలకపాత్ర పోషించాడు.

## పట్టభద్రుల ఓటర్ లిస్ట్ అవకతవకలపై విచారణకు డిమాండ్

### టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, ప్రభాతవార్త

పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమంలో అధికార వైఎస్సార్ పార్టీ అధికార దుర్వినియోగం చేస్తూ అనర్హులను ఓటర్లుగా నమోదు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధి పొందాలని జగన్‌రెడ్డి ప్రభుత్వం దొంగ ఓట్లతో గట్టెక్కాలని చూస్తుందని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ జిల్లా కలెక్టర్‌కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి పనులకు కూడా బాధ్యతలు అప్పగించవద్దని నాలుగైదు సార్లు ఆదేశాలు ఇచ్చినప్పటికీ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదని వాటిని తుంగలో తొక్కి వాలంటీర్ల ద్వారా దొంగ ఓట్లు నమోదు చేయించుకుని వైసీపీ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత లేదని నిరూపించుకోవడానికి ఇటువంటి అడ్డుగోలు ప్రయత్నాలకు జిల్లా మంత్రులు గుడివాడ అమర్నాథ్ బూడి ముత్యాలనాయుడు జిల్లా అధికారులకు ఒత్తిడి తెచ్చి ఆదేశాలు ఇచ్చి ఎన్నికల అధికారులకు చూసి చూడనట్లు పోవాలని అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు ఇచ్చిన అప్లికేషన్లు తీసుకొని నమోదు చేయాలని మంత్రులు ఒత్తిడి చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఎన్నికల ప్రక్రియను జగన్‌రెడ్డి ప్రభుత్వం హస్తగతం చేసుకోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు. వాలంటీర్లు అధికార పార్టీకి అనుకూలమైన వారు ఓట్లను చేర్పిస్తున్నారని ప్రతిపక్షాలు సానుభూతిపరులు మద్దతు దరఖాస్తులను పరిగణికలోకి తీసుకోకుండా కేవలం అధికార పార్టీకి అనుకూలమైన దొంగ ఓట్లు మాత్రమే పరిగణలోనికి తీసుకుంటున్నారని మూడు నాలుగు ఐదు తరగతి చదివిన వారిని కూడా డిగ్రీ ఓటర్లుగా నమోదు చేయించడానికి మంత్రి అమర్నాథ్ ఒత్తిడి కనబడుతుందని ఇటువంటి అక్రమాలకు పాల్పడి ఎన్నికల వ్యవస్థకి కళంకం తీసుకుస్తున్నారని నాగజగదీష్ మండిపడ్డారు. ఓట్లలిస్ట్ పరిశీలించినట్లయితే తప్పులు తడకలుగా ఉన్నాయని ఒకరి ఓటు రెండుసార్లు నమోదు అయ్యాయని మూడేళ్ల డిప్లమా ఉన్నవారికి కూడా ఓట్లు నమోదు చేశారని కొందరి విద్య అర్హత వివరాల పట్టికలో ఖాళీ చూపించారని ఓటర్ల పేర్లు మార్చి తప్పుగా చూపించారని ఇటువంటి సవాలక్ష తప్పులతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓట్ల నమోదు జరిగిందని దీనిపై అనకాపల్లి శాఖ విజయనగరం శ్రీకాకుళం , జిల్లాలో జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయించి ప్రతి జిల్లాలో విచారణ చేసి తప్పులను తొలగించి తుది జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు అధికార ప్రతినిధి కడిమిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## లీప్ ఫార్వర్డ్ ఫీచర్లతో రియల్‌మీ

అల్లిపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

అత్యంత విశ్వసనీయమైన టెక్ బ్రాండ్ రియల్‌మీ తన సరికొత్త యూత్ ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌లు రియల్‌మీ 10ప్రో 5 జీలను పరిచయం చేసినట్టు రియల్‌మీ ఇండియా వీపీ, సీఈవో, ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్ ప్రెసిడెంట్ మాధవ్ షేత్ తెలిపారు. రియల్‌మీ 10ప్రో సిరీస్ 5జీ అద్భుతమైన డిస్‌ప్లే, ఫ్లాగ్‌షిప్ కెమెరా, పార్ ఎక్సలెన్స్ పనితీరును అందించడానికి శక్తివంతమైన ప్రాసెసర్‌లు, రూపొందించ చబడిందన్నారు. తాజా జోగింపుతో మరోసారి వినియోగదారులకు లీప్-ఫార్వర్డ్ ఆల్‌ఇంపాస్సింగ్ అనుభవాన్ని అందిస్తోందన్నారు. మిడ్-టు-హై-ఎండ్ సెగ్మెంట్‌లో తన ఉనికిని కూడా పెంచుతోందని పేర్కొన్నారు. లీఫ్ ఫార్వర్డ్ టెక్నాలజీ ద్వారా యువతకు సాధికారత కల్పించాలనే మా నిబద్ధతతో ప్రతి నెంబర్ సిరీస్ ఉత్పత్తితో కనీసం ఒక లీప్-ఫార్వర్డ్ ఫీచర్‌ను అందిస్తున్నామని తెలిపారు రియల్‌మీ మరిన్ని మార్కెట్ నిర్వహించే ఫీచర్‌లను తీసుకు రావడం వినియోగదారుల కోసం ఫీచర్‌లలో నిర్దిష్టస్థాయి ప్రీమియంను తీసుకురావడం మా లక్ష్యం అన్నారు.



విశాఖపట్నంలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావును కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి (అల్లిపురం, ప్రభాతవార్త)

## మానవహక్కుల సంఘాల ఆదర్శప్రాయం కావాలి

### ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు

అల్లిపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త



ప్రజల హక్కుల గురించి సాధన చేస్తున్న మానవ హక్కుల సంఘాలు ఆదర్శప్రాయం కావాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈమేరకు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం 51వ వార్డులో మాధవధారవుడా లేఔట్‌లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అధ్యక్షులు పప్పల రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో కె కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రజలకు ప్రతి హక్కు కల్పించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఆ దిశగా కుల మత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. సమాజంలో హక్కుల సాధనకు ప్రజలను చైతన్యం పరుస్తున్న మానవ హక్కుల సంఘాల పనితీరు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘువర్మ, వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, జేపీసీ చైర్మన్ లజపతి రాయ్, చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, కృష్ణారావు మాస్టర్ బి.విజయ్, తిరుమల రావు, దమయంతి, కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా నాట్యం నాట్యకళాక్షేత్ర వార్షికోత్సవ వేడుకలు

అల్లిపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త



నాట్యం నాట్య కళాక్షేత్ర 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాభారతి ఆడిటోరంలో శనివారం సాయంత్రం జరిగిన ఈ వేడుకల్లో చిన్నారుల ప్రదర్శనలు ఆహుతులను కట్టిపడేసాయి, నాట్య కళాక్షేత్ర నాట్యాచార్యులు కారి వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన జీవీఎంసీ నాలుగో వార్డు కార్పొరేటర్ డి ఏడు కొండలరావు, కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ హరిరామమూర్తి, శ్రీకనకమహాలక్ష్మీ దేవస్థానం పూర్వ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు, భీమునిపట్నం పూర్వ ఎంపీటీసీ కే అప్పారావు, విశాఖ ఆర్ట్ అండ్ డాన్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కన్నం వెంకటరమణారావు అకాడమీ వ్యవస్థాపకులు యు.మహేష్ బాబు అతిధులుగా హాజరయ్యారుర ఈ వేడుకల్లో నాట్యం నాట్య కళాక్షేత్ర వ్యవస్థాపకులు డా. కె మాధవి ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. వార్షికోత్సవ సంబరాలలో సుమారు 50 మంది చిన్నారులు వివిధ అంశాలపై ప్రదర్శనలు ఇచ్చారు. నాట్య ప్రదర్శనలకు నట్టువగం కారివెంకట్, గాత్రం సుకుమార్ కుట్టి, మృదంగం చైతన్య, వయోలిన్ వి సత్యవిశాల్, వాద్య సహకారం అందించారు. వ్యాఖ్యాతగా సీతా శ్రీనివాస్, ఆహార్యం కె రమ వ్యవహరించారు. నవరస మూర్తి, రాజేష్ సహాయ సహకారాలను అందించారు.

## విశాఖ చేరుకున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని

ప్రభాతవార్త, విశాఖపట్నం



రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు శనివారం విశాఖ చేరుకున్నారు. ఆయనకు ప్రభుత్వ అతిధి గృహంలో సమాచార పౌర సంబంధాల శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ వి.మణిరామ్, సమాచారశాఖ సిబ్బంది వివిధ పత్రికా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కొమ్మినేని రాష్ట్ర పరిశ్రమలు, ఐటిశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరైన అనంతరం శ్రీకాకుళం పర్యటనకు వెళతారు. ప్రెస్ అకాడమీ కార్యదర్శి ఎం. బాలగంగాధర్ తిలక్ పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణలపై చర్యలు చేపట్టిన టౌన్ ప్లానింగ్

ప్రభాతవార్త, విశాఖపట్నం

నగరంలోని అన్ని ప్రధాన రహదారుల్లో ఫుట్ పాత్‌లను ఆక్రమించి నడకదారులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న వాణిజ్య సముదాయాలను వారి కట్టడాలను జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం తొలగించేందుకు నడుం బిగించింది. సిరిపురం వరుణ్ రహదారి తోపాటు వాల్తేరు రోడ్డు గవర్నర్ బంగ్లా నుంచి సెవెన్ హిల్స్ ఆసుపత్రి మీదుగా, జగదాంబ వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఫుట్ పాతుల ఆక్రమణలపై సీసీపీ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జోన్ 4 ఇంచార్జ్ ఏసిపి వినయ్ ప్రసాద్, సిబ్బంది పెద్ద విస్తరణ పనులు ప్రారంభించినట్టు తెలిసింది. ప్రధాన రహదారుల్లో వాణిజ్య సముదాయాల్లో నడకదారులకు పార్కింగ్‌కు ఇబ్బంది కలిగించేలా ఫుట్ పాత్‌లు ఆక్రమించి తమ కార్యకలాపాలు నిర్వహించడంపై పట్టణ ప్రణాళిక అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గీతం ఐఐటిఐ విద్యార్థుల సేవానిరతి

రుషికొండ, డిసెంబర్ 10, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని ఇనిస్టిట్యూట్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీకమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఐఐటిఐ) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శనివారం స్థానిక సాగర్‌నగర్‌లోని వృద్ధాశ్రమంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్లు పండ్లను, డోర్ మ్యాట్లనున పంపిణీ చేయడంతో పాటు వారితో ఆహ్లాదంగా గడిపి అండగా మేమున్నామన్న భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఇ.సి.ఇ విభాగం అధిపతి డాక్టర్ జెబి సెవెన్త్ లైన్, డాక్టర్ నీరజ, డాక్టర్ ఎమ్ కె వి సత్యకుమార్, డాక్టర్ పి రాజు, డాక్టర్ మహ్మద్‌చిస్టీ, విద్యార్థి విభాగం కోఆర్డినేటర్లు వర్షిణీ, ఎమ్ ఎ వి ఎస్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## వెపన్స్ కాట పోటీలలో ప్రతిభను కనబరిచిన విశాఖ విద్యార్థులు

అల్లిపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త




సౌత్ ఇండియా వడోకాయ్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో విశాఖ పోర్టు స్టేడియంలో వైజాగ్ ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2022 పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో సౌత్ ఇండియా కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి నూకరాజు మరియు వెపన్స్ కాట ట్రైనర్ మాస్టర్ ఎన్ శ్రీనివాసరావుల విద్యార్థి బృందం పాల్గొని ప్రతిభను కనబరిచారు. బాలికల విభాగంలో ఆర్ మల్లిక, వి అంజలి, పి గాయిత్రి లు బంగారు పతకం, బాలుర విభాగంలో ఎం వి ఎన్ బి కార్తీకేయన్, పి హరిజీత్, జి వరుణ్‌తేజ్ లు వెండి పతకాలను కైవసం చేసుకోగా బాలుర సింగల్స్‌లో ఎం వి ఎణ్ బి కార్తీకేయన్, జి వరున్‌తేజ్, పి హరిజీత్, ఎండి అఫ్లం లు కాంస్య పతకాలను గెలుచుకున్నారు. బాలికల సింగల్స్‌లో ఆర్ మల్లిక ప్రియ హర్షిణీ, పి గాయిత్రిలు వెండి, కాంస్య పతకాలను సాధించారు. పతకాలను సాధించిన బాలబాలికలకు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హీరో సుమన్ తల్వార్ జివిఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు తదితరులు హాజరైనారు.

## రాష్ట్రంలో విమానయాన సంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహం

### రద్దీకి తగ్గట్లుగా నూతన సర్వీసులు

### ఆకాశ ఎయిర్ లైన్స్ విమాన సేవలను ప్రారంభించిన మంత్రి గుడివాడ అమర్నాథ్

అల్లిపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త




రాష్ట్రంలో ఆరు విమానాశ్రయాలు ఉండగా వాటిలో మరిన్ని నూతన సర్వీసులు నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా పలు ఎయిర్ లైన్స్ సంస్థలకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని రాష్ట్ర భారీ పరిశ్రమల ఐటీ శాఖల మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శనివారం సాయంత్రం ఇక్కడ విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆకాశ ఎయిర్ లైన్స్‌కు చెందిన నూతన సర్వీసును మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ నూతన సర్వీసు విశాఖ నుంచి నేరుగా బెంగళూరుకు, బెంగళూరు నుంచి విశాఖకు రాకపోకలు సాగిస్తుందన్నారు. ప్రస్తుతం నడుస్తున్న సర్వీసులకు మరిన్ని విమానాలు అదనంగా నడపడం వ్ల ప్రయాణికులకు సులభతరమైన రాకపోకలు సాగించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. విశాఖ విమానాశ్రయం వేదికగా ఆకాశ సంస్థ తన సర్వీసులను ప్రారంభించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని నగరాలకు విశాఖ నుంచి నూతన సర్వీసులు నడపాలని ఆ సంస్థ ప్రతినిధులను కొరినట్లు మంత్రి చెప్పారు. హైదరాబాద్, ఢిల్లీ, గోవా నగరాలకు, నూతన సర్వీసులు ఏర్పాటు చేయాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రస్తుతం ఆకాశ సంస్థ 9 ప్రధాన నగరాల్లో తన సర్వీసులను నడుపుతోందని విశాఖ నుంచి తన పదో శాఖ ప్రారంభించడము అభినందనీయమనానరు. విశాఖలో త్వరలో గ్లోబల సమ్మిట్ జరగనుందని అలాగే జి 20 సమావేశాలకు సంబంధించి కూడా విశాఖ వేదిక కానుందని కాబట్టి మారిన్ని విమాన సర్వీసులు అవసరం ఉందన్నారు. ఆకాశ సంస్థ ప్రతినిధులు ప్రవీణ్ ఐయ్యర్ ఆకుల అరవింద్, సాగర్ నాయక్ లు మాట్లాడుతూ ఇపపటివరకు విశాఖతో కలుపుకొని 10 నగరాల్లో తమ సంస్థ సేవలు ప్రారంభించనట్లు చెప్పారు. త్వరలో హైదరాబాద్, లక్నో, గోవాలో తమ సంస్థలు సేవలు ప్రారంభమవుతాయి అన్నారు. ప్రతిరోజు 58సర్వీసులు దేశంలో పలు నగరాలకు నడుపుతున్నామన్నారు. ఎయిర్‌పోర్టు డైరెక్టర్ కె శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ విమానాశ్రయం నుంచి ఆకాశ సంస్థ తన సేవలు ప్రారంభించడము అభినందనీయమన్నారు. వారికి అవసరమైన సహకారం పూర్తిస్థాయిలో అందిస్తామన్నారు. త్వరలోనే మరిన్ని సర్వీసులు విశాఖ నుంచి నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోవిడ్ తర్వాత ఇప్పుడిప్పుడే ఇక్కడ నుంచి ప్రయాణించే ప్రయాణికులు సంఖ్య పెరుగుతుందన్నారు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహామండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గతంలో దుబాయ్‌కు విశాఖ నుంచి నేరుగా ఎయిర్ ఇండియా విమానం ఉండేదని అది ప్రయాణికులకు అత్యంత సౌలభ్యంగా ఉండేది అన్నారు. తిరిగి దుబాయ్ విమానాన్ని పునరుద్ధరించాలని అంతేకాకుండా ముఖ్య నగరాలకు విమాన సర్వీసులు పెరిగితే ఆయా ప్రాంత ప్రజలకు మేలు కలుగుతుంది అన్నారు. ఇతర నగరాలకు వెళ్లాలంటే వేర్వేరు విమానశ్రాయాలకు వెళ్లి అక్కడ నుంచి వెళ్లాలిస వస్తుందని ఇది భారముగా మారుతుందన్నారు. ప్రయాణీలకు ఇబ్బందులూ తప్పడము లేదన్నారు. ఈ ప్రారంభోతసవ కార్యక్రమంలో విశాఖ అంతర్జాతీయ విమానశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, కరణంరెడ్డి నర్సింగరావు, ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విజయమోహన్, విమాన యాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాఅన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్

అల్లిపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త



శ్రీరస్తు శుభమస్తు, ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ కనకమ్మ అమ్మవారి దేవస్థాన చిన్నవాల్తేరులో మహా అమనదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రామనికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొని మాలధారణ చేసిన భక్తులకు కాసేపు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మాలధారణ చేసిన భక్తులకు సేవ చేయడం భగవంతుని సేవ చేస్తున్నామన్న సంతృప్తి వుంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాలలో పాల్గొనాలని యువతకు సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తులసి భాస్కర్, పీలా ప్రేమ కిరణ్, ప్రవీణ్‌కుమార్, నంబూద్రి నాగేశ్వరరావు, మహేంద్ర్ నాయుడు దంపతులు, వైసీపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పల్లా దుర్గారావు, స్థానిక అధ్యక్షులు రవికుమార్, దేవస్థానం చైర్మన్ గంగాదేవి కాశి, సభ్యులు రాజు చంద్రకళ, విజయ్‌తో పాటు శ్రీధర్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## 31వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న గండి బాబ్జీ

అల్లిపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 31వ వార్డులోని లలితనగర్, సింగ్ హోటల్ జంక్షన్ వీధిల్లో ఇంటింటికీ వెళ్ళి ప్రజలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్, వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి వానపల్లి ఫణికుమారి, పల్లు నగేష్, నియోజకవర్గం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మొహ్మద్ ఇలియాస్ రమా, వార్డు అధ్యక్షులు, క్లస్టర్ ఇనా చ్ర్జిలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి ప్రతిఒక్కరు కృషి చేయాలి

### రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర

అనకాపల్లి, ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అనకాపల్లి పట్ణం 81వ డివిజన్ ఎన్టీఆర్ హాస్పిటల్ దగ్గర రామునాయుడు కాలనీలో ఇదేం కర్మరా రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర ఇంటింటికి తిరిగి ఈ వైఎస్ఆర్ ప్రభుత్వం వైఫల్యాలను వివరిస్తూ కరపత్రల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా అనేకమంది ప్రజలు ఈ ప్రభుత్వంలో నిత్యావసర సరుకులు బాగా పెరిగి ఇబ్బంది పడుతున్నామని గతంలో ఈ ఎన్టీఆర్ హాస్పిటల్ దగ్గర అన్న క్యాంటిన్ నిర్వహించే వారిని అందరికీ అందుబాటులో ఉండి మంచి భోజనం అందించే వారిని ఇపుప్పడు అన్న క్యాంటీన్ తీసేయడం వల్ల మా ప్రాంతంలో పేదవాళ్ళందరికీ ఇబ్బంది కలుగుతుందని సురేంద్రకు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని చెప్పి ఈ వైయస్సార్ ప్రభుత్వం ప్రజలును మోసం చేసిందని పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు లాక్కుంటున్నారని ఏవో కుంటి షాకులు చెప్పి సంక్షేమ పథకాలు తీసేస్తున్నారని కచ్చింతంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని మళ్లీ ఈ ప్రాంతంలో అన్న క్యాంటీన్ ఓపెన్ చేస్తా మని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వేద్దుల సూర్య ప్రభ, జామి రాజు, మారి శెట్టి, శంకర రావు పీలా శ్రీనివాసరావు, రేఖాక ఈశ్వర్ అప్పారావు, మల్ల చంటి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KUPPILI SRISAILA W/o Kuppili Praveen Vardhan, R/o Fno.104 Mk Homes, Anand Nagar, Pm Palem, Vizag, Changing My Name From Kuppili Srisaila To Rayaghada Srisaila Henceforth Being Called As RAYAGHADA SRISAILA For All Purposes.

(Ro.No.43630)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## భీమిలి కస్తూర్బా విద్యార్థినుల ప్రతిభ

### షూటింగ్ బాల్ జాతీయ స్థాయికి, కళా ఉత్సవ్ రాష్ట్ర స్థాయికి ఎంపిక



**భీమునిపట్నం, డిసెంబర్10, ప్రభాతవార్త**

జాతీయ స్థాయిలో అహ్మదాబాద్‌లో డిసెంబర్ నెలలో జరుగు షూటింగ్ బాల్ అండర్-19 పోటీలకు, రాష్ట్ర స్థాయిలో ఈ నెలలో జరుగు కళా ఉత్సవ్‌కు భీమిలి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుండి 5 గురు విద్యార్థినిలు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేశారు. షూటింగ్‌బాల్ పోటీలకు కె.పూజిత, పి.ప్రియాంక, ఎన్.నిరీష ఎంపికయ్యారని అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో జరుగు కళాఉత్సవ్‌కు 3డి విజువల్ ఆర్ట్స్‌కు కె.యామిని, ఏక పాత్రాభినయంకు ఆర్.శిరీష ఎంపికయ్యారని ఆమె తెలియజేశారు. డిసెంబర్ మొదటి వారంలో అనకాపల్లిలో జరిగిన జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో అత్యద్భుత ప్రతిభ కనబర్చినందుకు గాను ఏపి షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోసఫ్ వీరి ని ఎంపిక చేశారని అన్నారు. భీమిలి డైట్ కళాశాలలో జరిగిన కళాఉత్సవ్‌లో జరిగిన పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనబర్చినందుకు యామిని, శిరీష ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ అన్నారు. క్రీడలు ద్వారా పిల్లల మానసిక స్థితి స్థిరంగా ఉంటూ అనేక రంగాల్లో వివిధ విభాగాల్లో రాణించుటకు దోహద పడతాయని అన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కొలువులు కూడా కీడల్లో ప్రతిభ కనబర్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థినులను, వీరికి ప్రాతినిధ్యం వహించిన పిఈటి లక్ష్మిని ఆమె అభినందించారు.

## నాదెండ్ల మనోహర్‌ని కలిసిన పార్టీ నాయకులు

**భీమునిపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



జనసేన పార్టీ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని విశాఖపట్నంలో జనసేన పార్టీ నాయకులు, అభిమానులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను పంచకర్ల సందీప్, నీలాపు శంకర్ రెడ్డి, అభిమానులు నాదెండ్ల మనోహర్‌ని దుశ్శాలువతో సత్కరించారు. జనసేన పార్టీ ఇన్‌చార్జి పంచకర్ల సందీప్ అన్నయ్య చొరవతో భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ పరిధిలో ఉన్న అనేక సమస్యలపై ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దానికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ భీమిలి ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. పార్టీ అధ్యక్షులు కె.పవన్‌కళ్యాణ్ దృష్టిలో పెడతామని ఆయన చెప్పారన్నారు. ఆయనను కలిసిన వారిలో పార్టీ అభిమానులు ఉన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే మా బలం: శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మీ





**పాడేరు, డిసెంబర్10,ప్రభాతవార్త**

అభివృద్ధి, సంక్షేమమే తమ బలమని అందుకే ఈసారి 175కి 175 స్థానాల్లో గెలిచి తీరుస్తామని ధీమాగా చెప్పగలుగుతున్నామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే సామర్థ్యం లేక కుట్రలు, కుతంత్రాలు పన్నుతూ ప్రతిపక్షాలన్నీ ఏకమయ్యేందుకు సిద్ధమవుతున్నాయని చెప్పారు. పాడేరు మండలంలోని ఉరుగొండ, బొడ్డపుట్టు, దోనేల, బొంద్రోత్ పుట్టు, బరిడిపుట్టు, బొంజంగి, హించురు గ్రామాల్లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని 345 గడపలను సందర్శించారు. గడపగడపకు తిరుగుతూ సమస్యను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు తెలుసుకుంటూనే ఇంతకు మించిన మెరుగైన పాలన రావాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలని చెప్పారు. స్థానిక సర్పంచ్ వంతల రాంబాబు, స్థానిక ఎంపిటిసి రాజేశ్వరి, వ్యవసాయ సలహా మండల చైర్మన్ మినుముల సరస్వతి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సూరిబాబు, సర్పంచ్ బోయిని చిట్టిబాబు, ఎంపీటీసీ నరసింహమూర్తి, సీనియర్ నాయకులు మినుముల కన్నా పాత్రుడు, మాజీ ఎంపీపీ మంగ్లన్న దొర, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడా సుశీల, కిల్లో ఊర్వశి రాణి, కిముడు కొండమ్మ, కిముడి వెంకటరత్నం, పాలసీ కోటిబాబు, రామారావు, కొఠారి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించాలి : ఆర్డీఓ

**నక్కపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర పట్టభద్రుల రెండో విడత ఓటు హక్కు నమోదు ప్రక్రియ నేటితో ఆఖరి కాబట్టి అధికారులు నమోదు ప్రక్రియపై దృష్టి పెట్టాలని నర్సీపట్నం రెవెన్యూ డివిజినల్ అధికారి ఎస్వీ.జయరాం తెలిపారు. డివిజన్ పరిధిలో ఉన్న 12 మండలాల్లో ఓటు హక్కు నమోదు చేసుకుని వారి వివరాలు ఉంటే వారికి అవగాహన కల్పించి నమోదు చేయించాలని ఆర్డీఓ అధికారులకు సూచించారు. రాజకీయ పార్టీలను జాగృతి చేయాలన్నారు.

## స్వయంభు నాగ ఉమామహేశ్వర ఆలయాన్ని దర్శించిన ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర

**దేవీపట్నం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, శరభవరం గ్రామపంచాయితీలోని ఉప్పాయపాలెం గ్రామానికి ఆనుకుని ఉన్న స్వయంభు నాగ ఉమామహేశ్వరుడు ఆలయాన్ని ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర సందర్శించారు. ఈ సందర్భంగా దేవీపట్నం మండలం వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ శరభవరం, దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ స్వయంభుగా ఉప్పాయపాలెం గ్రామానికి, కమలంపాలెం గ్రామానికి మధ్యలో వెలసిన నాగ ఉమామహేశ్వరుడు ఆలయాన్ని సందర్శించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. రామాయణ కాలంలో రావణాసురుడు ఆరాధ్య ఇష్టదైవం శివుడు (శివలింగం)ను పూజించేవారని కోరిన కోర్కెలు తీర్చే ఆపద్బాంధవుడు శివుడు అన్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ శివాలయాన్ని సందర్శించి శివాలయం విశిష్టతను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శరభవరం గ్రామపంచాయితీ సర్పంచ్ కొమరం లక్ష్మీదేవి శ్రీనివాస్, వైస్ సర్పంచ్ కె.వెంకన్న బాబు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కొమరం భాస్కరరావు దొర పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**యలమంచిలి, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

యలమంచిలి నియోజకవర్గంలోని మేజర్ పంచాయితీ అని ఏటికొప్పాక గ్రామానికి చెందిన నాగిరెడ్డి చిన్నయ్య నాయుడుకు లక్ష ఇరవై వేల రూపాయలు చెక్కును, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును యలమంచిలి జడ్పీటీసీ సంధ్యా రాణి రాము చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ బాబు గ్రామ శాఖ అధ్యక్షులు కర్ణం రవి ఎంపీటీసీ నాగిరెడ్డి అచ్చినాయుడు పాల్గొన్నారు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధి నైపుణ్యంపై అవగాహనా సదస్సు

**మాధవధార, డిసెంబర్ 10 ప్రభాతవార్త**




సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధి నైపుణ్యంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిసిఎస్ డెలివరీ మేనేజం, డేటా ఎనాలిస్టు శేఖర్ విఎస్ కురిమినేని విద్యార్థుల ఉపాధి నైపుణ్యం మీద అవగాహన కల్పించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే కమ్యూనికేషన్, ఏప్టిట్యూడ్‌ల మీద పట్టు సాధించాలని, సాఫ్ట్ వేర్‌కి సంబంధించిన ప్రోగ్రామ్మింగ్ మెళకువలు నేర్చుకోవాలని సూచించారు. గంటన్నర వ్యవధిలో ఉపాధికి సంబంధించిన చాలా విషయాలు ఉపదేశించారు. ఈ సందర్భంలో విద్యార్థులు శేఖర్‌తో సంభాషించి చాలా సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్‌రావు మాట్లా డుతూ విద్యార్థులు ఉపాధిని సాధించడానికి కావలసిన అన్ని మెళకువలు నేర్చుకోవాలని, ఇలాం టి కార్యక్రమాల కోసం సీతం ఎల్లవేళల కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. సీతం ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.డివి.రామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటే దేన్నైనా సాధించగలరు అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడిలు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ బికే రావు, అవినాష్ పాల్గొన్నారు.

## పట్టణంలో పలుచోట్ల పోలీసుల తనిఖీలు



**యలమంచిలి, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

పట్టణంలో ఇటీవల కాలంలో జరుగుతున్న చోరీల నేపథ్యంలో పట్టణంలో ప్రధాన కూడళ్లలో, బస్టాండ్‌లో తనిఖీలు ముమ్మరం చేయాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ ఆదేశాల మేరకు, టౌన్ ఎస్సై కె.సాపినాయుడు ఆధ్వర్యంలో శనివారం పలుచోట్ల పోలీసులు తనిఖీలు చేశారు. బస్టాండ్, రైల్వేస్టేషన్‌లలో పలువురుని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో చోరీలు ఎక్కువవుతున్న నేపథ్యంలో రాత్రి పూట నిఘా పెంచినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా ఊర్లుకి వెళ్తే పట్టణ పోలీసుస్టేషన్‌లో తెలియజేస్తే ఆ ప్రదేశాలలో గస్తీ పెంచుతమన్నారు. ఏఎస్సై రాజారావుతో పాటుగా సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

**మాధవధార, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ, విశాఖపట్నంలో గల రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షులు పి.రామ్మోహనరావు అధ్యక్షతన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఆర్ఈడిసిఏపీ చైర్మన్ కె.కె.రాజు, విశిష్ట అతిథులుగా కార్మిక నాయకులు ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పీకె పట్నాహాని, ఎంఎల్‌సీలు పి.రఘువర్మ, పివి.మాధవ్, డా.అంబేద్కర్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి హెచ్.లజపతిరాయ్, ఐఆర్‌టిఎస్ అధికారి పి.సురేష్, వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, వెనుకబడిన కులాల కార్పొరేషన్ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు, రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు బి.రఘు, సంస్థ యొక్క రాష్ట్ర మహిళా, యువజన విభాగం పాల్గొన్నారు. కార్మిక నాయకులు పికె.పట్నాహాని మాట్లాడుతూ మానవ జీవన శైలిలో వచ్చిన మార్పుల వలన మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నట్లు కూడా ప్రజలు గుర్తించలేకపోతున్నారని అన్నారు. కెకె.రాజు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కొరకై పాటు పడుతున్న అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహనరావు చేస్తున్న కృషిని కొనియాడారు. లజపతిరాయ్ మాట్లాడుతూ హక్కుల ఉల్లంఘన జరుగుతున్న తీరును ఉదాహరణలతో వివరించి, ప్రస్తుత తరాలకు హక్కుల వైశిష్ట్యాన్ని తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో జరుపుతుందని తెలిపారు. అధ్యక్షులు రామ్మోహనరావు మాట్లాడుతూ యువతకు మానవ హక్కుల పట్ల తగు అవగాహన కల్పించడమే సంస్థ లక్ష్యమని, వివిధ కళాశాలల్లో, పాఠశాలల్లో ఇదివరకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇకముందు కూడా అవగాహన సదస్సులు కొనసాగిస్తామని పేర్కొన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వందమందికి పైగా రక్తాన్ని దానం చేసి వారి గొప్పతనాన్ని చాటుకున్నారని అధ్యక్షులు పి.రామ్మోహనరావు కొనియాడారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపిక ఇచ్చి వారిని ప్రోత్సహించారు.

## ఘనంగా లక్ష పసుపు గరిసె ధాన్యం నోము

**మాడుగుల డిసెంబర్ 10 ప్రభాతవార్త**



మాడుగుల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శనివారం నిర్వహించిన గరిసె ధాన్యం లక్ష పసుపు నోము గోదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వందల మంది మహిళలు హాజరై ఈ వ్రతం తిలకించి వాయినాలు అందుకున్నారు. కాశీకి చెందిన మెంట వెంకట చలపతి వెంకట కామేశ్వరి దంపతులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత అమ్మవారికి లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గరిసె ధాన్యం లక్ష పసుపు వ్రతం నిర్వహించారు ఈ లక్ష పసుపును ముత్తైదువులకు వాయనంగా అందజేయగా, గరిసె ధాన్యం గోదాను బ్రాహ్మణులకు అందజేశారు. వీటితోపాటు బంగారం వెండి కూడా దానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మెంట వెంకట రవి కిరణ్ ఆలపాటి గౌతం ధనుష్ వారి కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు.

## ముమ్మరు గాలింపు కానరానీ ఆచూకీ.. వ్యక్తమవుతున్న అనుమానాలు

**మాడుగుల డిసెంబర్ 10 ప్రభాతవార్త**



మాడుగుల మండలం చింతల గ్రామానికి చెందిన వ్యక్తి పెద్దేరులో దూకిన సంఘటనపై గాలింపు ముమ్మరంగా సాగుతుంది ఈ నెల 9వ తేదీ ఉదయం నుంచి 10వ తేదీ రాత్రి వరకు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయినా ఆ వ్యక్తి ఆచూకీ కానరాక పోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అసలు నిజంగా ఆ వ్యక్తి పెద్దేరులో దుకాడ లేక కుటుంబ సభ్యులకు తప్పుడు సమాచారం అందించాడా ఎటైనా వెళ్లిపోయాడా లేదా నిజంగా దొరికితే ఎక్కడైనా చిక్కిపోయాడా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పోలీసు వారు కూడా దర్యాప్తు జరుపుతున్నారు. కింతలి గ్రామానికి చెందిన దామరవుతూ శ్రావణ్ కుమార్ (25) ఈనెల 10వ తేదీ తెల్లవారుజామున నాలుగు గంటలకు పెద్దేరు జలాశయం వద్దకు చేరేడు తదుపరి సెల్ ద్వారా కుటుంబ సభ్యులకు పెద్దేరులో దూకుతున్నట్టు సమాచారం అం దించాడు. విని వెంటనే బంధువులు కుటుంబ సభ్యులు జలాశయం వద్దకు చేరుకుని పోలీసులకి గ్రామస్తులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మాడుగుల పోలీసులు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలం చేరుకొని శుక్రవారం రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టారు. ఆచూకి కాన రాకపోవడంతో శనివారం దళాలను రంగంలోకి దించారు. వారు కూడా శనివారం పొద్దుపోయే వరకు విస్తృత గాలింపు చేపట్టిన వ్యక్తి ఆచూకీ కానరాలేదు. దీంతో అందరిలోనూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అయినప్పటికీ గాలింపు కొనసాగిస్తామని దర్యాప్తు ముమ్మరం చేస్తామని ఎస్ఐ దామోదర్ నాయుడు శనివారం సాయంత్రం తెలియజేశారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**మాడుగుల డిసెంబర్ 10 ప్రభాతవార్త**

మాడుగుల మండలం గిరిజన ప్రాంతమైన ఎల్ కొత్తపల్లిలో గిరిజనులకు విశాఖ గాజువాక చెందిన సద్గురు ట్రస్ట్ వారు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలం నేపథ్యంలో గిరిజన ప్రాంతంలో మరింత చలి నెలకొంటున్న తరుణంలో ఈ దుప్పట్లను అందజేసినట్టు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ అప్పలరాజు సభ్యులు సత్యనారాయణ ఆదినారాయణ రమణ జనార్దన్ రాజబాబు దేవుడు పోతురాజు బుజ్జి తదితరులు పాల్గొన్నారు. ట్రస్టు సభ్యులకు గిరిజనులు ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామంలో నిరాశ్రయులైన సాధువులకు దుప్పట్లు పంపిణీ

**చింతపల్లి డిసెంబరు10 ప్రభాతవార్త**



విశాఖపట్నానికి చెందిన ఫాస్ట్ మెడ్ డయాగ్నోస్టిక్ కేంద్రం నిర్వహకురాలు బంటుపల్లి భవాని తమకు అందచేసిన దుప్పట్లును చింతపల్లిల్లో ఉంటున్న సాధువులకు ఇవ్వటం జరిగిందని హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు దూనబోయిన రమణ తెలిపారు. శనివారం ఆయన ముత్యాలమ్మ, సాయిబాబా, అనాదీశ్వరీ ఆలయముల వద్ద ఉన్న సాధువులకు దుప్పట్లను పంచారు. మండల కేంద్రంలో శీతాకాల ఉష్ణోగ్రతలు రోజు రోజుకు తగ్గుతున్నాయని వృద్దులు సాధువులు చలికి ఇబ్బందులు పడుతున్నారని ఫాస్టమెడ్ డయాగ్నోస్టిక్ కేంద్రం నిర్వాహకులకు తెలియచేయడంతో ఆమె స్పందించి 20 దుప్పట్లను అందచేశారన్నారు. ఆమెకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హండ్స సభ్యులు రాజేష్, గిరి, రమణ, లోవరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ సమస్యలను పరిష్కరించాలి

**పీఎం పాలెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



మధురవాడ స్వతంత్ర్యనగర్ దోబీకాలనీ దగ్గర ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతి గృహం-1, హాస్టల్‌లో సమస్యలు ఉన్నట్లు పౌర సంక్షేమ సం ఘం దృష్టికి వచ్చాయని తెలి పారు. ఈ హాస్టల్‌కు ప్రహారీ గోడ లేనందున పందులు వచ్చి విద్యార్థులకు వండిన ఆహారాన్ని తినేస్తున్నాయని, కనీసం వార్డెన్ పట్టించుకోవడం లేదని, ఇతర వ్యక్తులు హాస్టల్‌లోనికి చొరబడి అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నారని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## ఉప్పరాపల్లి ఉన్నత పాఠశాలలో నమూనా ఎన్నికలు

**ఎస్.రాయవరం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



ప్రజాస్వామ్యం అంటేనే ఎన్నికలు... ఎన్నికలు ఉంటేనే ప్రజాస్వామ్యం. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం అయినా మన దేశంలో భావి భారత పౌరులు విద్యార్థిని, విద్యార్థులకు ఎన్నికల మీద పూర్తి అవగాహన కల్పించారు. ఎన్నికలపై పూర్తి అవగాహన తీసుకొచ్చే ఉద్దేశ్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉప్పరాపల్లిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న కర్రి వీరునాయుడు, అనపర్తి వెంకట రాముల ఆధ్వర్యంలో, ప్రధానోపాధ్యాయులు, సహ ఉపాధ్యాయుల సహకారంతో నమూనా ఎన్నికలను జరిపించారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీచేయడం దగ్గర నుండి - ఓటరు లిస్టులు విడుదల, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, ఎన్నికల ప్రచారం, ఎన్నికలు నియోజకవర్గాల వారిగా నిర్వహణ, బ్యాలెట్ పెట్టెల సీలింగ్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల ప్రకటన, ప్రమాణ స్వీకారం, బాధ్యతల అప్పగింత వరకూ అన్ని దశలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.భీమ శంకరరావు మాట్లాడుతూ ఈ నమూనా ఎన్నికలు వలన పిల్లలకు ఎన్నికలు పట్ల పూర్తి అవగాహన వస్తుందని, ఈ ఎన్నికలు చాలా వ్యయ ప్రయాసతో, ఓపికతో నిర్వహించిన వని వీరునాయుడు, రాము ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.సంపత్‌రావు, పి.రాజు, ఎం.సత్యం రాజు, జె.రాజారావు, ఎం.లక్ష్మణకుమార్, బి.అరుణ త్రివేణి, మేఘ ప్రసాద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో జాయింట్ కలెక్టర్ పర్యటన

**పద్మనాభం డిసెంబర్ 10 ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న రెడ్డిపల్లి తునివలస గ్రామపంచాయితీలలో జగనన్న లేఔట్లను క్షేత్ర స్థాయిలో జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ పరిశీలించారు. బాందేపురం గ్రామ సచివాలయాన్ని పరిశీలించి విలాస్కాన్‌పాలెం పంచాయితీలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం నాటికి రైతులకు అందుబాటులో వచ్చేటట్లు చేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ పర్యటనలో పద్మనాభం ఎమ్మార్వో సంబంధిత అధికారులు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో మేయర్ కరాటే పోటీలు ప్రారంభం

**విశాఖపట్నం డిసెంబర్ 10 ప్రభాతవార్త**




విశాఖ నగరం క్రీడలకు ఎంతో అనుకూలమైనదని నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో డీసెంట్ షూట్ కాన్ మార్షల్ ఆర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ మేయర్ కప్పు 2022ను సినీ హీరో డాక్టర్ సుమన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శరీర ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని మన విశాఖ నగరం నుండి ఎంతోమంది క్రీడాకారులు వివిధ క్రీడల్లో రాణించి దేశ విదేశాలలో ఆడుతున్నారని గుర్తు చేశారు. విశాఖ నగరం క్రీడలకు ఎంతో అనువైన ప్రాంతమని ఇక్కడ కోచులు ఎంతో దృఢనిశ్చయంతో క్రీడల్లో శిక్షణ ఇవ్వడం సంతోషమని మేయర్ కప్పు మీద కరాటే పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషం ఇచ్చిందని, ఈ పోటీలు రెండు రోజులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని, ప్రతి పాఠశాలలో క్రీడల కొరకు ఒక ఉపాధ్యాయుని నియమించి ఆటల కొరకు సమయం కేటాయిస్తున్నామని తెలిపారు. కార్పొరేటర్లు ఎన్ లక్ష్మి, మంగవేణి, సేనాపతి వసంత అక్కరమాని రోహిని మాజీ కార్పొరేటర్లు ఇతర సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు కరాటి అసోసియేషన్ సభ్యులు మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళనలో అన్నదాతలు

### వ్యవసాయ, సివిల్ సప్లై అధికారుల పరిశీలన

### -బోన్లో ధాన్యం నిల్వకు గుడౌన్ ఏర్పాటు చేయాలని వినతి

**ఆనందపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



మాండస్ తుఫాన్ కారణంగా వరి చేను కోసిన రైతులు, ధాన్యం నిలవ పెట్టిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది వరి చేను పంట బాగా దిగుబడి వచ్చినా అకాల వర్షాలు తుఫానుల వలన రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని బోని, సిర్లపాలెం, పేకేరు, కుశలవాడ ఆనందపురం, పొడుగుపాలెం తదితర గ్రామాలలో వరిపంట సాగుచేశారు. బోని గ్రామంలో 15 రోజుల క్రితమే వరి కోతలు కోశారు. అప్పటినుండి ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి సరైన సౌకర్యాలు లేక అష్టకష్టాలు పడి కొంతమంది రైతులు ధాన్యాన్ని నిలువ చేసుకున్నారు. మరి కొంతమంది దళారులకు ధాన్యాన్ని అమ్మేశారు. కుసలవాడ, పేకేరు, సిర్లపాలెం పొడుగు పాలెం, ఆనందపురం గ్రామాలలో రైతులు వరి కోతలు కోశారు. శుక్రవారం నుండి సంభవించిన మాండస్ తుఫాను కారణంగా చాలామంది రైతులు వరి చేను పొలాల్లోనే గాలికుప్పలు పెట్టారు. పచ్చి చేను కుప్పలు పెట్టడం వలన కుళ్లిపోయే అవకాశం ఉంటుందని తుఫాను తగ్గిన తర్వాత మరల ఆరబెట్టి కుప్పలుగా గాని, నూర్పులు వేయవలసి ఉంటుందని దీంతో రైతులకు అష్ట కష్టాలు తప్పడం లేదు. పంట చేతికి వచ్చిందన్న ఆనందం తుఫాను ఆవిరి చేస్తుంది. 15 రోజులు ముందుగా కోసిన బోనీ రైతుల ధాన్యం అమ్ముడు పోలేక కళ్ళాల్లోనే కుప్పలుగా దర్శనమిస్తున్నాయి.

**సివిల్ సప్లై అధికారులు పరిశీలన**

బోని గ్రామాన్ని శనివారం సివిల్ సప్లై డిఎం రాజేశ్వరి పిఎసిఎస్ సభ్యులు, వ్యవసాయ అధికారులు సందర్శించారు. బోని గ్రామంలోని రైతుల ధాన్యాన్ని పరిశీలించారు. ముందు కోసిన రైతులు ధాన్యం తేమశాతం తక్కువగా ఉందని, ఇటీవల కోసిన రైతులు ధాన్యం పచ్చిగా ఉన్నాయని కొన్ని రోజులు ఆరబెట్టాలని రైతులకు సూచించారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**భీమునిపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శనివారం జీవీఎంసీ 2వ వార్డు సబ్బి వీధిలో యూనిట్ ఇన్‌ఛార్జ్ చోడిపిల్లి సాయి జైశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరిగింది. ఈ సందర్బంగా ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తపరిచారు. చంద్రబాబు పాలనే రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు ఊళ్ళ దుర్గారావు, సబ్బి రామునాయుడు, ఎచ్చెర్ల చిట్టిబాబు, సర్వసిద్ధి నానాజీ, మోటూరు కనక రత్నం, జోగ సన్యాసిరావు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి

**భీమునిపట్నం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



ఇంద్రకీలాద్రి కనకదుర్గ అమ్మవారిని మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. శబరిమల యాత్ర ముగింపు అనంతరం శనివారం విజయవాడ కనకదుర్గ తల్లివారిని సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధి కారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మినీ వ్యాన్ కార్యాలయం ప్రారంభం

**నర్సీపట్నం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



శారదానగర్ బైపాస్‌రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీనివాస మినీ బ్యాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసో సియేషన్ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి వైసీపీ నాయకులు చింతకా యల సన్యాసి పాత్రుడు ప్రారంభించారు. శ్రీనివాస మినీ వ్యాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కర్రి గోవిందు, సెక్రటరీ సత్తిబాబు, ముఖ్య సలహాదారులు అజయ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, అయ్యాక కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాస్ 21వ వార్డు కౌన్సిలర్ కర్రి వినీల చైతన్య దానిమిరెడ్డి నాగు, జివిఆర్ పాల్గొన్నారు.

## పైల వర్ధంతి కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్

పరవాడ, డిసెంబర్10, ప్రభాతవార్త



స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పైల అప్పలనాయుడు పరవాడ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని రాష్ట్ర ఐటి మౌళిక వసతుల శాఖా మంత్రి అమర్‌నాథ్ అన్నారు. శనివారం పరవాడ మాజి ఎమ్మెల్యే పైల అప్పలనాయుడు 18వ వర్ధంతి కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే అదీప్‌రాజ్, యంఎల్‌సి కళ్యాణి తదితరులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైల ఇంటికి చేరుకున్న అమర్‌నాథ్‌కు పరవాడ మండల నాయకులు స్వాగతం పలకగా అక్కడి నుండి సంతబయలు వద్ద ఉన్న పైల అప్పలనాయుడు విగ్రహం వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడ పైల విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమాల్లో పైల అప్పలనాయుడు కోడలు ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి, వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు,జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు, పెందుర్తి ఎంపిపి ముదపాడ నాగమణి, సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, వైసిపి నాయకులు కాసు అంజిరెడ్డి, ఇల్లపు ప్రసాద్, నదియా, చింతకాయల ముత్యాలు, పెదిశెట్టి శేఖర్, మండల పార్టీ అద్యక్షులు బొద్దపు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గృహ సారధుల నియామకంపై పార్టీ నాయకులకు సూచనలు

పరవాడ,డిసెంబర్10, ప్రభాతవార్త



వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున నియమించే గృహ సారధుల ఎంపికను పార్టీ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పెందుర్తి నియోజవర్గ పరిశీలకులు యంఎల్‌సి వరుదు కళ్యాణి అన్నారు. శనివారం మండల పార్టీ కారా ్యలయంలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఆధ్వర్యంలో పరవాడ మండల వైసిపి ప్రత్యేక సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా జనిగిన సమావేశంలో పెందుర్తి నియెజవర్గ పరిశీలకులు యంఎల్‌సి వరుదు కళ్యాణి మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5.20 లక్షల మంది వైఎస్ఆర్ పార్టీ తరుపున గ్రామ గృహ సారధులుగా నియమించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అదేశించారని అన్నారు.ప్రతి క్లష్టర్‌కు ఇద్దరు గ్రామ గృహ సారధులు ను నియమించి వారిని ప్రతి వాలెంటీరుకు మ్యాపింగ్ చెయ్యాలని అన్నారు. అదే విధంగా ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ముగ్గురు కన్వీనర్‌లను నియమించాలని వారిలో ఒకరు మహిళ ఉండాలని అన్నారు.ఈ ప్రక్రియ ఈనెల20వ తేది లోపుగా పూర్తి చేయాలని పార్టీ అదేశాలు అన్నారు. వీటిపై గ్రామ స్థాయిలో పార్టీ నాయకులు అందరు ఏంపికలు చేపట్టాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్, ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి, జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు, వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

## ఎన్టీపిసి సింహాద్రి ఆధ్వర్యంలో వికలాంగులకు పరికరాలు పంపిణీ

పరవాడ, డిశెంబర్ 10, ప్రభాతవార్త



వికలాంగులుకు కృత్రిమ అవయువాలు పంపిణీ ద్వారా వారిని సమాజంలో కలిసే విధంగా చూడవచ్చని ఎన్టీపిసి సిజియం చౌక్సే అన్నారు. శనివారం ఎన్టీపిసి సియస్ఆర్ నిధులతో సమకూర్చిన వికలాంగులకు అవసరమైన పరికరాలను ఎన్టీపిసి అధికారులతో కలిసి సిజియం అందజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు వికాలంగులు పాల్గొనో వారికి అందించిన వస్తువులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జియంలు సిన్హా,పాత్ర,మాధ్యూ,పద్మప్రియ,మేవార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాల కోసం సర్పంచ్ భూమి దానం

పరవాడ, డిశెంబర్10, ప్రభాతవార్త



తాను కొనుగోలు చేసిన భూమిలో కొంత భాగం ప్రజా అవసరాల కోసం ఉచితంగా అందిస్తున్నానని ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు ప్రకటించారు. ఈమేరకు వాడచీపురుపల్లి తూర్పు రెవెన్యు పరిధిలోగల 328 సర్వే నెంబర్‌లో 15 సెంట్ల భూమిని సముద్ర తీర ప్రాంతంలో పర్యటనకు వచ్చె పర్యాటకుల సౌకర్యార్ధం కమ్యూనిటి మరుగుదొడ్లు నిర్మించడానికి గ్రామ పంచాయితీ ద్వారా నిర్మాణం చేపట్టమని ఎన్టీపిసికి ఉచితంగా అందించామని సర్పంచ్ సుజాత ముత్యాలు తెలిపారు. ఈమేరకు అవసరమైన పత్రాలు అన్ని తాను అధికారులకు అందించానని అన్నారు.సర్పంచ్ తీసుకున్న మంచి నిర్ణయంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

రంపచోడవరం. డిసెంబర్ 10ప్రభాతవార్త

రంపచోడవరంలో ఆదివాసీహక్కుల వేదిక భవనంలో రాష్ట్ర అధ్యక్షుడు బోండ్ల వరప్రసాదరావు అధ్యక్షతన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మానవుడు ఏ మూల జీవించిన స్వేచ్చగా జీవించడానికి, మనిషి మనిషిగా జీవించడానికి, మాట్లాడే హక్కుని తెలిసుకొని స్వేచ్చగా జవించడానికి ఐక్యరాజ్య సమితి డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంగా గుర్తించందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మఠం ఆదియ్య, కుడుముల్ అనంతరావు, మనోజ్, గుమ్మడి చక్రవర్తి పాల్గొన్నారు.

## కొమ్మినేని కలిసిన ఏపియుడబ్ల్యుజె ప్రతినిధులు

నక్కపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపియుడబ్ల్యుజె ఉమ్మడి విశాఖ జిల్లాల ప్రతినిధులు శనివారం కలిశారు. జిల్లా అధ్యక్షులు సిహెచ్. బి.ఎల్. స్వామి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు అచంట రామకృష్ణ, డి.శ్రీనివాసకుమార్, శానాపతిలోవరాజు, రాణా, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావులు కలిసి పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఘనంగా సత్కరించారు. వారితోపాటు పాత్రికేయులు విజయ్, అశోక్, సత్యనారాయణ, వెలగా లోవరాజు, జివి. రమణ, తూము కామేశ్వరరావు, గొర్ల శ్రీనివాసరావు, అయినంపూడి రామకృష్ణరాజు, గణేష్, నవర రమణాచార్యులు, నాగేశ్వరరావు (ఎల్‌టివి), కోవర్తి గోవిందు తదితరులు ఉన్నారు.



మండలంలోని చీడిక గ్రామంలో జరిగిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెడికల్‌క్యాంపులో పాల్గొన్న రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు శ్రీధర్ రెడ్డి, బివిఎస్ కుమార్, డిఆర్వో వెంకటరమణ, ఎండివో దెందుకూరి సీతారామరాజు, తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి, కార్యదర్శులు మజ్జి శ్రీను, అప్పలరాజు, ప్రసాదులు ఉన్న దృశ్యం (ప్రభాతవార్త-నక్కపల్లి)

## చంద్రబాబును ప్రజలు ఎప్పటికీ నమ్మరు

7వ పేజీ తరువాయి

వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. ప్రజలకు టోపీ పెట్టేందుకు బాబు ఎప్పటికీ ప్రయతి ్నస్తూనే ఉంటాడని అన్నారు. మాఫీలు, పథకాల పేరుతో ఇప్పటివరకు నువ్వు పెట్టిన టోపీలు ఇక చాలు బాబు అని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి ఉచితాల పేరుతో పేదలకు డబ్బు పంచుతున్నారని, రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని గగ్గోలు పెట్టిన పచ్చ బ్యాచ్ ఆల్ ఫ్రీ అంటూ చంద్రబాబు పంచితే శ్రీలంక కాదా అంటూ ప్రశ్నించారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం

7వపేజీ తరువాయి

సమయంలో పేలుడు సంభవించిది. ఆ సమయంలో విధులు నిర్వహిస్తున ్న కాంట్రాక్టు కార్మికులు పెదగంట్యాడ నడుపూరు గ్రామానికి చెందిన పరమేశ్వరరావు గంగవరంకు చెందిన నగేష్ సత్తివానిపాలెం పెందుర్తికి చెందిన టి యువకాసి వెల్డింగ్ పంటలు చేస్తున్నారు. పేలుడు సంభవించడంతో కార్మికులు ట్యాంక్ పై నుండి కిందకు దూకారు. దీంతో కార్మికులు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన కాంట్రాక్టు కార్మికులు భయంతో ట్యాంక్‌పైనుండి కిందకు దూకారు. దీంతో కార్మికులు తీవ్ర గాయ్యాలయా ్యయి గాయపడిన కాంట్రాక్టు కార్మికులు స్టీల్‌ప్లాంట్ కంపె ఆంబులెన్స్‌లో ఇఎస్‌ఐ ఆసుప్రతికి తరలించారు. ముగ్గురు కార్మికులతో జి నగేష్ పరిస్థితి విషయమంగా ఉంది. మెరగైన చిక్సిత నిమిత ్తం గాయపడిన కార్మికులను మల్కాపురం ఈఎస్ఐ ఆసుప్రతికి తరలించారు. ప్రస్తుతం ముగ్గురూ ఈ ఎసైఐ హాస్పిటల్ నుండి ఇండస్ హాస్పిటల్ కు తరలించబడ్డారు.

## ఆవిష్కరణలు, పరిశోధనలకు కేంద్ర బిందువుగా ఏయూ

7వపేజీ తరువాయి

వారి పిల్లలకు కౌన్సెలింగ్ చేయిస్తున్నామన్నారు. త్వరలో మరిన్ని సెంటర్లు ఏర్పాటు అవుతాయన్నారు. అనంతరం ఐ-20 ఫీవర్ సంస్థ బిఎం సాంబమూర్తి మాదేటి మాట్లాడుతూ, వివిధ దేశాల్లో విద్యాభ్యాసం కోసం తమ సంస్థ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ చేపట్టామని, కన్సల్టెన్సీ కోసం తమను సంప్రదించొచ్చని తల్లిదండ్రుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, వుమెన్స్ ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ లోన్స్ రికవరీ వేదింపులు కేసులో మరో ఇద్దరు అరెస్ట్

7వపేజీ తరువాయి

తాజాగా సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులకు ప్రశంసలు వెల్తువెత్తున్నాయి.

### పీటీ వారెంట్ ఫైల్ చేసి విచారించి...

సైబర్ క్రైమ్ పోలీసులు గంతలో ఢిల్లీ వెళ్లి ముద్దాయిలైన రాహోల్ మోహత, అభిషేక్ కుమార్‌లను అరెస్టు చేయు సమయంలో నిందితులిచ్చిన నేర ఒప్పుదల ప్రకారం పర్వజ్ ఆలం, అర్జున్ సైన్‌లు కేసులో ప్రధాన నిందితులుగా ఉన్నారు. ఈమేరకు నిందితులు అరెస్టయి చండీగడ్ మోడల్ జైలులో ఉన్నట్టుగా విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు విశాఖపట్నం ఫస్ట్ ఏ సిఎంఎం కోర్డు ద్వారా సంబంధిత చండీగఢ్ జైలుకు ఫిటివారెంట్ ఫైల్ చేశారు. తరువాత సైబర్ క్రైమ్ ఎస్సై నేతృత్వంలో సిబ్బంది వారిని అక్కడి నుండి లోకల్ కోర్టులో హాజరు పరిచి విశాఖపట్నం తీసుకొనివచ్చారు. తర్వాత సైబర్ క్రైమ్ ఎస్సై నేతృత్యంలోని సిబ్బందిని వారిని అక్కడి నుండి లోకల్ కోర్టులో హాజరు పరచి విశాఖపట్నం తీసుకొని వచ్చారు. తర్వాత సైబర్‌క్రైమ్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్ కోర్టులో కస్టడీ పిటిషిన్‌ను ఫైల్ చేసి సదరు ముద్దాయిలనే సైబర్ క్రైమ్‌కు తీసుకొనివచ్చి విచారించారు. పోలీసులు విచారణలో ప్రధాన నిందితుడు పర్వజ్ ఆలంకు 2019 సంవత్సరంలో యులీ అలియాస్ జఫ్రీ నుంచి డింగ్ టాక్ అనే మెసేజ్ ద్వారా జాబ్ ఆఫర్ వచ్చినట్టుగా అతను రికవరీ ఏజెంట్ గా జాయిన్ అయి ఐదు ఐటీస్ తీసుకొని వాటి ద్వారా లోన్ రికవరీ చేసినట్టుగా ప్రస్తుతం 100కు పైగా ఆపరేట్ చేసినట్టుగా పోలీసులకు తెలిపాడు. ప్రస్తుతం సీనియుర్ టీం లీడర్ స్థాయికి చేరుకున్నట్టు చెప్పాడు. మార్చి 2020లో యులీ అలియాస్ జఫ్రీ ఇండియాను విడిచిపెట్టి చైనా వెళ్లి పోయినప్పటికీ అతనితో సంబందాలు కొనసాగిస్తున్నట్టు దర్యాప్తులో తెలుసుకొన్నారు. పిసి ఫైనాన్స్ చైనా దేశానికి చెందిన యులీ అలియాస్ జఫ్రీకి చెందిన ఇండియాను విడిచి పెట్టి చైనా వెళ్లి పోయినప్పటికీ అతనితో సంబందాలు కొనసాగిస్తున్నట్లు దర్యాప్తులో తెలుసుకొన్నారు. పిసి ఫైనాన్స్ చైనా దేశానికి చెందిన యులీ అలియాస్ జఫ్రీకి చెందినది వారు తమ కింద హెచ్‌ఆర్ మేనేజర్ కలెక్షన్ మేనేజర్ అనే వ్యవస్థను అతను ఏర్పాటు చేసి కొంతమంది వ్యక్తులు తమ కింద నియమించుకొని వారితో ఆన్లైనోలో అప్లికేషన్ వ్యవస్థ నడపేవాడు. ప్రధాన నిందితుడు పర్వజ్ ఆలం సీనియర్ టీం లీడర్ స్థాయి చేరుకొని సుమారు 60 లోన్స్ ఐడీస్ ఆపరేట్ చేసినట్లుగా తెలియపరిచాడు. అతని కింత ఉండే సుమారు ఏడుగురు వ్యక్తులలో ఒకరైన సైన్ తన రికవరీ ఏజెంట్‌లో ఒకరుగా ఉండి అమాయక ప్రజలను అసభ్యకర పదజాలంలో ఎంతో ఇబ్బంది కలిగిస్తూ తమ కుటుంబ సభ్యులకు స్నేహితులకు అసభ్యకరమైన ఫోటోలును పంపుతూ బెదిరించి వారడి నుండి ఎక్కువ మొత్తంలో డబ్బ రాబట్టుకునే ఉండేవాడు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన నగరాలైన విశాఖపట్నం కృష్ణ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోను తెలంగాణ ప్రాంతాల్లో కూడా వీరు చాలామంది అమాయకల్పించి డబ్బులు రాబట్టే ఉద్దేశం డబ్బులు రాపట్టుకున్నారని తెలియపరించారు. దీంతో సైబర్ క్రైమ్ ఇన్స్ఫెక్టర్ ఆంధ్రప్రదేశ్‌లో ఉండే వివిధ రకాల పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించగా సదరు ముద్దాయిలు సుమారు 40కి పైగా కేసులను నేరస్తులుగా నిర్వహించబడ్డారు. సదరు ముద్దాయిలను ఈ కేసులో నేరస్తుల గుర్తించి సంబంధిత పోలీసులకు తెలియపరచి అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

## ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన సొసైటీ అధ్యక్షులు

ఎస్.రాయవరం, డిసెంబర్10,ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు, గొడిచర్ల, నక్కపల్లి, సొసైటీలకు అధ్యక్షులుగా ఎన్నికైన వారు పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావుకు కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా సత్కరించారు. కృతజ ్తతలు తెలిపిన వారిలో సూరకాసుల గోవిందు, యలమంచిలి తాతబాబు, బొల్లం చలపతిరావులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్తానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మండల కోఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి తదితరులు ఉన్నారు.

## 125 గ్రామాలకు 18 రోజులుగా నిలిచిపోయిన మంచినీటి సరఫరా

### కాలువ నీటితో రోగాల బారిన పడుతున్న ఆదివాసీలు

### 10 నెలల జీతాలు చెల్లించాలని 59 మంది మంచినీటి కార్మికుల సమ్మె

రంపచోడవరం.డిసెంబర్ 10ప్రభాతవార్త



ఏజెన్సీలోని ఆదివాసీల దాహార్తిని తీర్చేందుకు పుట్టపర్తి సత్యసాయి బాబా రెండు దశాబ్దాల క్రితం నెలకోల్పిన సత్యసాయి మంచినీటి పథకం మూతబడి 18 రోజులైంది. త్రాగునీరు లేక గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమకు 10 నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదని ఈ పథకం లో పనిచేస్తున్న 59 మంది ఉద్యోగులు గత పక్షం రోజులుగా రంపచోడవరం ఐటిడిఏ ఎదురుగా నిరసన దీక్ష చేస్తున్నారు. త్రాగునీటి పథకాన్ని నిర్వహిస్తున్న కాంట్రాక్టర్‌కి ప్రభుత్వం నిధులు చెల్లించడంలేదు. దీంతో కాంట్రాక్టర్ కార్మికులకు 10 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. అంతంత మాత్రం వేతనంతో బ్రతుకుతున్న తమకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం వలన విధిలేని పరిస్థితిలో సమ్మె చేపట్టాల్సి వచ్చిందని కార్మికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీలోని 5 మండలాలపరిధిలో 125 గ్రామాలకు సత్యసాయి మంచినీటి సరఫర పథకం ద్వారా స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తున్నారు. ఈ పథకం ప్రారంభంలోని కోట్లాదిరూపాయలు వ్యచ్చించి ఈ పథకానికి కావాల్సిన అన్ని వసతులలో నిర్మాణం పూర్తిచేసారు. సత్యసాయి సేవాసంస్థ తదనాంతరం ప్రభుత్వానికి అప్పచేప్పింది. అప్పటినుండి ప్రభుత్వం కాంట్రాక్టర్‌లకు సొమ్ము చెల్లించి ఈ త్రాగునీటి పథకాన్ని నిర్వహిస్తుంది. మారేడుమిల్లి వద్ద పాములేరు పై నిర్మించిన పంపు హౌస్‌నుండి సత్యసాయి నీటిని ఏజెన్సీ గ్రామాలకు సరఫర చేస్తుంది. 125 గ్రామాల ప్రజలకు సత్యసాయి మంచినీటి పథకం ద్వారా అందించే త్రాగునీరు నిలిపివేయడం వలన ఆ ఆ గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. కొండ కాలువలు, చలమలలో నీటిని త్రాగడం వలన ఆదివాసీ ప్రజలు అనేక వ్యాధుల బారిన పడే ప్రమాధం పొంచివుంది.తరుచుగా వేతనాలు చెల్లింపులు జాప్యం వలన ప్రతిఏటా ఇతే సమస్య తలెత్తుతుంది.ఈ పథకంలో పనిచేసే కార్మికులకు వేతనాలు ఎప్పుడు వస్తాయో ఈ సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుందో ఎవరికి తెలియని పరిస్థితి నెలకొంది ఇప్పటికైన అధికారులు దీని పై వెంటనే స్పందించి కార్మికుల సమస్యలు, ఆదివాసీల త్రాగునీటి సమస్యను పరిష్కారించాలని, ప్రజాప్రతినిధిలు సైతం చొరవచూపాలని గిరిజనులు కోరుతున్నారు.

## విశాఖలో అమాయకులకు శఠగోపం

7వపేజీ తరువాయి



దిగారు. స్థానిక గానుగుల వారి వీధి, లక్ష్మీ టాకీస్ దగ్గర 9 స్టార్ ఎంటార్ప్రిసెస్ రైస్ ఆయిల్ హోల్ సేల్ దుకాణాన్ని మణికుమార్ అనే వ్యక్తి కొంతకాలంగా నడుపుతున్నాడు. స్థానికంగా అందరూ వద్ద మంచి నమ్మకం తెచ్చుకొని పప్పు చీటీలు వేయడం ప్రారంభించాడు. దసరా, సంక్రాంతి, శ్రావణ మాసం ఉగాది క్రిస్మస్, తదితర పేర్లతో మణికుమార్ చిట్టీలు కట్టించుకున్నారు. వాటి విలువ సుమారు రూ. 15 కోట్ల మేరకు ఉంటుంది. ఇదిలా ఉండగా మణికుమార్ ఈనెల ఒకటి నుంచి షాప్ తీయకపోవడంతో బాధితులు అతని సెల్‌ఫోన్‌కి కాల్ చేయగా, స్విచ్ ఆఫ్ రావడంతో కంగారు పడ్డారు. అతని కోసం విచారణ చేయగా చిట్టీల డబ్బులతో పారిపోయినట్టు బాధితులు గుర్తించి సుమారు 100 మంది మహిళలు షాప్ దగ్గర న్యాయం చేయాలని ఆందోళన చేసి అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. మణికుమార్‌కు ప్రభుత్వ పెద్దల అండ ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుడికి పట్టుకొని న్యాయం చేయాలని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ రేవతమ్మ నేతృత్యంలో ఒకటో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పోస్టుల శాఖ సహకారంతో రైల్ పోస్ట్ గతి శక్తి

### జాయింట్ పార్సెల్ ఉత్పత్తి సేవ విస్తరణపై సమావేశం

విశాఖపట్నం, డిసెంబర్ 10 ప్రభాతవార్త



డివిజినల్ రైల్వే మేనేజర్ అనూప్ కుమార్ సత్పతి మార్గదర్శ కత్వంలో వాల్టేయిర్ డివిజన్ తపాలా శాఖ సహకారంతో రైల్ పోస్ట్ గతి శక్తి- జాయింట్ పార్శిల్ ప్రొడక్ట్ సర్వీస్ విస్తరణపై సమావేశం జరిగింది. జివిఎల్ సత్యకుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. డిఎఫ్‌విఆర్ మూర్తి పోస్ట్ మాస్టర్ జనరల్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ పి.వీర్మోహన్, ఏడిఆర్ఎం ఇన్ఫ్రా సుధీర్ కుమార్ గుప్తా సమావేశంలో పాల్గొన్నారు. రైల్వే బోర్డు, ఈస్ట్ కోస్ట్ రైల్వే హెడ్ క్వార్టర్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్, డివిజన్ ఆర్గనైజ్డ్ బాడీస్, వ్యవసాయ సంఘాలు, పార్శిల్ వ్యాపారులు, శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఉమ్మడి పార్శిల్ ఉత్పత్తి చొరవపై చర్చలు జరిగాయి. ఈ పథకాన్ని విజయవంతం చేసేందుకు జాయింట్ మార్కెటింగ్‌ను ఏర్పాటు చేయడం, ఇంటెన్సివ్ మార్కెట్ నిర్వహించడం ద్వారా పోస్టల్ శాఖ సహకారంతో వాల్టేయిర్ డివిజన్‌లో జెపీపీ పథకాన్ని విస్తరించాలని ఆదేశించారు.

## హరిత సాంకేతిక పరిజ్ఞానంపై గీతం సదస్సు ముగింపు

విశాఖపట్నం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

సుస్థిర అభివృద్ధికి హరిత సాంకేతిక పరిజ్ఞానం అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్ర విభాగంలో గత రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సు శనివారం దక్షిణాసియా పర్యావరణ వేదిక అధ్యక్షులు డా.దిప్యాస్ దే మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల ప్రభావం దేశ వ్యవసాయ రంగంపై తీవ్రంగా ఉంటోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలలో పెరుగుదల కారణంగా వరదలు, కరువు పరిస్థితులు పంటల దిగుబడి తగ్గడం ఆహార గొలుసులో మార్పులు సంభవిస్తున్నాయన్నారు.

మారుతున్న వాతావరణ పరిస్థితులను తట్టుకుని నిలిచే విధంగా దేశ వ్యవసాయరంగం సన్నధం అవ్వాల్సి ఉందన్నారు. కువైట్ వాటర్ రీసెర్చ్ సెంటర్ డా.ఎస్.ధనురాధ హరిత సాంకేతిక పరిజ్ఞానంతో నీటి వనరులను ఏవిధంగా శుద్ధి చేయవచ్చునో వివరించారు. పోలాండ్‌కు చెందిన బిల్డింగ్ సర్వీసెస్ విభాగం పరిశోధకుడు ఎవా కర్వోవ్ స్కాభవన నిర్మాణ సామగ్రి సామర్థ్యం పెంచడానికి జీవశిలీంధ్రాలు ఏ విధంగా ఉపకరిస్తాయో వెల్లడించారు. గీతం పర్యావరణ శాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ ఫైటో కెలటేన్ వినియోగించి భూపొరల్లో ప్రమాదకర కాలుష్య కారకాలను తొలగించే విధానాలు వివరించారు. పశ్చిమ బెంగాల్‌లోని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇకలాజికల్ ఇంజనీరింగ్ పరిశోధకులు ప్రొఫెసర్ జయంతకుమార్ బిస్వాన్ వ్యర్థజలాలను శుద్ధి చేయడానికి ఉపయోగించే హరిత సాంకేతిక పరిజ్ఞానం తెలియజేశారు. సంబల్‌పూర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంజత్ కుమార్ సాహూ పట్టణ వ్యర్థాల నిర్వహణలో వర్మీ కంపోస్ట్ ప్రాధాన్యతను వివరించారు. సదస్సు ముంగిపు సభకు పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి డా.సరిత అధ్యక్షత వహించారు. సదస్సు కన్వీనర్ డా.ఎంకిరణ్మయి రెడ్డి మాట్లాడుతూ సదస్సును వర్చ్యువల్ విధానంలో కూడా రాజస్థాన్, బెంగాల్, ఒడిస్సా, అనంతపూర్ ప్రాంతాల్లోని విద్యాలయాల్లోని వారు పరోక్షంగా వీక్షించారని తెలిపారు.

## అందరూ ఆరోగ్యంగా ఉండాలి - ఇదే రెడ్‌క్రాస్ లక్ష్యం

### - చీడికలో వైద్యశిబిరానికి విశేష స్పందన

### - మెడికల్ కిట్లు పంపిణీ

నక్కపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో అట్టడుగున ఉన్న ప్రజలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సొసైటీ లక్ష్యమని, అందుకోసం పనిచేస్తున్నామని ఏపీ రెడ్‌క్రాస్‌సొసైటీ ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలం గిరిజన గ్రామమైన చీడికకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బృందం శనివారం సందర్శించింది. ఈ మేరకు రాష్ట్రఅధ్యక్షులు శ్రీధర్‌రెడ్డితో పాటు రాష్ట్ర కోఆర్డినేటర్ బి.వి.ఎస్.కుమార్, ఉమ్మడి విశాఖజిల్లా అధ్యక్షులు డాక్టర్ శివనాగేంద్రరెడ్డిలు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రిల ఆధ్వర్యంలో గిరిజన కుటుంబాలను కలసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో



ఏర్పాటు చేసిన రెడ్‌క్రాస్ సొసైటీ వైద్యశిభిరాన్ని అనకాపల్లి జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి రెడ్‌క్రాస్ సొసైటీ వైస్‌ఛైర్మన్ వెంకటరమణ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, చీడిక గ్రామం, ఆగ్రామంలో ఉన్న గిరిజనులు, వారి స్థితిగతులు తెలుసుకోవడం జరిగిందని ఈ గ్రామం సంపూర్ణ మద్యపాన నిషేద గ్రామంగా తీరి ్చదిద్దినట్లు తెలిసిందని ఎంతో సంతోషదాయకమన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ పేదలకు



మంచి వైద్యసేవలందించడానికి కృషి చేస్తుందని, దేశ వ్యాప్తంగా సేవలందించే విషయంలో ముందుంటుందని అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధానంగా రాష్ట్రంలో గిరిజన గ్రామాలపై దృష్టిపెట్టడం జరిగిందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం బిఆర్వో రమణ మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లాలో గిరిజన గ్రామమైన చీడికను ఎంపిక చేయడం ఎంతో సంతోషదాయకమని, అందుకోసం పనిచేసిన యువకులను అభినందించారు. అనంతరం గిరిజన కుటుంబాలకు వంట సామాగ్రి, శానిటరీ క్రిట్ ్స, దోమతెరలు పంపిణీ చేశారు. ముందుగా గిరిజనులకు కంటిపరీక్షలుతో పాటు పలు వైద్యపరీక్షలు వైద్యులు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పక్కుర్తి రమణ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ, కర్రి చినబ్బాయి, మాజీ సర్పంచ్ గండేపల్లి ప్రకాష్, ఆర్.ఐ శ్రీపాద ప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు మజ్జి శ్రీను, అప్పలరాజు, అజయ్, విఆర్వోలు రాజబాబు, కామరాజు, రాంబాబు తో పాటు సచివాలయ సిబ్బంది, రెడ్‌క్రాస్ బృందం ఉన్నారు.

## దిగ్విజయంగా గడపగడపకు కార్యక్రమం



**సాలూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

వైయస్సార్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ అందడంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి రాష్ట్రంలో ఎనలేని ఆదరణ పెరుగుతుందని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. శనివారం ఉదయం 17 వార్డు కౌన్సిలర్ గుళ్ళిపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం నిర్వహించగా ఉపముఖ్యమంత్రి పాల్గొన్నారు. ముందుగా అల్లువీధిలో ఉన్న రామమందిరం దగ్గర సుమారు 19 లక్షల రూపాయలతో డ్రైనేజీ అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటివద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వాలంటీర్ వివరిస్తుంటే అందుతున్నయో లేవో అని ఆరా తీశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, పేదల సంక్షేమమే పరమావదిగా ప్రభుత్వం చేస్తుందన్నారు. తుఫాను కారణంగా చిరు జల్లులు పడుతున్న గడపగడపకు కార్యక్రమం డిప్యూటీ సీఎం దిగ్విజయంగా పూర్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకరరావు వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, రాపాక మాధవరావు, గొర్లె వెంకటరమణ పప్పల లక్ష్మణ, సచివాలయ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు



**గరుగుబిల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పని ఇందుకోసం ప్రభుత్వం చట్టం తీసుకువచ్చిందని గరుగుబిల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కలి శెట్టి ఇందుమతి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల చట్టంపై అంగన్వాడి వర్కర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడంతోపాటు బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సర్పంచ్ ఇందుమతి మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర గణనీయంగా ఉందని అదేవిధంగా స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ అభివృద్ధి కానవస్తుందని చెప్పారు. పార్వతీపురం ఐ.సి. డి.ఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి సెక్టార్ గ్రేడ్‌వన్ సూపర్‌వైజర్ ఎస్.సురేఖ మాట్లాడుతూ లింగ వివక్షనే ఆలోచన ఉండరాదని ఆడ మగ అందరూ సమానమైన భావన తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. లింగ వివక్ష వ్యతిరేక మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్. సి.సిబ్బంది కె.జోజిబాబు, బి. చిన్నమ్మి, అంగన్వాడీవర్కర్లు పల్ల కృష్ణవేణి, ఎం.పద్మ ఎం. స్వాతి,ఇప్పిలి.గణవతి, చింతల అరుణ,పొగిరి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే అలజంగి



**పార్వతీపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**

వైసీపీ సీనియర్ నాయకులు పురపాలక సంఘం వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావును ప్రధాన రహదారిలో అకస్మాత్తుగా ఆటో ఢీకొనడంతో గాయాలు కావడంతో వైద్యం చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు వారి నివాసం వద్దకు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో చేరుకుని పరామర్శించారు. జరిగిన సంఘటనను అడిగి తెలుసుకుని తీవ విచారం వ్యక్తం చేస్తూ తగిన విశ్రాంతి తీసుకునీ జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ ధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ పరామర్శలో ఎమ్మెల్యే గారితో పాటు పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వైసీపీ కౌన్సిలర్ సభ్యులు ఆర్.చిన్నంనాయుడు, ఎన్.సుధీర్ కుమార్, వై.త్రినాథ, వైసీపీ సీనియర్ నాయకులు వి.గురురాజు, ఎం.సత్యం నాయుడు, కార్యకర్తలు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**నెల్లిమర్ల, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

రైతు సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. మండలంలోని మొయిద విజయరాంపురం, గుషిణి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఎంఎల్‌సి సురేష్‌బాబు మాట్లాడుతూ రైతులు ధాన్యం అమ్మకాల విషయంలో దళారుల వలలో పడకుండా నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు 2040 రూపాయిలు, ఎ-గ్రేడు రకం ధాన్యానికి 2060 రూపాయిలుగా మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని సూచించారు.నూర్పులు పూర్తి చేసిన రైతులు రెండు, మూడు రోజులు ధాన్యాన్ని ఎండలో ఆరబెట్టి రైతు భరోసా కేంద్రాలకు తరలించేందుకు అనుమతులు పొందాలని అన్నారు. రైతులు ముందుగా సమాచారం ఇస్తే వలంటీర్, వ్యవసాయ శాఖ ఉద్యోగి శాంపిల్ సేకరించి నాణ్యత పరీక్ష చేస్తారని అన్నారు.తేమ శాతం 17 శాతం లోపు ఉన్న ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఈ విషయాన్ని రైతులు గమనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణితో పాటు దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, నెల్లిమర్ల నగర పంచాయితీ వైసిపి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, మండల పరిషత్ వైస్‌ఎంపిపిలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, నగర పంచాయితీ వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు,మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, మొయిద పిఎసిఎస్ అధ్యక్షురాలు అట్టాడ సీతమ్మ,వైసిపి నాయకులు అట్టాడ కనకారావు, జమ్ము సన్యాసమ్మ, సత్తిబాబు, చనమల్లు స్వాతి, అట్టాడ కృష్ణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు మన్యపురి మోహనరావు, తుమ్ము వెంకటరమణ,లెంక గోవిందరావు,పిఎసిఎస్ సిఇఓ వలిరెడ్డి గిరి,ఎంపీడీఓ గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, మండల వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యమెందుకు?



**గుర్ల, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

ధాన్యం కొనుగోలులో వైఎస్సార్ సిపి నేతలు జాప్యం ఎందుకు చేస్తున్నారని రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు ప్రశ్నించారు. శనివారం తన నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చి రైతుల జీవితాలతో చెలగాటమాడతోందని పేరుకే ధాన్యం కొనుగోలు కోసం ఆరంభ శూరత్వం ప్రదర్శించారే తప్ప ఎక్కడైన ఏ రైతు భరోసా కేంద్రం నుంచైనా ఒక్క ధాన్యం గింజ కొన్నారా అని ప్రశ్నించారు.గోనె సంచులు అయినా సప్లై చేసారా అని ప్రభుత్వంపై మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారాలు గడిచినా ఇంతవరకు కొనుగోలు చేయడం లేదని అన్నారు.రైతులు నూరుపులు వేసి అమ్మేందుకు ఎదురు చూస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో చీపురుపల్లి నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు, నాగులపల్లి నారాయణరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గేదల లక్ష్మనాయుడు,గంధ్రేటి సింహాచలం,యడ్ల అప్పలనాయుడు,తూట నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

కరోనా సమయంలో ప్రజలకు భరోసా ఇవ్వని

## అశోక్‌గజపతిరాజుకు ఓట్లు అడిగే హక్కులేదు!

**– డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి**



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

కరోనా సమయంలో ప్రజలు భయపడుతుంటే, అశోక్‌గజపతిరాజు బంగ్లాలో కూర్చొని ఎవరూ రాకండి అంటూ బంగ్లాకు తాళాలు వేసుకున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి విమర్శించారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టిన అశోక్‌గజపతిరాజుకు ప్రజల నుంచి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. శనివారం సాయంత్రం కమ్మవీధిలో 9,11,15,16,18 డివిజన్లకు సంబంధించిన పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ చేపట్టిన బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ కార్యక్రమాలకు అశోక్‌గజపతిరాజు మొక్కుబడిగా ప్రజల్లోకి వెళుతున్నారని, ప్రజల నుంచి కూడా ఆశించిన స్పందన కానరావడం లేదన్నారు. కరోనా సమయంలో తాము ప్రజలకు అండగా ఉన్నామని, ధైర్యం,భరోసా కల్పించామని, ఈ విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని వీరభద్రస్వామి అన్నారు. తన 38 ఏళ్ళ రాజకీయ జీవితంలో నిత్యం ప్రజలతో మమేకమై ఉన్నానని చెప్పారు. తన నివాసానికి రాత్రి సమయాల్లో తప్ప ఎప్పుడూ గేట్లు తెరచి ఉంటాయని ఆయన అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమానికి ముందే విజయనగరం నియోజకవర్గంలో శత శంకుస్థాపనలు, ద్వితీయ శతశంకుస్థాపనల పేరిట ప్రజల్లోకి వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకుని మౌళిక వసతులు కల్పించామన్నారు. ప్రజలకు జవాబుదారీగా వైఎస్సార్ ప్రభుత్వం ఉందన్నారు. అమలు చేయలేని హామీలతో ఎన్నికలకు వెళ్ళిన చంద్రబాబు నాయుడును ప్రజలు ఛీ కొట్టారని, ప్రజలవద్దకు వెళ్ళి ఓట్లు అడిగే అర్హత చంద్రబాబు నాయుడుకు, టిడిపి నాయకులకు లేదన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, కార్పొరేటర్లు గుజ్జల నారాయణరావు, అల్లు చాణక్య, సయ్యద్ గౌస్, యవర్న విజయలక్ష్మి పార్టీ నాయకులు లంక వరలక్ష్మి, మీసాల మధు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వాలీబాల్ జట్టులో ఇమ్మానియల్‌కి స్థానం



**గరివిడి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

స్థానిక అవంతీస్ సెయింట్ థెరిసా కళాశాలకు చెందిన ఎ.ఇమ్మానియల్ అనే విద్యార్థి జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. యూనివర్సిటీ స్థాయిలో స్పోర్ట్స్ కౌన్సిల్ వాలీబాల్ ఎంపికలో అవంతీస్ కళాశాల విద్యార్థి ఇమ్మానియల్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి వాలీబాల్ జట్టులో స్థానాన్ని పొందారు. జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో తన ప్రతిభలో జాతీయ వాలీబాల్ జట్టే గెలుపులో బాగస్వాములై పతకం సాధించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ ఆకాంక్షించారు. విద్యార్థి ఇమ్మానియల్‌కి ప్రిన్సిపాల్ జాషువాతో పాటు వైస్ ప్రిన్సిపాల్ జాషువాతో పాటు వైస్ ప్రిన్సిపల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, వ్యాయామ అద్యాపకులు వడ్డాది వెంకటరమణ, ఎం.ఈశ్వరరావులు శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి బొత్స సత్యనారాయణ నేడు జిల్లాకు రాక

**విజయనగరం (ప్రభాత వార్త) :**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం రాత్రి జిల్లాకు వస్తున్నారు. మంత్రి శనివారం రాత్రి తన నివాసానికి చేరుకొని ఆదివారం ఉదయం 10.30 గంటలకు నగరంలోని జగన్నాథ ఫంక్షన్ హాలులో జరుగనున్న వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు.

## సంక్షేమం పేరిట వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తోంది



**గుర్ల డిసెంబర్ 10 (ప్రభాత వార్త) :**

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం పేరుతో బలహీన వర్గాలు ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు చనమల్ల మహేష్ ఆరోపించారు. మండలంలోని పకీరు కిత్తలి గ్రామంలో పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసి నాయుడు పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఇదేం ఖర్మ కరపత్రాలను ఇంటింటా ప్రచారం చేసారు. 9192612 92612 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇస్తే మీ సమస్యలు పార్టీ అధిష్టానానికి తెలుస్తుందన్నారు.యువత పాల్గొని తమ సమస్యలను నాయుకులుతో మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూరి నాయుడు, ఐటీడీపీ నియోజక వర్గ అధ్యక్షుడు ఎన్ నారాయన రావు, బూర్లి శ్రీను, ఎం.ఆదినారాయ రావు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


## బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికలు



**శృంగవరపుకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

మండలంలోని భవానీనగర్‌లో ఉన్న డీవీఎల్‌స్కూల్ లో ఈ నెల 12వ తేదీన అండర్ 14,17,19విభాగాలలో ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్‌కు సంబంధించి బాలురు, బాలికలకు బాస్కెట్బాల్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నామని ఆర్గనైజింగ్ కార్యదర్శి, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు.ఈ ఎంపిక పోటీలు అండర్14,17,ఎస్ జిఎఫ్ కార్యదర్శి ఎల్.వి.రమణ, అండర్19,ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పివిఎల్ఎన్.కృష్ణ ఆధ్వర్యంలో జరుగుతాయని ఆయన తెలిపారు.ఆరోజు ఉదయం తొమ్మిది గంటలకు హాజరుకావాలన్నారు. ఎంపిక పోటీలలో క్రీడాకారులకు భోజనాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంకా వివరాలు కోసం 7989199534 నెంబర్‌ను సంప్రదించాలని పిడి శ్రీరాములు తెలిపారు.


## తృటిలో తప్పిన ప్రమాదం



**కురుపాం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

కారు అదుపుతప్పి కాలువలోకి వెళ్ళిపోయి ప్రమాదం తృటిలో తప్పింది. శనివారం విజయనగరం నుంచి గుమ్మలక్ష్మిపురం వైపు వెళుతున్న కారు కురుపాంలో అదుపు తప్పి కాలువలోకి దిగిపోయింది. కారు నెమ్మదిగా రావడంతో కారులో ఉన్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

## పంచాయతీలే రాష్ట్రానికి పట్టుకొమ్మలు



**రామభద్రపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో శనివారం మండలంలో గల గ్రామ సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక బ్లాక్ డెవలప్‌మెంటు ప్లాన్ 2022-23 సంవత్సరానికి గాను ప్రణాళిక మండల స్థాయిలో ఒరియంటేషన్ పొగ్రాం నిర్వహించారు. సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు మండలస్థాయి అధికారులు, సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు మాట్లాడుతూ పంచాయతీలను రాష్ట్రానికి పట్టుకొమ్మలుగా తీర్చిదిద్దాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రమామణి, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, ఇఒపిఆర్‌డి వెంకటరమణ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 11 డిసెంబర్ 2022

## ఎవరికి బ్రేక్.. ఇంకెవరికి షేక్..!




**విజయనగరం (ప్రభాత వార్త) :**

ఉమ్మడి విజయనగరం జిల్లాలో 2024 ఎన్నికల్లో వైసిపి తొమ్మిదికి తొమ్మిది కొల్లగొట్టదు.. ఈ విషయం చెప్పడానికి మహా జ్యోతిష్యుల అవసరం కాదు కదా కనీసం చిలక జోస్యంతో కూడా పని లేదు..! 'బేసిగ్గా' వైసిపి గ్రాఫ్ పడిపోయిందన్నది నమ్మక తప్పని కఠోర సత్యం.. ముఖ్యమంత్రి 2019 నాటి మ్యాజిక్కును రిపీట్ చేయడం కల.. కల్ల!

ఆ సంగతి అటుంచితే.. ఎమ్మెల్యేలకు కూడా సరైన మార్కులు పడడం లేదు. జగన్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు కేవలం దిష్టిబొమ్మల్లా మిగిలిపోయారనేది సర్వత్రా వినిపిస్తున్న మాట.. సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత శాసనసభ్యులనే కాదు ప్రజాప్రతినిధులతో ప్రజలకు అవసరం తగ్గిపోయింది. ఏవో వ్యక్తిగత పనులపై తప్ప ప్రజలు ఎమ్మెల్యేల వద్దకు వెళ్తున్నదే లేదు. ఆ సంగతి ఎమ్మెల్యేలకు కూడా తెలిసిపోయింది..! ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకునే పనిలో పడ్డారు. ఇక్కడి వరకు బాగానే ఉందనుకున్నా.. అలా చక్కబెట్టుకునే పని జిల్లాలోని కొందరు ఎమ్మెల్యేలు చాలా ఎక్కువగా చెయ్యడం.. ఇదంతా జగన్ దృష్టికి వెళ్ళడం జరిగింది. ఆయా ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి ఈసరికే ఫస్ట్ డోస్ ఇచ్చారని 'వార్త'లు వినిపిస్తున్నాయి. ఇదే ధోరణి కొనసాగిస్తే టికెట్‌పై ఆశలు వదులుకోవాల్సిందేనని హెచ్చరిక జారీ చేశారట. మొత్తం తొమ్మిది మంది ఎమ్మెల్యేల ప్రోగ్రెస్ రిపోర్ట్ ఆయన సిస్టంలో సిద్ధంగా ఉంది.. వారిలో ఎవరి మార్కులు ఎన్ని.. ఎవరు పాస్.. ఇంకెవరు అత్తెసరు.. ఇంకెవరికి ఎసరు.. రేపటి కథనంలో టచ్ చేద్దాం!

## ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాల్సిందే!

**– మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ**



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

పర్యవరణానికి హానికరమే కాకుండా మానవాళి మనుగడకు కూడా అత్యంత ప్రమాదకరంగా ఉన్న ప్లాస్టిక్ అమ్మకాలను నిషేధించాల్సిందేనని నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారి డాక్టర్ కంటుభుక్త వెంకట సూర్య సత్యనారాయణ కోరారు. నగరంలోని ప్లాస్టిక్ దుకాణాల యజమానులతో శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రభుత్వం కఠినతరం చేస్తూ జీవో విడుదల చేసిందన్నారు. ఇప్పటికే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధించడంపై కాకుండా జరిమానాలు కూడా విధించిందన్నారు. నగరంలోని ప్లాస్టిక్ నిషేధానికి వ్యాపారులంతా సంపూర్ణంగా సహకరించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి తనిఖీలు నిర్వహించేందుకు వార్డు శానిటేషన్, ఎన్విరాల్‌మెంటు సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో ఉపయోగించే ప్రత్యామ్నాయ వస్తువులను స్టాల్స్‌లో ప్రదర్శించాలని ప్లాస్టిక్ విక్రయదారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లావేటి బాలకృష్ణ, కర్రోతు రవిశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శంబర పోలమాంబ తాత్కాలికి కార్యనిర్వాహణాధికారిగా రాధాకృష్ణ

**మక్కువ, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గంలో గల శంబర పోలమాంబ కార్య నిర్వహణ అధికారిగా రాధాకృష్ణ తాత్కాలిక బాధ్యతులు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే శంబరం పండగ కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు పోలమాంబ పండగ అనంతరం పాత కార్యనిర్వహణ అధికారి యధావిధిగా బాధ్యతలు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు ఈ బాధ్యతలుతీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం



**గరుగుబిల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్తామని రావివలస ఎంపిటిసి సభ్యులు తెలుగు యువత నాయకులు కోట భరత్ కుమార్ (సుమన్) అన్నారు. మండలం పరిధిలోని రావివలస గ్రామంలో శనివారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్ళు గడిచినా ప్రజలకు మేలు కలిగే ఒక కార్యక్రమం కూడా చేపట్టలేదని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్నిపల్లి గంగాధరనాయుడు ఉన్నారు.

## మానవహక్కులను పరిరక్షించుకోవాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :**

మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా డిఆర్ఓ జె.వెంకటరావు అన్నారు. అంతర్జాతీయ మానవహక్కుల సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పేడాడ జనార్ధనరావు అధ్యక్షతన సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటరావు మాట్లాడారు. చట్టాలు కల్పించిన హక్కులను కాపాడుకోవాలన్నారు.

## 13,14 తేదీల్లో సిఐటియు జిల్లా మహా సభలు



**బలిజిపేట (ప్రభాత వార్త) :**

ఈనెల 13, 14 తేదీల్లో జరగ బోయే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మండల నాయకులు దాలమ్మ తెలిపారు. శనివారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో మహాసభల పోస్టరును మండల సిఐటియు నాయకులతో కలిసి ఆమె విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాస్థాయిలో జరుగుతున్న ఈ సమావేశాలకు మండల కమిటీ సబ్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ మహాసభకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్.నరసింహారావు, కార్యదర్శి సుబ్బారావు పాల్గొంటారని, కావున మహాసభలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# నేడు వైసీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం



**గుర్ల, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** నేడు విజయనగరం పూల్‌బాగ్ ముందు జగన్నాథ కళ్యాణ మంటపంలో జరుగుతున్న జిల్లా స్థాయి వైసిపి సమావేశానికి మండలంలో ఉన్న సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు కోరారు. ఈ నేపథ్యంలో శనివారం విలేకరులతో మాట్లాడారు ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు అధ్యక్షతన జరుగుతుంది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు.

# గడపగడపకు అనూహ్యస్పందన

### – నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** నగరంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 37వ డివిజన్ వి.టి.అగ్రహారం బి.సి కాలనీలో పర్యటించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రతీ కుటుంబానికి ఆర్థిక ఆసరా కల్పించే విధంగా ఎన్నో కార్యక్రమాలను అమలు చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామికి ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కడియాల రామకృష్ణ, వార్డునాయకురాలు మిందే రాధారాణి పాల్గొన్నారు.

# కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన



**కురుపాం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా గార మండలం శ్రీకూర్మం గ్రామానికి చెందిన కళింగ వైశ్య ప్రముఖుడు బరాటం రామశేషుని దారుణంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ కురుపాం వైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా కళింగ వైశ్య సంఘం అధ్యక్షులు అందవరపు కోటీశ్వరరావు,కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కె.వి.సురేష్ కుమార్,కళింగ వైశ్య సంఘం కురుపాం అధ్యక్షుడు కె.రవీంద్రకుమార్, వర్తక సంఘం అధ్యక్షులు బరాటం గుంపా స్వామేశ్వరరావు కళింగ వైశ్య సంఘ పెద్దలు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### – పాలకొండ సబ్ కలెక్టర్ నూరల్‌కుమార్




**వీరఘట్టం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని పాలకొండ సబ్ కలెక్టర్ నూరల్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం మండలంలోని హుస్సేన్‌పురం గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అనుసంధానం చేసిన మిల్లులకు తక్షణమే తరలించాలన్నారు. రైతులు సొంతంగా వాహనాలు పెట్టుకున్న రవాణా ఖర్చులు ప్రభుత్వమే రైతు ఖాతాలో జమ చేస్తుందని స్పష్టం చేశారు. రైతు భరోసా కేంద్రంలో ఖాళీ గోనె సంచులను పరిశీలించారు. ఈ కేంద్రానికి 8వేల గోనెసంచులు వచ్చాయని అందులో కొన్ని గోనె సంచులు పాడైపోయాయని రైతు భరోసా కేంద్రం సిబ్బంది సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. రైతు నుంచి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. సబ్ కలెక్టర్‌తో పాటు మండల వ్యవసాయ అధికారి కె.మన్మధరావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.ప్రసాదరావు, రైతు భరోసా కేంద్ర సిబ్బంది, రైతులు ఉన్నారు.

# సెల్ ఫోన్ల దొంగకు నెల రోజులు జైలు శిక్ష

**కురుపాం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** సెల్‌ఫోన్ల దొంగతనం కేసు రుజువు కావటంతో ముద్దాయికి నెలరోజులు జైలు శిక్ష, మూడు వేల రూపాయలు జరిమానా కురుపాం జ్యుడిషియల్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేట్ ఇ. ఆంజనేయులు విధించారు.శుక్రవారం నీలకంఠపురం పోలీసుస్టేషన్ లో 2019 లో నమోదైన సెల్ ఫోన్స్ దొంగతనం కేసులో ముద్దాయిలు సిద్ధంగూడ గ్రామానికి చెందిన పత్తిక బిసంబర్, నిగరం గ్రామానికి చెందిన బిడ్డిక బిసో, పెదగూడ గ్రామానికి చెందిన బిడ్డిక సుధీర్‌లకు నేరం రుజువైనందున జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, ఆంజనేయులు ముద్దాయిలు ముగ్గురుకు ఒక నెల రోజులు జైలు శిక్ష, 3,000 రూపాయలు విధించారు. జరిమానా కట్టనియెడల ఒక్కొక్కరికి వారం రోజులు జైలు శిక్షను న్యాయమూర్తి విధించారు. కిమిడి చంద్రకుమార్ ప్రాసెక్యూషన్ తరపున వాదించారు.

# హుండీల లెక్కింపు



**గరుగుబిల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని తోటపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర, శ్రీ కోదండరామస్వామి వారి ఆలయాల యొక్క హుండీలను శనివారం ఉదయం తెరిచి లెక్కించడమైనది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీల ద్వారా 11,55,293, శ్రీ కోదండ రామాలయం యొక్క హుండీలో ద్వారా రూ,29,979 ఆదాయం వచ్చింది. 8 నెలల 22 రోజులకు ఈ ఆదాయం వచ్చింది. హుండీలు లెక్కింపు కార్యక్రమంలో పార్వతిపురం గ్రూపు దేవాలయంల కార్య నిర్వహణ అధికారి శ్రీ మండల ప్రసాదరావు సూపర్‌వైజర్‌గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో, తోటపల్లి డోల్లు పారినాయుడు, ద్వారపు రెడ్డి ధనుంజయరావు, మార్కొండ ఫకీర్ నాయుడు, రొక్కం సత్యనారాయణ, శ్రీవారి సేవకులు కురుపాం, గొరడ, విజయనగరం నుండి సేవకులు విచ్చేశారు. గరుగుబిల్లి నుండి పోలీసులు, భక్తులు పాల్గొన్నారు.

# రెండు మోటారు సైకిళ్ల బహిరంగ వేలం


**శృంగవరపుకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** శృంగవరపుకోట. ఎస్ కోట లోని స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్ వద్ద ఈ నెల 15వ తేదీన రెండు మోటారు సైకిళ్ళను బహిరంగ వేలం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ ఎస్. ధర్మారావు ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ కేసులలో రెండు మోటారు సైకిళ్లను స్వాదీనం పరుచుకున్నామని ఈమేరకు బహిరంగ వేలం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వేలంలో పాల్గొనదలచినవారు ఆరోజు ఉదయం 11 గంటలకు స్టేషన్ వద్దకు హాజరుకావాలని సిఐ ఎస్.ధర్మారావు తెలిపారు.

**పోలీసు స్టేషన్ వద్ద ఆటో వేలం :**

ఈనెల 15న ఎస్.కోట పోలీసు స్టేషన్ వద్ద ఆటో వేలం కార్యక్రమం నిర్వహించనున్నామని ఎస్ఐ లోవరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం కార్యక్రమం ఎస్ఈబి సమక్షంలో జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# మగ్గంలోనే 'మగ్గి'పోతున్న బతుకులు..!

### – చాలీచాలని రాబడితో కాలం వెళ్లదీస్తున్న చేనేత కార్మికులు



**విజయనగరం కలెక్టరేట్,డిసెంబర్ 10 ప్రభాతవార్త :** భారతీయ చేనేత పరిశ్రమకు శతాబ్దాల చరిత్ర ఉంది.సనాతన భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల్లో చేనేత వస్త్రాల పాత్ర వెలకట్టలేనిది. ముఖ్యంగా స్వాతంత్ర్యోద్యమ కాలంలో చేనేత రంగం పోషించిన పాత్ర ఏపాటిదో అందరికీ తెలిసిందే. సాక్షాత్తూ మహాత్మాగాంధీ ఖాదీ ఉద్యమాన్ని ప్రారంభించి భారతీయులందరూ విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని ఇచ్చిన పిలుపునందుకుని వేలాదిమంది ప్రజలు ఆయన బాటలో నడిచారు. అదంతా గతం.గతమెంతో ఘనకీర్తి కలిగిన చేనేత పరిశ్రమ నేడు సరైన ఆదరణ లేక వెలవెలబోతోంది.ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు అడపాదడపా ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నా,రాయితీలు అందిస్తున్నా కార్పొరేట్,ప్రైవేటు వస్త్ర పరిశ్రమ పోటీని తట్టుకుని నిలబడడం గగనమే. మారుతున్న కాలానికి అనుగుణంగా ట్రెండ్‌కు తగ్గట్టుగా వస్త్రాలను అందంగా ఆకర్షణీయంగా తయారు చేసి అందజేయాలంటే అది చేనేత పరిశ్రమల వల్ల కాదు. పైగా నయా ఫ్యాషన్ పోకడలకు పోతున్న నేటి యువతరం, ఎప్పటికప్పుడు కొత్తకొత్త డిజైన్‌లను ఫాలో అవుతూ వస్తోంది.వారి అవసరాలు,అభిరుచులకు తగ్గట్టుగా దుస్తులను రెడీ చేయడం 'రెడీమేడ్' కే సాధ్యం అంటే అతిశయోక్తి కాదు. కేవలం పాతతరం మనుషులే చేనేత వస్త్రాలను ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో తరాలుగా ఈ పరిశ్రమను నమ్ముకుని జీవనం సాగిస్తోన్న చేనేత కార్మికులు పరిశ్రమను వదిలేయలేక,సరైన ప్రత్యామ్నాయ మార్గాలు కానరాక ఇందులోనే మగ్గిపోతున్నారు. నేతన్నల ఇంట్లో చదువుకున్న వారున్నా శ్రమకు తగ్గ ఫలితం లేకపోవడంతో ఆయా ఇళ్లల్లోని యువత ఇటువైపు చూడడానికి సాహసించడం లేదు.ఈ నేపథ్యంలో కొంతలో కొంత మెరుగుదల కోసం,తక్కువ కాలంలో ఎక్కువ వస్త్రాలను అందించేందుకు కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో మగ్గాలను అందించేందుకు ఆ శాఖ ప్రయత్నిసోంది. ప్రభుత్వ పరంగా చేనేత వస్త్రాలను ఆదరించి తగిన మార్కెట్ కల్పించేందుకు 'ఆప్కో'ద్వారా చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో ఉన్న 23 చేనేత సహకార సంఘాలలో ప్రస్తుతం 9 సంఘాలు చైతన్యవంతంగా నడుస్తున్నాయి. ఆయా సంఘాలలో సుమారు 8వందల మంది సభ్యులుగా ఉండగా 5వందల మంది వరకు నేత పనిని కొనసాగిస్తున్నారు. రాజాం ప్రాంతంలోని బొద్దాం, పెనుబాక, సంచరాం, గుర్ల, వల్లంపూడి, కొట్టక్కి, డెంకాడ ప్రాంతాలలో చేనేత మగ్గాలున్నాయి.ఆయా మగ్గాలకు మంగళగిరి నుంచి బీమ్స్ తీసుకువచ్చి సిల్క్ వెరైటీలను తయారు చేస్తున్నారు.

రాష్ట్రంలోని మగ్గాలకు నేషనల్ హ్యాండ్లూమ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ముడిసరుకు అందుతుంది. ఇది మిల్లర్లు, సరఫరా దారులకు మధ్యవర్తిగా పని చేస్తుంది. దీని ద్వారా కొనడం వలన 15శాతం వరకు రాయితీ అందడంతో పాటు మన్నిక బాగుంటుందని అధికారులు చెబుతున్నారు. చేనేత మగ్గాలపై ప్రధానంగా చీరలు,లుంగీలు, తువ్వాళ్లు, దుప్పట్లు,ధోతీలు తయారు చేస్తారు. సాధారణంగా సంక్రాంతి పండగ సీజన్ ప్రారంభంలో తయారు చేసిన సరుకు మార్కెట్‌కు వెళ్తుంది. ముఖ్యంగా చేనేత వస్త్రాల మార్కెట్ 'ఆప్కో' ద్వారానే ఎక్కువగా జరుగుతుంది. ఇదిలా ఉండగా 'నేతన్న హస్తం' పథకం ద్వారా ఈ ఏడాది ఇప్పటివరకు జిల్లాలో ఉన్న 706 చేనేత కుటుంబాలకు నాలుగు విడతలుగా రూ.24వేల చొప్పున సంవత్సరానికి లక్ష రూపాయల వరకు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు జిల్లా హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ అధికారి ఆర్.వి.మురళీకృష్ణ 'ప్రభాత వార్త'కు తెలిపారు. అదే విధంగా ముద్ర లోన్స్ ద్వారా అర్హులైన నేత కార్మికులకు విరివిగా రుణాలను అందజేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్,జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజరు సహకారంతో చేనేత కార్మికుల కుటుంబాలకు లబ్ధి చేకూరేలా అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. కాగా చేనేత వస్త్రాలపై జిఎస్టీని తొలగించాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు పార్లమెంటులో జీరో జిఎస్టీ అంశాన్ని పలువురు ఎంపీలు లేవనెత్తనున్నారని తెలిపారు. ఈ మేరకు 13 రాష్ట్రాల నుండి 15 రాజకీయ పార్టీలకు చెందిన 66మంది ఎంపీలు సంతకాలు చేసి మద్దతు పలికారని, చేనేతపై జిఎస్టీ పన్నులు తొలగించి భారతీయ వారసత్వ సంపద కాపాడాలని కోరుతూ ఆయా పార్టీలకు చెందిన ఎంపీలు పార్లమెంటులో మాట్లాడనున్నారని పద్మశాలీ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు యర్రమాద వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.



# సొంతింటి కల్పనే లక్ష్యం : ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి (ప్రభాత వార్త) :** అర్హత గల పేదలందరికీ సొంతింటి నిర్మాణ కల్పనే ప్రభుత్వ లక్ష్యమనిస్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో బాడంగి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో ఇల్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, బాడంగి జెడ్‌పిటిసి పెద్దింటి రామారావు, తహశీల్దార్ బాలమురళీకృష్ణ, వైసీపీ నాయకులు ఆవు సత్యనారాయణ ఉన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి!




**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేకదృష్టిసారించామని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ అన్నారు. నగరంలో కాలువల్లో పూడికతీత పనులు, ఇంటింటి చెత్త సేకరణ తదితర వాటిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యంగా ఇంటింటి సేకరణపై ప్రత్యేక దృష్టి సారించామని, తడిచెత్త, పొడిచెత్త వేర్వేరుగా సేకరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెకర్ కర్రోతు రవిశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు సైకిల్ షెడ్డు వితరణ



**సంతకవిటి,డిసెంబర్ 10 ప్రభాతవార్త :** జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సిరిపురంలో సర్గీయ కర్రి. రామ్మూర్తి నాయుడు, అప్పలనరసమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుమారులు, కోడలు కర్రి వెంకటరావు, ప్రభావతమ్మ దంపతులచే నిర్మించబడిన విద్యార్థులు సైకిల్ షెడ్ నాలుగు లక్షల వ్యయంతో నిర్మించి పాఠశాలకు బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిరిపురపురం వెంకటరావు, పిఎసిఎస్ అధ్యక్షులు, మాజీ డీసీసీబీ చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించడమైంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు, వి.వెంకటరావు, ఇన్‌చార్జి హెచ్.ఎం ఇ.మహాలక్ష్మయ్య, సర్పంచ్ డోల తిరుపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగనన్న గోరుముద్ద ఛార్జీలు పెంపుదల చేయాలి



**సంతకవిటి, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకంలో జగనన్న గోరుముద్దకు మెనూ ఛార్జీలు పెంపుదల చేసి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ ,రామ్మూర్తి నాయుడు సంతకవిటి ఎంఇఒకి వినతిపత్రం ఇస్తూ డిమాండ్ చేశారు. సంతకవిటి ఎంఇఒకి వినతిపత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులుగా గుర్తించకుండా పనిచేయించుకుంటున్నాయని,కనీస వేతనాలు అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని, రాష్ట్రంలో ఈ పథకంలో 88 వేల మంది వంట కార్మికులు పని చేస్తున్న వీరికి పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటీ వంటి ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా మధ్యాహ్నభోజన పథకం కార్మికులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని తీవ్రంగా విమర్శించారు.అనేక స్కూల్లో ప్రధమ చికిత్స కూడా ఉండదని, పథకం అమలుకు పాఠశాలలో వంటషెడ్లు, వంట పాత్రలు, మంచినీరు, గ్యాస్ సరఫరా వంటి మౌలికసదుపాయాలు ప్రభుత్వం కల్పించకపోవడం అన్యాయమన్నారు. దఫదఫాలుగా మెనూలో మార్పులు చేస్తున్నారన్నారు. నవంబర్ 21వ తేదీ నుండి నూతన మెనూను అమలు చేస్తున్నారు. నిత్యావసర వస్తువులు, గ్యాస్ ధరలు భారీగా పెరుగుతున్నా వాటికి అనుగుణంగా మెనూ ఛార్జీలను పెంపుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు కొయ్యన ఆసిరప్పుడు, నీలవేణి, ధనలక్ష్మి, సత్యవతి, రాజు, తులసమ్మ, అప్పమ్మ పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ సభ్యత్వం కోసం దరఖాస్తులు ఆహ్వానం

**విజయనగరం (ప్రభాత వార్త) :** నగరంలోని వర్కింగ్ జర్నలిస్టు మిత్రులందరికీ అక్రెడిటేషన్‌తో నిమిత్తం లేకుండా ప్రెస్ క్లబ్ సభ్యత్వం కల్పించాలని ప్రెస్ క్లబ్ అడ్ హాక్ కమిటీ సమావేశంలో గతంలోనే నిర్ణయించడం జరిగిందని, దీనితో పాటు పలువురు అడ్ హాక్ కమిటీ సభ్యులు, నాన్ అక్రెడిటెడ్ జర్నలిస్టులు అక్రెడిటేషన్‌తో నిమిత్తం లేకుండా నగరంలోని జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ సభ్యత్వం కల్పించాలని కోరడం జరిగిందని ప్రెస్‌క్లబ్ కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్రెడిటేషన్ లేని జర్నలిస్టు మిత్రులందరి నుంచి ప్రెస్ క్లబ్ సభ్యత్వం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. డిసెంబర్ 12 నుంచిబ్ 15వ తేదీ వరకు కలెక్టరేట్‌లోని సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో సత్యనారాయణ, ఏ.వి.ఎస్.కు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. మిత్రులు తమ దరఖాస్తులో తాము ఎప్పటి నుంచి ఇక్కడ పని చేస్తున్నారు, తమ అనుభవానికి సంబంధించిన ధ్రువ పత్రాలు, గతంలో పొందిన అక్రెడిటేషన్ గుర్తింపు కార్డుల జిరాక్స్ ప్రతులు జత చేస్తూ ఒక ఫోటో కూడా జత చేసి దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ దరఖాస్తులపై తుది నిర్ణయం ప్రెస్ క్లబ్ తాత్కాలిక నిర్వహణ కమిటీదేనని గుర్తించాలన్నారు.

# పాఠశాలను తరలిస్తే ఊరుకోం



**కురుపాం (ప్రభాత వార్త) :** మండలంలోని ఉదయపురం ప్రభుత్వ పాఠశాలను వేరే గ్రామానికి తరలిస్తే చూస్తూ ఊరుకోమని టిడిపి నాయకులు శత్రుచర్ల పల్లవీరాజు హెచ్చరించారు. శనివారం ఆమె ఉదయపురం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తుల ఆమెతో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పాతదని, ఇక్కడ ఉండేదని ఆ భవనం పాడవ్వడంతో ప్రస్తుతం ఆ విద్యార్థులకు వంట గదిలో పాఠాలు చెబుతున్నారని, కొత్తగా ఇక్కడే నూతన భవనం మంజూరైందన్నారు. అయితే కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ఆ పాఠశాలను వేరే గ్రామానికి తరలించడానికి చూస్తున్నారని గ్రామస్తులు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కేంద్రమైన ఉదయపురంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ఉందని, దీంతో పాటు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అక్కడే ఉందని దీన్ని వేరే గ్రామానికి తరలించాలనుకోవడం సమంజసం కాదన్నారు. పంచాయతీ కేంద్రం ఎక్కడ ఉందో అక్కడే ఈ పాఠశాల ఉండాలన్నారు. అంతగా ఆ గ్రామానికి పాఠశాల కావాలంటే కొత్తగా మంజూరు చేయించుకోవాలి తప్ప ఉన్న పాఠశాలను తరలిస్తే ఊరుకునేది లేదని గ్రామస్తులు తరపున పోరాడుతామని హెచ్చరించారు. ఆమె వెంట టిడిపి నాయకులు బోటు గౌరీ, అజిత్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనాలి



**చీపురుపల్లి (ప్రభాత వార్త) :** సమస్యలను మహిళలు ధైర్యంగా ఎదుర్కొనాలని ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసింహమ్మ, సర్పంచ్ మంగళగిరి సుధా రాణి అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యాన నియోజకవర్గం స్థాయి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళలపై లైగింక వేధింపులకు పాల్పడితే చట్ట ప్రకారం శిక్షార్హులని తెలిపారు. మహిళలు అన్నింటా ముందుండి అభివృద్ధి చెందాలన్నారు. నిత్య జీవితంలో ఎదురైన సమస్యలను పట్టుదలతో ఎదుర్కొనాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ శాంతకుమారి, వలిరెడ్డి శ్రీనివాసరావు, గరివిడి, గుర్ల వైస్ ఎంపిపిలు, ఎపిఎంలు, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒలు, సూపర్‌వైజర్లు, వెలుగు సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరఘట్టాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా




**వీరఘట్టం, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** మేజర్ పంచాయతీ వీరఘట్టాన్ని అందరి సహకారంతో సుందరంగా తీర్చిదిద్దుతానని ఇఓ వి.రామచంద్రరావు అన్నారు. శనివారం విలేకర్లతో మాట్లాడారు. ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిల సహాయ సహ కారాలతో సర్పంచ్ గౌరమ్మ, పంచాయతీ అభివృద్ధి కమిటీ సలహాదారులు దిబ్బ లలితకుమారి, ఇతర గ్రామపెద్దల సూచన లతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించామని అన్నారు. ఇప్పటికే పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని అలాగే తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా దృష్టి సారించామన్నారు. అందరూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచి అంటురోగాలను దరి చేరనీయకుండా సహకరించాలని ఆయన కోరారు.

# 'నారప్ప' రెవెన్యూ మొత్తం ఛారిటీకి ఇస్తాం: నిర్మాత సురేష్‌బాబు



విక్టరీ వెంకటేష్ బర్త్‌డే కానుకగా డిసెంబర్ 13న 'నారప్ప' చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లలో విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. వెంకటేష్ హీరోగా సతీష్ ప్రొడక్షన్స్, వి క్రియేషన్స్ నిర్మాణంలో శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందింది ఈ చిత్రం.. కరోనా పరిస్థితుల కారణంగా అప్పట్లో ఈచిత్రం ఓటీటీలో విడుదలైంది.. ఇపుడు ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నిర్మాత సురేష్ బాబు మాట్లాడారు. డిసెంబర్ 13న వెంకటేష్ పుట్టినరోజు అని తెలిపారు ప్రస్తుతం బర్త్‌డే రోజుల్లో అభిమానులు, ప్రేక్షకుల కోసం సినిమా రిలీజ్‌ను ఒక ఈవెంట్‌లా చేసి విడుదల చేయటం మంచి పరిణామం అన్నారు. ఈ నేపథ్యంలో ఏసినిమా చేద్దామని అలోచిస్తుంటే అభిమానులు నారప్పను థియేటర్‌లో చూడాలని ఉందని కోరారని, దీంతో బర్త్‌డే సందర్భంగా ఒక రోజు థియేటర్లలో విడుదల చేస్తామని, అమెజాన్‌కు రిక్వెస్ట్‌చేశామని వారు ఓకే చెప్పారన్నారు.. రెవెన్యూ గురించి ప్రస్తావన వచ్చినపుడు ఇందులో వచ్చే రెవెన్యూ మేం తీసుకోమని చెప్పామి, ఇందులో ఎంత రెవెన్యూ వచ్చినా ఆ మొత్తాన్ని చారిటీకి ఇచ్చేస్తామన్నారు. ప్రత్యక్షంగా , పరోక్షంగా చారిటీల కోసం పనిచేస్తున్నానని, విజ్ఞాన జ్యోతి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ కోసం ఎక్కువ సమయం పనిచేస్తున్నట్టు తెలిపారు. పిల్లల్ని చదివిస్తే దానికి కంటే మెరుగైన అభివృద్ధి ఈదేశానికి మరొకటి ఉండదని భావిస్తానని అన్నారు. అలాగే పర్యావరణం కోసం కొంత పనిచేస్తున్నానని అన్నారు.

# కెప్టెన్ మిల్లర్‌లో శివరాజ్‌కుమార్




నేషనల్ అవార్డు విన్నర్, సూపర్‌స్టార్ ధనుష్ భారీ పీరియాడికల్ మూవీ కెప్టెన్ మిల్లర్.. 1930-40ల నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది. అరుణ్ మధేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని సత్యజ్యోతి ఫిలింస్ పతాకంపై టిజి త్యాగ రాజన్ సమర్పణలో సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జి.శరవణన్, సాయి సిద్ధార్థ సహనిర్మాతలు.. భారీ తారాగణం ఉన్న ఈచిత్రం కోసం చాలా మంది పనిచేస్తున్నారు. ప్రామిసింగ్ హీరో సందీప్ కిషన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రంలో తాజాగా కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్ కుమార్ చేశారు.. కెప్టెన్ మిల్లర్‌లో ఆయన కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈమేరకు సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈచిత్రంలో ధనుష్‌కి జోడీగా హీరోయిన్లు ప్రియాంకమోహన్, నివేదిత సతీష్ నటిస్తున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ , హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు.

# సందేశాత్మక చిత్రంగా 'నమస్తే సేట్‌జీ'



వాస్తవిక స్థితిగతులే కథాంశంగా సినిమా రూపొందించటం దర్శకుడికి సాహసమే అయినప్పటికీ ప్రయత్నంలో లభించే సంతృప్తి మరెక్కడా దొరకదని సినీహీరో యువ దర్శకుడు తల్లాడ సాయికృష్ణతెలిపారు.. ఒక కిరాణాషాపు వ్యక్తి నేపథ్యంలో నమస్తే సేట్‌జీ.. అనే సినిమాను నిర్మించామని ఆ సినిమా హీరో, దర్శకుడు తల్లాడ సాయికృష్ణ తెలిపారు. శ్రీఅన్నపూర్ణ క్రియేషన్స్ బ్యానర్‌పైన నిర్మించిన ఈచిత్రం జీ సినిమాలో విడుదల కానుంది.. ఇందులో తల్లాడ సాయి కృష్ణ, స్వప్నాచౌదరి అమ్మినేని ముఖ్య తారాగణంగా నటించారు. హైదరాబాద్‌లో ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. కార్యక్రమంలో సినిమా ప్రొడ్యూసర్ తల్లాడ శ్రీనివాస్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, మాట్లాడారు.

# 17న రాబోతున్న 'మెరీనా'



తమిళ ప్రేక్షకులకే కాదు తెలుగు వాళ్లకు కూడ దగ్గరైన హీరో శివ కార్తికేయన్. నటుడిగా మంచి గుర్తిం పు తెచ్చుకున్నారాయన.. ఆయన నటించిన మెరీనా చిత్రం తెలుగులో విడుదల కానుంది.. ఇందులో ఆయన సరసన ఒవియా హీరోయిన్‌గా నటించింది. పలు హిట్ చిత్రాలను రూపొందించిన పాండి రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్‌విఆర్ మీడియా. ప్రై. లి. పతాకంపై ప్రముఖ నిర్మాత శ్రీమతి సిజె శోభ ఈసినిమాను తెలుగులోకి అనువదిస్తున్నారు.. ఈ నేపథ్యంలో నిర్మాత శోభ మాట్లా డారు. ఈనెల 17న ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నామని తెలిపారు. చక్కటి కామెడీ డ్రామాతో ఆద్యంతం ఆకట్టుకునేలా ఉంటుందన్నారు. హీరోహీరోయిన్లు తమ పాత్రకు ప్రాణం పోశారన్నారు. తమిళంలో రెండు స్టేట్ ఫిల్మ్ అవార్డులతోపాటు ప్రేక్షకుల రివార్డులను అందుకుందన్నారు. తెలుగు ప్రేక్షకులకు కూడా ఈచిత్రం బాగా ఆకట్టుకుంటుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. కాగా తెలుగులో ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ పంపిణీ చేస్తున్నారు.




# పఠాన్ రూపంలో మరో ట్రీట్

ఇయర్ ఎండింగ్ డే డిసెంబర్ 31 నైట్ సెలబ్రేషన్ మూడ్‌లో ప్రపంచ యువత ఉందిపుడు.. అయితే అలాంటి యువత కోసం మిడ్‌నైడ్ ఫుల్ ట్రీట్ ఇచ్చేందుకు పలు నిర్మాణ సంస్థలు సన్నాహాలు మొదలెట్టాయి.. డిసెంబర్ 31న మిడ్‌నైట్ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక నుంచి బ్యాక్‌టు బ్యాక్ స్పెషల్ ట్రీట్ అందనుందనే టాక్ విన్పిసోతనంది. ఇది ప్రభాసన ఫ్యాన్స్‌కు శుభ వార్త అని కూడ అంటున్నారు. ఆరోజు రాత్రి కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ 'ప్రాజెక్టు కే' యూనిట్ అద్భుతమైన టీజర్‌ను అందిస్తుందని ప్రభాస్,దీపిక అభిమానులు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు. అయితే దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఏడాది ముగింపునకు చాలా ముందే దీపిక పఠాన్ రూపంలో మరో ట్రీట్‌కు రెడీఅవుతోందనే మాట తెలిసింది.. కింగ్ ఖాన్ షారూక్‌తో కలిసి దీపిక పఠాన్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే.. ఈసినిమా నుంచి తొలిపాటను డిసెంబర్ 12న విడుదల చేయనున్నట్టు యూనిట్ ప్రకటించింది.. పఠాన్ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో ఆద్యంతం కట్టిపడేసే డాన్స్ నెంబర్'బేషరం రంగ్' పాటతో హీట్ పెంచేందుకు టీం సిద్ధమవుతోందని మేకర్స్ ప్రకటించారు. ఈ పార్టీసాగ్‌లో దీపిక కిల్ చేసే చిల్లింగ్ లుక్‌లో కన్పించనుందని, దీపికా పడుకొనే కెరీర్‌లోనే హాటెస్ట్ సాంగ్స్‌లో ఒకటిగా నిలుస్తుందని అంటున్నారు.

# అరిటాకులో అచ్చ తెలుగు భోజనం లాంటిది

స్టార్ డైరెక్టర్ ఎస్వీకృష్ణారెడ్డి తెరకెక్కిస్తున్న చిత్రం ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు.రాజేంద్ర ప్రసాద్, మీనా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. కె,అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్, కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రలంఒ సోహెల్, మృణాళిని జంటగా నటిస్తున్నారు. తదిదశ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది.. ఈచిత్రం నుంచి తొలి లిరకల్



అల్లసాని వారి అల్లిక.. సాంగ్ విడుదల కార్యక్రమం నిర్మాత సి.కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా తాజాగా విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫస్ట్ లిరికల్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రముఖ దర్శకుడు వివి వినాయక్, చిత్ర సమర్పకుడు ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి, కెమెరామెన్ రామ్ ప్రసాద్, నిర్మాత సి.కళ్యాణ్, హీరో సోహెల్, సుమన్ టివి క్రియేటివ్ హెడ్ ప్రభు, దర్శకుడు ఎస్వీ కృష్ణా రెడ్డి, సంతోషం సురేష్ కొండేటి,నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, ప్రముఖ నిర్మాతలు దామోదర్, రామసత్యనారాయణ, ఆచంట గోపీ,మలినీడి సత్యనారాయణ ప్రసంగించారు.

# 'అన్‌స్టాపబుల్' మోషన్ పోస్టర్

రచయితగా తనదైనశైలి ముద్రవేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం అన్‌స్టాపబుల్.. బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.. నక్షత్ర, అక్సా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎ2బి ఇండియా ప్రొడక్షన్ హౌస్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. హైదరాబాద్, నిజామాబాద్, గోవా లో చిత్రీకరణ జరుపుకున్న ఈచిత్రం షూటింగ్




పూర్తి చేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. తాజాగా ఈచిత్రం మోషన్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. డైమండ్ రత్న బాబు, చిత్ర నిర్మాత రజిత్‌రావు మాట్లాడారు. బిత్తిరి సత్తి, షకలక శంకర్, పృధ్వీ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి కోప్రొడ్యూసర్లుగా షేక్ రఫీ,. బిట్టు, రాము పురగొండ వ్యవహరి స్తున్నారు.. త్వరలో ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని ఎ2బి సంస్థ నిర్మాత రజిత్‌రావు తెలిపారు.

# 'డెవిల్' కోసం కొత్తలుక్..



'నందమూరి' వారసుడు నందమూరి కళ్యాణ్‌రామ్ ఇపుడు మంచి ఫాంలో ఉన్నారనే సంగతి తెలిసిందే. బింబిసార వంటి బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. ప్రస్తుతం కథల ఎంపికలో చాలా ఆచితూచి వ్యవహరిస్తున్నారు. కొత్త సినిమాలకు ఆయన ఓకే చెబుతున్నారు.. డిఫరెంట్ జానర్ కథలను ఎంపిక చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే అమిగోస్-డెవిల్ వంటి వైవిధ్యమైన చిత్రాలను సెట్స్‌పైకి తీసుకెళ్లారు. రెండు వేటికవి ప్రత్యేకతలను కలిగి ఉన్నాయి.. ఇక డెవిల్ విషయా నికొస్తే కళ్యాణ్‌రామ్ చాలా కఠోర శ్రమ చేస్తున్నారు. శారీరకంగా ప్రత్యేకంగా సిద్ధమవుతున్నట్టు తెలిసింది.. లుక్ పరంగా ఛేంజోవర్ తీసుకురావాలనే ఆయన కొత్త లుక్ కోసం ట్రై చేస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించి షూటింగ్ తమిళనాడులోన కారైకుడిలో జరుగుతోంది.. 20 రోజులపాటు అక్కడ ఏకధాటిగా షూటింగ్ జరగనుంది.. తాజాగా ఈచిత్రం కథాంశం తెలిసింది. ఇది ఓ పీరియాడిక్ స్టోరీ అని సమాచారం.. ఇందులో ఆయన బ్రిటీష్ సీక్రెట్ ఏజంట్ పాత్రలో కన్పించనున్నారని తెలిసింది.

# 'రౌడీ అల్లుడు'కు మరో వెర్షన్‌లా ఉంటుంది

మాస్‌మహారాజా రవితేజ , కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవితేజ సరసన టాలీవుడ్ భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. టీజి విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతోంది. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. ఈనెల 23న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందించిన ప్రసన్న కుమార్ బెజవాడ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.



-'ధమాకా' రచయిత ప్రసన్నకుమార్ బెజవాడ

రవితేజగారిని దృష్టిలో పెట్టుకుని ఆయన కోసమే రాసుకున్న కథ ఇది.. ఆయన నుంచి వరుసగా సీరియస్ సినిమాలు వస్తున్నాయి. రవితేజగారి బలం ఎంటర్‌టైన్‌మెంట్, మా బలం కూడ అదే. ఇద్దరం కలిసి మంచి ఎంటర్‌టైనర్ చేయాలని ధమాకా చేశాం.. ఇందులో డ్యూయల్ రోల్ ఉంటుంది.. ఒక రిచ్ క్యారెక్టర్, ఒక పూర్ క్యారెక్టర్ ఉంటుంది. ఒక ఇన్సిడెంట్ రెండు డిఫరెంట్ క్యారెక్టర్లు ఎలా చూస్తారనే దానిపై బేస్ అయిన సినిమా ఇది. రౌడీ అల్లుడుకు మరో వెర్షన్ అనుకుంటు న్నాను. రవితేజగారికి నేను స్క్రిప్టు చెప్పాలంటే నేను పెద్దగా కష్టపడలేదు. నాలోపలే ఒక చిన్న రవితేజ ఉన్నాడని నా ఫీలింగ్.. నా గత సినిమాలు చూసినా, అందులో హీరో పాత్రల్లో రవితేజగారి ప్రభావం ఉం టుంది.. తెలియకుండానే ఆయన ఇంపాక్ట్ నాలో ఉంది.. అందకే పెద్దగా కష్టపడ్డా నని అనుకోను.. నేను ఏదీ దాచను.. నేను పేపర్లు ఇచ్చి వెళ్లిపోయే రైటర్‌ను కాను.. సినిమా ప్రాసెస్‌ని ఎంజాయ్ చేస్తాను.. సినిమా సెట్‌లో ఉంటాను. ప్రతి దశలో అందుబాటులో ఉంటాను.. నేనుపెట్టిన ఎఫర్ట్‌కి తగ్గట్టే, ఇవ్వాల్సి ందే ఇస్తాను. ఈచిత్రంలో రావు రమేష్‌గారు, హైపర్ ఆది కాంబినేషన్ అవుట్ స్టాండింగ్‌గా ఉంటుంది. వాళ్లు కన్పిస్తే చాలు నవ్వులు పుట్టుకొస్తాయి.. కొంతమందికి సినిమా చూపించాం. చూసిన వారంతా అవుట్ స్టాండింగ్ అంటున్నారు. ఆలీగారి పాత్రకూడ బాగుంటుంది. రైటర్‌గా చాలా ఆనందంగా ఉంది. బెటర్ లైఫ్ స్టయిల్ వచ్చింది. అమ్మానాన్నలకు బెటర్ లైఫ్ స్టైయిల్ ఇవ్వగలుగుతున్నాం.. ఇంట్లో వాళ్లకి కావాల్సి ంది ఇవ్వగలుగుతున్నాను.. వాళ్ల అవసరాలను తీరుస్తున్నపుడు మనం సక్సెస్ అయ్యామనే ఫీలింగ్ కలుగుతుంటుంది.. హిందీతో బిగ్ ధమాకా పేరుతోవిడుదల చేస్తున్నాం.. ధమాకా హిందీలో కూడ బావుంటుంది.. రవితేజగారికి హిందీలో మార్కెట్ బావుంటుంది. అక్కడ కూడ ధమాకా హిట్ కొడితే హ్యాపీ.. నాగార్జునగారి కోసం ఒక స్క్రిప్టు చేస్తున్నాను.. ఇది రీమేక్ అని టాక్ వస్తుంది. అది వాస్తవం కాదు.. నాసొంత కథే. విశ్వక్‌సేన్ చేస్తున్న దాస్‌కా ధమక్కీ షూటింగ్ పర్తిచేసుకుంది. మరోచిన్న సినిమా చేస్తున్నా.

# నటుడిగా నాకు గుర్తింపు తెస్తుంది...



రక్తకన్నీరు నాగభూషణం మనుమడు, దర్శకుడు మీర్ తనయుడు అబీద్ భూషణ్ నటిస్తున్న తాజా చిత్రం శాసన సభ.. ఈనెల 16న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ పాన్‌ఇండియా చిత్రంలో ఇంద్రసేన హీరో... భూషణ్ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తు న్నారు. ఈనెల 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈసందర్భంగా భూషణ్ మాట్లాడారు.. పొలిటికల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో ఓప్రముఖ రాజకీయ నాయకుడు వైఎస్సార్‌కు దగ్గరగా ఉన్న పాత్రలో కన్పించబోతున్నానని అన్నారు. ఆయన ఇన్‌స్పిరేషన్‌తో శాసనసభలో నేను ఈ గొప్ప పాత్ర పోషఫించానని అన్నారు. ఎన్నికల సమయంలో ఆయన ప్రజలతో కలిసిపోయిన విధానం, ఆయనలోని లీడర్‌షిప్ క్వాలిటీస్ నాపాత్రకు ప్రేరణ ఇచ్చాయన్నారు. తప్పకుండా ఈ చిత్రం నాకు నటుడిగా మంచి పేరును తెస్తుందనే నమ్మకం ఉందన్నారు.

# ఎంటర్‌టైన్ చేయటానికి వస్తున్న 'ధర్మహ'



పిఎస్‌ఆర్ ప్రొడక్షన్స్, ఎంఆర్‌ఆరన క్రియేషన్స్ వైపిబిఆరన ఆర్ట్స్ పతాకంపై ఆకాశవాణి ప్రభు, ప్రమీలారాణి, ఈషాన్, తుల్యజ్యోతి, యువరాజ్ తదితరులు నటిస్తున్న చిత్రం ధర్మహ.. విజయ్‌కుమార్ యల్కోటి దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రశాంత్ కుమార్ పరిగెల, సతీష్‌కుమార్ చిప్పగిరి సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. ఈచిత్రానికి రంగురాజేందర్, శ్రీధర్ సహ నిర్మాతలుగా వ్యహరిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర నిర్మాతలు మాటా్లడుతూ, దర్శకుడు చెప్పిన కథ మాకు నచ్చటంతో ఈసినిమాను మొదలుపెట్టామన్నారు. మంచి కథతో వస్తున్న చిత్రమన్నారు. రెగ్యులర్ ఫిల్మ్‌గా ఉండదని అన్నారు. తప్పుచేసిన వాడిని శిక్షించటమే ధర్మహ చిత్ర కథాంశమన్నారు. ప్రేక్షకులకు కచ్చితంగానచ్చుతుందని అన్నారు. టైటిల్‌కు తగ్గట్టే సినిమా ఉంటుందన్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోందని అన్నారు. చిత్ర దర్శకుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ, ఇండస్ట్రీకి వచ్చిన మా నిర్మాతలు ప్రశాంత్‌కుమార్, సతీష్‌కుమార్‌లు ఇలాంటి మంచి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే అవకాశం ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.. కథకు తగ్గట్టు ఆకాశవాణి ప్రభు, ప్రమీలారాణి నటించారని అన్నారు. హీరో ఆకాశవాణి ప్రభు మాట్లాడారు.

# 'లవ్ యూ రామ్' టీజర్

దర్శకుడు కె.దశరథ్ అందిస్తున్న కథతో తెరకెక్కుతున్న చిత్రం లవ్ యూ రామ్... ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వంలో వహిస్తున్నారు. డివై చౌదరి, కె.దశరథ్ కలిసి మన ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీ చక్ర ఫిలింస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇటీవలే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్, థీమ్ వీడియోకు మంచి స్పందన వచ్చింది.. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ జంటగా నటిస్తున్నారు. ఈసినిమా టీజర్‌ను ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ విడుదల చేశారు.. లవ్‌స్టోరీతపాటు సినిమాలోని ఎమోషనల్ పార్ట్‌ను కూడ టీజర్‌లోచూపించారు. లవ్ యూ రామ్ దశరథ్‌మార్క్ లవ్‌స్టోరీగా రూపొందుతోంది..ఫ్యామిటీ ఎంటర్‌టైనర్ అని టీజర్ స్పష్టం చేస్తోంది.. రోహిత్ బెహల్ ట్రెండీగా కన్పించారు.. అపర్ణ జనార్ధనన్ యాప్ట్ చాయిస్‌గా ఉంది.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు హరీశ్‌శంకర్, కె.దశరథ్, డివై చౌదరి, రోహిత్ బెహల్, అపర్ణ తదితరులు మాట్లాడారు.ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..



## అభివృద్ధిపై బహిరంగ చర్చకు మేం రెడీ... మీరు రెడీనా...!

కొత్తూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త



నియోజకవర్గంలోని అభివృద్ధిపై చర్చకు మేం రెడీ.. మీరు రెడీనా అంటూ మాజీ ఫిరాయింపు ఎమ్మెల్యే కలమట వెంకటరమణపై కొత్తూరు వైకాపా నేతలు, పిఎసిఎస్ అధ్యక్షులు, ఎఎంసి చైర్‌పర్సన్ ప్రతినిధి గోగుల వరప్రసాదరావు నాయుడు, జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాధరావు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, కుంచాల నూకరాజులు సంయుక్తంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీరంతా మాట్లాడుతూ ఇటీవల కాలంలో మాజీ ఫిరాయింపు ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతిపై పలుమార్లు విమర్శలు గుప్పిస్తూ చౌకబారు ప్రకటనలు చేయడం తగదన్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో తిరుగుతూ ప్రజా క్షేమమే పరమావధిగా భావిస్తూ ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతిని పదేపదే విమర్శించడం కలమటకు తగదన్నారు. వైకాపా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శత దినోత్సవాన్ని పూర్తి చేసి ప్రజలతో మమేకమై నియోజకవర్గాన్ని చుట్టుముట్టిన విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. క్యాంపు కార్యాలయానికే పరిమితమై ప్రజాక్షేత్రంలో గానీ, ప్రజల సమస్యలు గాని పట్టని మీకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి హయాంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే రెడ్డి శాంతిపై లేనిపోని ఆరోపణలు చేసి ప్రజల్లో ఆక్షేపణకు గురి కావద్దని హితవు పలికారు. వంశధార నిర్వాసితుల విషయంలో ప్రవర్తించిన తీరును ఇంకా నిర్వాసితులు మర్చిపోలేదని పండగ అని చూడకుండా రాత్రి సమయంలో నిర్దాక్షిణ్యంగా వెళ్లగొట్టిన ఘనత నీది కాదా అని వైకాపా నేతలు మాజీ ఫిరాయింపు ఎమ్మెల్యే కలమటను సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని మూడున్నరేళ్లలో సాధించిన ఘనత వైకాపాదేనన్నారు. తెదేపా హయాంలో మండలానికి ఏమి అభివృద్ధి చేసారో చర్చలకు రావాలని ఈ సందర్భంగా వైకాపా నేతలు సవాల్ విసిరారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రస్తుతం గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కారం కోసం రూ.1.20 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సంగతిని గుర్తు చేశారు. ఇప్పటికైనా మాజీ ఫిరాయింపు ఎమ్మెల్యే కలమట రెడ్డిశాంతిపై లేనిపోని ఆరోపణలు మానుకోవాలని లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో తెదేపా నేతలకు నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని గుర్తు చేశారు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా తెదేపా నేతలకు తగిన బుద్ధి చెప్పేందుకు నిర్వాసిత గ్రామాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్న సంగతిని వైకాపా నేతలు గుర్తు చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు సిహెచ్.సూర్యనారాయణ, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి జి.వరప్రసాదరావునాయుడు, జెడ్పీటిసి ప్రతినిధి కె.త్రినాధరావు, ఎంపిటిసి ప్రతినిధి జి.ఆనందరావు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పి.లక్ష్మణరావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు ఎల్.తిరుపతిరావు, పిఎసిఎస్ డైరెక్టర్ కె.నూకరాజు, వైకాపా నేతలు ఎల్.జనార్ధన్, ఎస్.తమ్మినాయుడు, పంకజ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పారాపురంలో శ్రీషిరిడిసాయిబాబా పునరుజ్జీవణ మహోత్సవం

కొత్తూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరుకు కూతవేటు దూరంలో ఉన్న పారాపురం గ్రామంలోని శ్రీషిరిడి సాయి దేవాలయంలో ఆదివారం సాయిబాబా వారి పునరుజ్జీవణ మహోత్సవం ఘనంగా జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో బాబా వారి పునరుజ్జీవణ మహోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం బాబావారికి సుప్రభాత సేవ, కాగడహారతి, అభిషేకాలు, అనంతరం ప్రత్యేక పూజలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12.05 నిమిషాలకు హారతి అనంతరం భక్తులకు మహాన్నప్రసాదం ఉంటుందన్నారు. అలాగే సాయంత్రం 6 గంటలకు షిరిడిసాయి ఆలయ ప్రాంగణంలో సహస్ర దీపారాధన జరుగుతుందన్నారు. కావున భక్తులు యావన్మంది బాబా వారి పునరుజ్జీవణ మహోత్సవంలో పెద్దఎత్తున పాల్గొని బాబా వారి ఆశీర్వాదాలకు ప్రీతిపాత్రులై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు కోరారు.

## నిస్వార్ధంగా ప్రజాసేవ చేస్తున్న వాలంటీర్లపై తెదేపా, పచ్చ మీడియా విష ప్రచారం

ఆమదాలవలస, డిసెంబర్ 10 ప్రభాతవార్త



చిత్తశుద్ధితో, నిస్వార్ధంగా ప్రజలకు సేవలందిస్తూ దేశ ప్రజలందరి మన్ననలు పొందుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గ్రామ వాలంటీర్లపై టీడీపీ మరియు ఎల్లో మీడియా విషం కక్కడ మన రాష్ట్ర ప్రజలకు పట్టిన ఖర్మ అని ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి నాయకులు చింతాడ రవికుమార్ అన్నారు. శనివారం ఈనాడు దినపత్రికలో గ్రామ వాలంటీర్ల గురించి ప్రచురితమైన వాలంటీర్లు కాదు వైకాపా వేగులు మొదటి పేజీ శీర్షికపై ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ జగనన్న ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థను దేశంలో ప్రతి రాష్ట్రం ప్రశంసిస్తోందని, అటువంటి వాలంటీర్ వ్యవస్థను టీడీపీ కించపర్చడం హేయనీయమని చింతాడ రవికుమార్ అన్నారు. ప్రతీ ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని పేదవారికి చేరుస్తూ ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకు వారధుల్లా వాలంటీర్లు పని చేస్తున్నారని, అటువంటి వాలంటీర్లపై లేనిపోని ఆరోపణలు తగదని రవికుమార్ అన్నారు. వాలంటీర్లు కరోనా సమయంలో అందించిన సేవలను ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరని, సొంతవారే దగ్గరకు రాలేని కరోనా కష్టకాలంలో అన్నీ తామై నిస్వార్ధ సేవలు అందించిన వాలంటీర్లు జగనన్న గుండెల్లో సుస్థిరమైన స్థానం ఏర్పాటు చేసుకున్నారని చింతాడ రవికుమార్ అన్నారు. తన ఎల్లో మీడియా ద్వారా వాలంటీర్లపై విష ప్రచారం చేయించి కోర్టుల ద్వారా వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయించాలని టీడీపీ కుటిల యత్నం చేస్తుందని, గత టీడీపీ ప్రభుత్వంలో కరుడుగట్టిన టీడీపీ కార్యకర్తలతో గ్రామ కమిటీలను వేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించిన విషయం ఈనాడుకు గుర్తుంటే ఇలాంటి సిగ్గుమాలిన రాతలు రాసి ఉండేవారు కాదని ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి టీడీపీ, ఎల్లోమీడియాల విష ప్రచారాలను త్రిప్పి కొట్టాలని చింతాడ రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిగురుపల్లి రవికుమార్, కెప్టెన్ పైడి రామారావు, చింతాడ రాఘవేంద్రరావు, కుప్పిశెట్టి కోటేశ్వరరావు, బుడుమూరు రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటికి సిరిపురం

పాతపట్నం, డిసెంబర్ 10 ప్రభాతవార్త



శనివారం సీది, గంగుపేట, తీమర, తామర, భూరాగం, కాగువాడ, కోరసవాడ గ్రామాల్లో ఇంటింటికి సిరిపురం కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావు పాల్గొని ఆయన యొక్క నినాదాన్ని వివరించారు. సిరిపురం తేజేశ్వరరావు ప్రతి ఇంటికి వెళ్లి అందరినీ కలిసి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని తేజేశ్వరరావును స్వాగతించారు. ఈ భారీ ర్యాలీలో పదాల వసుంధరావు, దారపు గోవిందరాయుడు, మామిడి చిన్నబాబు, పైల భాస్కరరావు, పదాల రాజారావు, గెడ్డ తారకేశ్వరరావు, రాము, మామిడి మోహనరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈ నెల13న 112 క్యూబిక్ మీటర్ల కలప వేలం

పాతపట్నం, డిసెంబర్ 10 ప్రభాతవార్త



పాతపట్నం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో నిల్వ ఉన్న 112 క్యూబిక్ మీటర్ల కలపను ఈ నెల 13న స్థానిక అంతరాలా రోడ్డులో ఉన్న తమ కార్యాలయంలో వేలం వేస్తున్నట్లు సెక్షన్ రేంజ్ ఆఫీసర్ ఆర్.రాజశేఖర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారుల ఆదేశాల మేరకు వేలం జరుగుతుందని ఆయన తెలిపారు. వేలంలో పాల్గొనాలను కొత్తాహితులు ముందుగా తమ పేర్లు, చిరునామా, ఫోన్ నెంబర్లు తమ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

## నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతికి కృతజ్ఞతలు

మెళియాపుట్టి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



ఇటీవల మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించిన పాతపట్నం శాసనసభ్యురాలు ప్రజలు తెలిపిన సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాన్ని నిర్ణయించి క్రమంలో 80లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారని మెళియాపుట్టి జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ఎంపిపి ప్రతినిధి ఉదయ్‌కుమార్ తెలిపారు. శనివారం మెళియాపుట్టి మండల పరిషత్ ఆవరణలో మీడియా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. మండలంలోని పట్టుపురం, వెంకటాపురం గ్రామ సచివాలయాల్లోని మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు, త్రాగునీటి సమస్యలు అదే విధంగా సిసి డ్రైయిన్ల నిర్మాణం చేపట్టడానికి పైన తెల్పిన ఒక్కో సచివాలయానికి 20లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. అదే విధంగా సబ్బర కాలనీ కలమట కుటుంబాలు పాతపట్నంలో పదవులు అనుభవించారని, అయినప్పటికి పాతపట్నం అభివృద్ధి చేయకుండా కలమట కుటుంబాన్ని అభివృద్ధి చేసుకున్నారని ఎద్దేవా చేశారు. సంక్షేమం అభివృద్ధి మాకు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, విమర్శలు మానుకోవాలని వారు అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, మండల కన్వీనర్ పల్లి యోగి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మెళియాపుట్టి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



రాష్ట్ర కాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా శనివారం మండలంలోని పెద్దపద్మాపురం గ్రామంలో జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని స్థానిక సర్పంచ్ ప్రతినిధి శ్రీధర్, ఎంపిటిసి ప్రతినిధి ఉర్లాన రుషి అన్నారు. చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన పలువురు రోగులు వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 400 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వైద్యులు తెలిపారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రికి తరలించి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స అందిస్తామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు నితిన్, మణికొండ, రాకేశ్, వైస్ ఎంపీపీ ఆదినారాయణ, స్థానిక నేతలు ఉర్లాన రుషి, తేజారావు, శ్రీధర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపురంలో గడపగడపకి

మందస, డిసెంబర్ 10 ప్రభాతవార్త



మండలంలో రాంపురం పంచాయతీలో గడపగడప కార్యక్రమంలో మంత్రి అప్పలరాజు పాల్గొన్నారు. రాంపురం పంచాయతీ అన్ని విధాలుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని తెలిపారు. ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకున్నారు. జగనన్న పథకాలను వాలంటీర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు డొక్కరి దానయ్యతో పాటు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్యం పనులు



కోటబొమ్మాళి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలో శనివారం ఉదయం 6 గంటల నుంచి వర్షం పడుతున్నప్పటికి పంచాయతీ ఈఓ ఆర్.యోగేశ్వరరావు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు పారిశుధ్య పనులు చేపట్టారు. ముఖ్యంగా గ్రామంలోని అన్ని వీధుల్లో ఈ పను లు చేపట్టడం విశేషం. వర్షాలు కారణంగా ముందస్తు చర్యల్లో భాగంగా పనులు చేపట్టినట్లు ఈఓ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ భూమిపూజ

కోటబొమ్మాళి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని దంత గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు వారి 10లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో సమరసత సేవా ఫౌండేషన్ వారి సహకారంతో నిర్మించనున్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి సర్పంచ్ గొండు చాందిని మురళి దంపతులు, అలాగే శ్రీకాకుళం జిల్లా దేవాలయాల ఇన్‌చార్జ్ కోరాడ రాంప్రసాద్‌లు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో భూమిపూజ నిర్వహించారు. పురోహితులు ఉమా వారిచే శస్త్రయుక్తంగా ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణం సభ్యులు, కోటబొమ్మాళి మండల కన్వీనర్ గూట్ల లక్ష్మణరావు, సహకన్వీనర్ వెలంగి గవరయ్య, జిల్లా ధర్మ ప్రచారక్, సీతారాం, సబ్ డివిజన్ ధర్మప్రచారక్ శ్రీరాములు, మాజీ ఎంపిటిసిలు వెలమల చక్రధరరావు, చల్ల పార్వతితో పాటు స్థానిక నాయకులు వెలమల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సింపోలో సిరామిక్స్ 100వ షోరూం ప్రారంభం

అరసవిల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

భారతదేశంలోని సిరామిక్ పరిశ్రమలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రీమియం బ్రాండ్ సింపోలో సిరామిక్స్ తన 100వ షోరూంను ప్రారంభించినట్లు ఆ సంస్థ హెడ్ భరత్ అఘూరా చెప్పారు. సింపోలో ఇటాలియన్ సిరామిక్ మార్కెట్ నుంచి ప్రేరణ పొందిందని సరికొత్త అత్యాధునిక సాంకేతికతలతో తయారు చేయబడిన టైల్స్‌ను రూపొందించడానికి చొరవ తీసుకున్న మొదటి సిరామిక్ బ్రాండ్ అని అన్నారు. సింపోలో సెరామిక్స్ తన వ్యాపారాన్ని విస్తరించిందని 5400 చదరపు అడుగుల విస్తీర్ణంలో కర్ణాటక (విజయపుర)లో తన 100వ గ్యాలరీని ప్రారంభించిందన్నారు. రాబోయే 2 సంవత్సరాల్లో ముఖ్యమైన వ్యాపార కేంద్రాల్లో మరో 100 షోరూంలను ప్రారంభించాలని ప్లాన్ చేస్తుందని ఉత్పత్తుల యొక్క 360 డిగ్రీల వీక్షణలో తక్షణ విజువలైజేషన్‌తో లైవ్ డిస్‌ప్లే మాకప్ క్యూఆర్ కోడ్‌ను స్కానింగ్ చేయడంతో పాటు కస్టమర్ అనుభవాన్ని మెరుగుపర్చడంపై సింపోలో దృష్టి సారిస్తుందన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి పలువురుకు పరామర్శ

సారవకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త



మండలంలో సవరడ్డపనస గ్రామానికి చెందిన పట్ట షన్ముఖరావు, అలుదు గ్రామానికి చెందిన మెండ మన్మధరావు మృతి పట్ల, నరసన్నపేటలో గత నెల 23న సిఎం సభ జరగ్గా ఇక్కడే వెంకటాపురం గ్రామానికి చెందిన యాళ్ల వెంకటరావుకు కాళ్లు విరిగి రెస్ట్‌లో ఉన్న వారి ఇంటికి వెళ్లి ఈ ముగ్గురు వ్యక్తుల కుటుంబాల వారి ఇంటికి వెళ్లి శనివారం ఎమ్మెల్యే సతీమణి, మాజీ జెడ్పీటిసి ధర్మాన పద్మప్రియ పరామర్శించారు. అలుదు, మెండ మన్మధరావు మృతుడు తండ్రి చలపతిరావుకు ఓదార్చారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు వరుదు వంశీకృష్ణ, మాజీ సర్పంచ్ సింహాచలం, అనంత అలుదు సర్పంచ్ దండాసి, ఎఎంసి వైస్ చైర్మన్ ఎన్.తులసిదాస్, సర్పంచ్ శంకరబాబు, వి.తేజ, ఎంపిటిసిలు దాము, లక్ష్మి పంచిరెడ్డి జ్ఞానేశ్వరి, శ్రీను, నాయకులు కోరాడ అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీ చేసిన డీఎస్పీ

సారవకోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త

వార్షిక తనిఖీలో భాగంగా సారవకోట పోలీస్‌స్టేషన్‌ను టెక్కలి డిఎస్‌పి శివరామరెడ్డి శనివారం సందర్శించారు. వార్షిక తనిఖీ ప్రక్రియలో అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలన చేశారు. నరసన్నపేట సిఐ డి.రాము, స్థానిక ఎస్సై బి.లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## విధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తప్పవు

### సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

కొత్తూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త



అధికారులు విధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తప్పవని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో విఆర్వోలు, గ్రామసర్వేయర్లతో విడివిగా సమావేశం జరిపారు. ముందుగా విఆర్వోలతో మాట్లాడుతూ భూరీసర్వేలో విఆర్వోలు సరిగా పని చేయకపోతే చర్యలు తీసుకోక తప్పదన్నారు. విధుల్లో అలసత్వం పనికి రాదన్నారు. ఇప్పటికైనా పనితీరులో మార్పు రాకపోతే సహించేది లేదన్నారు. గ్రామస్థాయిలో భూమల వివరాలు సర్వేయర్ల కంటే విఆర్వోలకే అవగాహన ఉంటుందని అలాగే గ్రామస్తులతో ఎక్కువ పరిచయాలు విఆర్వోలకే ఉంటాయని కావున రీసర్వేలో గ్రామ సర్వేయర్లకు విఆర్వోలు సహకరించాలన్నారు. భూరీసర్వేలో కొత్తూరు మండలం వెనుకంజలో ఉందన్న సంగతిని తెలిపారు. ముందంజలో రావడానికి చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. నివగాం విఆర్వో రవికుమార్ విధులకు సరిగా నిర్వహించడం లేదని తెలుపుతూ తక్షణమే విఆర్వోకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని తహశీల్దార్ పి.బాల ఆయన ఆదేశించారు. ముందు తహశీల్దార్ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ సిబ్బంది పనితీరును సమీక్షించి పనితీరు సరిగా లేకపోతే ఎవరికైనా చర్యలు తప్పవన్నారు. అంతకంటే ముందు మెట్టూరు పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అవసరమైన స్థల పరిశీలనకు కుంచాలపేట దరిలో ఉన్న స్థలానిన పరిశీలనచేశారు. అలాగే తహశీల్దార్ కార్యాలయం సందర్శన అనంతరం తిరుగు ప్రయాణంలో మెట్టూరు బిట్1 లో గల మరో స్థలాన్ని కూడా పరిశీలించినట్లు తెలిసింది. సమావేశంలో తహశీల్దార్ పి.బాల, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.


## ఉమిలాడలో చోరీకి పాల్పడిన ఇద్దరు మైనర్ బాలురు

సంతబొమ్మాళి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం, ఉమిలాడ గ్రామంలో వంక లక్ష్మికి చెందిన తాళం వేసిన ఇంటిలో బంగారం, నగదు చోరీ జరిగినట్లు సంతబొమ్మాళి ఎస్సై కె.మధుసూదనరావు శనివారం తెలిపారు. ఈ మేరకు బాధితురాలు వంక లక్ష్మి సంతబొమ్మాళి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు, సంతబొమ్మాళి ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్ 3 తేదీన ఇంటికి తాళం వేసి వంక లక్ష్మి కుటుంబ సభ్యులు చత్తీస్‌ఘడ్ రాష్ట్రం జబల్పూర్ వెళ్లారు. ఇదే అదనుగా ఇంటికి తాళం వేయడంతో గ్రామానికి చెందిన ఇద్దరు మైనర్ బాలురు ఇంట్లో చొరబడి బంగారం, నగదు చోరీ చేసినట్లు తెలిపారు. ఈనెల 8వ తేదీన గ్రామంలో ఒక శుభ కార్యక్రమం కోసం గ్రామానికి వచ్చిన వంక లక్ష్మి బీరువా తలుపులు చూసేసరికి 6 తులాలు బంగారంతో పాటు నగదు 10వేలు రూపాయలు చోరీ జరిగినట్లు ఆమె గుర్తించారు. ఈ నెల 9వ తేదీన ఆమె సంతబొమ్మాళి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసామని సంతబొమ్మాళి ఎస్సై మధుసూదనరావు తెలిపారు. దర్యాప్తులో గ్రామానికి చెందిన ఇద్దరు మైనర్లు చోరీ చేసి నెల్లూరు పారిపోయారన్నారు. ఇద్దరుపై కేసు నమోదు చేసి బంగారం రికవరీ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

బూర్జ, డిసెంబర్ 10 ప్రభాతవార్త




పల్లెలకు పట్టుకొమ్మలైన గ్రామ పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని జెడ్పీటిసి బజ్జిపురం రామారావు అన్నారు. బూర్జ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధ్యాయులు, విద్యుత్‌శాఖ, ఎఎన్‌ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎంపిడిఓ సురేష్‌కుమార్ మాట్లాడుతూ విద్య, వైద్యం, పారిశుధ్యం వంటి అనేక పనులపై 2023-24 సంవత్సరానికి సంబంధించి నిధులు మంజూరుకోసం ప్రణాళికలు సిద్ధం చేసి మండల పరిషత్‌కి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్‌కుమార్, ఎంపిపి ప్రతినిధి నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి కరణం కృష్ణంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త

25 Glorious years



## హక్కులతో పాటు బాధ్యతలు కూడా కలిగి ఉండాలి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలు కూడా కలిగి ఉండాలని సిఐ డివివి సతీష్‌కుమార్ అన్నారు. ప్రపంచ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై కె.గోవిందరావు, రూరల్ ఎస్సై కె.రామకృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు దక్కత కృష్ణమూర్తిరెడ్డి, సుగ్గు ప్రేమ్‌కుమార్, కె.రామారావు, ఎం.రాంబాబు, కె.సిపూరి, చిరంజీవి, తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం నృత్యప్రదర్శనకు ఇచ్ఛాపురం కళాకారులు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

శ్రీశైలం భ్రమరాంభిక మల్లిఖార్జునస్వామి ఆలయ ఆవరణలో వాగ్దేవి వాయిద్య సంగీత కళా నృత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నృత్య ప్రదర్శనకు స్థానిక నృత్య తరంగిణి కళాకారులు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆర్గనైజర్ నరేంద్ర నాట్య నంది, నాట్య నటరాజ అవార్డులకు ఎంపికైనట్లు తెలిపారు. నాట్య గురువు మంగి దివ్య, కరణం కుమార్, బత్తిన నయిని, బాగ భవానీ, పాలెపు వర్షిత, తోట ఉషారాణిలు నృత్య ప్రదర్శన నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కోశాధికారులు కె.గోవిందరావు, మంగి దాలమ్మలు తెలిపారు.

## హరికృష్ణ పాడి మృతి తీరని లోటు




ఇచ్ఛాపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

బాపూజీ ఒరియా పాఠఘర్ కార్యదర్శి హరికృష్ణ పాడి మృతి చెందడం తీరని లోటని ఒరియా మైనార్టీ సంఘం అధ్యక్షులు సత్యన్నారాయణ పాడి తెలిపారు. విశాఖపట్నంలో మృతి చెందిన హరికృష్ణ పాడికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ పండా, అధ్యక్షులు రఘునాధ గౌడో, రాజేంద్ర పండా, శ్రీనివాస్‌దాస్, త్రినాధ సాహు, బిద్యాధర బాడిత్య, రఘునాధ్ సెస్మాల్, తదితరులు పాల్గొన్నారు.

## రాజధానిపై వ్యాసరచన పోటీలు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఈ నెల 10న ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా రాజధాని అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. నియోజకవర్గ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మానవహక్కులు, వాటి పరిరక్షణ, సంక్షేమ పథకాలు వల్ల రాష్ట్రాభివృద్ధి, రాష్ట్రానికి ఒకటి లేదా మూడు రాజధానులు అనే సామాజిక అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఆవరణలో స్వర్ణభారతి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ డిగ్రీకళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దక్కత కృష్ణమూర్తిరెడ్డి, కార్యదర్శి ఎం.రాంబాబు, సుగ్గు ప్రేమ్‌కుమార్, కె.రామారావు, పూరి, చిరంజీవి, తులసీరావు తదితరులు పాల్గొన్నారు. పోటీల్లో ఆదిత్య కళాశాల నుంచి బి.శృతి, సిహెచ్.ధనలక్ష్మి, యు.తేజేశ్వరి, స్వర్ణభారతి కళాశాల నుంచి చాట్ల శ్రావణి, పల్లవి, ఢిల్లేశ్వరి, మహిళా జూనియర్ కళాశాల నుంచి దేవి, ఝాన్సీ, ఒరియా మీడియంలో చంద్రమ్మసాహు, సునీత ప్రధాన్, బాలుర కళాశాలలో సాయికుమార్, పితాంబర్, ఒరియా మీడియంలో గోపాల్ బెహరా, శంకర్ బాడిత్య, డిగ్రీ కళాశాల నుంచి శివానీ, స్వప్న, ఒరియా మీడియం నుంచి రాజేశ్వరిపాత్రో తదితరులు విజేతలుగా నిలిచారు.

## వైసీపీ పాలనతో ప్రజలకు ఇదేం ఖర్మ

బూర్జ, డిసెంబర్ 10 ప్రభాతవార్త



వైసీపీ అసమర్ధ పాలనలో హంగులే తప్ప అభివృద్ధి లేదని దీనితో ప్రజలు ఇదేం ఖర్మరా అంటూ తలలు పట్టుకుంటున్నారని మాజీ విప్, తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం పార్లమెంటేరియన్ అధ్యక్షుడు కూన రవికుమార్ విమర్శించారు. బూర్జ మండలం తుడ్డలి గ్రామంలో శనివారం సాయంత్రం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మం నిర్వహించారు. మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రానికి ఏం చేశారని ప్రజలను రప్పించి సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఏమి చేశారని బీసి గర్జన సభ నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై ప్రజలతో మాట్లాడి వారి ఫోన్ నెంబర్ నుంచి టీడీపీ కాల్ సెంటర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధికి నోచుకోకుండా జగన్ వైరస్ అడ్డుపడుతోందని దాన్ని ప్రజలంతా కలిసి సమూలంగా నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వి.రాంజీ, సర్పంచ్ ఎం.రూపావతి, లంక జగన్నాధం, కె.కృష్ణ, బెనర్జీ, రాంబాబు, కన్నంనాయుడు, కొరికాన సీతారామరాజు, గణపతి, గోపి, రామకృష్ణ, నారాయణరావు, ఆదినారాయణ, శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పేరు సవరణ**

నా పేరు **బోర గంగమ్మ**, వయస్సు : 41 సంగులు, భర్త బోర విశ్వనాథ్ రెడ్డి, ఆర్మీ నెం.JC671810 K, ర్యాంక్ : SUB/MT యూనిట్ : 5003 ASC BN డో.నెం.10-1-86, నీలకంఠేశ్వర వీధి, ఇచ్ఛాపురం మున్సిపాలిటి, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్. పిన్ : 532 312. నా భర్త ఆర్మీ రికార్డులలో **గంగమ్మ**గా యున్నది. దానిని సవరణ చేస్తూ **బోర గంగమ్మ**, భర్త బోర విశ్వనాథ్ రెడ్డి గా నా అన్ని అవసరాల నిమిత్తం పేరు సవరణ చేయగలరని కోరుచున్నాను. అఫిడవిట్ తేది : 07-12-2022.

11-12Pg10exHMNWJQEBLK:Layout 1 12/11/22 12:28 AM Page 1



# బంగ్లాపై భారత్ ఘన విజయం



**ఛటోగ్రామ్:** బంగ్లాదేశ్‌పర్యటనలో ఎట్టకేలకు టీమిండియా విజయంసాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లుఓడిన టీమిండియా శనివారం జరిగిన చివరి వన్డేలో అద్భుత విజయం సాధించింది. ఏకపక్షంగా సాగిన నామమాత్రపు చివరి వన్డేలో సమిష్టిగా రాణించిన రాహుల్‌సేన 227పరుగుల భారీ తేడాతో గెలిచింది. చివరి మ్యాచ్‌లో ఓడినా బంగ్లాదేశ్ 2:1 సిరీస్ కైవసం చేసుకుంది. ఈమ్యాచ్‌లోముందుగా బ్యాటింగ్‌చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 409 పరుగులుచేసింది. ఇషాన్‌కిషన్ 131 బంతుల్లో 24 ఫోర్లు, పదిసిక్స్‌లతో 210

## 227 పరుగుల తేడాతో బంగ్లా ఓటమి

పరుగులుచేసి డబుల్‌సెంచరీతో చెలరేగాడు. విరాట్‌కోహ్లీ 91 బంతుల్లో 11 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 113 పరుగులుచేసి సెంచరీతో రాణించాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 34 ఓవర్లలో 182 పరుగులకే కుప్పకూలి గోరపరాజయం చవిచూసింది. షకీబ్ అల్‌హసన్ 43 మినహా అంతా విఫలం అయ్యారు.

భారత బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ మూడు వికెట్లు తీయగా అక్షర్‌పటేల్, ఉమ్రాన్ మాల్లిక్ రెండేసి వికెట్లు తీసారు. మహ్మద్‌సిరాజ్, కుల్దీప్‌యాదవ్, వాషింగ్టన్‌సుందర్ తలో వికెట్‌తీసారు. ఇషాన్ కిషన్‌చేసిన 210 పరుగులను కూడా బంగ్లా బ్యాటర్లు సాధించలేకపోయారు. 410 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లాదేశ్‌కు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. ఓపెనర్ అనముల్‌హక్ ఎనిమిది, అక్షర్‌పేటల్ బౌలింగ్‌లో క్యాచౌట్ అయ్యాడు. ఆ కొద్దిసేపటికే కెప్టెన్ లిటన్‌దాస్ 29ని సిరాజ్ పెవిలియన్‌కు పంపించాడు. దాంతో పవర్‌ప్లేలో బంగ్లాదేశ్ రెండు వికెట్లనష్టానికి 66 పరుగులు చేసింది. అనంతరం మరింత కట్టడిగా బౌలింగ్ చేసిన భారత బౌలర్లు వరసగా వికెట్లుతీసారు. ముష్ఫికర్ రహీమ్ ఏడును అక్షర్‌పటేల్ క్లీన్‌బౌల్డ్‌చేయగా యాసిర్ ఆలీ 25ని ఉమ్రాన ్మాలిక్ వికెట్లముందు బోల్తాకొట్టించాడు. అర్థ సెంచరీకి చేరువైన షకీబ్ అల్‌హసన్ 43ను కుల్దీప్ యాదవ్‌క్లీన్ బౌల్డ్‌చేయగా సిక్సర్‌తో జోరు చూపించిన మహ్మదుల్లాను సుందర్ ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. దాంతో బంగ్లాదేశ్ 143 పరుగులకే ఆరువికెట్లునష్టపోయింది. ఈ పరిస్థితుల్లో శార్దూల్ ఠాకూర్ వరుస ఓవర్లలోమూడు వికెట్లు తీసాడు. ఆఫిఫ్ హొస్సేన్ ఎనిమిది, మెహదీ హసన్ మూడు, ఎబాదత్‌హొస్సేన్‌లను పెవిలియన్‌కు పంపించాడు. టస్కిన్ అహ్మద్ 17 పరుగులుచేసి నాటౌట్‌గా ఉన్నాడు. మూడు భారీ సిక్సర్లతో అభిమానులు అలరించే యత్నంచేసాడు. ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను ఉమ్రాన్ మాల్లిక్ క్లీన్‌బౌల్డ్‌చేయడంతో భారత విజయం లాంఛనంగా పూర్తయింది. బంగ్లాదేశ్ 34 ఓవర్లలో 182 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో భారత్ 227 పరుగుల తేడాతో ఘనవిజయంసాధించింది.



## బ్రెజిల్‌పై క్రోయేషియా గెలుపు

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచపోటీల్లో బ్రెజిల్‌కు క్రీడాశోకం మిగిలింది క్రోయేషియాతోజరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో బ్రెజిల్ ఓటమిపాలయింది. మ్యాచ్ ఆరంభం నుంచి నువ్వానేనా అన్నట్లు సాగింది. ఈక్రమం లోనే రెండుజట్లు సరైన అవకాశాలు రాబట్టుకో లేకపోయాయి. తొలిహాఫ్ టైమ్లుఓ ఒక్కగోల్‌కూడా నమోదుకాలేదు. సెకండాఫ్‌లో రెండుజట్లు బాహాబాహీ తలపడ్డాయి. ఇటుబ్రెజిల్, అటుక్రోయేషియా మంచి డిఫెన్స్‌తో ప్రత్యర్థికి ఛాన్స్ ఇవ్వకుండా ప్రయత్నఇంచాయి. రెండో ఆట సగం కూడా గోల్‌లేకుండానేముగిసింది. దీనితో అదనంగా 30 నిమిషాలు అదనపు టైమ్ ఇచ్చినట్లు రిఫరీలు ప్రకటించారు. ఈక్రమంలోనే నెయ్‌మార్ తన సత్తాచూపించాడు. బ్రెజిల్ తరపున తొలి గోల్‌సాధించాడు. విజయం తమదేనని బ్రెజిల్ ధీమాతో ఉంది. కానీ క్రోయేషియా కూడా ఏమాత్రం తగ్గకుండా ఆదేశ ప్లేయర్ పెట్కానిక్ తన గోల్‌చేసి స్కోర్లు సమంచేసాడు. దీనితో ఎక్స్‌ట్రాటైమ్‌లోకూడా సమంస్కోర్లతోనిలిచాయి. పెనాల్టిషూటౌట్ ప్రారంభించారు. బ్రెజిల్ ఆటగాళ్లు రోడ్రిగో, మార్కినో గోల్‌చేయడంలో విఫలం అయ్యారు. అదే సమయంలో క్రోయేషియా జట్టులోని నికోలా వ్లాసిక్, లావ్రోమేయర్, లూకా మాడ్రిక్, మిస్లావ్ ఆర్సిక్ నలుగురూ గోల్స్‌చేసారు. దీనితో క్రోయేషియా జట్టు 4:2 తేడాతో బ్రెజిల్‌నుఓడించింది. క్రోయేషియా జట్టు సెమీఫైనల్స్‌లో అర్జంటీనాతో తలపడుతోంది.

## సెమీఫైనల్స్‌కు చేరిన అర్జంటీనా

### చెలరేగి గోల్స్‌చేసిన సూపర్‌స్టార్ మెస్సీ

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ప్రపంచ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌పోటీల్లో ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ లియోనెల్ మెస్సీ మరోసారి సత్తాచూపించాడు. అర్జంటీనాజట్టుకు నాయకత్వం వహిస్తున్న ఆతను పెనాల్టీ షూటౌట్‌లో నెదర్లాండ్స్‌ను ఓడించి తమ జట్టును సెమీఫైనల్స్‌కు చేర్చాడు. హోరాహోరీగాసాగిన క్వార్టర్‌ఫైనల్స్ మ్యాచ్‌లో రెండు జట్లమధ్య తేడా మెస్సీనే అనడంలో ఎలాంటి సందేహంలేదు. మ్యాచ్‌ప్రారంభం నుంచేమ ఎస్సీ టీమ్ ఆధిపత్యంతో కొనసాగింది. ఫస్టాఫ్‌లో 53శాతం బంతిని తమవద్దే ఉంచుకన్న అర్జంటీనా గోల్స్‌చేయడానికే పట్టుదలతో ఆడింది. ఈక్రమంలోనే సారథి మెస్సీ అద్భుతమైన షాట్‌తో ఒకగోల్‌సాధించాడు. తర్వాత నెదర్లాండ్స్ ఎంతప్రయత్నించినా తొలి హాఫ్‌లో గోల్‌చేయలేకపోయింది. దీనితో ఫస్టాఫ్‌లో అర్జంటీనా 1:0తో ఆధిక్యంలోనిలిచింది. సెకండాఫ్‌లోకూడా అర్జంటీనా బంతిని తమవద్దనే ఎక్కువ ఉంచుకుంది. ఈ క్రమంలో నెదర్లాండ్స్ ఆటగాడుచేసిన పొరపాటువల్ల అర్జంటీనాకు పెనాల్టీ దక్కింది. ఈఛాన్స్ ఉపయోగించుకని తనే కిక్‌తీసుకుని తెలివిగా బంతిని గోల్‌లోకి కొట్టి తనఖాతాలో రెండోగోల్ వేసుకున్నాడు. దీనితో అర్జంటీనా 2:0 ఆధిక్యంకు పెరిగింది.

నెదర్లాండ్స్ అప్పటినుంచి రెచ్చిపోయింది. స్టీవెన్ బర్గ్వాయిస్ బంతిని బాక్స్ ప్రాంతంలోకి పంపగా అక్కడ ఉన్న వూట్ వెగ్రాస్ట్ చాకచక్యంగా గోల్‌చేసాడు. రిఫరీ అదనంగా మరో పదినిమిషాలు జతచేసాడు. ఆసమయంలో మరోసారి వెగ్రాస్ట్‌కు గోల్‌చేసే ఛాన్స్ వచ్చింది. దీనితో మ్యాచ్‌ముగిసే సమయానికి రెండుజట్లసోరు 2పాయింట్లతో సమంగా నిలిచింది. దీనితో మరో 30 నిమిషాలు ఎక్స్‌ట్రా టైమ్ ఇచ్చింది. అదనంగా ఇచ్చిన సమయంలో 65శాతం పాటు బంతిని తమ వద్దనే ఉంచుకన్న అర్జంటీనా అటాక్‌చేయడానికి ప్రయత్నించలేదు. బంతిని తమ అధీనంలోనే ఉంచుకుంది. నెదర్లాండ్స్‌కూడా రీగ్రూప్ అయి అర్జంటీనా దాడిని ఎదుర్కొనడానికి సిద్ధంగా నిలిచింది. చివరి నిమిషంలో గోల్‌చేసి నెదర్లాండ్స్‌ను ఉక్కిరిబిక్కిరిచేయాలని అర్జంటీనాభావించింది. ఈక్రమంలో నెదర్లాండ్స్ పెనాల్టీ షూటౌట్‌లో విఫలం అయింది. ఛాన్స్‌కోసం కాచుకుని ఉన్న అర్జంటీనా 4:3 తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించి సెమీఫైనల్‌కు చేరింది.



## రాహుల్‌కెప్టెన్సీలోనే మళ్లీ కోహ్లీ సెంచరీ!

**ఛటోగ్రామ్:** మూడో వన్డేలో టీమిండియామాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ 91 బంతుల్లో 11ఫోర్లు, రెండు సిక్స్‌లతో 113 పరుగులుచేసి సెంచరీని దాటేసాడు. వన్డే ఫార్మాట్‌లో మూడేళ్ల నిరీక్షణకు తెరదించుతూ మూడంకెల స్కోరును అందుకున్నాడు. ఓవరాల్‌గా 72వ ఎంచరీ నమోదుచేసిన కింగ్‌కోహ్లీ ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ (71)ను అధిగమించాడు. యువ ఓపెనర్ ఇషాన్‌కిషన్ డబుల్‌సెంచరీతో చెలరేగడంతో ఆతనికి అండగా యాంకర్ రోల్‌పోషించిన విరాట్ ఆతను ఔటైన తర్వాత భారీ సిక్సర్‌తో తన సెంచరీని పూర్తిచేసాడు. ఆసియా కప్ 2022 ముందువరకూ నిలకడలేమి ఫామ్‌తో ఇబ్బందిపడిన విరాట్ నెలరోజుల సుదీర్ఘ విరామంతో మళ్లీ టచ్‌లోకి వచ్చాడు. ఆసియాకప్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లోసెంచరీ అందుకున్న కోహ్లీమూడేళ్ల తర్వాత 71సెంచరీ నమోదుచేసాడు. కెఎల్‌రాహుల్ కెప్టెన్సీలోనే 71,72వ సెంచరీలుబాదాడు. ఈ రెండుశతకాలను సిక్సర్లతోనే అందుకున్నాడు. మూడు దేశాలపై వెయ్యిపరుగులు పూర్తిచేసిన ఐదో ఆటగాడిగా కోహ్లీ ఆసీస్ మాజీ కెప్టెన్ రికీపాంటింగ్, టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీతోపాటు శ్రీలంక మాజీ కెప్టెన్ దిగ్గజాలు డిసిల్వా, అర్జున రణతుంగా పక్కనచేరాడు.

## కొడితే సిక్స్..లేదంటే బౌండరీ..

### మూడో వన్డేలో చెలరేగిన ఇషాన్‌కిషన్



**ఛటోగ్రామ్:** భారత యువ ఓపెనర్ ఇషాన్‌కిషన్ చరిత్ర సృష్టించాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న మూడో వన్డేలో అద్భుత ద్విశతకం సొంతంచేసుకున్నాడు. గాయపడిన రోహిత్‌శర్మ స్థానంలో జట్టులోకి వచ్చిన ఇషాన్ 126 బంతుల్లో 200 పరుగులుచేసాడు. వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా డబుల్‌సెంచరీ నమోదుచేసిన క్రికెటర్‌గా నిలిచాడు. వన్డేల్లో డబుల్‌సెంచరీనమోదుచేసిన నాలుగో భారతక్రికెటర్‌గా ఇషాన్‌కిషన్‌నిలిచాడు. శిఖర్‌ధావన్‌తోకలిసి ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఇషాన్ ఆరంభంలో ఆచితూచి ఆడాడు. 50 బంతుల్లో అర్థసెంచరీచేసిన ఇషాన్ తర్వాతచెలరేగాడు. 85 బంతుల్లో సెంచరీచేసాడు. సెంచరీ తర్వాత యువ ఓపెనర్ విశ్వరూపం చూపించాడు. కొడితేసిక్స్ లేదంటే ఫోర్‌అన్నట్లుగా షాట్లు ఆడాడు. 126 బంతుల్లో ఇషాన్ డబుల్ సెంచరీ చేసేసాడు. 24ఫోర్లు, పదిసిక్స్‌లుబాదిన ఇషాన్‌కిషన్ 156పరుగులను బౌండరీల రూపంలోనే రాబ ట్టాడు. 131 బంతుల్లో 210 పరుగులుచేసినిషాన్ భారీ షాట్‌కు యత్నించి టస్కిన్ అహ్మద్ బౌలింగ్‌లో లిటన్‌దాస్‌కు క్యాచౌట్ ఆయ్యాడు. బంగ్లాదేశ్‌లో బంగ్లాదేశ్‌పై అత్యధిక వ్యక్తిగత స్కోరునమోదుచేసిన క్రికెటర్‌గా ఇషాన్‌రికార్డు సాధించాడు. జట్టుస్కోరు 15 పరుగుల వద్ద శిఖర్‌ధావన్ మూడుపరుగులకే ఔట్‌కాగా విరాట్‌కోహ్లీతోకలిసి స్కోరుబోర్డును ఇషాన్‌పరుగులు పెట్టించాడు. రెండో వికెట్‌కు ఏకంగా 290 పరుగులజోడించాడు. అందులో 200 పరుగులు ఇషాన్‌చేసినవే.

# వాణిజ్యం

## రుణాలపై బ్యాంకులకు ఆర్‌బిఐ హెచ్చరిక

**ముంబై, డిసెంబర్ 10:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులు సెంట్రల్ బ్యాంకులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఆ క్రమంలోనే రిజర్వ్ బ్యాంకు ఈ యేడాది ఐదవసారి వడ్డీరేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇది అన్ని రకాల రుణాలపై ప్రభావాన్ని చూపుతోంది. అయితే ఈ క్రమంలో బ్యాంకులు రుణాల వితరణ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన సమయంగా తెలుస్తోంది. ప్రపంచంలోని పలు దేశాలను ఆర్థిక మాంద్యం ఆవరించిన వేళ ఆర్‌బిఐ చర్యలను కట్టుదిట్టం చేసింది. ఈ క్రమంలో దేశంలోని బ్యాంకులను ముందుగానే హెచ్చరికలు జారీచేసింది. ఎందుకంటే చాలా కాలం తర్వాత దేశీయ బ్యాంకింగ్ రంగంలోని అనేక బ్యాంకులు నష్టాల భారాన్ని తగ్గించుకుని లాభాల్లోకి వచ్చాయి. ఈ క్రమంలో మొండి బకాయిల బరువు తగ్గించుకున్నాయి. అందువల్ల వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో బ్యాంకులు రిస్క్ తీసుకునే విషయంపై రిజర్వ్ బ్యాంకు కీలక సూచనలు చేసింది. బ్యాంకులు తమ వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో జాగ్రత్తగా ఉండాలని సెంట్రల్ బ్యాంకు సూచించింది. ఈ నేపథ్యంలో యూరప్, అమెరికా మార్కెట్లకు గణనీయమైన ఎక్స్పోజర్ కలిగి ఉన్న కంపెనీలకు రుణాలను ఇచ్చే విషయంలో జాగ్రత్త వహించాలని బ్యాంకులని ఆర్‌బిఐ కోరింది. రష్యా-క్రెయిన్ వివాదం ప్రారంభంతో అందులో



ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో భాగస్వాములైన యుఎస్, యుకె ప్రస్తుతం దాని ప్రభావాన్ని చూస్తున్నందున ఈ జాగ్రత్తలు చేసినట్లు సమాచారం. ఆందోళన ప్రారంభమైన తర్వాత రష్యాతో పాటు ఇతర దేశాలతో చెల్లింపులు రూపాయి మారకంగా చేయాలని భారత్ నిర్ణయించింది. అందుకోసం ప్రత్యేక రూపాయి వోస్ట్రో ఖాతాలను తెవరడానికి కేంద్రం ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకులను అనుమతించింది. ఇది వాణిజ్యాన్ని సులభతరం చేయడంతో పాటు, రూపాయి పతనాన్ని అరికట్టేందుకు దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. యుద్ధం ప్రారంభంతో రష్యాపై అమెరికా, పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించి మాస్కోకు స్విఫ్ట్ మెసేజింగ్ సిస్టమ్‌ను నిలిపివేశాయి. అందువల్ల రష్యాకు చేయాల్సిన చెల్లింపుల్లో కలిగే అవాంతరానికి విరుగుడుగా భారత్ ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుందని తెలిసింది. రూపాయి చెల్లింపు వ్యవస్థను అమలు చేసేందుకు దిగ్గజ బ్యాంకులు వెనకడుగు వేస్తున్నాయి.

## భారత్ రక్షణ రంగ ఎగుమతులు రూ.14వేల కోట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా దేశీయ రక్షణ రంగ ఎగుమతులు 2021-22లో రికార్డుస్థాయిలో రూ.14వేల కోట్లకు చేరుకున్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన 2014లో రక్షణ ఎగుమతులు రూ.900 కోట్లతో పోలిస్తే ప్రస్తుతం రూ.14వేల కోట్లు దాటాయని అన్నారు. అలాగే 2023 నాటికి రూ.19వేల కోట్లు, 2025 నాటికి రూ.25వేల కోట్ల విలువైన రక్షణ రంగ ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగ పరికరాలను దేశీయంగా ఉత్పత్తి చేసుకుంటున్నాము. ఇందుకు ఐఎన్‌ఎస్ విక్రాంత్ వంటి స్వదేశీ విమాన వాహక నౌకలు ఒక ఉదాహరణ. అలాగే మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్‌కు అనుగుణంగా విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తూనే, స్వదేశీ కంపెనీల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టిసారించిందని ఆయన అన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, భారతదేశ రక్షణ ఎగుమతులు 2017-2021 మధ్య దాదాపు రూ.1,520 కోట్ల నుంచి రూ.8,435 కోట్లకు



చేరుకున్నాయి. ఇది దాదాపు ఆరు రెట్లు పెరిగింది. ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయాల కారనంగా గత 8యేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ 3.5 లక్షల కోట్ల డాలర్ల జిడిపితో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని మంత్రి అన్నా రు. భారతదేశ జిడిపి రాబోయే పదేళ్లలో యుఎస్‌డి 8.5 లక్షల కోట్లకు పెరుగుతుంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2021-22లో అత్యధికంగా 83.6 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అలాగే రానున్న రోజుల్లో భారత్ అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా అవతరిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

## భారత్ విదేశీ కరెన్సీ ఖజానా కళకళ

**ముంబై, డిసెంబరు 10:** భారత్ విదేశీ మారకపు నిల్వలు వరుసగా నాలుగో వారం కూడా పురోగమించాయి. డిసెంబరు 2వ తేదీతో ముగిసిన వారంలో 11 బిలియన్ డాలర్లు పెరిగి 561.162 బిలియన్ డాలర్లకు చేరాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ గణాంకాలను విడుదల చేసింది. అక్టోబరు 2021న దేశ విదేశీ నిల్వలు రికార్డు స్థాయిలో 645 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే అంతర్జాతీయ పరిణామాలు, రూపాయి బలహీనత, ఒడుదుడుకులను ఎదుర్కొనేందుకు ఆర్‌బిఐ పరిమిత జోక్యం, తదితర కారణాల నేపథ్యంలో క్రమంగా 520 బిలియన్ డాలర్ల వరకూ దిగివచ్చాయి. ఒక దశలో వరుసగా ఎనిమిది నెలలూ దిగువబాటన పయనించాయి. కొంత ఒడుదుడుకులతో డిసెంబరు 2తో గడచిన నెల రోజుల్లో విదేశీ పెరుగుదల ధోరణి ప్రారంభమైంది. తాజా గణాంకాలు విభాగాల వారీగా చూస్తే, డాలర్ల రూపంలో పేర్కొనే వివిధ దేశాల కరెన్సీ అసెట్స్ 9.694 బిలియన్ డాలర్లు పెరిగి 496.984 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వలు 1.086 బిలియన్ డాలర్లు పెరిగి 41.025 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఐఎంఎఫ్ వద్ద స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 164 మిలియన్ డాలర్లు తగ్గి 18.04 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక ఐఎంఎఫ్ వద్ద రిజర్వ్ పరిస్థితి 75 మిలియన్ డాలర్లు తగ్గి 5.108 బిలియన్ డాలర్లకు చేరింది.

## నెలాఖరులోగా ఐటిఆర్ ఫైల్ చేయకపోతే భారీ జరిమానా..

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఆదాయపు పన్ను విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే నోటీసులతో పాటు భారీ జరిమానా ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. ఆదాయపు పన్ను శాఖ నియమ నిబంధనలు





తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆదాయం 2.5 లక్షల రూపాయల కంటే ఎక్కువ ఉంటే మీరు తప్పనిసరిగా ఆదాయపు పన్ను చెల్లించాలి. 5 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉన్న పౌరులు ఐటిఆర్ ఫైల్ చేయడం తప్పనిసరి. ఈ యేడాది జులై 30లోగా ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయాల్సి ఉండేది. దానిని పొడిగించారు. ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం ఈ గడువులోపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయని పన్ను చెల్లింపుదారులు ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు అందుకునే అవకాశం ఉంటుంది. ఆలస్యంగా ఐటిఆర్ ఫైల్ చేయడానికి ఒక ఆప్షన్ ఉంటుంది.

ఫైల్ చేయడానికి చివరి తేదీ 31 డిసెంబరు 2022. 30 జులై 2022 వరకు ఐటిఆర్ ఫైల్ చేయలేని పన్ను చెల్లింపుదారులు, ఆగస్టు 1 నుంచి డిసెంబర్ 31 వరకు జరిమానా చెల్లించడం ద్వారా ఆలస్యంగా ఐటిఆర్ ఫైల్ చేయడానికి ఆదాయపు పన్ను శాఖ వారికి అవకాశం కల్పించింది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 139(5) ప్రకారం, పన్ను చెల్లింపు దారులకు ఐటిఆర్ అప్‌డేట్ ఆలస్యమైన ఐటిఆర్ ఫైల్ చేసే సౌలభ్యం ఇచ్చింది. ఈ గడులులోపు అప్‌డేట్ చేయ బడిన ఐటిఆర్ని ఫైల్‌చేయలేని పన్ను చెల్లింపు దారులు ఆదాయపు పన్ను నోటీసులను ఎదుర్కొవ లేదా భారీ జరిమానా కూడా చెల్లించవలసి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 234ఎఫ్ కింద సూచించిన జరిమానా పన్ను చెల్లింపుదారుల నుంచి ఆలస్యంగా ఐటిఆర్ దాఖలు చేయబడుతుంది. ఆల స్యంగా ఐటిఆర్ ఫైల్ చేసిన చిన్న పన్ను చెల్లింపుదారులు అంటే 2.5లక్షల నుంచి 5 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారికి రూ.1000 జరిమానా, రూ.5 లక్షల కంటే ఎక్కువఆదాయం ఉన్నవారు రూ.5 వేల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ నెలాఖరులోగా ఫైల్ చేయకపోతే భారీ జరి మానాతో పాటు ఐటిశాఖ నుంచి నోటీసులు అందుకుంటారు.

చ్చు.

## యుపిఐలో వస్తున్న కొత్త ఫీచర్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సింగిల్ బ్లాక్ మల్టిపుల్ డెబిట్స్ అనే ఫీచర్‌ను యుపిఐ ప్లాట్‌ఫామ్‌పై తీసుకురానున్నట్లు తాజాగా ప్రకటించింది. ఒక మర్చంట్‌కు సంబంధించి చేయాల్సిన చెల్లింపులను యుపిఐ ద్వారా బ్లాక్ చేసుకోవచ్చు. ఉత్పత్తులు డెలివరీ అయిన తర్వాత అలా బ్లాక్ చేసిన మొత్తం మర్చంట్‌కు వెళ్లే ఏర్పాటు ఇది. ఉదాహరణకు ఫ్లిప్‌కార్ట్‌లో ఒకటి ఆర్డర్ చేశారు. ఆ సమయంలో యుపిఐ బ్లాక్ ఆప్షన్ ఎంపిక చేసుకుంటే చాలు. డెలివరీ అయిన తర్వాతే ఆ చెల్లింపులు జరిగే ఏర్పాటు ఇది. ఈ ఫీచర్ వల్ల వినియోగదారులకు కొన్ని ప్రయోజనాలున్నాయి. హోటల్ బుకింగ్‌లు, సెకండరీ కేపిటల్ మార్కెట్లో సెక్యూరిటీల కొనుగోళ్లు, ప్రభుత్వ సెక్యూరిటీల కొనుగోళ్లు ఇ-కామర్స్ లావాదేవీల విషయంలో ఇదిసాయంగా ఉంటుంది అని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ స్వయంగా వెల్లడించారు. ఉదాహరణకు ఓ కంపెనీ షేర్లు కొనాలని అనుకున్నారు. కావాల్సిన మొత్తాన్ని ముందుగా మీ ట్రేడంగ్ అకౌంట్‌కు యాడ్ చేసుకుంటేనే, ఆర్డర్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ మీరు అనుకున్న రేటుకు షేరు కొనుగోలు ఆర్డర్ కన్ఫర్మ్ కాలేదని అనుకుంటే, అప్పుడు అనవసరంగా ఆ బ్యాలెన్స్ ట్రేడింగ్ ఖాతాలో ఉండిపోతుంది. కొత్త విధానంలో ఈ ఇబ్బంది ఉండదు. ఆ మొత్తం బ్యాంకు ఖాతాలో ఉండి, మన కొనుగోళ్ల ధృవీకరణ తర్వాతే డెబిట్ అవుతుంది. ఇ-కామర్స్ విభాగంలో చెల్లింపులు ఈ విధానంలో సులభతరం అవుతాయని నిపుణులు అంటున్నారు. కస్టమర్ తన బ్యాంకు ఖాతా నుంచి చెల్లించాల్సిన మొత్తాన్ని యుపిఐ ద్వారా బ్లాక్ చేసినందున ఆ చెల్లింపులు కచ్చితంగా జరుగుతాయన్న హామీ ఉంటుంది. దీంతో కస్టమర్ చెల్లించక పోవడం అన్నది ఉండదు. క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్‌లో ఉండే ఇబ్బందులు ఈ ఫీచర్‌తో తొలగిపోతాయి.

## మార్కెట్లకు ఈ వారం ఐపిఒల క్యూ!

**ముంబై, డిసెంబర్ 10:** ప్రస్తుతం చాలా కాలం విరామం తర్వాత అనేకకంపెనీలు తమ ఐపిఒలను ఈక్విటీ మార్కెట్లోకి తీసుకొస్తున్నాయి. మార్కెట్ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ధైర్యం చేసి వస్తున్న చాలా కంపెనీలు మంచి స్పందన పొందుతున్నాయి. అలా బంపర్ లిస్టింగ్ అయితే చాలా స్టాక్స్ తమ ఇన్వెస్టర్లకు మొదటిరోజే మంచిలాభాలను ఆర్జించిపెట్టాయి. అంతర్జాతీయ పరిణామాల మధ్య ఒలటైల్‌గా మారిన మార్కెట్లకు కొత్తగా వస్తున్న విజయవంతమైన ఐపిఒలు బూస్టర్ డోస్‌గా పనిచేస్తున్నాయి. ఇవి మార్కెట్లలో ఇన్వెస్టర్ల నమ్మకాన్ని కొంతమేర పెంచుతున్నాయి. ఈ క్రమంలో వచ్చే వారం దాదాపుగా రూ.1,830 కోట్లు విలువైన మూడు ఐపిఒలు దేశీయ స్టాక్ మార్కెట్లోకి వస్తున్నాయి. అయితే వీటిలో ఇన్వెస్ట్ చేసేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు ఎంత వరకు మక్కువ చూపుతారు, ఏది విజయవంతంగా లిస్ట్ అవుతుందనేది మాత్రం వేచి చూడాల్సిందే. కానీ మంచి ఆదరణ పొందితే మొదటి రోజే ఇన్వెస్టర్లకు కనకవర్షం కురవడం కాయంగా కనిపిస్తోంది. దేశంలోని అతిపెద్ద వైన్ ఉత్పత్తిదారుగా ఉన్న సూలా వైన్‌యార్డ్స్ తాజాగా ఐపిఒ రూపంలో ఈక్విటీ మార్కెట్లోకి అడుగుపెడుతోంది. మరో రెండు రోజుల్లో అంటే డిసెంబర్ 12న మార్కెట్లోకి రాబోతోంది. పెట్టుబడి పెట్టాల నుకునేవారికి డిసెంబర్ 14 వరకు అవకాశం ఉంది. ఈ కంపెనీ షేర్ల ప్రైస్ బ్యాంకు ఒక్కోదానికి రూ.340-375గా కంపెనీ నిర్ణయించింది. ఇష్యూద్వారా రూ.960 కోట్లు సమీకరించే అవకాశంఉంది. అదేవిధం గా ఆర్థిక సేవల వ్యాపారంలో ఉన్న అబాన్స్ హోల్డింగ్స్ కూడా తన ఐపిఒను డిసెంబర్ నెలలోనే ఇన్వెస్టర్ల ముందుకు తీసుకొస్తోంది. ఈ ఐపిఒ డిసెంబర్ 12నుంచి డిసెంబర్ 15 వరకు ఓపెన్ చేసి ఉంటుం ది. కంపెనీ ఒక్కో షేరుకు ప్రైస్ బ్యాండ్ రూ.265-270గా నిర్ణయిం చింది. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ మొత్తంగా రూ.345.60కోట్లను సమీకరించనుందని సమాచారం. అయితే ఈ ఇష్యూలో రూ.102 కోట్లు విలువైన తాజా ఈక్విటీ షేర్లను కంపెనీ జారీచేస్తుండగా, మిగిలినది ఆఫర్ ఫర్ సేల్ అని తెలుస్తోంది. అదేవిధంగా వాహన డీలర్‌షిప్ వ్యాపారంతో అనుబంధించబడిన ల్యాండ్‌మార్క్ కార్స్ లిమిటెడ్ ఐపిఒ కూడా వచ్చే వారమే ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.